23-03Pg1exHMNWJQE:Layout 1 3/23/23 12:46 AM Page 1

సాహిత్యం
గత వారంతో బాటు పై వ్యాస్యాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-3-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 51, పేజీలు : 10+6 వెల : 6.50

బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు, 8మంది మృతి

ఆధార్‌తో ఓటర్ ఐడి లింక్ గడువు పొడిగింపు

# ఇంటింటా సిరులు పంచే ఉగాది

- సిఎం కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా ఉగాది వేడుకలు
- యేడాది అంతా బాగుంటుందన్న ఆస్థాన పండితుడు సోమయాజి
- రాజకీయంగా అన్నీ విజయాలే అని జోస్యం
- సంప్రదాయ దస్తుల్లో వేడుకలకు హాజరైన సిఎం జగన్



బుధవారం జరిగిన ఉగాదివేడుకల్లో సిఎం జగన్ దంపతులు, మంత్రి రోజా, ఎమ్మెల్యే చెవిరెడ్డి తదితరులు

**విజయవాడ,మార్చి 22,ప్రభాతవార్తప్రతినిధి:** రైతు, మహిళా, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, పారిశ్రామిక రంగాల్లో అత్యాధునిక విధానాలను అమలు చేస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రతి ఉగాది రాష్ట్ర ప్రజలకు సుగాది అన్నారు.ఎవ్వరెన్ని ఇబ్బందులు పెట్టినా దేవుని దయతో ప్రజలను వెన్నంటి ఉంటానన్నారు. ఆరోగ్య అంశాలను దృష్టిలో ఉంచుకుని తెలుగులోగిళ్లలో ఉగాది వేడుకలను జరుపుకోవాలన్నారు. ప్రతి ఇంటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు నిలవాలన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తామన్న సంక్షేమ కార్యక్రమాలన్నింటి మరింత పటి ష్టంగా అమలు చేస్తామని స్పష్టం చేసారు. శుభాకృత్‌నామ సంవత్సరాది స్ఫూర్తిగా రాష్ట్రాన్నిమరింతగా అభివృద్ధి చేసుకుందామన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయ ప్రాంగణంలో శోభాకృత్‌నామ సంవత్సర ఉగాది సందర్భంగా తిరుమల తిరుపతి దేవాలయం నమునాతో ఆలయాన్ని ఏర్పాటుచేసారు. తిరుమలలో అడుగు పెట్టిన అనుభూతిని కలిగించే ఈ ప్రాంగణం మహా కలశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది,చక్కటి శిల్పతో రూపొందించిన వేదికపై ఉగాది సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్ ఆయన సతీమణి భారతీ సిఎం జగన్ జంటగా ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. సిఎం జగన్ సంప్రదాయ పంచకట్టులో ఆకర్షణీయంగా ఉన్నారు. వేడుకలకు హాజరైన సిఎం జగన్, భారతీ దంపతులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, సాంస్కృతి పర్యాటక శాఖ ప్రత్యేక సీఎస్ రజత్ భార్గవ్, దేవాదాయశాఖ కార్యదర్శి హరిజవహర్‌లాల్ స్వాగతం పలికారు. వేడుకల ప్రాంగణంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సిఎం జగన్ దంపతులు పూజలు చేసారు.వారికి టిటిడికి చెందిన అర్చకస్వాములు, విజయవాడ శ్రీదుర్గామల్లేశ్వరస్వామి ఆలయ అర్చకులు వేదా శీసులు, తీర్థ ప్రసాదాలు అందించారు.అనంతరం ఉగాది వేడుకల్లో పాల్గొనే ముందు దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర రెడ్డి విగ్రహానికి సిఎం జగన్మోహనరెడ్డి తన సతీమణి భారతీ కలిసి నివా ళులర్పించారు.జ్యోతి ప్రజ్వలనతో ఉగాది ఉత్స వాలను సిఎం జగన్ ప్రారంభించారు.ఉగాది ఉత్సవాల్లో సిఎం జగన్, ఆయన సతీమణి భారతీ జగన్ సందడిగా పాల్గొన్నారు.భారతీ జగన్ సిఎం జగన్ మోమున తిలకం దిద్దారు.ఇద్దరు నృత్య విద్యార్థినిలు, వేదవిద్యార్థులు, కళాకారు లతో ఉత్సా హంగా గడిపారు.పలువురు చిన్నారులతో సిఎం జగన్ స్వయంగా ఫోటోలు దిగారు.ఈ కార్యక్రమంలో సిఎం జగన్ వ్యవసాయ పంచాం ≫2



బుధవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ము నుంచి 'పద్మభూషణ్' అందుకుంటున్న కమలేష్ డి పటేల్, పద్మశ్రీ అందుకుంటున్న సచ్చిదానంద శాస్త్రి

# విరిసిన 'పద్మా'లు

ఆరుగురికి పద్మవిభూషణ్, 9 మందికి పద్మభూషణ్, 91 మందికి పద్మశ్రీలు ప్రదానం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

అవార్డులు అందుకున్న తెలుగువారిలో కమలేష్ డి. పటేల్, కోట సచ్చిదానంద శాస్త్రి, సివి రాజు, బి. రామకృష్ణారెడ్డి. పి. హనుమంతరావు

**న్యూఢిల్లీ, మార్చి 22:** జాతీయ స్థాయిలోకేంద్ర ప్రభుత్వం ప్రతిఏటా అందచేసే పద్మ అవార్డులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముచేతులమీదుగా అవార్డుగ్రహీతలు అందుకున్నారు. బుధవారం సాయంత్రం రాష్ట్రపతిభవన్‌లో జరిగిన ఈకార్యక్రమంలో పురస్కారాలను ప్రధానంచేసారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్‌ధంకర్ తోపాటు ప్రధానిమోడీ పలువురు కేంద్రమంత్రులు కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర మాజీమంత్రి ఎస్ఎంకృష్ణ పద్మవిభూషణ్‌అందుకోగా, ఆదిత్యబిర్లాగ్రూప్ ఛైర్మన్ కుమారమంగళం ≫13

# ఏడు సీట్లకు 8 మంది

## ఎమ్మెల్సీ ఎన్నికలు నేడే

ఎమ్మెల్యే ఓట్లతో జరిగే ఎన్నిక

బలం లేకున్నా బరిలో టిడిపి

ఏడు స్థానాల్లో గెలుస్తామంటున్న వైఎస్సార్సీ

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభకు ఏడుగురు ఎంఎల్‌సీలను ఎన్నుకునేందుకు గురువారం ఎన్నికల పోలింగ్ జరుగుతుంది.మొత్తం ఏడు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి.శాసనసభలో తగినంత బలం లేనప్పటికి ఒక ఎంఎల్‌సి స్థానాన్ని గెలుచుకునేందుకు టిడిపి రంగంలో దిగింది.ఎట్టి పరిస్థితుల్లో ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలవాలని వైఎస్సార్సీ భావిస్తోంది.22 మంది ఎంఎల్ఎలను ఒక బ్యాచ్‌గా చేసి,వారందరిని ఓటు వేసేందుకు వీలుగా సన్నాహకతను నేర్పిస్తోంది.ఎంఎల్ఎలు పోలింగ్‌లో పొరపాట్లు చేయకుండా మాక్ పోలింగ్‌ను నిర్వహిస్తుంది.ఇప్పటికే అధికార పార్టీ తమన బ్యాచ్‌లుగా ఏర్పాటు చేసిన ఎంఎల్ఎలకు మంత్రులను, సినియర్ శాసనసభ్యులకు ఇన్‌చార్జీ బాధ్యతను అప్పగించింది.వారికి నాలుగు పర్యాయాలు మాక్ పోలింగ్ నిర్వహిస్తుంది.పట్టభద్రుల ఎంఎల్‌సీ ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీ చాలా జాగ్రత్తలు పాటిస్తుంది.పూర్తి అప్రమత్తతతో వ్యవహరిస్తోంది.ఇప్పటికే రెబల్‌గా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రభావం ఇతర ఎంఎల్‌ఏలపై పడకుండా నిఘాను పెట్టింది.అనుమానం ఉన్న ఎంఎల్‌ఏలపై హైకమాండ్ ప్రత్యేక దృష్టిపెట్టింది. కొంత మంది ఎంఎల్‌ఏలతో సిఎం జగన్ నేరుగా మాట్లాడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది.అనుమానం ఉన్న ఎమ్మెల్యేలు,వారి బంధువులతో వైఎస్సార్సీ అధిష్టానం మాట్లాడిందంటున్నారు.ఏడుగురు సీనియర్‌నేతలకు ఒక్కొక్కరికి 22 మంది ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకునే బాధ్యతను వైఎస్సార్సీ బాధ్యతను అప్పగించిందంటున్నారు.మాక్‌పోలింగ్‌లో ఇప్పటికే నాలుగు పర్యాయాలు శిక్షణ ఇచ్చినట్లు సమాచారం.తెలుగుదేశం పార్టీ వాస్తవంగా 23 సీట్లు ఉన్నా.నలుగురు అధికార పార్టీకి మద్దతుగానిలిచారు.దాంతో ఆ పార్టీ బలం 19కి పరిమితమైంది. అయితే ఇప్పుడు వైఎస్సార్సీ నుంచి తమకు క్రాస్ ఓటింగ్ జరుగుతుందని టిడిపి చెబుతుంది.ఆపార్టీ అనుకూల మాధ్యమాలు ఈ ప్రచారం సాగిస్తోంది.అయితే టిడిపి నిర్వహించిన మాక్ పోలింగ్‌కు 14మంది మాత్రమే హాజరైనట్లు సమాచారం. శాసనసభ నుంచి మండలి సభ్యులను ఎన్నుకునేందుకు రేపు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం పోలింగ్ జరుగుతుంది.

# జాతరలో ఘర్షణ: ఒకరు మృతి

**శంఖవరం, మార్చి22, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా తొండంగి మండలంలోని శృంగవృక్షం గ్రామంలో గతరెండురోజులుగా జరుగుతున్న నూకాలమ్మ జాతర సందర్భంగా మంగళవారంరాత్రి జరిగిన ఘర్షణలో వ్యక్తి మృతిచెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా ప్రాంతాన్ని జిల్లా ఎస్‌పి సందర్శించారు.దీనికి సంబంధించి తొండంగి పొలిసులు తెలిపిన వివరాల ప్రకారం జాతరలో జరిగిన ఘర్షణలో ఒక వర్గంవారు చేసిన దాడిలో తొండంగి గ్రామానికి చెందిన నడిపల్లిరాము (22)తీ వ్రంగా గాయపడ్డాడు.వెంటనే సదరువ్యక్తిని ప్రాథమిక వైద్యం కోరకు తొండంగి హస్పిటల్‌కు తీసుకెవెళ్లి, ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యచికిత్స కోరకు తుని ఏరియా హస్పటల్‌కి తరలించడం జరిగింది, వైద్యులు పరిక్షచేసి రాము మృతి చెందాడని నిర్ధారించారు.విషయం తెలుసుకున్న జిల్లా ఎస్‌పి ఎం.రవీం ద్రనాథ్‌బాబు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా అడిషనల్ ఎస్‌పి పి.శ్రీనివాస్ అధ్యర్యంలో పొలీస్ సిబ్బందితో బందో బస్తు, పికెట్లు ఏర్పాటు చేసారు. ≫2

# కరోనా కట్టడికి సత్వర కార్యాచరణ

తాజా పరిస్థితిని సమీక్షించిన ప్రధాని మోడీ

కేసులు పెరగడంతో అప్రమత్తం కావాలని సూచన



**న్యూఢిల్లీ, మార్చి 22:** దేశంలోకరోనా కేసులు పెరుగుతుండటంతో ప్రధానిమోడీ అత్యవసర సమీక్ష నిర్వహించారు. గడచిన రెండురోజులుగా వెయ్యికిపైబడి కొత్తకేసులు నమోదవుతుండటం కరోన ఉపవేరియంట్లతోపాటు ఇన్‌ఫ్లుయేంజా కేసులు కూడా నమోదవుతుండటంతో ఆరోగ్యశాఖ అన్ని రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాలను అప్రమత్తంచేసింది. కొత్తగా 1134కేసులు నమోదుకావడంతో భారత్‌లో ఇపుడు క్రియాశీల కేసులు 7026 వరకూ నమోదయ్యాయి. ≫2

# విజయవాడ రైల్వేస్టేషన్ వద్ద 12.9 కిలోల బంగారం స్వాధీనం

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ రైల్వే స్టేషన్ వద్ద అక్రమంగా తరలిస్తున్న విలువైన 12.9 కిలోల బంగారాన్ని పట్టుకున్నారు.తమిళనాడు నుంచి ఆంధ్రప్రదేశ్‌కు బంగారం తరలిస్తున్నట్లు కచ్చితమై సమాచారం అందుకున్న కస్టమ్స్ అధికారులు విజయవాడ రైల్వే స్టేషన్ వద్ద కట్టుదిట్టమైన నిఘా పెట్టారు.తొలుత ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి 5కేజీల బంగారం స్వాధీనం చేసుకున్నారు. అదుపులో ఉన్న వారు ఇచ్చిన సమాచారంతో మరి కొందరిని అదుపులోకి తీసుకుని 7.97కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.పట్టుబడిన బంగారంలో కొంత బిస్కెట్ల రూపంలోను. మరికొంత ఆభరణాల రూపంలోను ఉన్నట్లు కస్టమ్స్ అధికారులు వెల్లడించారు.కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా అందుబాటులోకి రావాల్సి వుంది.

# మరోరూ. 1760 కోట్ల రుణం తీసుకున్న సర్కార్

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌బీఐ నుంచి మరో రూ.1760కోట్లు రుణంగా తీసుకుంది.ఆర్‌బిఐ నిర్వహించిన సెక్యూరిటీలవేలంలోపాల్గొని ఈరుణం తెచ్చారు. 2022-23 ఆర్థికసంవత్సరంలో ప్రభుత్వం ఆర్‌బిఐనుంచి తీసుకొచ్చే చివరి రుణం ఇదే!. ఇప్పటి వరకు ఆర్‌బిఐలో సెక్యూరిటీల వేలం ద్వారా ప్రభుత్వం రూ.57,478 కోట్లు అప్పు తెచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 16వ తేదిన ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోకూడా ఈవిషయం స్పష్టం చేసింది.ఏపీ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల కోసం విరివిగా నిధులు ఖర్చు చేస్తోంది.

# రూ. 4,411 కోట్లతో టిటిడి బాహుబలి బడ్జెట్

ఆలయ చరిత్రలోనే రికార్డు స్థాయి అంచనాలు

దశాబ్ద కాలంలో అనూహ్యంగా పెరిగిన వెంకన్న ఆదాయం



**పద్మనాభమ్ / తిరుమల:** కలియుగభవిష్యత్తును కొన్ని వందల సంవత్సరాల క్రిందటే ఊహించి వెల్లడించిన శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం ప్రకారం ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామి ప్రభ వెలిగిపోయేను అని చెప్పినట్లు....కలియుగప్రత్యక్షదైవం దర్శనానికి పెరుగుతున్న భక్తుల సంఖ్యకు తగ్గట్లు ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయచరిత్రలోనే తొలిసారిగా 4,411.68కోట్ల రూపాయల భారీఅంచనాలతో బాహుబలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్ పద్దులో అత్యధికంగా భక్తులు రోజువారీగా సమర్పించే హుండీకానుకల ద్వారానే దాదాపు 1,591కోట్ల రూపాయలు ఆదాయం సమకూరుతుందనే దిశగా అంచనాలు తయారుచేశారు. గత ఏడాది వార్షిక బడ్జెట్‌ను 3,096 కోట్ల రూపాయల అంచనాతో రూపొందించి ఆమోదించిన టిటిడి పాలకమండలి అందుకు భిన్నంగా 2022-23 మార్పుచేసిన బడ్జెట్ 4,385.25కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. ఇందులో హుండీ కానుకలు ద్వారా 1,613కోట్ల రూపాయలు చేకూరడంతో వార్షిక బడ్జెట్ అంచనాలను అధిగమించింది. 2022 ఏడాదిలో ఒక్క హుండీ కానుకల ద్వారానే 1450.14కోట్లు రూపాయలు ఆదాయం చేకూరడం రికార్డుస్థాయిలో నమోదైంది.

ఈ అంచనాలతోనే 2023-24 వార్షిక బడ్జెట్ బాహుబలి పద్దును రూపొందించిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి,అధికారులు పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా హుండీకి 1,591కోట్ల రూపాయలు కానుకల రూపంలో ఆదాయం చేకూరుతుందని భావిస్తున్నారు. ఇక వివిధ బ్యాంకుల్లో నిల్వ వున్న నగదు 291.85కోట్ల రూపాయలుగా వెల్లడించారు. కరోనాప్రభావం తరువాత బ్యాంకులు పెంచిన వడ్డీరేట్ల ద్వారా డిపాజిట్ల ద్వారా 990కోట్లు రూపాయలు సమకూరుతుందని అంచనా. ప్రసాదాల విక్రయాల ద్వారా 500కోట్లు, దర్శనాల టిక్కెట్లు విక్రయాల ద్వారా 330కోట్లు ఆర్జితసేవల ద్వారా 140కోట్లు గదులు, కల్యాణ మండపాలద్వారా 129కోట్లు ఇలా భారీగా అంచనాలతో రూపొందించారు. 2023-24 వార్షిక బడ్జెట్ అంచనాలను అధికారులు తయారుచేసి, గత ఫిబ్రవరినెల 15వతేదీ టిటిడి పాలకమండలి ఆమోదం తీసుకున్నారు. శాసనమండలి ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో వెల్లడించలేదు. బుధవారం తెలుగునూతన సంవత్సరం 'శోభకృత్' నామ ఉగాది పర్వదినం ఆస్థానం అనంతరం తిరుమల అన్నమయ్యభవన్‌లో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి బాహుబలి పద్దును వెల్లడించారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆదాయం అంతకంతకూ ఏడాదికేడాది రెట్టింపవుతోంది. టిటిడి వార్షిక బడ్జెట్ రూపకల్పన ఏడుకొండల దేవునికి దేశ విదేశాల్లోని ≫2



# 'భారత్ గౌరవ్' రైళ్లతో పర్యాటకానికి కొత్త ఊపు

ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం మార్చి 22, ప్రభాతవార్త:** దేశంలో సుప్రసిద్ధ చారిత్రాత్మక, సాంస్కృతిక మతపరమైన ప్రదేశాలకు కలుపుతూ ప్రపంచదేశాల్లోనే గొప్పదైన భారతదేశ సంస్కృతి వారసత్వాన్ని పర్యాటకులకు చూపించేందుకు రైల్వే మంత్రిత్వశాఖ భారత్ గౌరవ్ ట్రైన్స్ ఏర్పాటు చేయడం అత్యంత ప్రశంసనీయమని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారత్ గౌరవ్ ట్రైన్స్‌ద్వారా పర్యాటక రంగం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా బుధవారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. దక్షిణ భారతదేశానికి చెందిన లక్ష్మణ్ నరసింహన్ స్టార్ బక్స్ సిఇఒగా నియమితులవ్వడం భారతీయందరికీ గర్వకారమణమని అన్నారు.

కాఫీ చైన్ నిర్వహించడంలో దక్షిణ భారతదేశానికి చెందిన వ్యక్తులు అత్యంత సమర్థవంతులని ఆయన అన్నారు. భారత రాయబార కార్యాలయాలు దౌత్య వేత్తలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తు న్నానని విజయసాయిరెడ్డి అన్నారు. యూకే యూఎస్ పోలీసు అధికారులు ఈ చర్యలు తీవ్రంగా పరిగణించి దాడులకు పాల్పడిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జయశంకర్ ఆధ్వర్యంలో ఎంఇఎ (మినిస్ట్రీ ఆఫ్ ఎక్స్ టర్నల్ ఏఫైర్స్) సమర్థవంతమైన చర్యలు చేపట్టగలరని బలంగా నమ్ముతున్నానని అన్నారు.

**140 కోట్ల భారత జనాభాలో 26 కోట్ల మంది అమెరికా స్థాయి సంపన్నులు**

ప్రపంచంలోఅత్యధిక జనాభాగల దేశంగా ఇండియా 2023లో అవతరిస్తుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారని రాజ్యసభ సభ్యులు వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి ≫13

# పంచాంగాన్ని నమ్మాలి: చంద్రబాబు

ఘనంగా ఉగాది వేడుకలు



**మంగళగిరి, మార్చి 22, ప్రభాతవార్త :** మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన ఉగాది వేడుకల్లో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. ఉగాది పండుగతో తెలుగువారికి నూతన సంవత్సరం ప్రారంభమవుతుందన్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఉభయ తెలుగురాష్ట్రాల్లోని తెలుగువారితో పాటు, ప్రపంచంలోని తెలుగువారందరికీ నా హృదయపూర్వక ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్నా అన్నారు. ఆరు రుచుల సమ్మిళతమైన ఉగాదిపచ్చడి ద్వారా నూతన తెలుగుసంవత్సరాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. కష్టాలు, సుఖాలు, ఇబ్బందులు, బాధలు అన్నీ జీవితంలో ఉంటాయి. వాటన్నింటి కలబోతల రూపమే జీవితంలో మనకు ఎదురయ్యే సంఘటనలు అనుభవాలు అని చెప్పేందుకే ఆరు రుచులతో ఉగాది పచ్చడి చేస్తా ≫2

23-03Pg2exHMNWJQE:Layout 1 3/23/23 12:47 AM Page 1





ఉగాదివేడుకల్లో బాలాజీ దర్శనం చేసుకున్న సిఎం జగన్ దంపతులు



ఉగాది వేడుకల్లో నృత్య ప్రదర్శనిచ్చిన కళాకారిణులతో సిఎం జగన్

# ఇంటింటా సిరులు పంచే ఉగాది

≫గాన్ని, రాష్ట్ర సంక్షేమ క్యాలెండరును ఆవిష్కరించారు. శోభకృత్‌నామ సంవత్సర పంచాంగాన్ని సిఎం జగన్ ఆవిష్కరించి,తొలి ప్రతిని ప్రభుత్వ ఆస్థాన సిద్ధాంతి కప్పగంతు సోమయాజులకు అందజే సారు. వేదపండితులను సత్కరించారు. శిల్పా రామం క్యాలెండరు, ఉద్యానశాఖ పంచాంగం, పర్యాటక శాఖకు చెందిన క్యాలెండరును ముఖ్య మంత్రి జగన్మోహనరెడ్డి,పర్యాటక శాఖ మంత్రి ఆర్కేరోజాతో కలిసి ఆవిష్కరించారు.ఇతర క్రతువులను వేదపండితుల మార్గదర్శనంలో సిఎం జగన్ దంపతులు మంత్రులు ఆదిమూలపు సురేష్, మంత్రి జోగిరమేష్, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి,పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించారు.విజయవాడ శ్రీకనకదుర్గమ్మ ఆలయంతో సహాయాం దేవస్థానాల వేదస్వాములు సిఎం జగన్‌కు వేదాశీస్సులు అందజేసారు. ప్రసాదాలనుఅందజేసారు.దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రత్యేకంగా సిఎం జగన్మోహనరెడ్డిని సత్కరించారు. ఉగాది ఉత్సవాల సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. దేవుని దయవలన ఈ ఏడాది మంచి సంవత్సరంగా ఉంటుందని పండితులు స్పష్టం చేసారన్నారు..రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలు,అవ్వతాతలు,అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలన్నారు. వర్షాలు సమృద్ధిగా ఉండి,పంటలు బాగా పండి రైతులు సంతోషంగా ఉండాలన్నారు.రాష్ట్రం ఆర్థిక సంక్షోభ పరిస్థితులనుంచి బయటపడి, అన్ని విధాలు పరిపుష్టమవుతామని ఆశిస్తున్నట్లు తెలిపారు.ఒక లక్ష్యంతో మనంచేపట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేసుకుందామన్నారు. రాష్ట్రాన్ని అన్ని దిశలుగా అభివృద్ధి చేయడంలో భాగంగా ఉగాది స్ఫూర్తిగా ముందుకు వెళ్దామన్నారు.మరింత సమర్థవంతంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు.ప్రజాభ్యున్నతికి కట్టుబడి ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేసారు.ప్రజలందరికి ఉగాది శుభాకాంక్షలను ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి అనుసరణగా కప్పగంతుల సుబ్బరామ సోమయాజుల శాస్త్రి పంచాంగం శ్రవణం చేసారు.

ఈ సందర్భంగా వేదపండితులు శోభకృత్‌నామ సంవత్సరాది మొదలుకుని పేరుకు తగ్గట్టుగానే ఈ సంవత్సరం రమణంగా అన్ని శోభాయ మానంగా జరుగుతాయన్నారు.అత్యంత అభివృద్ధి దిశలో ముందుకు సాగుతాయని స్పష్టం చేసారు.ముఖ్యమంత్రి జగన్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగుతాయన్నారు.ఆయన నూతనంగా చేపట్టే ప్రణాళికలు మంచి ఫలితాలను సాధిస్తాయన్నారు. రాష్ట్రానికి అంతా మంచి జరుగుతుందన్నారు. వ్యవసాయం,ఆర్థిక,వైద్య,విద్యారంగాలు అన్ని విభాగాలు మంచి ఫలితాలను అందిస్తాయని తెలిపారు. రాష్ట్రంలో పాడిరంగ మంచి ఫలితాలను సాధిస్తుందన్నారు.వానలు విస్తారంగా కురవడం వలన పంటలు బాగా పండుతాయన్నారు.విద్యా,వైద్యరంగాల్లో అనూహ్యమార్పులు చోటు చేసుకుంటాయన్నారు.ముఖ్యమంత్రి జగన్ వ్యక్తిగత జాతక రీత్యాగాని,రాష్ట్ర పరిస్థితిగాని పంచాంగ పరంగా గమనించినప్పుడు సర్వోత్కృష్ట దిశలో సత్ ఫలితాలుంటాయన్నారు.కొత్త ఏడాదిలో సిఎం జగన్ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తారన్నారు.విద్యా విధానాల్లో సిఎం జగన్ అమలు చేసే కార్యక్రమాలు విద్యార్థులకు మంచి ప్రయోజనాన్ని కలిగిస్తాయన్నారు.వ్యవసాయ మంచి లాభాలను సాధించడం వలన రాష్ట్రం ఆర్థికంగా పరిపుష్టమవుతుందన్నారు. సిఎం జగన్ చేపట్టే కార్యక్రమాలన్ని మంచి జనాదరణకు నోచుకుంటాయని తెలిపారు. సిఎం జగన్ మరింత సమర్థవంతంగా ఈ ఏడాది పాలన సాగిస్తారని దేశమంతా రాష్ట్రం వైపుకు చూస్తోందన్నారు.అన్ని విషయాల్లోను పరిపాలన, రాజకీయ వ్యవహారాల్లో సిఎం జగన్‌కు అన్ని విజయాలే లభిస్తాయని వివరించారు.రాబోయే రోజులన్ని మంచి శకునాలే కన్పిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు.రాష్ట్ర ప్రయోజనాలకు ఉద్దేశించిన కీలక సాగునీటి పథకాలు అందుబాటులోకి వస్తాయని వివరించారు.వర్షాలు బాగా కురవడం వలన చెరువులు,నదులు నీళ్లతో నిండుతాయన్నారు.పంచాంగ శ్రవణం అనంతరం శ్రవణకర్త సోమయాజులను ప్రభుత్వపరంగా సిఎం జగన్ ఉచిత రీతిన సత్కరించారు.ఆయన ఆశీస్సులను స్వీకరించారు. వేదపండితులు స్వయంగా ముఖ్యమంత్రి జగన్‌కు ఉగాది పచ్చడిని అందజేసారు.

# ఈ ఏడాదిలోనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తవుతుంది

## పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

**యర్రగొండపాలెం, మార్చి 22, ప్రభాతవార్త:** శోభకృత్ నామ తెలుగు సంవత్సరంలో వెలిగొండప్రాజెక్టు పూర్తవుతుందని అందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. బుధవారం యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని శివాలయంలో జరిగిన పంచాంగ శ్రవణంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు వెళ్తూ పాలన అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి కి దేవతలు కూడా సహకరిస్తున్నారని, శోభకృత్‌నామ సంవత్సరంలో అన్ని మంచి జరుగుతాయని పంచాంగాలు చెపుతున్నాయని, రాష్ట్రంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపడుతారని, తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి సిఎం కావాలని అందరూ ఆశీర్వదించాలని ఆయన కోరారు. ముందుగా మంత్రి శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన అర్చకుడు రెంటచింత రమయ్య, ప్రముఖ కవిచేపులపల్లి విశ్వనాథం ఆయనను ఆశీర్వదించారు. గౌర ఆంజనేయశర్మ పంచాంగ శ్రవణాన్ని చదివి వినిపించారు. మంత్రి సురేష్ ఉగాది పచ్చడిని తిన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, యంపిపి దొంత కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ విజయభాస్కర్, నాయకులు ఇమ్మడిశెట్టి సుబ్బారావు, సూరే రమేష్, కొప్పర్తి ఓబులరెడ్డి, రెంటపల్లి సుబ్బారెడ్డి, సర్పంచ్ అరుణాబాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి కన్నుమూత



దేవిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి(ఫైల్)

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరా బాద్, మార్చి22:** సీనియర్ జర్నలిస్టు, ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ మాజీ అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి బుధవారం రాత్రి కన్నుమూశారు. ఆయన మరణంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు. దేవిరెడ్డి శ్రీనాథ్ స్వర్గస్థులయ్యారనే వార్త నన్ను ఎంతో దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. శ్రీనాథ్‌రెడ్డి మరణం పట్ల తెలంగాణ మీడియా అకాడమీ అల్లం నారాయణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బెంగుళూరులో, ఆంధ్రప్రభ దినపత్రికలో వారితో కలిసి పనిచేసిన రోజులు గుర్తు చేసుకున్నారు. శ్రీనాథ్‌రెడ్డి గొప్ప జర్నలిస్టు అని, రాయలసీమ కోసం పోరాటం చేసినవారుడు అని చెప్పారు. హైదరాబాద్‌కు వచ్చి జర్నలిస్టుల సంక్షేమం కోసం తనతో చర్చించిన విషయం గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పంచాంగాన్ని నమ్మాలి: చంద్రబాబు

≫రని చెప్పారు. రాబోయే రోజులు ఎలా ఉండబోతున్నాయో ప్రజలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీర్పు ద్వారా ముందేచెప్పారని అన్నారు.ప్రజలిచ్చిన తీర్పు మామూలు తీర్పుకాదు.ఎన్ని సమస్యలు సృష్టించినా భయపెట్టినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు తిరుగుబాటు చేశారని చెప్పారు.ప్రజాపాలనలో ప్రజాభిప్రాయం ప్రకారం నడుచుకోవాల్సి నవారు నియంతృత్వ పాలన సాగిస్తున్నారు.బాధ్యతతో ప్రవర్తించకుండా బరితెగించి వ్యవహరిస్తున్నారు.ఇక అలాంటి వారి ఆటలు సాగవని ప్రజలు చాటిచెప్పారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగాబాగా వర్షాలు పడి,రైతుల ఆదాయం పెరిగి కుటుంబాలతో వారు సంతోషంగా సుఖంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పన్నుల భారం,పెరిగిన ధరలతో ప్రజలు ఇప్పటికే కష్టాలుపడుతున్నారని తెలిపారు. పంచాంగంలో మరలా ఈ సంవత్సరంకూడా ధరలు పెరుగుతాయని చెప్పారని, దీనిపై మనం పాలకుల్ని నిలదీయాలి,ప్రజలకు అండగా ఉండాలి,పంచాంగం అనేది శాస్త్రోక్తంగా జరిపే ప్రక్రియ,దాన్ని మనం నమ్మాల్సిందేనని స్పష్టంచేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తున్నా అన్నారు.

ఈ సందర్భంగా పార్టీనేతలతో కలిసి చంద్రబాబు నాయుడు ఉగాది పచ్చడి తీసుకున్నారు. తొలుత బ్రహ్మశ్రీ పులుపుల వెంకట ఫణికుమార్ శర్మ పంచాంగ శ్రవణం చేశారు.పంచాంగ పఠనం చేసిన వెంకట ఫణికుమార్ తెలుగుదేశం పార్టీకి రానున్న రోజుల్లో శుభం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా పంచాంగ పఠనం చేసిన పులపుల వెంకటఫణికుమార్ శర్మను.ఇతర పండితులను ఘనంగా చంద్రబాబు సత్కరించారు.

```
SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:22/03/23

DAY - SINGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 474329
2nd Prize Rs.7000/- 12477
3rd Prize Rs.3500/-
12133 18215 28389 29929 37442
47169 81676 92997 96342 98876
4th Prize Rs.200/-
0458 2988 4362 4817 5451 7316 7870
8667 8840 9924
5th Prize Rs.100/-
0325 0933 2580 3673 5848 6226 7448
8232 9221 9933
6th Prize Rs.50/-
0296 1689 3109 4517 5805 7334 9014
0493 1749 3383 4563 5809 7419 9039
0569 1872 3514 4689 6017 7484 9219
0616 1879 3541 4752 6091 7636 9307
0857 1896 3587 4933 6193 7637 9438
0859 1957 3748 5007 6237 7857 9481
1078 1969 3767 5097 6264 8052 9579
1163 1972 3866 5113 6473 8257 9599
1197 2042 3989 5123 6508 8333 9602
1230 2108 4024 5216 6602 8336 9965
1244 2467 4095 5585 6723 8470
1274 2611 4398 5635 6908 8515
1523 2661 4415 5673 6913 8713
1622 2770 4444 5765 6933 8982
1665 2802 4461 5804 7036 8990

DAY - KUIL SERIES Dr No:179
1st Prize Rs.100000/- 672836
2nd Prize Rs.7000/- 09291
3rd Prize Rs.3500/-
24349 35097 35490 42062 59420
61108 72146 81826 86092 99345
4th Prize Rs.200/-
1502 3062 3097 3807 5680 5689 6048
9016 9827 9932
5th Prize Rs.100/-
0466 1654 2189 3126 4254 5458 6708
8435 8617 9570
6th Prize Rs.50/-
0029 0936 2447 3504 5073 7425 8826
0105 1069 2457 3534 5148 7448 8860
0325 1130 2514 3959 5195 7737 8889
0345 1227 2516 4019 5574 7839 8906
0368 1491 2589 4082 5634 7985 8920
0430 1686 2599 4089 5649 8048 8996
0448 1708 2702 4209 5954 8093 9277
0506 1768 2753 4238 6323 8250 9370
0512 1773 2789 4321 6561 8315 9765
0662 1837 2940 4610 6623 8378 9990
0760 1855 3025 4650 6685 8387
0775 2152 3051 4719 7052 8442
0821 2234 3222 4879 7085 8460
0830 2337 3262 4969 7092 8682
0842 2427 3429 5018 7194 8704

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:22/03/23

DAY - ROSA SERIES Dr No:179
1st Prize Rs.100000/- 839452
2nd Prize Rs.7000/- 52294
3rd Prize Rs.3500/-
03106 07146 18874 22010 24956
40286 43605 98463 98980 99346
4th Prize Rs.200/-
0323 0359 1936 2401 2476 2785 5529
5735 5783 6732
5th Prize Rs.100/-
0892 2704 3650 3963 4602 6032 7179
8335 8977 9876
6th Prize Rs.50/-
0012 1209 2483 4314 4917 6643 8663
0238 1268 2535 4325 5308 6726 8865
0283 1412 2607 4403 5451 6750 8968
0342 1604 3161 4470 5491 6863 9142
0426 1685 3244 4501 5492 7291 9412
0451 1689 3272 4525 5738 7384 9432
0480 1729 3278 4529 5853 7395 9526
0482 1732 3324 4562 5909 7614 9537
0548 1798 3418 4590 6059 7787 9778
0669 1873 3565 4693 6154 7813 9825
0860 1877 3577 4771 6157 7957
0923 2024 3668 4774 6236 8037
0963 2255 3942 4777 6562 8222
1014 2365 4132 4862 6574 8449
1154 2477 4149 4878 6605 8653

DAY - DEAR SERIES Dr No:179
1st Prize Rs.100000/- 136943
2nd Prize Rs.7000/- 94800
3rd Prize Rs.3500/-
18754 21815 25111 34882 35557
36928 42618 65501 78676 86324
4th Prize Rs.200/-
0257 0588 0646 4394 4766 5917 7041
8720 8943 9667
5th Prize Rs.100/-
1534 1748 2211 2821 2835 3970 5356
7814 8125 9454
6th Prize Rs.50/-
0333 2476 4127 5471 6582 8122 8790
0370 2553 4129 5653 6738 8132 8837
0584 2571 4253 5716 6864 8325 8927
1085 2617 4390 5721 6883 8396 9075
1329 3106 4566 5779 7079 8429 9266
1479 3223 4703 5850 7101 8448 9313
1575 3227 4724 5963 7280 8493 9354
1595 3317 4785 5976 7287 8554 9361
1640 3321 4849 6034 7487 8560 9660
1663 3842 4852 6153 7527 8649 9899
1838 3880 5039 6172 7557 8704
1867 3896 5192 6186 7579 8727
1943 3921 5252 6190 7600 8742
2293 3950 5322 6482 7796 8771
2455 4107 5408 6576 8111 8785

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:22/03/23

DAY - THANGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 934567
2nd Prize Rs.7000/- 97154
3rd Prize Rs.3500/-
02643 25510 41978 43039 56301
56566 58803 59193 66934 84330
4th Prize Rs.200/-
1021 2246 2496 3748 4550 6554 6914
7316 8326 8336
5th Prize Rs.100/-
0100 0627 2176 2705 4037 4204 4321
4502 6241 7538
6th Prize Rs.50/-
0131 1571 2922 4607 6513 7702 9073
0153 1652 3158 4642 6608 7704 9106
0231 1783 3221 4660 6625 7771 9122
0290 1965 3256 4664 6665 7846 9131
0527 2010 3370 4685 6699 7943 9140
0545 2061 3559 5009 6701 7957 9165
0705 2084 3659 5077 6703 7963 9735
0854 2310 3798 5080 6850 8005 9752
0880 2370 3982 5083 6859 8103 9846
0901 2383 3997 5219 7254 8242 9930
0975 2527 4380 5624 7315 8395
1093 2627 4396 5728 7354 8482
1186 2757 4426 5920 7416 8761
1464 2766 4449 5930 7541 8897
1487 2860 4531 6325 7648 9026

DAY - VAIRAM SERIES Dr No:38
1st Prize Rs.50000/- 358695
2nd Prize Rs.7000/- 29400
3rd Prize Rs.3500/-
27726 32047 49213 52390 55445
59762 61319 65410 78655 97459
4th Prize Rs.200/-
0844 1142 1499 2018 2274 2655 4171
5005 5882 9468
5th Prize Rs.100/-
1093 1306 1532 4264 4663 5655 6134
6429 7108 9382
6th Prize Rs.50/-
0237 1758 3652 4974 6630 7989 9277
0269 1789 3862 4991 6650 8149 9293
0287 1824 4000 5042 6775 8150 9307
0518 1891 4099 5149 6836 8153 9320
0602 2042 4296 5304 6860 8159 9374
0644 2241 4299 5308 6971 8168 9529
0676 2601 4312 5526 7053 8171 9683
1145 2636 4436 5604 7291 8191 9712
1154 3100 4584 5640 7313 8462 9749
1185 3117 4628 5784 7458 8794 9765
1510 3190 4629 5838 7628 8828
1617 3372 4630 5849 7665 8886
1667 3431 4673 6255 7853 8978
1745 3519 4772 6452 7895 8997
1754 3569 4780 6511 7938 9001

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:22/03/23

DAY - NALLANERAM SERIES Dr No:179
1st Prize Rs.50000/- 562196
2nd Prize Rs.7000/- 59104
3rd Prize Rs.3500/-
02322 03035 06282 12396 40026
44134 45424 46672 62846 88905
4th Prize Rs.200/-
0991 2047 2075 2120 3544 4829 5917
5959 6420 9536
5th Prize Rs.100/-
1699 1997 3037 3180 3791 4211 4679
5550 6400 7977
6th Prize Rs.50/-
0128 1247 2728 3921 5272 6991 8893
0272 1426 3098 4019 5281 7161 9002
0315 1514 3109 4059 5325 7241 9151
0363 1524 3190 4079 5446 7331 9207
0463 1651 3258 4311 5498 7371 9400
0536 1681 3277 4413 5549 7383 9423
0537 1754 3278 4498 5572 7408 9585
0563 1776 3406 4599 5934 8218 9693
0652 1880 3540 4666 6172 8223 9862
0728 1959 3556 4786 6284 8485 9914
0737 1963 3608 5009 6386 8517
0760 2066 3803 5022 6561 8524
1070 2506 3866 5121 6829 8631
1210 2574 3897 5158 6830 8808
1242 2633 3911 5251 6904 8858

DAY - MANI SERIES Dr No:38
1st Prize Rs.50000/- 499592
2nd Prize Rs.7000/- 83868
3rd Prize Rs.3500/-
18835 26588 28099 32520 34458
52453 75691 79784 80164 90250
4th Prize Rs.200/-
0338 1716 2056 2866 6180 6736 8231
8245 9334 9899
5th Prize Rs.100/-
2012 2920 3190 4280 4483 5046 5745
6454 8898 9865
6th Prize Rs.50/-
0001 2283 4051 5383 6722 7497 9255
0026 2551 4061 5409 6805 7547 9376
0134 2617 4157 5466 6809 7656 9476
0243 2704 4281 5593 6812 7806 9523
0260 3000 4355 5604 7025 7945 9629
0568 3004 4593 5633 7076 8035 9635
0907 3151 4917 5650 7095 8137 9787
0994 3345 4967 5698 7110 8301 9824
1071 3442 4977 5838 7137 8482 9845
1471 3481 5123 5906 7143 8706 9931
1512 3536 5194 6036 7252 8732
1651 3564 5196 6188 7291 8809
1659 3768 5223 6390 7371 9027
2188 3993 5331 6498 7385 9182
2223 4003 5359 6598 7413 9198

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:22/03/23

DAY - KUMARAN SERIES Dr No:179
1st Prize Rs.50000/- 164549
2nd Prize Rs.7000/- 42634
3rd Prize Rs.3500/-
08723 12531 16252 17261 27625
47230 55768 59283 67660 98109
4th Prize Rs.200/-
0058 3323 3689 3912 3997 4295 5367
6216 7849 8427
5th Prize Rs.100/-
2704 3067 4876 5886 5960 6052 7291
7534 8234 8857
6th Prize Rs.50/-
0065 1628 3577 4738 6035 7757 9248
0230 1854 3606 4758 6094 7904 9300
0258 1978 3755 5092 6268 7938 9307
0279 2049 3938 5101 6317 8169 9445
0296 2165 4035 5105 6456 8181 9472
0376 2332 4050 5129 6462 8185 9666
0417 2623 4289 5225 6634 8340 9769
0617 2698 4337 5229 6637 8355 9841
0666 2858 4486 5256 6844 8413 9904
0722 2972 4499 5332 6885 8450 9925
0747 3133 4542 5371 6906 8465
0755 3233 4587 5460 6954 8553
0955 3316 4609 5634 7071 8730
1202 3348 4639 5831 7086 8834
1311 3497 4676 5982 7750 8865

DAY - VISHNU SERIES Dr No:179
1st Prize Rs.50000/- 243824
2nd Prize Rs.7000/- 85375
3rd Prize Rs.3500/-
01126 09490 11280 12455 24462
28862 42863 50320 87938 93030
4th Prize Rs.200/-
0306 1431 1593 2196 6132 6138 6720
7757 8674 8745
5th Prize Rs.100/-
2163 3106 3327 4223 5286 5344 5376
7146 8019 9196
6th Prize Rs.50/-
0118 1451 2888 4956 6357 8066 9215
0348 1645 2924 4991 6395 8103 9233
0482 1789 3088 5027 6731 8131 9259
0611 1796 3172 5089 6755 8283 9311
0612 1905 3219 5277 6808 8344 9312
0631 2075 3270 5283 6827 8348 9428
0665 2252 3367 5314 6967 8383 9516
0777 2388 3495 5406 7089 8685 9534
1030 2559 3799 5629 7133 8737 9668
1074 2638 4190 5690 7165 8904 9680
1085 2669 4377 5729 7357 8923
1092 2688 4464 5821 7414 8974
1110 2690 4594 5853 7774 8975
1236 2817 4802 5891 7793 9117
1359 2879 4886 6197 8024 9137

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:22/03/23

SWARNALAXMI SERIES Dr No:179
1st Prize Rs.50000/- 625983
2nd Prize Rs.7000/- 35872
3rd Prize Rs.3500/-
13685 24506 35792 37556 42687
55741 63248 64325 89451 94678
4th Prize Rs.200/-
3549 4754 5653 6317 6365 6902 8518
8568 8731 9447
5th Prize Rs.100/-
0245 0382 2078 3730 4255 4773 5857
5862 6833 7108
6th Prize Rs.50/-
0105 1433 3124 4428 5784 6863 8719
0238 1605 3263 4535 5890 7054 8774
0251 1812 3382 4540 5996 7181 9000
0261 1865 3445 4622 6012 7303 9009
0372 1901 3560 4725 6065 7403 9498
0405 1914 3584 4822 6227 7499 9581
0412 2001 3622 4856 6403 7564 9678
0441 2062 3799 5048 6410 7638 9694
0568 2080 3859 5085 6439 7873 9790
0609 2301 4008 5392 6527 7934 9989
0746 2328 4043 5477 6698 7973
1064 2339 4052 5490 6763 8028
1147 2414 4191 5621 6796 8148
1210 2657 4264 5735 6845 8329
1300 2862 4298 5742 6853 8504

DAY - LION SERIES Dr No:38
1st Prize Rs.50000/- 946581
2nd Prize Rs.7000/- 59804
3rd Prize Rs.3500/-
13631 21674 30475 42357 46953
64283 72856 76734 84790 95795
4th Prize Rs.200/-
0636 1058 2248 2865 5880 7583 7766
7816 8030 9714
5th Prize Rs.100/-
2072 2296 2383 3820 6850 7754 9151
9595 9748 9842
6th Prize Rs.50/-
0106 1475 3170 4493 6286 7732 9319
0377 1668 3203 4658 6536 7748 9457
0407 1713 3305 4771 6801 7771 9568
0605 1754 3341 4786 6893 7837 9578
0674 1789 3621 4792 6922 8001 9584
0703 1865 3666 5157 7030 8098 9589
0974 1879 3683 5194 7143 8196 9765
1009 2118 3696 5267 7328 8297 9811
1080 2255 3768 5335 7341 8340 9813
1132 2360 3956 5479 7380 8460 9877
1184 2570 3961 5521 7489 8656
1234 2645 4128 5664 7518 8918
1273 2707 4265 5710 7560 8989
1287 2939 4310 6068 7614 9228
1412 3167 4423 6115 7634 9247
```

# సత్వర కార్యాచరణ

≫భారత్‌లో తాజాగా ఐదు మరణాలు సంభవించాయి. ఛత్తీస్‌ఘర్; ఢిల్లీ, గుజరాత్; మహారాష్ట్ర, కేరళ వంటి రాష్ట్రాల్లోనే వైరస్ మరణాలు సంభవించాయి. వైరస్ ఉధృతిని కట్టడిచేసేందుకు ఆరోగ్యశాఖ చేపట్టిన విధానాలు, ప్రణాళికలపై మోడీ నివేదికలు తీసుకున్నారు. పెరుగుతున్న రాష్ట్రాలపై మరింతగా దృష్టిపెట్టాలని, ఆరాష్ట్రాలను ముందుగానే హెచ్చరించాలని సూచించారు. మాస్క్‌ధారణ వంటి కొవిడ్ ప్రమాణాలు కూడా విధిగా పాటించేటట్లు చర్యలుచేపట్టాలని, అవసరమైన వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలనిసూచించారు. కాగా మొత్తం కేసుల్లో మరణాలు 1.19 శాతం మాత్రమేనని అధికారులు మోడీకి వివరించారు. రోజువారి పాజిటివిటీరేటు 1.09శాతంగా ఉందని, వారం ప్రాతిపదికనచూస్తే 0.98శాతంగా మాత్రమే ఉందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. అయినా కూడా అన్ని రాష్ట్రాలుకేంద్రపాలితప్రాంతాలను అప్రమత్తంచేసామని, కేసులు ఎక్కువగా ఉన్న ఐదారు రాష్ట్రాల్లో మరిన్న జాగ్రత్తలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు.

దేశంలో ప్రస్తుతం కరోనా కేసులు 4.46 కోట్లుగా ఉన్నాయి. క్రియాశీలకేసులు మొత్తం వైరస్‌కేసుల్లో 0.02శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.79శాతంగా ఉంది. ఇప్పటివరకూ 92.05 కోట్లమందికి పరీక్షలునిర్వహించామని, 1,03,831 మందికి గత 24 గంటల్లోనే పరీక్షలుచేసినట్లు అధికారులు నివేదికలు ఇచ్చారు. అలాగే 220.65 కోట్ల వ్యాక్సిన్‌డోసులు వేసినట్లు కూడా వివరించారు. ప్రస్తుతం వాతావరణపరిస్థితుల దృష్ట్యా వచ్చే మార్పులతోకూడా కేసులుపెరుగుతున్నాయని, ప్రత్యేకించి ఇన్‌ఫ్లుయేంజాపై రాష్ట్రాలను అప్రమత్తంచేస్తున్నట్లు ఆరోగ్యశాఖ అధికారులు మోడీకి వివరించారు. సమీక్షలో వైద్యఆరోగ్యశాఖ మంత్రిమన్సుక్ మాండవీయ, ప్రిన్సిపల్ కార్యదర్శి రాజేష్‌భూషణ్, ఐసిఎంఆర్, ఇన్సాకాగ్ ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఇప్పటికే దేశంలోని ఆరు రాష్ట్రాల్లో కేసుల ఉధృతిపై కేంద్ర ఆరోగ్యశాఖ లేఖలు రాసింది. తక్షణ కార్యాచరణ అమలుచేయాలని వైరస్ కట్టడి సన్నద్ధతను పెంచుకోవాలనిసూచించింది.

# బాహుబలి బడ్జెట్

≫భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా హుండీకి రోజువారీగా సమర్పిస్తున్న కానుకల రూపంలో చేకూరే విలువైన ఆభరణాలు, నగదు లెక్కింపు ఏటా వెయ్యికోట్ల రూపాయల నుంచి 1200కోట్లల్లోనే ఉంటుంది. ఇలా హుండీ తరువాత బ్యాంకుల్లో డిపాజిట్లుపై వడ్డీ రూపంలో వచ్చే ఆదాయం, గదుల అద్దెలు, కల్యాణమండపాలు, దుకాణాల అద్దె తదితర వాటి ఆదాయం ఆధారపడి వార్షిక పద్దును రూపొందిస్తున్నారు. గత పదిసంవత్సరాల టిటిడి వార్షిక బడ్జెట్ అంచనాలు పరిశీలిస్తే కలియుగదేవుని ఆదాయం అంతకంతకూ రెట్టింపవుతూ వస్తోంది. 2012-13 సంవత్సరానికి సంబంధించి టిటిడి వార్షిక బడ్జెట్ అంచనాలు 2,010.01కోట్ల రూపాయలు అంచనాతో రూపొందించారు. ఇందులో హుండీ కానుకల ద్వారా 808కోట్ల రూపాయలు ఆదాయం అంచనా వేయగ అందుకు భిన్నంగా అంచనాలు రెట్టింపై 859కోట్ల రూపాయలు ఆదాయం లభించింది. అంచనాలకు మించి అధిక ఆదాయం చేకూరడంతో ఆ ఏడాది సవరించిన వార్షిక బడ్జెట్ 2,160.97కోట్ల రూపాయలు సమకూరింది. 2013-14 వార్షిక బడ్జెట్‌ను 2,248.05కోట్ల రూపాయలు అంచనాలతో రూపొందించారు. అయితే ఆ ఏడాది హుండీ ఆదాయం అంచనాలకంటే తగ్గింది. 832.50కోట్లతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. బ్యాంకుల్లో డిపాజిట్లు ద్వారా వడ్డీరేటు పెరిగి అంచనా 555.20కోట్లు రూపాయలు ఉంటే అధిగమించి 588.50కోట్లు చేకూరింది. దీంతో 2013-14 సవరించిన బడ్జెట్‌తో 2,253.52 కోట్లు ఆదాయం లభించింది. 2014-15 వార్షిక పద్దును 2,401.70కోట్లు రూపాయల అంచనాతో రూపొందించారు. ఆ ఏడాది ఇంచుమించు కొంత అధిక మొత్తంలో ఆదాయం చేకూరింది. ఇక 2015-16 వార్షిక బడ్జెట్‌ను 2,530.10కోట్ల రూపాయల అంచనాతో రూపొందించారు. ఇందులో హుండీ ద్వారా 905కోట్ల రూపాయలు, వడ్డీల రూపంలో 744.91కోట్లు ఆదాయం వస్తుందని అంచనా వేయగా ఊహించినదానికంటే రెట్టింపుగా హుండీ కానుకల ద్వారా 1010కోట్లురూపాయలు, వడ్డీల రూపంలో 768.04కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. సవరించిన బడ్జెట్‌తో ఆ ఏడాది 2,621.49కోట్ల రూపాయలు వార్షిక ఆదాయం టిటిడికి సమకూరింది. 2016-17 వార్షిక బడ్జెట్‌ను 2,678.07కోట్లు రూపాయల అంచనాతో అప్పటి టిటిడి పాలకమండలి, అధికారులు రూపొందించారు. ఇందులో 1,010కోట్లు రూపాయలు హుండీ కానుకలుద్వారా, 778.93కోట్లు వడ్డీరూపంలో సమకూరుతుందని పద్దు తయారు చేశారు. అయితే అప్పట్లోకూడా భక్తులు గణనీయంగా పెరగడం, హుండీ కానుకల రూపంలో 1,110కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. దర్శనాల టిక్కెట్లు విక్రయాల ద్వారా 56లక్షలు రూపాయలు అదనంగా చేకూరింది. దీంతో ఆ ఏడాదికి సంబంధించి సవరించిన వార్షిక బడ్జెట్‌తో 2,812.60కోట్లు లభించింది. ఇక 2017-18 ఏడాదికి సంబంధించి 2,858.48కోట్ల రూపాయల పద్దు అంచనాలతో ఆమోదించగా, ఒక్క హుండీ ద్వారానే 1,110కోట్లు రూపాయలు, వడ్డీరూపంలో 807.72కోట్లు ఆదాయం లభిస్తుందని పద్దు తయారుచేశారు. దీంతో 2018-19 వార్షిక బడ్జెట్‌లో 3,034.04కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. అయితే హుండీ కానుకలు అంచనాకంటే 46కోట్లు రూపాయలు, వడ్డీరూపంలో 54కోట్ల రూపాయలు అధికంగా ఆదాయం లభించింది. ఇక 2019-20 వార్షిక పద్దును 3,116.25కోట్ల రూపాయల అంచనాతో రూపొందించారు. ఈ బడ్జెట్‌లో 1,231కోట్ల రూపాయలు ఒక్క హుండీద్వారానే ఆదాయం గడించవచ్చని అంచనా. ఆ తరువాత టిటిడి వార్షిక బడ్జెట్ అంచనాలను కరోనా మహమ్మారి ప్రభావం తారుమారుచేసింది. పూర్తిగా రెండేళ్ళు వెంకన్న ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపింది. 2020-21 వార్షిక బడ్జెట్‌ను 2,653.67కోట్లతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. హుండీ కానుకల ఆదాయం 400కోట్ల రూపాయలపైగానే గణనీయంగా తగ్గింది. 2021-22 వార్షిక పద్దును 2,937.82కోట్ల రూపాయల పద్దుతో ఆమోదించగా కేవలం హుండీ కానుకల ఆదాయం 1,131కోట్ల రూపాయలు రావచ్చని అంచనా వేశారు. అయితే 933కోట్ల రూపాయలకే పరిమితమైంది. సుమారుగా వందకోట్ల రూపాయలు తగ్గింది. 2022-23 వార్షిక బడ్జెట్‌ను 3,096.40కోట్ల రూపాయలు అంచనాతో పద్దురూపొందించగా, ఇందులో కానుకల రూపంలో హుండీ ద్వారా వెయ్యికోట్లు ,వడ్డీల రూపంలో 668.51కోట్లు అంచనా వేశారు. అయితే కరోనా పూర్తిగానిర్వీర్యం కావడంతో పెరిగిన భక్తుల సంఖ్యకు తగ్గట్లు హుండీ కానుకల ఆదాయం, వడ్డీల రూపంలో ఆదాయం భారీగా సమకూరింది. దీంతో గత ఏడాది వార్షిక బడ్జెట్ సవరింపులతో 4,385కోట్లు రూపాయలు అధికంగా ఆదాయం లభించింది. ఇందులో హుండీ కానుకలు 600కోట్లు రూపాయలు అంచనాలకు అధికంగా చేకూరడంతో వడ్డీకాసుల వెంకన్న ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా నిలిచిపోయాడు. ఇక 2023-24 వార్షిక పద్దు అంచనాలను 4,411.68కోట్లరూపాయలతో ఆమోదించారు. ఈ అంచనాలను అధిగమించే సూచనలు లేకపోలేదనేది టిటిడి వర్గాల అభిప్రాయం.

# ఒకరు మృతి

≫మృతిడి తండ్రి నాగేశ్వరరావు పిర్యాదు మేరకు హత్య మరియ ఎస్‌సి, ఎస్‌టి అత్యచారాల నిరొధక చట్టంలొని వివిద సెక్షన్‌ల క్రింద దాడిచేసిన మద్దాయిలపై కేసు నమెదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్‌పి తెలిపారు. తుని ఏరియ హస్పిటల్‌లొ గాయపడి చికిత్సపొందుతున్న బాధితులతొ మాట్లాడి వారికి ధైర్యంచెప్పి,ప్రభుత్వం పోలిసులు అండగా ఉంటుందని, సంఘటనకు భాద్యులైన ముద్యాయిలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భాదితులకు భరోసాకల్పించారు. శృంగవృక్షం గ్రామాన్ని సందర్శించి,ఘటన జరిగినస్థలాన్ని సందర్శించి,బాదిత కుటుంబాలని పరామర్శించి, వారికి ధైర్యంచెప్పారు. దాడి చేసిన వారిని త్వరలోనే పట్టుకుంటామాన్నారు. ఈకార్యక్రమంలొ ఎస్‌పి (అడ్మిన్) పి.శ్రీనివాస్, ఎస్‌బి డిఎస్‌పి ఎం.అంబికాప్రసాద్,ఎస్సిఎస్టిసెల్ డిఎస్‌పి బి అప్పారావు, తదితరులు ఉన్నారు.

## వారం - వర్జ్యం

**23-3-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాభాద్ర
విదియ రా.08-18; రేవతి సా.04-02
వర్జ్యం లేదు
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారులకు లాభదాయకం.

**వృషభం:** ఖర్చులు అధికం. అనుకున్న పనులు కాకపోవచ్చు, ఓర్పు అవసరం.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. అధికారులను కలుస్తారు.

**కర్కాటకం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి ఉద్యోగులకు లాభదాయకంగా ఉంటుంది.

**సింహం:** గృహ లాభం. శుభ కార్యాలకు అధిక ధనం ఖర్చు చేస్తారు.

**కన్య:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**తుల:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. ప్రయాణ సూచనలున్నాయి.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**ధనుస్సు:** రుణాలు చేస్తారు. సామాన్యంగా ఉంటుంది.

**మకరం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. రుణాలు చేయాల్సి వస్తుంది.

**కుంభం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉన్నత పదవి లభిస్తుంది.

**మీనం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

23-03Pg3exHMNWJQEBPGOL:Layout 1 3/23/23 12:48 AM Page 1



# శివయ్య సన్నిధిలో ఉగాది సంబరాలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో కలశ పూజ నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,మార్చి 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో తెలుగుసంవత్సరాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. పూల సొబగులు, విద్యుత్ దీపాలంకరణలతో ఆలయం దేదీప్యమానంగా మారింది. బెంగుళూరుకు చెందిన ప్రత్యేక పూల డెకరేషన్ కళాకారులచే ఆలయంలో ఏర్పాట్లు చేశారు. గత మూడేళ్ళుగా దేవాదాయశాఖ ఆంగ్ల సంవత్సరాదికి స్వస్తి చెప్పారు. ఆలయాల్లో తెలుగుసంవత్సరాదిని ఘనంగా నిర్వహించాలని సంప్రదాయ కళలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఇఒ వికె సాగర్‌బాబుస్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ప్రత్యేక శ్రద్ధ వహించారు. తెలుగుసంవత్సరాది సందర్భంగా నాలుగుమాడావీధులతో పాటు అనుబంధ ఆలయాల్ని చక్కగా ముస్తాబు చేశారు. నాలుగు మాడావీధుల్లో తెలుగుతనం ఉట్టిపడే విధంగా నిత్యకళ్యాణం పచ్చతోరణంలా తీర్చి దిద్దారు. వీధుల్లో మామిడి తోరణాలు, అరటి చెట్లతో ముస్తాబు చేసారు. తెలుగుతనాన్ని ఉట్టిపడే విధంగా తీర్చి దిద్దారు. ఆలయంలోని బిక్షాల గాలిగోపురం, శివయ్యగోపురం,స్థుపద మండపం, దక్షిణ గోపురం, కంచుగడప వద్ద ప్రత్యేక ఏర్పాట్లు ముస్తాబులు చేపట్టారు.ఊరంతా మామిడి తోరణాలు, అరటి చెట్లతో ముస్తాబు చేసి తెలుగు సంవత్సరాది సంబరాలకు సంబంధించి చాటి చెప్పారు. ఇక గోపురాలపై విద్యుత్ దీపాలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా మారింది.

**ఆలయంలో పూజలు,అభిషేకాలు:**

యుగాది సందర్భంగా ఆలయంలో వేకువ జాము నుంచే సందడి చోటు చేసుకుంది. స్వామి వారి గర్భాలయం ఎదురుగా బంగారు ధ్వజస్థంభం ఆలయం వద్ద ప్రత్యేకంగా కలశం ఏర్పాటు చేసి పూజలు జరిపించారు.ఆలయ అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ సూచన మేరకు అలంకార గురుకుల్ రాజేష్, వరదా గురుకుల్ పర్యవేక్షణలో వేదపండితులు ఆర్చకులు పూజా కార్యక్రమాల్ని చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో స్వామి అమ్మవార్లను సింహాసనం వాహనంలో ప్రతిష్టించి ప్రత్యేక అభిషేకాలు జరిపారు. కన్నుల పండువగా సాగిన అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. స్థానిక భక్తులే కాకుండా తమిళనాడు, కర్నాటకల నుంచి వచ్చిన భక్తులు కూడా అభిషేక సేవల్లో పాల్గొన్నారు.


తెలుగుసంవత్సరాది సంద ర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేసిన అధికారులు వచ్చిన ప్రతిభక్తునికి సుదర్శనం ఏర్పాటుచేసారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద యుగాదిపచ్చడి పంపిణిని ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాల్ని ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రారంభించారు. ఇక సాయంత్రం స్వామి సన్నిధి వద్ద 'పంచాంగ శ్రవణం' కార్యక్రమా లను మారుతీ ప్రసాద్ శర్మ పఠించి వినిపించారు. ఈ కార్య క్రమాల్లో ఆలయ ఇఒ వి కె సాగర్‌బాబు, ఆలయ ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తది తరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాల్లో ఉదయం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి దంపతులు,వారి తనయ బియ్యపు పవిత్రారెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీని వాసులు, సభ్యులు, పాల్గొన్నారు.ఏర్పాట్లను ఆలయ ఎసి ఎన్ మల్లికార్జున్ ప్రసాద్,ఎఇఒ సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుదర్శనం, వెంకటముని, హరి యాదవ్, పిఆర్ఒ శ్రీనాధ్ పర్యవేక్షించారు.

# ఒకేచోట ఉష్ణకవచంలో 36 ఉపగ్రహాలు

## ఎల్‌విఎం3 రాకెట్ ప్రయోగానికి నేడు లాంచ్ రిహార్సల్స్

## 26న షార్ నుంచి ప్రయోగానికి సిద్ధం



హీట్‌షీల్డ్‌లో ఉపగ్రహాలను అమర్చిన శాస్త్రవేత్తలు

**శ్రీహరికోట (తడ), మార్చి 22 ప్రభాతవార్త:** భారత బాహుబలి రాకెట్ 36 ఉపగ్రహాలతో నింగికి చేరుకోవడానికి ఇస్రో శాస్త్రవేత్తలు అంతా సిద్ధం చేశారు. ఈ నెల 26న ఉదయం 9 గంటలకు షార్‌లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. భూమికి 600 కిలోమీటర్ల దూరంలోని లోఎర్త్ ఆర్బిట్‌లో యూకేకి చెందిన 36 ఉపగ్రహాల శ్రేణిని రాకెట్ విడిచిపెట్టేలా శాస్త్రవేత్తలు ప్రణాళికలు సిద్ధం చేశారు. అమెరికాకు చెందిన వన్‌వెబ్ సంస్థ 582 ఉపగ్రహాలను అంతరిక్షంలోని వివిధ కక్ష్యలలో ప్రవేశపెట్టి ప్రపంచంలోని పలు దేశాలకు ఇంటర్నెట్ సేవలు అందించనుంది. ఇందులో భాగంగా మన దేశానికి చెందిన ఎన్ఎస్ఐఎల్‌తో ఒప్పందం కుదుర్చుకొని 72 ఉపగ్రహాలను ఇస్రో ద్వారా ప్రయోగించుకోవడానికి ఏర్పాట్లు చేసుకుంది. ఇందులో భాగంగా తొలి 36 ఉపగ్రహాలను గత ఏడాది అక్టోబర్ 23న ప్రయోగించగా, మరో 36 ఉపగ్రహాలను ఈ నెల 26న ప్రయోగిస్తున్నారు. యూకే ఈ ఒప్పందం కారణంగా ప్రపంచంలో వివిధ దేశాల అవసరాలు తీర్చడం, తద్వారా వాణిజ్య లాభాలను మెరుగుపరచుకోవడం లక్ష్యంగా పనిచేస్తోంది. ఆ దేశానికి చెందిన వన్‌వెబ్ సంస్థ ఇందులో ప్రధాన భాగస్వామి. దీనికి మన దేశానికి చెందిన కొన్ని సంస్థలు కూడా భాగస్వాములై ఉన్నాయి. భారతదేశంలో ఇటీవల రాకెట్ విజ్ఞానం అభివృద్ధి చెందడం, 5వేల కిలోల కన్నా ఎక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను అలవోకగా అంతరిక్షంలోకి పంపించుకునే సామర్థ్యం కలిగిన రాకెట్లు ఇక్కడ తయారవుతుండటం వల్ల వన్‌వెబ్ వంటి అతిపెద్ద సంస్థలు కూడా ఇస్రో వైపు మొగ్గుతున్నాయి. 72 ఉపగ్రహాల ప్రయోగానికి రూ.వెయ్యి కోట్లు ఇప్పటికే ఒప్పందం పూర్తి చేసుకున్న కారణంగా ప్రస్తుత రాకెట్ ప్రయోగం విజయవంతమైతే మరిన్ని ఉపగ్రహాలను కూడా ఇక్కడి నుంచి ప్రయోగించుకోవచ్చని స్పష్టమవుతోంది. ఇదిలావుంటే శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగ సన్నాహాల్లో వన్‌వెబ్ నిర్వాహకులు ఇస్రో శాస్త్రవేత్తలు తుది ఏర్పాట్లు చేస్తుండగా రాకెట్ ప్రయోగానికి 24 గంటల ముందు కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నారు. ఆలోగానే ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ స్వయంగా షార్‌కు వచ్చి రాకెట్ ప్రయోగాన్ని స్వయంగా వీక్షించనున్నారు.

# పదవులకే వన్నెతెచ్చిన మహనీయుడు స్వర్గీయ గొట్టిపాటి

## ఘనంగా గొట్టిపాటి 26 వ వర్ధంతి కార్యక్రమాలు



**అద్దంకి రూరల్, మార్చి 22, ప్రభాతవార్త:** కొందరికి పదవులు అలంకారమవుతాయి.. కాని స్వర్గీయ మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు తన పదవులకే వన్నె తెచ్చిన మహనీయుడని వక్తలు కొనియాడారు. దివంగత గొట్టిపాటి హనుమంతరావు 26వ వర్ధంతి కార్యక్రమాలను బుధవారం గొట్టిపాటి స్వగ్రామమైన యద్దనపూడి, నియోజకవర్గ కేంద్రమైన అద్దంకి, సంతమాగులూరు, బల్లికురవలలో ఘనంగా నిర్వహించారు. అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌తో పాటు హనుమంతరావు సోదరులు వెంకట సుబ్బయ్య, రాంబాబు, కమల కిషోర్(బాబి), గొట్టిపాటి భరత్‌లు వారి స్వగ్రామమైన యద్దనపూడిలోని వారి పొలంలోని దివంగత మాజీ మంత్రి తన పెదనాన్న గొట్టిపాటి హనుమంతరావుతోపాటు అక్కడే ఉన్న తన తండ్రి దివంగత గొట్టిపాటి శేషగిరిరావుల సమాదులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని గొట్టిపాటి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జె.పంగులూరు, కొరిశపాడు మండలాల టీడీపీ నాయకులు రావూరిరమేష్, జాగర్లమూడిజయకృష్ణ, పంగులూరు మాజీ జడ్పీటీసీ కర్రి సుబ్బారావు, గొట్టిపాటి చౌదరి బాబు, కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సమదేవుడు, గురబాబు, పంతులు శ్రీను, చెన్నుపాటి హరిబాబు, ఉన్నం రవి గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

**అద్దంకిలో....**

అద్దంకి తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సర్గీయ గొట్టిపాటి హనుమంతరావు 26వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో గొట్టిపాటి హనుమంతరావు, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ దివంగత గొట్టిపాటి హనుమంతరావు ఆమాన్య రైతు కుటుంభంలో జన్మించి మార్టూరు భూ తనకా బ్యాంకు ఛైర్మన్‌గా, సంతమాగులూరు సమితి అధ్యక్షులుగా, శాసనసభ్యులుగా, ప్రకాశం జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా, రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మాత్యులుగా పనిచేసి ఆయా పదవులకే ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత గొట్టిపాటిదన్నారు. ఆయన స్పూర్తిగా పనిచేస్తున్న అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌కు అందరం అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు.

**సంతమాగులూరులో...**

దివంగత మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు 26వ వర్ధంతి కార్యక్రమాలు సంతమాగులూరు మండలం పుట్టవారిపాలెం కూడలిలలో మండల తెలుగుదేశం పార్టీ నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కూడలిలోని హనుమంతరావు కాంశ్య విగ్రహనికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దివంగతనేత హనుమంతరావు సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అవినీతి మచ్చ ఎరుగని మహానాయకుడు దివంగత గొట్టిపాటి హనుమంతరావు అన్నారు. ఈ సందర్భంగా వందలాది మందికి అల్పాహారం పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, వినుకొండ నియోజకవర్గ పార్టీ పరిశీలకుగు దూపాటి ఏసోబు, తెలుగు రైతు నాయకులు తేలప్రోలు రమేష్, మండల పార్టీ అద్యక్షులు గాడిపర్తి వెంకట్రావు, మాజీ ఎంపీపీ సన్నెబొయిన ఏడుకొండలు, బండివారిపాలెం మాజీ సర్పంచ్ పసుపులేటి కోటేశ్వరరావు, మురళి, కొప్పాక కొండలు, కొణికి శ్రీనివాస రావు, కామాను శ్రీనివాసరావు, అద్దంకి వెంకటేశ్వర్లు, పార్టీ సోషల్ మీడియా సభ్యులు గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

**బల్లికురవలో...**

సర్గీయ గొట్టిపాటి హనుమంతరావు 26వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కేంద్రమైన బల్లికురవ కూడలిలలో ఘనంగా జరిపారు. కూడలిలోని దివంగత గొట్టిపాటి హనుమంతరావు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాలకు టీడీపీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, టిడిపి కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.



శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానం

# వేడుకగా ఉగాది ఆస్థానం

## నూతన పట్టువస్త్రాల్లో మెరిసిన వైకుంఠవాసుడు

**తిరుమల,మార్చి 22ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు నూతన సంవత్సరం 'శోభకృత్' నామ ఉగాది పర్వదినం ఆస్థానం బుధవారం ఉదయం కలియుగ వైకుంఠవాసుడు ఆలయంలో వేడుకగా జరిగింది. ఉదయం శ్రీదేవిభూదేవి సమేత మలయప్ప స్వామి వారికి, విశ్వక్సేనులకు విశేష సమర్పణ చేశారు. విమానప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశించారు. ఉత్స వర్లను బంగారువాకిలిలో గరుడాళ్వార్‌కు అభి ముఖంగా సర్వభూపాల వాహనంపై వేంచేపు చేశారు. మరో పీఠంపై సర్వసైనాధ్యక్షుడు విశ్వక్సేనులను వేంచేపు చేశారు. అనంతరం మూలవిరాట్టు వెంకన్నకు, ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేశారు. పంచాంగశ్రవణం జరిగింది. ఉగాది ఆస్థానం ముగిసింది. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఒ సదాభార్గవి, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి అర్చకులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న ఫలపుష్ప ఆకృతులు:**

ఉగాది పర్వదినం సందర్భంగా ఆలయం వెలుపల ముందుభాగంలో, వాహనమండపానికి చేరువలో టిటిడి ఉద్యానవన విభాగం ఏర్పాటుచేసిన ఫల, పుష్ప ఆకృతులు భక్తులను ఆకట్టుకున్నాయి, దశావతారాలు, కొబ్బరిపూలతో అలంకరణలు, పద్మావతి శ్రీనివాసుల కల్యాణఘట్టం, లక్ష్మీదేవితో శ్రీనివాసులు, పౌరాణిక ఘట్టాలుఅద్భుతంగా తీర్చిదిద్దారు.

# రెండు లారీలు ఢీ

## డ్రైవర్, క్లీనర్ మృతి

**కోవూరు(నెల్లూరు), మార్చి22 ప్రభాతవార్త :** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కోవూరు జాతీయ రహదారిపై బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. చెన్నై నుంచి కార్టూన్స్ బాక్స్‌లతో బయలుదేరిన టీఎన్ 88 ఏ 3483 అనే నెంబర్ గల లారీ కావలి వైపు ప్రయాణిస్తుండగా అదే మార్గంలో చెన్నై నుంచి విజయవాడ వైపు ఐరన్ ఫ్రేమ్స్‌తో వెళ్తున్న కేప 01 ఏఎన్ 8849 అనే నెంబర్ గల ట్రాలీ రహదారిపై స్లో కావడంతో వెనుక నుంచి వస్తున్న కార్టూన్ లోడు లారీ వేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో లరీ డ్రైవర్ రాజీవ్, క్లీనర్ శివకుమార్‌లు లారీలోనే ఇరుక్కుని ప్రాణాలు కోల్పోయారు. సమాచారం తెలుసుకున్న కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి ఎస్సై డి. వెంకటేశ్వరరావులు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు.లారీలో ఇరుక్కున్న రెండు మృతదేహాలను తీసేందుకు దాదాపు గంట పాటు పోలీసులు శ్రమించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# వడ్డీల రూపంలో పెరిగిన వెంకన్న ఆదాయం!

**తిరుమల,మార్చి 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు కానుకల రూపంలో సమర్పిస్తున్న హుండీ ఆదాయం, ఆ ఆదాయం బ్యాంకుల్లో డిపాజిట్ల ద్వారా సమకూరే వడ్డీలతో కలిపి స్వామివారి ఆదాయం గణనీయంగా రెట్టింపయ్యింది. తాజాగా 2023-24 వార్షిక బడ్జెట్ ఆమోదించిన వివరాలను బుధవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవన్‌లో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి ,జెఇఒ సదాభార్గవితో కలసి మీడియాకు వెల్లడించారు. కోవిడ్‌కు ముందు ఏడాదికి 1,200కోట్లు రూపాయలు కానుకలుద్వారా లభించగా గత ఏడాది అనూహ్యంగా 1,500కోట్లు రూపాయలు చేకూరింది. బ్యాంకుల్లో ఉన్న టిటిడి డిపాజిట్లపై కూడా వడ్డీరేట్లు పెరిగాయి. టిటిడి చరిత్రలోనే తొలిసారిగా 4,411.68కోట్ల రూపాయల భారీ అంచనాలతో రికార్డుస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ పద్దులో రోజువారీగా హుండీకానుకల ద్వారానే దాదాపు 1,591 కోట్ల రూపాయలు ఆదాయం గడించవచ్చని అంచనావేశారు. ఇక వడ్డీరూపంలో వెయ్యికోట్లు రూపాయలు వరకు ఉంటుంది. ఈ బడ్జెట్ అంచనాలతో టిటిడిలో శ్రీలక్ష్మీశ్రీనివాస మాన్‌పవర్ సొసైటీ క్రింద సేవలందిస్తున్న ఉద్యోగులకు వేతనాలకు 1,532కోట్ల రూపాయలు వ్యయం చేస్తారు. స్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో వసతుల కల్పన, వైద్యం,విద్యకు,ఇంజనీరింగ్ పనులకు,ధర్మప్రచారానికి నిధులు కేటాయించారు. తిరుపతిలో నిర్మాణమవుతున్న శ్రీనివాససేతుకు నిధులు విడుదలచేశారు. తిరుపతిలో నిర్మిస్తున్న శ్రీనివాససేతు ఏప్రిల్ ఆఖరుకు పూర్తిచేసి

**రానున్న మూడునెలలు సిఫార్సు లేఖలు తగ్గించండి: ఛైర్మన్**

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో ప్రారంభిస్తామన్నారు. అలిపిరి నుంచి వకుళమాత ఆలయానికి రోడ్డు నిర్మాణానికి మంజూరు తెలిపారు. వేసవిలో రానున్న ఏప్రిల్,మే,జూన్ నెలలో భక్తుల రద్దీపెరిగే అవకాశం ఉన్నందున సామాన్యభక్తుల దర్శనాలకు ప్రాధాన్యతనిస్తామన్నారు. విఐపిల సిఫార్సులేఖలు బాగా తగ్గించాలని కోరారు. శ్రీవాణి టిక్కెట్లు కూడా 500కి తగ్గిస్తామన్నారు. విఐపిలు స్వయంగావస్తే దర్శనాలను కల్పిస్తామని, ప్రజాప్రతినిధులు కూడా సిఫార్సు లేఖలు తగ్గించాలని కోరారు.

**-రూ.5.25కోట్లతో అదనపు లడ్డూకౌంటర్లు:**

తిరుమలలో భక్తుల రద్దీకి తగ్గట్లు లడ్డూప్రసాదాల అదనపు కౌంటర్లు ఏర్పాటు అవసరమని గుర్తించామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. తిరుపతిలోని ఎస్‌జిఎస్ ఆర్ట్సుకళాశాల ఎడమవైపు మూడో అంతస్తు నిర్మాణం, ల్యాబ్ ఆధునీ కరణ,గ్రంధాలయం, ఇండోర్ గేమ్స్‌భవనాల నిర్మాణానికి 4.71కోట్లు ఖరారు చేశారు. ఏప్రిల్ 5వతేదీ కడప జిల్లా ఒంటిమిట్ట కోదండరామాలయంలో కోదండరామ కల్యాణోత్సవం సందర్భంగ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాలతలంబ్రాలు సమర్పిస్తారన్నారు. సామాన్యభక్తులకు మరింత మెరుగైన సేవలందించేందుకు ప్రాధాన్యతనిస్తామని సుబ్బారెడ్డి తెలిపారు.

# తెలుగుప్రజలకు ఉగాది ఆనందం వెల్లివిరియాలి

## మాజీమంత్రి పేర్నినాని



**తిరుమల,మార్చి 22ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు నూతన సంవత్సరం "శోభకృత్"ఉగాది పర్వదినం తెలుగుప్రజల్లో ఆనందం వెల్లివిరియాలని మాజీమంత్రి పేర్నినాని ఆకాంక్షించారు. ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్ధించినట్లు తెలిపారు. ఉగాది పర్వదినాన నాని కుటుంబ సభ్యులతో కలసి తిరుమల శ్రీవేంకటేశ్వరుని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కన్నుల పండువగా మల్లన్న రథోత్సవం

## రమావాణీసేవిత రాజరాజేశ్వరి అలంకారం



ఆలయ పురవీదుల్లో ఉరేగిన రథోత్సవం

**శ్రీశైలంప్రాజేక్టు,మార్చి22,ప్రభాతవార్త:** శ్రీగిరిక్షేత్రంలో ఉగాది మహోత్సవముల సందర్భంగా నాల్గవవరోజైన బుధవారంనాడు శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేకపూజలు జరిపించబడ్డాయి.ఆ తరువాత ఉదయం గం.8.00 నుండి స్వామివారి యాగశాలలో చండీశ్వరపూజ, మండపారాధనలు, లోక కల్యాణం కోసం జపానుష్టానాలు రుద్ర హోమం నిర్వహించబడ్డాయి.అదే విధంగా ఉదయం 9.00గంటల నుండి అమ్మవారి యాగశాలలో చండీహోమం జరిపించబడ్డాయి.ఉత్సవములో భాగంగా అమ్మవారికి విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు చేయడం జరిగింది. కాగా సాయంత్రం 5.30గంటలకు సాయంకాల పూజలు, జపానుష్టానములు జరిపించబడ్డాయి.

**కన్నుల పండువగా మల్లన్న రథోత్సవం**

ఉగాదిమహోత్సవాలలో భాగంగా బుదువారం సాయంకాలం రథోత్సవంలో సంప్రదాయాన్ని అనుసరించి ముందుగా రథాంగపూజ, రథాంగహోమం, రథాంగబలి, కార్యక్రమాలు జరిపించబడ్డాయి. రథాంగబలిలొ వసంతంతో నింపిన గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, కుంభం (అన్నరాశి)సాత్వికబలిగా సమర్పించబడ్డాయి. తరువాత శ్రీస్వామిఅమ్మవార్ల రథంపైకి వేంచేబు చేయించి రథోత్సవం జరిపించబడింది.ఈ రథోత్సవ దర్శనం వలన సర్వపాపాలు తొలగిపోతాయని, కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడుతోంది. కాగా రథోత్సవం సందర్భంగా రథానికి విశేషంగా పుష్పాలంకరణ చేయడం జరిగింది. రథోత్సవంలో కోలాటం, చెక్కభజన, జానపద పగటి వేశాల ప్రదర్శన,కేరళ కథాకేళి,తప్పెట చిందు,కర్ణాటక జాంజ్, వీరగాసీ, కోమ్ము వాయిద్యం, కన్నడ జానపదడోలు, నందికోలు సేవ, మొదలైన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.

**రమావాణీసేవిత రాజరాజేశ్వరీ అలంకారం**

ఉగాది ఉత్సవాలల్లో చేయబడే శ్రీఅమ్మవారి అలంకారంలో భాగంగా బుదువారంనాడు అమ్మవారి ఉత్సవమూర్తికి రమావాణీ సేవిత రాజరాజేశ్వరీ అలంకారం,అలంకారమూర్తికి విశేషపూజలు జరిపించబడ్డాయి.చతుర్భుజాలు కలిగిన ఈ దేవి పాశం, అంకుశం, పద్మం, చెరుకుగడను ధరించి దర్శనం ఇచ్చారు.ఈ దేవిని దర్శించడం వలన కోరికలు నెరవేరుతాయని, సమస్యలన్నీ తొలగిపోతాయని చెప్పబడుతోంది.

# సీమలో ప్యాసింజర్ రైళ్ల రద్దు పొడిగింపు

## మరికొన్ని దారిమళ్లింపు

**గుంతకల్లు రైల్వే, మార్చి 22 ప్రభాతవార్త :**రాయలసీమ ప్రాంతంతోపాటు, నైరుతి రైల్వేలలో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనుల కారణంగా ఇప్పటికే రద్దు చేసిన పలు రైళ్లను ఈనెల ఆఖరు పొడిగించడంతోపాటు, మరికొన్ని రైళ్లను దారి మళి ంచి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నంద్యాల-కడప-నంద్యాల మధ్య తిరిగే నెంబర్ 07284/85 ప్రత్యేక ప్యాసింజర్ రైలును, గుంతకల్లు-రాయచూరుల మధ్య తిరిగే నెంబర్ 07799 ప్రత్యేక ప్యాసింజర్ రైలును, బీజాపూర్-రాయచూరుల మధ్య తిరిగే నెంబర్ 07663 ప్రత్యేక ప్యాసింజర్ రైలు సర్వీసుల రద్దును ఈ నెల 31 వరకు పొడిగించారు. అలాగే రాయచూరు-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్07800, రాయచూరు నుంచి బీజాపూర్ వెళ్లే నెంబర్ 07664 ప్రత్యేక ప్యాసింజర్ రైళ్ల రద్దును ఏప్రిల్ 1 వరకు పొడిగించామన్నారు. వీటితోపాటుగా, బెంగుళూరు-ధర్మవరం-బెంగుళూరులకు ఏప్రిల్ 01, 06, 29 తేదీల్లో బయల్దేరాల్సిన నెంబర్ 06595/96 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా రద్దు చేశారు. ఈ నెల 31న శుక్రవారం పూరి నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 22883 పూరి గరీబ్ రథ్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును నంద్యాల, యర్రగుంట్ల, రేణిగుంట, జోలార్‌పేట, హెబ్బల్, బన్సవాడిల మీదుగా మళ్లించారు. అలాగే ఎల్‌టిటి ముంబై నుంచి కోయంబత్తూరు (ఈ నెల 31న బయల్దేరాల్సిన) నెంబర్ 11013 కుర్లా ఎక్స్‌ప్రెస్ రైలును గుంతకల్లు, రేణిగుంట, జోలార్ పేట, సేలం మీదుగా మళ్లించారు.

వార్త


ప్రారంభంలో ప్రతీకారం తృప్తిగా, తీయగా ఉంటుంది. ముందుకెళ్లే కొద్దీ అది వగరుగా, చేదుగా విషతుల్యమవుతుంది.

-మిల్టన్

# మద్యాన్ని అరికట్టే మార్గమే లేదా?

ధర్మాధర్మాలు తెలియనివి కావు. ఒకటి వంటపట్టడం లేదు, మరొకటి వదిలిపెట్టడం లేదు అన్నట్టుగా ఉంది మద్యం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. మద్యం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో ఎన్ని లక్షల కుటుంబాలు ఈ మద్యం రక్కసికోరల్లో చిక్కుకుని చితికి పోతున్నాయో పాలకులకు తెలియంది కాదు. అయినా పాలకులు ఈ వ్యాపారాలను వదలిపెట్టలేకపోతున్నారు. ఈపార్టీ ఆపార్టీ అని కాదు ఏ పార్టీ అధికారంలోకి వచ్చి నా ఈ మద్యం వ్యాపారం ఆగడం లేదు. అంతకంతకూ పెరిగిపోతున్న మద్యాదాయమే మహాప్రసాదంగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. దేశంలో పెరుగుతున్న నేరాలుఘోరాలకు ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు మద్యమే ప్రధాన కారణాల్లో ఒకటనేది కాదనలేని వాస్తవం. మానవజాతిని పట్టిపీడిస్తున్న రక్కసిని పారద్రోలేందుకు గతంలో కూడా ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. జాతికి మహాత్ముడు అందించిన అమృత సందేశం ఈ మహ్మమారిని కూకటివేళ్లతో పెకిలించివేయాలనేదే. ప్రతి ఏడాది క్రమం తప్పకుండా మహాత్ముని వర్ధంతి ఎంతో అట్టహాసంగా చేసుకునే పాలకులు మద్యాన్ని ప్రోత్సహించి పోషిస్తున్నారంటే ఏమనుకోవాలి? సంపాదనకు ఎన్నో మార్గాలుంటాయి. వ్యక్తులకు కానీ, సంస్థలకు కానీ అందులోనూ ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రభుత్వాలకు మరింత కీలకబాధ్యత ఉంటుంది. ఒకపక్క ప్రజాసంక్షేమం కోసం ఆరోగ్యం కోసం అభ్యున్నతి కోసం వేలాదికోట్ల రూపాయలు డబ్బు ఖర్చుపెడుతూ మరోపక్క మద్యం సేవించి ఆరోగ్యం పాడు చేసుకునే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తే ఎవరిని నిందించాలి? ఇదంతా ఒక ఎత్తు అయితే మద్యం మత్తులో జరుగుతున్న నేరాలు ఘోరాలు అన్నీ ఇన్నీ కావు. మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు తదితర నేరాల్లో నిందితుల్లో తొంభైశాతం పైగా మద్యం మత్తులో ఉన్న వారే. ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసులో కానీ, ఆ తర్వాత హైదరాబాద్ శివార్లో జరిగిన దిశ అత్యాచార, హత్యకేసులో కానీ నిందితులు మత్తులో తూలుతున్నవారే. మొన్న హైదరాబాద్ శివార్లో తోటి స్నేహితుడిని ఒక యువతి కోసం దారుణంగా అత్యంతకిరాతకంగా చంపిన కేసులో కూడా నిందితుడు మద్యం మత్తులోనే ఉన్నాడు. చంపడమే కాదు అవయవాలు కోసేశాడు. గుండెబయటికి తీశాడు. ఇంత దారుణానికి కర్కశంగా మద్యం మత్తు తోడైందని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. అంతకు ముందు మద్యం మత్తులో సొంత కూతురుపైనే అత్యాచారానికి పాల్పడిన ఒక కర్కోటక తండ్రికి న్యాయస్థానం ఇరవైఏళ్లు కారాగార శిక్ష విధించింది. ఇలా ఒకటి కాదు రెండు కాదు నిత్యం ఎక్కడో ఒక చోట జరుగుతూనే వున్నాయి. ఇదంతా ఒక ఎత్తు అయితే ప్రమాదాల విషయం చెప్పనక్కర్లేదు. దేశవ్యాప్తంగా ఇటు రాష్ట్రాల్లో కాని జరుగుతున్న ప్రమాదాల్లో అధికశాతం మద్యం మత్తుకు సంబంధించినవే. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ అన్యం పుణ్యం ఎరుగని అమాయకులను బలితీసుకుంటున్నారు. లక్షలాది కుటుంబాల్లో చిత్తుపెడుతున్నారు. హైదరాబాద్ నగర, దాని పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న ప్రమాదాలను పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. బాధిత కుటుంబాలు ఏళ్లతరబడి కోలుకోలేకపోతున్నాయి. ఎవరు ఎన్ని సంతాపాలు తెలిపినా ఎన్ని ఓదార్పేమాటలు చెప్పినా పోయిన ప్రాణాలు తిరిగి రావు. వారి గర్భశోకాన్ని తీర్చలేం. ఆమధ్య హైదరాబాద్‌లో పగలంతా పనితో అలసిపోయి రోడ్డుపక్కనే ఉన్న తన చిన్న షాపులో నిద్రిస్తున్న యువకుడిని తాగిన మత్తులో కారును నడిపి పొట్టన పెట్టుకున్నాడు మరో యువకుడు. భర్తను కోల్పోయిన ఆ ఇల్లాలి దుఃఖం మాటల్లో తీర్చగలమా? ఇక ఇంటిముందు కూర్చుని ముచ్చటించుకుంటున్న ఒక కుటుం బంపై వాహనం దూసుకెళ్లి నలుగుర్ని పొట్టన పెట్టుకున్న సంఘటన కడప జిల్లాలో జరిగింది. ఇక మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నవారిపై పోలీసులు కేసులు పెట్టి జరిమానా కట్టించి, శిక్షలు వేయిస్తున్నా అవేమీ ఆగడం లేదు. మొన్నమొన్నే నాల్గోసారి పట్టుబడిన వ్యక్తికి న్యాయస్థానం రెండునెలల జైలుశిక్ష కూడా విధించింది. ఇక మద్యం తాగడం వల్ల ఎన్ని లక్షలమంది అనారోగ్యం పాలవుతున్నారో పాలకులకు తెలియంది కాదు. ఇన్ని అనర్థాలకు కారణమైన ఈ మద్యాన్ని పారద్రోలేందుకు పాలకుల మనసు ఒప్పుకోకపోవడం దురదృష్టకరం. మద్యపాన నిషేధం అమలులో ఆచరణలో ఎన్నో కష్టనష్టాలు ఉన్నాయని, ప్రధానంగా పొరుగు రాష్ట్రాల్లో నిషేధించకుండా తెలుగురాష్ట్రాల్లో నిషేధిస్తే ఆశించిన ప్రయోజనాలు నెరవే రవనేది ఒక వాదన. అది వాస్తవమే కావచ్చు. అక్కడ నుంచి మద్యం వ్యాపారులు నిషేధించిన రాష్ట్రానికి ఈ మద్యాన్ని తరలించవచ్చు. ఎక్కడో ఒక చోట మొదలు కావాలి. ఆ ప్రారంభం తెలుగురాష్ట్రాల్లో ఎందుకు కాకూడదో ఆలోచించాలి. మద్యపాన నిషేధం మొట్టమొదటిసారి అమల్లోకి వచ్చినప్పుడు అప్పుడు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో 16 ఆంధ్రాజిల్లాల్లో విజయవంతంగా నిషేధాన్ని అమలు చేశారు. మద్యపానం వల్ల ఎదురయ్యే కష్టనష్టాల గురించి వివరించేందుకు పెద్ద ప్రయత్నమే చేశారు. మద్యం రక్కసికి తావులేదనే పరిస్థితిని తీసుకొచ్చారు. ఆ తర్వాత మద్యనిషేధం ఎన్నికల నినాదంగా మిగిలిపోయింది. దశలవారీగా తగ్గిస్తామని వేదికలెక్కి ఉపన్యాసాలిచ్చిన పెద్దలే అంచలంచెలుగా విస్తరిస్తున్నారు. జూదం, వ్యభిచారం, మత్తుపదార్థాలు, లాటరీలాంటి ప్రభుత్వ ఆదాయ వనరులు కారాదని రాజ్యాంగంలోని 47వ నిబంధన స్పష్టం చేస్తున్నది. అటు రాజ్యాంగాన్ని కాని ఇటు ప్రజారోగ్యాన్ని పట్టించుకోకుండా ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాదాయమే పరమార్థంగా పాలకులు వ్యవహరించడం అత్యంత బాధాకరం.

అతి తక్కువగా అధికారం చెలాయించేది ఉత్తమ ప్రభుత్వం. అతి ఎక్కువ వసతులు సమకూర్చేది అత్యుత్తమ ప్రభుత్వం.



వాల్ట్ విట్‌మన్

ప్రతి వ్యక్తి కన్నీటిని తుడవటమే ప్రభుత్వం చేయవలసిన కార్యక్రమం.



స్వామి వివేకానంద

# ప్రజావాక్కు

### దౌర్జన్యాలకు స్వస్తి పలకాలి

**ఎక్కడైనా,** ఎప్పుడైనా హింసను ప్రోత్సహించే రాజకీయాలు ఎల్లకాలం సాగవని గతంలో జరిగిన కొన్ని సంఘటనలు నిరూపించాయి. చరిత్రలో ఎంతోమంది హింసామార్గాన్ని అవలంబించి, కొంతకాలంపాటు ఎదురులేకుండా తమపలుకుబడిని పెంచుకున్నా, చివరికి ఘోర పరాజయం పాలుకావడం ఎన్నో చోట్ల మనకు కనిపిస్తుంది. దౌర్జన్యాలకు పాల్పడుతూ హింసను ప్రోత్సహించే వారివల్ల ప్రజలు భయాందోళనలకు గురవుతారు. స్వల్పకాలిక ప్రయోజనాలకోసం రాజకీయవాదులుఆడే నాటకం ఎంత దారుణంగా ఉంటుందో స్పష్టమవుతుంది. వీరివల్ల దేశానికి కలిగే నష్టం అపారమైనది. ఇప్పటికైనా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని హింసారాజకీయాలకు స్వస్తి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయ నాయకులు తమ నాయకత్వ లక్షణాలను, రాజకీయ చాతుర్యాన్ని హింసామార్గంవైపు కాకుండా అహింసాపద్ధతుల వైపు మళ్లిస్తే దేశం బాగుంటుంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### సర్టిఫికెట్‌లో సవరణలు

**తెలంగాణ** రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగులు, వివిధ ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకుంటున్నారు. వారి సర్టిఫికెట్లలో కొన్నిచోట్ల ఇంటిపేరు, అభ్యర్థి పేరు, ముందు, వెనకాల పేర్లు, ఇంటి పేర్లుగా ఉన్నాయి. వాటిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా సవరించాలి. లేదా ఏదైనా న్యాయవాది నుండి అఫిడవిట్‌లో వివరాలు రాసుకుంటే సరిపోయే విధంగా ప్రభుత్వం ఒక జీవో జారీ చేయాలి. దరఖాస్తుదారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.

-రాపాక రవీందర్, జనగం

### సెల్‌ఫోన్ మాట్లాడుతూ ప్రయాణం

**రాష్ట్రవ్యాప్తంగా** ఇటీవల కాలంలో జరుగుతూ ఉన్న అనేక రోడ్డు ప్రమాదాలకు కారణం అధికంగా సెల్‌ఫోన్ వాడుతూ వాహనాలు నడపడంప్రమాదాలకు కారణాలుగా సర్వేలు చెబుతున్నాయి. సంబంధిత అధికారులు పెనాల్టీలు విధించకపోవడం, ట్రాఫిక్‌సిగ్నల్ వద్దకూడా ఫోన్ మాట్లాడినా జరిమానా విధించకపోవడం. కారు ప్రయాణం చేసే వారు గంటల తరబడి ఫోన్ మాట్లాడుతూ మృత్యువాత పడిన సంఘటనలు కోకొల్లలు. ఆర్టీసీ బస్ డ్రైవర్లు కూడా అధికంగా ఫోన్ మాట్లాడుతూ బస్‌లను తోలుతూ ఉన్నారు. అధికారులు స్పందించి సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారి మీద చర్యలు తీసుకోవాలి.

-కె. సతీష్‌రెడ్డి, జడలపేట, భూపాలపల్లిజిల్లా

### ఆత్మవిమర్శ చేసుకోవాలి

**ఎప్పటిలానే** ఈసారి కూడా లోక్‌సభ సమావేశాలు పక్కదారి పడుతున్నాయి. సమావేశాలను ఇలా పక్కదారి పట్టించడానికి చట్టసభ సభ్యులకి ఏదో ఒక పనికిమాలిన అంశం దొరుకుతూనే ఉంటుంది. ఆ అంశం ప్రజలకు అసలు ఉపయోగపడేదై ఉండదు. ఈదఫా లండన్‌లో రాహుల్‌గాంధీ అన్నమాట. ఆ మాటను పట్టుకుని అధికార బిజెపి సభ్యులు చాలా గొడవ చేస్తున్నారు. ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారు. అనవసర రాద్ధాంతం చేస్తూ ప్రతిపక్ష పార్టీని విమర్శిస్తున్నారు. తమవైపు చూస్తున్న మూడువేళ్లను గమనించకుండా ఎదుటివారివైపు వేలును చూపుతున్నారు. వివాదస్పద వ్యాఖ్యలు చేయడంలో బిజెపి నాయకులకి మించిన వారు మరో పార్టీలో లేరని అందరికి తెలుసు.

-మిథునం, హైదరాబాద్

### అటకెక్కిన ఆసరా?

**రాష్ట్రాభివృద్ధి,** వై.ఎస్.ఆర్ ఆసరా పథకం కింద 2019కు ముందు స్వయం సహాయక బృందాలు తీసుకున్న రుణాలను నాలుగు వాయిదాలలో చెల్లిస్తామని ప్రతిపక్ష నేతగా జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. అయినా అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం ఇవ్వలేదు. ఇప్పటివరకు రెండు దఫాలు మాత్రమే ఇచ్చారు. మూడవ వాయిదా గడచిన జనవరి మాసంలో చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం ఆదిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ముఖ్యమంత్రి మాట తప్పరని మహిళలంతా ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. కనీసం రానున్న మార్చి మాసంలో చెల్లించినా మహిళలకుఎంతో ఉపశమనం కలుగుతుంది. ముఖ్యమంత్రి చెల్లింపులకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలి.

-జి.కృష్ణా, ఏలూరుజిల్లా

### చట్టాలు అమలవుతున్నాయా?

**ఉద్యోగుల** వేతనాల చెల్లింపులకు చట్టం చేయాలని ఉద్యోగ సంఘాల నేతలు కోరుతున్నారు. అయితే అసలు చట్టాలు సరిగా అమలు అవుతున్నాయా? న్యాయస్థానం తీర్పులే అమలు కాని దుస్థితి ఉంది. గతంలో లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది? వేల కోట్ల రూపాయల అప్పు తీసుకువస్తున్నా వేతనాల చెల్లింపులు సక్రమంగా జరగడం లేదంటే అది పాలకుల లోపం కానీ చట్టాల లోపం కాదు. బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఎన్నుకుంటేనే పాలన సజావుగా సాగుతుంది. రెండుచేతులతో ఓట్లు వేసి అధికారంలోకి తీసుకువచ్చామని నర్మగర్భంగా చెప్పిన ఉద్యోగ నేతలు ఓసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. దురాశ దుఃఖానికి చేటు అనేది ఉద్యోగుల విషయంలో మరోసారి రుజువైంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రభావాన్ని కోల్పోతున్న అంతర్జాతీయ సంస్థలు!

***సుమారు 85 శాతం వివిధ రంగాల్లో అభివృద్ధి చెందుతున్న భారతదేశం మూడవ వంతు జనాభా కలిగి 75 శాతం వ్యాపార సామర్థ్యం కలిగిన ఈ జి-20 దేశాలకు నాయకత్వం వహిస్తున్న నేటి భారతదేశం కొన్ని విషయాల్లో నిర్ణయాత్మక శక్తిగా మారుతుందని భావిద్దాం. వన్ ఎర్త్, వన్ ఫ్యామిలీ, వన్ ఫ్యూచర్ అనే నినాదంతో తలకెత్తుకున్న భారతదేశం ప్రపంచ భవిష్యత్తును మార్చడంలో క్రియాశీలకంగా వ్యవహరించాలి. ప్రస్తుతం ప్రపంచాన్ని పీడిస్తున్న పేదరికం, పర్యావరణ సమస్యలు, ఆకలి కేకలు, ఉగ్రవాదం, ఆర్థిక అసమానతలు, ఆర్థిక మాంద్యం, సైనికపోరు, ఆధిపత్య ధోరణి, నిరుద్యోగం, నీటికొరత, అడవులు నరికివేత, ప్రకృతి వనరుల దోపిడీ, వివిధ కాలుష్యాలు, కుల,మత, జాతి, లింగ,భాషా, ప్రాంతీయ అసమానతలు వంటి సమస్యలపై మంచి అవగాహనతో శాశ్వత ప్రాతిపదికన మంచి నిర్ణయాలుతీసుకోవడం ద్వారా తమ సామర్థ్యాన్ని, సారథ్యాన్ని ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేటట్లు చేయాలి.***



ఐ.ప్రసాదరావు

మనదేశంలో రాజ్యాంగం ప్రకారం ఏర్పాటు అయిన ఎలక్షన్ కమిషన్, కొన్ని స్వతంత్ర ప్రతిపత్తి సంస్థలు ఈ.డి, సిబిఐ, ఇన్‌కంటాక్స్ వంటివి ఇటీవల కాలంలో అధికార పార్టీ ప్రభుత్వాల కనుసన్నల్లో నడుస్తూ, ప్రతిపక్ష పార్టీలు, నేతలను టార్గెట్ చేస్తూ దాడులు చేయడం ద్వారా తమ ప్రభావాన్ని, ప్రమాణాలు కోల్పోతూ జవాబుదారీతనం లేనట్లు, దేశ ప్రజల్లో విశ్వసనీయతను కోల్పోతూ పారదర్శకతకు పాతరవేస్తున్న వేళ అందరూ అవాక్కు అవుతున్నారు. ఇటువంటి పరిస్థితే అంతర్జాతీయ సంస్థలు అయిన ఐక్యరాజ్యసమితి, ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్, వరల్డ్ బ్యాంక్, ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్, యూ.ఎన్.సి.సి.సి. యునెస్కో వంటివి కూడా అభివృద్ధి చెందిన దేశాల అదుపు ఆజ్ఞలతో నడుస్తూ ఇతర దేశాలకు అన్యాయం చేస్తూ, సరైన సమయంలో సరైన న్యాయం చేయడంలో విఫలమవుతూ విమర్శల పాలవుతున్నవేళ, ఇకనైనా తమ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని కోరుకుందాం. కొన్ని విషయాలు పరిశీలిస్తే ముఖ్యంగా ఇటీవల కాలంలో ప్రపంచాన్ని వణికించిన (ఇంకా చెప్పాలంటే) ఇంకా వణికిస్తున్న 'కరోనా వైరస్' ఎలా ఎక్కడ ఉద్భవించింది అనే విషయం డబ్ల్యూహెచ్‌ఓ నేటికీ తేల్చలేకపోవడం తాజా ఉదాహరణ. సహజంగా కరోనా వైరస్ పుట్టిందా, లేక కృత్రిమంగా సృష్టించిందా అని తేల్చలేకపోవడం నిజంగా నేటికీ అందరినీ వేధిస్తున్న ప్రశ్న. ఇదే అదనుగా భావించిన అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డబ్ల్యూహెచ్‌ఓకు నిధులు తగ్గించడంతో నిధుల లేమితో అనేక దేశాల్లో చేపట్టవలసిన ఆరోగ్య కార్యక్రమాలు, వ్యాక్సినేషన్ కార్యక్రమాలు నిలిచిపోయాయి. చైనా కూడా కరోనా విషయంలో సరైన సమాచారం అందివ్వకపోవడం శోచనీయం. ముఖ్యంగా పేద దేశాలు ఆఫ్రికా దేశాల ప్రజలకు ఎంతో నష్టం వాటిల్లిందో చెప్పలేని స్థితి. మన భారతదేశమే గుడ్డిలో మెల్లలా అనేక దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందించింది. అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక సహకారంతో నడిచే ఇటువంటి అంతర్జాతీయ సంస్థల పరిస్థితి నేడు దిక్కుతోచని స్థితిలో ఉంటున్నాయి. దీంతో వీటి లక్ష్యాలు గాలిలో దీపంలా ఉంటుంది. ఇక ప్రపంచ పర్యావరణాన్ని చూసే సంస్థ అయిన యు.ఎన్.సి.సి.సి ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం 'కాప్' సదస్సు నిర్వహిస్తూ ఆయా సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు నేటికీ ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు అమలు చేయడం లేదు. 2012లో కార్బన్ ఉద్గారాలు తగ్గించాలి అని తీసుకున్న క్యోటో ప్రోటోకాల్ నిర్ణయం నేటికీ అమలు జరగడం లేదు. గతంలో ఇరాక్, వియత్నాం, క్యూబా, లిబియా, అఫ్ఘానిస్థాన్, ఇతర కొన్ని గల్ఫ్‌దేశాలపై అమెరికా దాడులు, పెత్తందారీ విధానాన్నిఐక్యరాజ్య సమితి కట్టడి చేయలేకపోయింది. ఇకతాజాగా రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని అరికట్టడంలోకూడా నేటికీ ఐక్యరాజ్య సమితి సరైన చర్యలు చేపట్టలేకపోయింది.




దీంతో ఈ సంస్థపైనా ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతుంది. ప్రపంచ కార్మిక సంస్థ కూడా వివిధ దేశాల్లో కార్మికులకు వ్యతిరేకంగా తీసుకుంటున్న నిర్ణయాలపై నోరు మెదపకుండా ఉంటుంది. పని ప్రదేశాల్లో సరైన సౌకర్యాలు లేకపోయినా, సరైన వేతనాలు ఇవ్వకపోయినా మహిళలు, బాలికలపై దాడులు జరుగుతున్నా, పనిగంటలు పెంచుతూ యాజమాన్యాం శ్రమదోపిడీ చేస్తున్నా, నియమ నిబంధనలు పాటించకున్నా ఐ.యల్.ఓ తగు రీతిలో స్పందించకపోవడంతో ఈ సంస్థ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక ఐ.ఎమ్.ఎఫ్, వరల్డ్ బ్యాంక్ అభివృద్ధి చెందిన దేశాలు చెప్పినట్లు వారి చెప్పుచేతల్లో ఉన్న దేశాలకు ఆర్థిక సహకారం అందించేటట్లు చేస్తున్నారు. అధిక వడ్డీలు విధిస్తూ పేద, మధ్యతరగతి దేశాలకు రుణాలు అందించుట జరుగుతుంది. దీంతో ఆ దేశాలు అన్నీ జీవితాంతం వారి కనుసన్నల్లో నడిచే పరిస్థితి. శ్రీలంక, అఫ్ఘానిస్థాన్, పాక్ దేశాలు తాజా ఉదాహరణలు. ప్రపంచ దేశాలన్నీ ప్రజలు అందరూ సమానంగా అభివృద్ధిసాధించాలి అనే లక్ష్యం కోసం పనిచేసే ఈ అంతర్జాతీయ సంస్థల ఆశయాలు అన్నీ అడియాశలు అవుతున్నాయి. దీని అంతటికి ప్రధాన కారణం ఈ అంతర్జాతీయ సంస్థలు అన్నీ నేటికీ ప్రపంచంలో అభివృద్ధి చెందిన ఐదు లేదా ఆరు దేశాలు ఇచ్చే ఆర్థిక సహకారం మీదనే ఆధారపడి ఉండుట. ఈ సంస్థల ప్రధాన కార్యాలయాలు అన్నీ యూరప్, అమెరికా దేశాల్లో ఉండటమే. దాదాపు అన్ని అర్హతలు ఉన్నా భారత్‌కు భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వకపోవడం గమనార్హం. ఇటువంటి పరిస్థితుల్లో ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా వివిధ రంగాల్లో అభివృద్ధి చెందుతున్న మన భారతదేశం తాజాగా జి-20 ప్రధాన బాధ్యతలు చేపట్టింది. సుమారు 85 శాతం వివిధ రంగాల్లో అభివృద్ధి చెందుతున్న భారతదేశం మూడవ వంతు జనాభా కలిగి 75 శాతం వ్యాపార సామర్థ్యం కలిగిన ఈ జి-20 దేశాలకు నాయకత్వం వహిస్తున్న నేటి భారతదేశం కొన్ని విషయాల్లో నిర్ణయాత్మక శక్తిగా మారుతుందని భావిద్దాం. వన్ ఎర్త్, వన్ ఫ్యామిలీ, వన్ ఫ్యూచర్ అనే నినాదంతో తలకెత్తుకున్న భారతదేశం ప్రపంచ భవిష్యత్తును మార్చడంలో క్రియాశీలకంగా వ్యవహరించాలి. ప్రస్తుతం ప్రపంచాన్ని పీడిస్తున్న పేదరికం, పర్యావరణ సమస్యలు, ఆకలి కేకలు, ఉగ్రవాదం, ఆర్థిక అసమానతలు, ఆర్థిక మాంద్యం, సైనికపోరు, ఆధిపత్య ధోరణి, నిరుద్యోగం, నీటికొరత, అడవులు నరికివేత, ప్రకృతి వనరుల దోపిడీ, వివిధ కాలుష్యాలు, కుల, మత, జాతి, లింగ, భాషా, ప్రాంతీయ అసమానతలు వంటి సమస్యలపై మంచి అవగాహనతో శాశ్వత ప్రాతిపదికన మంచి నిర్ణయాలుతీసుకోవడం ద్వారా తమ సామర్థ్యాన్ని, సారథ్యాన్ని ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేటట్లు చేయాలి. ఇప్పటికే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపుదిద్దుకుంది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముఖ్యంగా అంతరిక్ష పరిశోధనలలో, ఫార్మారంగంలో, సాఫ్ట్‌వేర్ రంగంలో ముందుకు సాగుతున్నది. అయితే కొన్ని అంతర్గత లోపాలు మత పరమైన అంశాలు, అణచివేత ధోరణులు సవరించుకుంటూ, ప్రపంచ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేయడంలో జి-20 సారథ్యంలో మంచి నిర్ణయాలు తీసుకుని అంతర్జాతీయ సంస్థలకు, దేశాలకు దీటుగా భారత్ ఉంటుందని ఆశిద్దాం. జి-20 సారథ్యం ద్వారా ప్రపంచ ప్రజలకు నూతన జవసత్వాలు ఇద్దాం. విశ్వగురు అనే ఆశయం నెరవేరుతుందని అని భావిద్దాం. ●

# నీటిపాలవుతున్న రైతన్న కష్టం

**వెంగల రణధీర్**

దేశానికి అన్నం పెట్టే వ్యక్తి రైతు. రైతులు వ్యవసాయ చేయనిది విశ్వవ్యాప్తంగా నివసిస్తున్న ఏ జీవి కూడా తన మనుగడను సాగించలేదు. కానీ ప్రస్తుతం రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసి మామిడి, వరి, మిర్చి, మొక్కజొన్న, అరటి, జీడి మామిడి, ఇతర పంటలన్నీ సర్వనాశనమైపోయాయి. చేతికి అందివస్తుందన్న పంట ఈదుర గాలులతో మామిడి చెట్లకు ఉన్న కాయలు అన్నీ రాలిపోయాయి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా తట్టుకొని భూమిని నమ్ముకుని జాతికి తిండి పెట్టే రైతన్నలకు ఈ అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బతీసాయి. అప్పు చేసి సాగు చేసే రైతున్నలు మనోధైర్యం కోల్పోయి ప్రాణత్యాగం చేసుకునేటువంటి దుర్భర పరిస్థితులు తెరమీదకు వస్తున్నాయి. పెట్టుబడులు భారీగా పెరిగి కనీస మద్దతు ధర లేకపోయినా ఒకవైపు ఎరువులు పురుగుమందుల ధరలు అధికంగా ఉండటం, మరొకవైపు గిట్టుబాటు ధరలు లేకపోవడం, ఈ రెండు పోను ఆరుగాలం కష్టపడి చెమటోడ్చిన పంట అకాల వర్షంతో నష్టపోతే రైతులు పడేబాధ అంతాఇంతా కాదు. గత నాలుగు రోజుల క్రితం కురిసిన వడగండ్ల వానల వలన చేతుకొచ్చిన పంటలు పూర్తిగా నేలకొరిగాయి. పంటలు నీటిలో కలిసి ముద్దాయ్యాయి. దీంతో రైతులు లబోదిబోమని సంబంధిత పంట పొలాల వద్దనే ఉక్కిరిబిక్కిరిగా ఏడ్చిన రైతులు వేలమంది ఉన్నారు. ఆ పరిస్థితిని చూసి అక్కడిక్కడే ప్రాణాలు వదిలిన రైతులు కూడా చాలా మందే ఉన్నారు. పెద్దలు చెప్పిన మాట పాటించక, ఆర్థిక స్తోమత లేక చదవకుండా తీవ్ర ఇబ్బందులు




ఎదుర్కొంటున్నామని, మా బిడ్డలు ఇలాంటి కష్టాలను అనుభవించవద్దని ఆరుగాలం కష్టపడి పనిచేసి పిల్లల చదువులకు ఇంకా కొన్నిరోజులలో ఫీజులు కట్టే తల్లిదండ్రుల కష్టం నీరుగారిపోయిందని రైతులు వాపోతున్నారు. పిల్లల చదువుల కోసం మళ్లీ ఆ తల్లిదండ్రులు అధికవడ్డీకి అప్పులు తెచ్చి అప్పులపాలు కావాల్సిన పరిస్థితి దాపురించింది. మానవులకు అనుకోకుండా ఏమైనా సంఘటనలు ప్రమాదాలు జరిగితే ఇన్సూరెన్స్ ఉంటుంది. అలాగే పంటలకు కూడా ఇన్సూరెన్స్ ఉంటుంది. భారతదేశ విషయానికొస్తే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ఉండేది. దేశంలో కొన్నిరాష్ట్రాల్లో ప్రస్తుతం కూడా కొనసాగుతుంది. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన పథకం అమలు కాకపోవడం మూలంగా చాలా మంది రైతులు అకాల వర్షాలు, వడగండ్ల వానలు, ఇతర చీడపీడల వలన కలిగేటువంటి నష్టాలను నష్టపరిహారం రూపంలో లబ్ధిచేకూర్చ లేకపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థలు ఉన్నప్పటికీ ప్రైవేట్ సంస్థలను రైతులు నమ్మలేని స్థితిలో ఉన్నారు. కావున రైతులను ఆదుకునే పథకాలు అమలు చేయాలి. నష్టపోయిన రైతాంగ పంటలవివరాలను వ్యవసాయ, రెవెన్యూశాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందించి ఆత్మహత్యలను తగ్గించాలి. ముఖ్యంగా చెప్పాలంటే రైతులు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర ఉండి, అనుకూలమైన వాతావరణ పరిస్థితులుంటే రైతు లాంటి రాజు ఈ ప్రపంచంలో ఎవరూలేరు. రైతు అనేపదాన్ని రాజకీయాల కోసం ఇతర ఏ ప్రయోజనాల కోసం వాడుకోకుండా రైతుల శ్రేయస్సు కోసం ఉపయోగపడే పనులను చేయాలి. ●

# అనూహ్య విజయంతో కొత్త సమస్యలు!

**కైలసాని శివప్రసాద్**

ఉత్తరాంధ్ర, తూర్పు రాయలసీమ, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో అధికార వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓటమి పాలవడం గమనార్హం. ఈ పరిణామంతో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీపై పట్టభద్రులలో ఉన్న వ్యతిరేకత తేటతెల్లమైంది. ఈమూడు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ అనూహ్యంగా ఘనవిజయం సాధించడం చర్చనీయాంశం. తమకు లభించిన ఈ అనూహ్య విజయంతో తెలుగుదేశం పార్టీశ్రేణుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. టి.డి.పి.కార్యకర్తల సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. తెలుగుదేశం పార్టీ సాధించిన ఈ విజయం వెనుక ఉన్న వాస్తవ పరిస్థితులు, భవిష్యత్తులోతమ పార్టీకి ఎదురయ్యే సమస్యలు తలచుకుంటే టి.డి.పి.కార్యకర్తలతో పాటూ తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తుందనేది నిర్వివాదాంశం. ఈ ఎన్నికల్లో మూడు పట్టభద్రుల నియోజకవర్గాల్లో 7,16,664 ఓట్లుపోలవ్వగా వీటిలో 6,63,782 మాత్రమే చెల్లిన ఓట్లుగా పరిగణింపబడ్డాయి. ఈ ఓట్లలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన ఉత్తరాంధ్ర నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు 43.89 శాతంతో 82,967 ఓట్లు, వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థి సీతంరాజు సుధాకర్ 29.49 శాతంతో 55,751 ఓట్లు, పి.డి.ఎఫ్ అభ్యర్థి రమాప్రభ 18.59 శాతంతో 35.153 ఓట్లు, బి.జె.పి అభ్యర్థి మాధవ్ 5.75 శాతంతో 10.885 ఓట్లు సాధించారు. ఈ నియోజకవర్గం నుంచి టి.డి.పి. అభ్యర్థి తన సమీప వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థికంటే 27,216 (14.40శాతం) మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందారు. చిత్తూరు పొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన తూర్పు రాయలసీమ నియోజక వర్గంలో టి.డి.పి.అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ 45.30శాతంతో 1,12,514 ఓట్లు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి 34.32శాతం ఓట్లతో 85.212 ఓట్లు, పి.డి.ఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి 15.30శాతంతో 38.001 ఓట్లు, బిజెపి అభ్యర్థి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి విజయం సాధించడం గమనార్హం. వై.యస్.ఆర్. కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలకు చెందిన పశ్చిమ రాయలసీమ నియోజకవర్గం నుంచి వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థి నాగరాజు 8.28 శాతంతో 18.758 ఓట్లు, బిజెపి అభ్యర్థి రాఘవేంద్రరావు 3.27శాతం ఓట్లతో 7.412 ఓట్లు మొదటి ప్రాధాన్యతలో సాధించారు. మొదటి ప్రాధాన్యతలో వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థికి కేవలం 1820ఓట్ల ఆధికత్యమాత్రమే లభించింది. ఏ అభ్యర్థికి విజయానికి అవసరం అయిన మెజార్టీ మొదటి ప్రాధాన్యత ఓట్లలో రాకపోవడంతో రెండవ ప్రాధాన్యత ఓట్లను లెక్కించడం జరిగింది. 7,543 రెండవ ప్రాధాన్యత ఓట్లలో టిడిపి అభ్యర్థి సంచలన విజయం నమోదుచేశారు. 2024 ఎన్నికలకు కేవలం సంవత్సరం వ్యవధిగా ఉన్న ఈ సమయంలో లభించిన ఈ విజయం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో పాటూ దాని అధినేత నారాచంద్రబాబు నాయుడు ఖచ్చితంగా ఆనందించాల్సిన అంశమేఅనడంలో ఎటువంటి సందేహంలేదు. అదే సమయంలో ఈ విజయంతో ముడిపడిన అనేక అంశాలను పరిశీలిస్తే చంద్రబాబునాయుడు అదే 2024ఎన్నికల సమయంలో పెను సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందని ఖచ్చితంగా చెప్పవచ్చు. ఉత్తరాంధ్ర, తూర్పు, పశ్చినరాయలసీమ పట్టభద్రుల నియోజక వర్గాలలో తెలుగుదేశంపార్టీ అభ్యర్థులు 43.63శాతంతో 2,89,630 ఓట్లు పొందగా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 35.70 శాతంతో 2,36972 ఓట్లు పొందారు. ఈ మూడు నియోజక వర్గాలలో వై.యస్.ఆర్.సి.పికి చెందిన అభ్యర్థులకంటే తెలుగు



దేశం పార్టీ అభ్యర్థులు కేవలం 7.98శాతంతో 52.658 ఓట్లు మాత్రమే అధికంగా పొందారు. అదేవిధంగా ఆ ఓట్లన్నీ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు కాదు అనికూడా ఖచ్చితంగా చెప్పవచ్చు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రస్తుత తెలుగుదేశం పార్టీలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండలస్థాయి నాయకులలో కార్పొరేట్లు, కాంట్రాక్టర్లు, వ్యాపారస్తులు అధికభాగం ఉన్నారు. సహజంగా వీరిలో ఎక్కువశాతం ఏపార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీతో లోపాయికారీ ఒప్పందం చేసుకుని వారి వ్యాపారాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా నిరాటకంగా చేసుకుంటుంటారు. దానికి ప్రతిఫలంగా వీరు ఆ అయిదు సంవత్సరాలలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు, ఇటువంటి మండలి ఎన్నికల్లో లోపాయికారీగా అధికార పార్టీకి సహకరిస్తుంటారు. సాధారణ ఎన్నికల సమయంలో మాత్రమే వీరు పార్టీ విజయానికి చిత్తశుద్ధితో కృషి చేస్తూ ఉంటారు. అదేవిధంగా చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాలలోని అధినేత చంద్రబాబు నాయుడు స్వీయ సామాజిక వర్గానికి చెందిన పట్టభద్రులు కూడా వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థుల నుండి ఓటుకునోటు తీసుకున్నట్లు అనేక వార్తలు షికారు చేస్తున్నాయి. అదే నిజంఅయితే వారు ఎవరికి ఓట్లు వేసి ఉంటారో వారేచెప్పాలి. కనుక తెలుగుదేశం పార్టీకి వేసిన ఓట్లు అన్నీ తెలుగుదేశం పార్టీ సానుభూతి పరులనే అనడానికి ఆస్కారం లేదు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీకి, వై.యస్.ఆర్.సి.పిపార్టీకి వచ్చిన స్వల్ప ఓట్ల వ్యత్యాసాన్ని పరిశీలిస్తే పట్టభద్రులలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపైతీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉన్న దాఖలాలు కనిపించడం లేదు. ఈ పరిణామాలు ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత రాజకీయాలు క్షుణ్ణంగా పరిశీలిస్తే జనసైనికుల వల్లే తెలుగుదేశం పార్టీకి ఈ విజయం సాధ్యమైనట్లు స్పష్టంగా తెలుస్తోంది. జనసేనపార్టీ తొంభైశాతం పైగా పట్టభద్రులైన యువతతో నిండి ఉందనేది నిర్వివాదాంశం. పవన్‌కళ్యాణ్ మీద ఈగ వాలన్వికుండా ప్రత్యర్థులపై మాటల తూటాలు పేలుస్తుంటారు. ఒకరకంగా వీరిని పవన్‌కళ్యాణ్ చుట్టూ వలయంలా ఉన్న భౌతిక దాడులు చేయని మిలిటెంట్లతో పోల్చవచ్చు. నిత్యం జగన్‌మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా జనసేనాని రాజకీయాలు చేస్తారనేది జగమెరిగిన సత్యం. ఈ పరిణామంతో రాష్ట్రంలో జనసేన, వై.యస్.ఆర్.సి.పికి వ్యతిరేకంగా ఓటు వేయమని జనసేనాని ఒకసభలో జనసైనికులకు ఇటీవల పిలుపు ఇవ్వడం జరిగింది. జనసేనాని పిలుపుమేరకు జగన్‌మోహన్‌రెడ్డిపై ఉన్న వ్యతిరేకతతో జనసైనికుల ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా కసితో నూటికి నూరుశాతం తెలుగుదేశం పార్టీకి ఓట్లువేసినట్లు తెలుస్తుంది. జనసేనబలం ఊహాకందని విధంగా గతంలోకంటే రెట్టింపుఅయ్యింది. ఈ పరిస్థితులలో 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించాలంటే జనసేనపార్టీ మద్దతు ఖచ్చితంగా అవసరం. జనసేనాని తెలుగుదేశంతో కలిసిపోటీ చేయాలంటే పవన్‌కళ్యాణ్‌కు కొద్దికాలమైన ముఖ్యమంత్రి పదవి టి.డి.పి. కేటాయించాల్సి ఉంటుంది. ముఖ్యమంత్రి పదవి కేటాయించకుండా నామమాత్ర సీట్ల కేటాయింపుతో తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీచేసేందుకు జనసేనాని ముఖ్యమంత్రిగా చూడాలని ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న జనసైనికులు ఒప్పుకునే ప్రసక్తే ఉండదు. అదేవిధంగా తమ కులస్తుని ముఖ్యమంత్రి చేయాలని జనసేనానికి మద్దతు తెలుపుతున్న కాపు కులస్తులు కూడా తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీచేసేందుకు నసేమిరా అనే పరిస్థితి నెలకొంది. చంద్రబాబు నాయుడు జాతీయ రాజకీయాలకు పోయి పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చేయాలని ఇటీవల కాపుకులానికిచెందిన అగ్రనేత హరిరామజోగయ్య వ్యూహాత్మకంగా ఇటీవల ఒక సభలో ప్రకటించడమే దీనికి నిదర్శనం. జనసేనాని టిడిపి పార్టీతో కలిసి పోటీ చేసేందుకు బిజెపి తీవ్రంగా వ్యతిరేకించే పరిస్థితి అధికంగా ఉంది. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓడిపోతే 2029 ఎన్నికలనాటికి తెలుగుదేశం పార్టీని బలహీనపర్చి తమపార్టీని తెలంగాణలో అధికారానికి చేరువ చేయవచ్చని బిజెపి అగ్రనేతలు వ్యూహం పన్నినట్లు అనేకరకాల వార్తలు ప్రజలలో బలంగా నానుతున్నాయి. ఒకవేళ తమ ఆలోచనకు వ్యతిరేకంగా జనసేనపార్టీ 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీచేస్తే ఆ ఎన్నికల్లో నరేంద్రమోడీ, అమీత్‌షా ద్వయం జగన్ మోహన్‌రెడ్డిని తిరిగి గద్దెనెక్కించేందుకు తమ శక్తియుక్తులు ఉపయోగిస్తారనడంలో ఎటువంటి సందేహంలేదు. చంద్రబాబు నాయుడు ఇటువంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొని ఏ విధంగా 2024 ఎన్నికల్ల రాణిస్తారో వేచి చూడవలసిందే. ●

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం 23 మార్చి 2023




## ఎంపీ విజయసాయిరెడ్డికి ఘన స్వాగతం పలికిన గాజువాక వైసీపీ శ్రేణులు





7లో

## భారత్ గౌరవ్ ట్రైన్స్‌తో అభివృద్ధి దిశగా పర్యాటక రంగం

### : ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం మార్చి 22, ప్రభాతవార్త

దేశంలో సుప్రసిద్ధ చారిత్రాత్మక, సాంస్కృతిక మతపరమైన ప్రదేశాలకు కలుపుతూ ప్రపంచదేశాల్లోనే గొప్పదైన భారతదేశ సంస్కృతి వారసత్వాన్ని పర్యాటకులకు చూపించేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ భారత గౌరవ్ ట్రైన్స్ ఏర్పాటు చేయడం అత్యంత ప్రశంసనీయమని కేంద్ర ప్రభుత్వం ప్రతే యకంగా ఏర్పాటు చేసిన భారత్ గౌరవ్ ట్రైన్స్ ద్వారా పర్యాటక రంగం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా బుధవారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. దక్షిణ భారతదేశానికి చెందిన లక్ష్మణ్ నరసింహాన్ స్టార్ బక్స్ సీఈఓగా నియమితులవ్వడం భారతీయందరికీ గర్వకారమణమని అన్నారు. కాఫీ చైన్ నిర్వహించడంలో దక్షిణ భారతదేశానికి చెందిన వ్యక్తులు అత్యంత సమర్ధవంతులని ఆయన అన్నారు. భారత రాయబార కార్యాలయాలు దౌత్యవేత్తలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నానని విజయసాయిరెడ్డి అన్నారు. యూకే యూఎస్ పోలీసు అధికారులు ఈ చర్యలు తీవ్రంగా పరిగణించి దాడులకు పాల ్పడిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జయశంకర్ ఆధ్వర్యంలో ఎంఈఏ (మినిస్ట్రీ ఆఫ్ ఎక్స్ టర్నల్ ఏఫైర్స్) సమర్ధవంతమైన చర్యలు చేపట్టగలరని బలంగా నమ్ముతున్నానని అన్నారు.

### 2047 నాటికి 9 రెట్లు పెరగనున్న భారత వినియోగదారుల మార్కెట్

### -140 కోట్ల భారత జనాభాలో 26 కోట్ల మంది అమెరికా స్థాయి సంపన్నులు

ప్రపంచంలో అత్యధిక జనాభా గల దేశంగా ఇండియా 2023లో అవతరిస్తుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి మిగతా 7లో







శ్రీశోభకృత్ నామ తెలుగు సంవత్సరం ఉగాది సందర్భంగా నగరంలోని దేవాలయాలన్నీ కిటకిటలాడాయి. బుధవారం ఉదయం నుంచి నగరంలోని సంపత్ వినాయకుని ఆలయం, ఈస్ట్‌పాయింట్ కాలనీలోని షిర్డీ సాయిబాబా ఆలయం, వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో, శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలోను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు చేశారు. (ప్రభాతవార్త, విశాఖపట్నం)

## ఉగాది సందర్భంగా శ్రీ దుర్గా గణపతి స్వామిని దర్శించుకున్న కె కె రాజు

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త

శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 25వ వార్డు సీతంపేట శ్రీ దుర్గా గణపతి ఆలయంకు వెళ్లి స్వామివారని 25వ వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్‌తో కలిసి దర్శించుకుని తీర్ధప్రసాదాలు స్వీకరించిన ఉత్తర నియోజవకర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్‌చైర్మన్ కె కె రాజు అనంతరం శ్రీ దుర్గా




గణపతి ఆలయం వద్ద యశోద కృష్ణ సేవా సంఘం వారు ఏర్పాటు చేసిన చలివేంద్రంను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బోగవల్లి గోవింద్, హరి యశోద కృష్ణ సేవ సంఘం అధ్యక్షులు ముద్దాడ, ఎల్లాజి సెక్రటరీ బీసపు శ్రీను, ముద్దాడ శంకర్, జోగ శ్రీనివాస్ ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శోభకృత ఉగాది సంబరాలు

### అట్టహాసంగా అప్పన్న పెళ్ళిరాట మహోత్సవం

సింహచలం, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామి దేవాలయంలో తెలుగు సంవత్సరాది ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎంతో సందడిగా జరిగే సంప్రదాయ వేడుకలో సింహాద్రి అప్పన్న దేవాలయంలో విశిష్టమైన స్థానం




ఉంది. లోకకళ్యాణార్థం భక్తకోటిని అనుగ్రహించేందుకు సింహగిరి కొండపై కొలువై ఉన్న సింహాద్రినాధుని నేడు పెళ్ళికొడుకును చేశారు. స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవంలో భాగంగా పందిరి రోటవేశారు. ప్రతి ఏటా చైత్రశుద్ధ ఏకాదశి పర్వదినాన సింహాద్రినాదుని వార్షిక కల్యాణం నిర్వహించడం ఆచారంగా వస్తున్న విషయం. ఈ నేపథ్యంలోనే ఉగాది పండుగ నాడు పందిరిరాట వేశారు. శ్రీదేవి, భూదేవి సింహాచలేశుని ప్రతినిధిగా గోవిందరాజస్వామి వారిని వధువ, వరులుగా మిగతా7లో

## ఘనంగా టీడీపీ కార్యాలయం నూతన ప్రారంభోత్సవం



విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త

రానున్నది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే అని తెలుగు ప్రజలందరి జీవితాల్లో ఆనందోత్స వాలు వెల్లువిరియాల అద్భుతంగా జరిగిన పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా టీడీపీ కార్యాలయం నూతన ప్రారంభోత్స వం జరిగింది. ఈ నేపథ్యంలో పెద్దఎత్తున తరలివచ్చిన టీడీపీ శ్రేణులు ప్రజలు యువగళం పాదయాత్రతో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం అని అనకాపల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పీలా గోవిందసత్యనారాయణ పున: ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ ఆఫీస్ వద్ద పంచాంగ శ్రవణం నిర్వహించి అనంతరం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నారా లోకేష్ పేరు మీద పంచాంగం శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు నియోజకవర్గం ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో ఉగాది సంబరాలు

### - రంగురంగుల రంగవల్లులతో, మహిళల కోలాటాలు : పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఎంఎస్ఎంఈ డిసి ఆడారి ఆనంద్‌కుమార్





7లో

## హ్యుందాయ్ వెర్నా కొత్తవెర్షన్ కారును మార్కెట్లోకి విడుదల చేయడం హర్షనీయం

### -ఏపీ ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్ రెడ్డి

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త

పండుగ సందర ్భంగా హ్యుందాయ్ వెర్నా కొత్తవెర్షన్ కారును మార్కెట్లోకి విడుదల చేయడం హర్షనీయమని ఏపీ ప్రభుత్వ సలహాదారుడు(స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్) దాది శ్రీధర్‌రెడ్డి అన్నారు. విశాఖలోని లక్ష్మిహ్యుందాయ్ షోరూమ్ నందు హ్యుందాయ్ మోటార్ ఇండియా 6వ తరం కొత్తవెర్షన్ వెర్నాకారును శ్రీధర్ రెడ్డి బుధవారం మార్కెట్లోకి విడుదల చేశారు. ప్రయాణీకులకు అనుగుణంగా ఆధునిక టెక్నాలజీతో రూపొందించిన ఈ కారుకు మార్కెట్లో మంచి ఆదరణ వస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం లక్ష్మిహ్యుందాయ్ సి.ఈ.వో డి.వి శ్రీనివాసరావు మాట్లాడుతూ







ఆటోమొబైల్ ఇండస్ట్రీలో ఆధునిక టెక్నాలజీతో వెర్నా కొత్తవెర్షన్ కారును మార్కెట్లోకి విచుదల చేయటం జరిగిందని పేర్కొన్నారు. హైహ్యాండ్ కార్ల వెర్షన్లో కల్పించే అన్ని రకాల సదుపాయాలు తక్కువ ధరకు వెర్నాలో రూపొందించుటం జరిగిందనానరు. అద్భుతంగా తీర్చిదిద్దిన ఈ కారును ఐదు రంగుల్లో స్పోర్టిలుక్తో మార్కెట్లోకి విడుదల చేసినట్లు చెప్పారు. డ్రైవింగ్ ప్రేమికులు తప్పకుండా నూతన కారును ఆదరిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో కస్టమర్స్, శ్రేయోభిలాషులు, లక్ష్మిహ్యుందాయ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఉగాది పంచాంగం పంపిణీ

విశాఖపట్నం, మార్చి 22 ప్రభాతవార్త

ఉగాది (తెలుగు సంవత్స రాది)ని పురస్కరించుకొని వార్త దినపత్రిక ప్రచురించిన పంచాంగం పుస్తకాలను నగరంలోని సంపత్ వినాయకుని గుడి, ఈస్ట్ షిర్డీ దేవాలయం, వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ప్రతి సంవత్స రం ఉగాదికి వార్త పంచాంగానికి పాఠకుల నుంచి మంచి ఆదరణ లభించడం. ఇది ప్రతీ సంవత్స రానికి మరింతగా పెరుగుతుందని పాఠకుల నుంచి వచ్చిన స్పందనే ఇందుకు చక్కని నిదర్శనమని కొంతమంది పాఠకులు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు.

# వేమ 'గిరి'పై శ్రీరంగనాథుడు

**ఆనందరూపే నిజబోధరూపే - బ్రమ్మాస్వరూపే శృతిమూర్తిరూపే
శశాంకరూపే రమణీయరూపే- శ్రీరంగరూపే రమతాం మనోమే....అంటూ
వేమగిరి శ్రీరంగనాథస్వామి వేనేళ్ల కీర్తింపబడుతున్నారు.**

నక్కపల్లి, మార్చి 22 (ప్రభాతవార్త)



సంతానప్రాప్తి కలిగించే స్వామిగా విరాజిల్లుతున్నారు అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం, వేమగిరి శ్రీ రంగనాథ స్వామి. కొన్నిశతాబ్దాల క్రితమే శ్రీ రంగనాథుడు గ్రామానికి సమీపంలో ఉన్న కొండపై కొలువయ్యారు. ఈ కొండ శ్రీరంగనాథస్వామివారి 'గిరి' గావిరాజిల్లుతోంది. ముఖ్యమైన పర్వదినాల్లో ఇక్కడ ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. ప్రతీ శనివారం భక్తులు గోవింద నామస్మరణలతో స్వామివారిని దర జంచుకుంటారు.

### గుహలో శ్రీరంగనాథుడు...



కొండపై గుహలో శ్రీరంగనాథస్వామి ఏకశిలపై స్వయంవ్యక్తమయినట్టు గ్రామస్థులు చెబుతున్నారు. వంద సంవత్సరాల క్రితమే గొర్రెల కాపరికి స్వామి సాక్షాత్కరించారన్న కథ ప్రాచుర్యంలో ఉంది. కొండపై గొర్రెలను మేతకు తీసుకువెళ్లిన కాపరికి హటాత్తుగా ఒక గొర్రె కనిపించలేదు. దీంతో గొర్రెల కాపరి కొండప్రాంతమంతా గాలించగా ఒక గుహలో ఉన్న రంధ్రంలో గొర్రె చిక్కుకుపోయింది. గొర్రెను రక్షించే ప్రయత్నంలో కాపరికి కొండరాయిపై పవళించి ఉన్న స్వామివారి ఆనవాళ్లు కనిపించాయి. ఈ విషయాన్ని గొర్రెల కాపరి గ్రామస్థులకు చెప్పడంతో స్వామిని చూడడానికి కొండపైకి వెళ్లారు. అప్పటికే గుహపై పెద్ద పుట్ట ఉండడంతో పుట్టను తొలగించి గుహలో స్వామి కనిపించే విధంగా శుభ్రం చేశారు. అప్పటినుంచి శ్రీ రంగనాథస్వామి వారికి పూజాది కార్యక్రమాలు మొదలయ్యాయి.

### సంతానస్వామిగా....

వేమగిరి శ్రీ రంగనాథస్వామిని దర్శించుకుంటే సంతానం కలుగుతుందని ఈ ప్రాంత భక్తుల ప్రగాఢ విశ్వాసం. వేమగిరితోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తమ సంతానంలో ఒక్కరికి శ్రీరంగనాథస్వామి పేరు పెట్టడం ఏళ్లతరబడి ఆనవాయితీగా వస్తోంది. ముఖ్యంగా సంతానంలేని దంపతులు స్వామివారిని ఎంతో భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తుంటారు. సంతానం ప్రాప్తించిన తర్వాత తమ బిడ్డలతో కొండపై కొలువైన శ్రీరంగనాథస్వామివారికి దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకుంటారు. కొండపై గుహలో ఉన్న స్వామిని దర్శించుకోవడానికి రాళ్లమార్గంలో వెళ్లవలసి ఉంది. శ్రీరంగనాథ స్వామిని భక్తులు గోవింద నామస్మరణలతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శించుకుంటారు.



కొండ మార్గం చిన్నగా ఉండడంతో భక్తులు ఒక్కొక్కరుగా రంగనాథ స్వామివారిని చేరుకోవలసి ఉంది. కొండ పక్కనే మరో ఆరు చిన్నచిన్న కొండలు తిరుమల ఏడుకొండల వాడిని తలపిస్తాయి. కొండపైనుంచి చుట్టుపక్కల కొబ్బరితోటలు, పచ్చని పంట పొలాలు, చెరువులు భక్తులను ఎంతో ఆహ్లాదపరుస్తాయి.

### ఉత్సవాలు...

ప్రతీ ఏడాది ధనుర్మాసం, కార్తీకమాసాల్లో శ్రీరంగనాథస్వామి ఉత్సవాలను గ్రామస్థులు వైభవంగా నిర్వహిస్తుంటారు. ధనుర్మాసంలో గోదాదేవి కళ్యాణం జరుపుతారు. ముఖ్యంగా శ్రీరామనవమి తర్వాత వచ్చే ఏకాదశి రోజున స్వామివారి ఉత్సవాలను ఘనంగా జరుపుతారు. భక్తులు ఉపవాస దీక్షతో శ్రీరంగనాథస్వామివారిని చిన్నపల్లకిలో గ్రామంలో ఊరేగదిస్తారు. ఈ ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాలనుంచి పెద్దయెత్తున భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. ఇక కార్తీక మాసంలో నెలరోజుల పాటు స్వామివారికి ప్రత్యేక పూజల నిర్వహిస్తుంటారు. కొండపై స్వామివారికి పూజాది కార్యక్రమాలు నిర్వహించడానికి ఆటంకం, నైవేద్యం ఇతర పూజాద్రవ్యాలు గ్రామస్తులు అందుబాటులో ఉంటారు. దూరప్రాంతాలనుంచి స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తుల కోసం ఈ ఏర్పాట్లు చేసినట్టు గ్రామస్తులు తెలిపారు.

### అభివృద్ధికి నోచుకోని ఆలయం..

వేమగిరి శ్రీరంగనాథస్వామి వారు వందల సంవత్సరాలక్రితమే ఈ కొండపై వెలిసినప్పటికీ ఆలయానికి సంబంధించి ఎటువంటి శాస్త్రీయ ఆధారాలు లేకపోవడంతో అభివృద్ధి జరగడంలేదని గ్రామస్తులు వెల్లడించారు. ఎస్.రాయవరం గ్రామానికి చెందిన సీతారామ గోవిందరావు అనే భక్తుడు కొండపైకి వెళ్లే దారిలో సోలార్ లైట్లు ఏర్పాటుచేయగా మరో భక్తుడు కొంతవరకు మెట్ల మార్గాన్ని నిర్మించారు. యలమంచిలి రైల్వేస్టేషన్ నుంచి ఆటోలు, ఇతర రవాణా వాహనాల ద్వారా వేమగిరి శ్రీరంగనాథస్వామి వారిని దర్శించుకోవచ్చు. యలమంచిలి రైల్వేస్టేషన్‌కు 6 కిలోమీటర్ల దూరంలో రంగనాథస్వామి వారు కొలువై ఉన్నారు. ఎన్‌హెచ్ 16 రోడ్డు ద్వారా పులపర్తి జంక్షన్ నుంచి 6 కిలోమీటర్ల దూరం ఉంటుంది.

వేమగిరిపై వెలసిన శ్రీరంగనాథుడు మహిమాన్వితుడు. స్వామివారిని దర్శించుకునే భక్తుల సంఖ్య ఏయేటి కాయేడు పెరుగుతోంది. శ్రీరంగనాథస్వామి వారికి సరైన ప్రచారం లేకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సంఖ్య కూడా అంతంత మాత్రంగానే ఉంటోంది. ఈ కొండపైకి వెళ్లడానికి రాళ్లమార్గం, చిన్నగా ఉండడంతో వృద్ధులు, పిల్లలు స్వామిని దర్శించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. కొండపైకి పూర్తిస్థాయిలో మెట్ల మార్గం ఏర్పాటు చేసినట్లయితే ఎక్కువ మంది భక్తులు స్వామిని దర్శించుకునే అవకాశం ఉంది. - దేవవరపు వెంకట రమణ, (నక్కపల్లి)



## చింతలవీధి శ్రీమోదకొండమ్మ అమ్మవారి జాతర ఏప్రిల్ 23, 24, 25 తేదీల్లో

పాడేరు, మార్చి 22,ప్రభాతవార్త

ఏప్రిల్ నెల 23,24,25 తేదీల్లో పాడేరు మండలం చింతలవీధి గ్రామ దేవత శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి గ్రామ పెద్దలు నిర్ణయించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా గుడిన నీలకంఠం, ఉపాధ్యక్షులు దోశిన నాగు, గుడే శ్రీను, కోశాధికారిగా బైలపూడి గోవింద, 16 ఫెంట్స్‌ను ఎన్నుకున్నారు.

## నాలుగు పదోతరగతి పరీక్షా కేంద్రాలు

**ఎం.ఇ.ఓ. కె.తాతబ్బాయిదొర**

రాజవొమ్మంగి, మార్చి 22, ప్రభాతవార్త

వచ్చే నెల మూడో తేదీ నుండి 15 వరకూ జరిగే పదోతరగతి పరీక్షలకు అల్లూరి సీతారామరాజు రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో 482 మంది పదోతరగతి విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు వ్రాయడానికి నాలుగు పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేసినట్లు రాజవొమ్మంగి మండల విద్యాధికారి కె.తాతబ్బాయిదొర తెలిపారు. జెడ్డంగి పరీక్షాకేంద్రంలో జెడ్డంగి ఆశ్రమోన్నత పాఠశాల, బోర్నగూడెం, జెడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన 122 మంది పరీక్షలు వ్రాయనున్నారన్నారు. సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాల పరీక్షాకేంద్రంలో అమీనాబాద్ బాలికోన్నత ఆశ్రమపాఠశాల, సింగంపల్లి ఆశ్రమోన్నత పాఠశాలలు కలిపి 68 మంది గిరిజన విద్యార్థినులు పరీక్షలు వ్రాయడం జరుగుతుంది. రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల కలిపి రెండు పరీక్షాకేంద్రాల్లో రాజవొమ్మంగి, లాగరాయి జెడ్పి హైస్కూల్స్, ఎపిఆర్, రాజవొమ్మంగి బాలుర, బాలికోన్నత ఆశ్రమోన్నత పాఠశాలలకు చెందిన 265 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు వ్రాయడం జరుగుతుందని యంఇఓ వివరించారు.

## తీర్థంనకు విచ్చేసిన దాహార్తులకు మజ్జిగ పంపిణీ

పాయకరావుపేట, మార్చి 22
ప్రభాతవార్త



కొత్తసంవత్సరాది ఉగాది సందర్భంగా బుధవారం పాయకరావుపేట పట్టణంలో జరిగిన పేరంటాలమ్మ అమ్మవారి దర్శనార్థం అలాగే చిలకలతీర్థంలో విశేషంగా పాల్గొనే వారికి దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం జిల్లాగ్రంథాలయ సంస్థ మాజీచైర్మన్ తోట నగేష్ చేతులమీదుగా జరిగింది. బాటసారులకు తీర్థంనకు విచ్చేసిన వారికి మజ్జిగను తోటనగేష్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నాగమల్లేశ్వర్, మంగాదేవి, పెంకెశ్రీను, వామాలక్ష్మీను, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి చందాల పుస్తకాలను ఆవిష్కరించిన ఆలయ ఉత్సవ కమిటీ

పాడేరు, మార్చి 22,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవ, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలకు సంబందించిన చందా పుస్తకాలను ఆలయ కమిటీ- ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం చందా పుస్తకాలను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు, ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు, ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వర్తన పిన్నయ్యదొర, మాజీ ఎంపిపి వర్తన ముత్యాలమ్మ, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి సుబ్బారావు, ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు, కమిటీ ప్రతినిధులు బాబురావు, ఎన్.కొండబాబు, కొట్టగుల్లి రామారావు, కొట్టగుల్లి నాగేంద్ర, కొట్టగుల్లి కొండాజీ, అల్లాడ నాగేష్, యాదగిరి శ్రీనివాసరావు, లకే నానిపాత్రుడు, ఉప్పల వెంకటరత్నం, శివరాత్రి శ్రీనివాస్‌కుమార్, సత్యవరపు సోమరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీశోభకృత్ నామ సంవత్సర ఉగాది ఆధ్యాత్మిక సేవా పురస్కారాలు

**- ముఖ్యఅతిధిగా హాజరైన డాక్టర్ నరసింగరావు, పరశురాంజీ**

**- వేద పండితులతో శ్రీశోభకృత్ నామ సంవత్సర పంచాంగ శ్రవణం**



పాడేరు, మార్చి 22,ప్రభాతవార్త

శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది-2023 తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారి దేవాలయంలో ఆలయధర్మకర్త కొట్టగుల్లి సింహచలంనాయుడు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సేవా పురస్కారాల కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక సేవా బృంధం సహకారంతో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగు సంవత్సరాది శ్రీ శోభకృత్ నామ సంవత్సరాది ఉగాది పంచాగ శ్రవణంను వేద పండితులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ రకసింగరావు, వనవాసీ కళ్యాణ ఆశ్రమం అఖిల భారత కేంద్ర కారా ్యలయం ఇన్‌చార్జి శ్రీపాదాజీ పరుశురాంజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాడేరు పట్టణంలో వివిద ఆలయాలకు చెందిన ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ, రామం తదితరులకు ఉగాది పర్వదినం సందర్భంగా డాక్టర్ తమర్భ నరసింగరావు, ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు తదితరులు చేతుల మీదుగా శాలువాలను కప్పి ఘనంగా సత్కరించి వేదపండితుల ఆశీర్వాదాన్ని తీనుకున్నారు. అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక సేవా పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు, ఉగాది పర్వదినం సందర్భంగా పలువురికి సత్కారాలను చేసారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు, పాడేరు జూనియర్ కళాశాల



ప్రిన్స్‌పాల్ సిహెచ్ రమాదేవి, సాధనాల గోపీనాయుడు, ఈశ్వరమ్మ, ధర్మారావు, అధ్యాత్మిక సేవా బృంధ సభ్యులు ఉప్పల వెంకటరత్నం, శివరాత్రి శ్రీనివాస్‌కుమార్, బాబురావు, బాలన్న, కొట్టగుల్లి రామా రావు, సోమరాజు, ముకుందరావు, కాజబాబు, లకే నానిపాత్రుడు, తమర్భ అప్పారావు, సూర్యానారాయణ నాయుడు, యాదగిరి శ్రీనావాస్‌రావు, కొట్టగుల్లి నాగేంద్ర, కొట్టగుల్లి కొండాజీ, అల్లాడ నాగేష్ తదితరులు పాల్గొ న్నారు. ఈ ఆధ్యాత్మిక సేవా పురస్కారాల కార్యక్రమానికి పాడేరు పట్టణంలో ఉన్న మహిళలు, భక్తులు, వ్యాపారులు అధిక సంఖ్యలో హాజరాయ్యరు.

## నూకాలమ్మతల్లి దర్శనానికి పోటెత్తిన భక్తులు

రాజవొమ్మంగి, మార్చి 22, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలకేంద్రంలో ఉన్న నూకాలమ్మతల్లి దర్శనానికి రెండు రోజులు పాటు భక్తులు పోటేత్తారు. మూడు రోజులు పాటు జరిగే జాతర కార్యక్రమాలు సర్పంచ్ గొల్లపూడి రమణి, లబ్బర్తి యంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు, ఆలయకమిటీ పర్యవేక్షణలో జరుగుతున్నాయి. మండల ప్రజల ఆరాద్యదేవత అయిన నూకాలమ్మతల్లిని దర్శించుకుని పసుపు, కుంకుమ, గాజులు, చీరలు పెట్టి పూజలను చేసి మొక్కులను తీర్చుకుంటారు. పోతురాజు బాబుకు పూజలు చేస్తారు. ఏడాదంతా ప్రజలందరినీ చల్లగా చూడాలని అమ్మవారిని కోరుకుంటారు.. ఆలయ ప్రాంగణంలో వివిధ సాంస్రృతిక కార్యక్రమాలను కమిటీ ఆద్వర్యంలో ఏర్పాటు చేస్తారు.



## వెలుగు ఏపిఎం మృతి పట్ల సంతాపం



రాజవొమ్మంగి, మార్చి 22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ గంగవరం మండల వెలుగు ఏపియంగా పనిచేస్తున్న పిట్టా రాజు గత కొద్దిరోజులుగా రాజమహేంద్రవరంలో అనారోగ్యంతో వైద్యసేవలు పొందుతూ 21 తేదీన మరణించడం జరిగింది. ఏపియం మృతి పట్ల రాజవొమ్మంగి మండల వెలుగు ఏపియం ఆదినారాయణ, సిసిలు సంతాపం తెలిపారు. రాజవొమ్మంగి మండల వెలుగు ఏపియంగా కూడా పిట్టా రాజు గతంలో పనిచేసారని ఆదినారాయణ అన్నారు. ఈకార్యక్రమంలో ఏపియం ఆదినారాయణ, సిసిలు పూర్ణిమ, గౌరమ్మ, నిర్మల, సూర్యనారాయణ, సింహాచలం, నానిబాబు, సిబ్బంది రాజశేఖర్, అనూష పాల్గొన్నారు.

## అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన కారు

రాజవొమ్మంగి, మార్చి 22, ప్రభాతవార్త





అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ చెరుకుంపాలెం..జెడ్డంగి గ్రామాలు మద్య 516 ఈ జాతీయ రహదారి ప్రక్కన మంగళవారం రాత్రి ఎపి 39జెఇ 8843నెంబరు గల కారు అదుపుతప్పి చెట్టును డీకొట్టి ప్రక్కకు పోయింది. కారు పూర్తి ద్వంసం అయ్యింది. కారు చెరుకుంపాలెం పంచాయతీ సంజీవనగరం వాసి అని తెలిసింది. చెట్టు డీకొన్న కారులో ప్రయాణిస్తున్నవారు సురక్షితంగా ఉన్నట్లు సమాచారం.

## పంచామృతాభిషేకాలతో శ్రీషిరిడీ సాయిబాబాకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేకపూజలు

పాయకరావుపేట, మార్చి 22
ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ బృందావనం శ్రీదుర్గాలమ్మఅమ్మవారి చెట్టుప్రాంగణం వద్ద వేంచేసిఉన్న శ్రీషిరిడీ సాయిబాబా ఆలయంలో శ్రీసాయినాధునికి బుధవారం ఉగాది కొత్తసంవత్సరం పురస్కరించుకుని ముందుగా పండితోత్తములు శ్రీషిరిడీ సాయిబాబా అర్చకులు కొండవీటి సత్యనారాయణ హారతి కార్యక్రమం చేపట్టారు. అనంతరం పంచామృతాలతో శ్రీషిరిడీ సాయిబాబాకు ఇందుకు సంభందించిన ప్రత్యేకపూజలు ఆచరించారు. అష్టోత్తర, శతనామపూజలు, నీరాజనమంత్రపుష్పాలు ఈ కార్యక్రమాలన్నీ పండితులు కొండవీటి సత్యనారాయణ శాస్త్రోక్తకంగా జరిపారు. సూర్యోదయత్పూర్వమే లేచి శుచిశుభ్రతలు పాటించిన భక్తమహిళలు గూటూరు వరలక్ష్మి, దగ్గుపల్లి అమరేశ్వరి తదితరులు శ్రీషిరిడీసాయిబాబాకు పండ్లు, పరవన్నంతో కూడిన నైవేద్యంతో పాటుగా ఉగాది కొత్తసంవత్సరం సంధర్భంగా తీపి, చేదు, వగరులతో షడ్రుచులతో తయారుచేసిన ఉగాదిపచ్చడిని స్వామికి భక్తితో సమర్పించారు. తదుపరి స్వామివారి తీర్థప్రసాదాలు భక్తులకు అందచేసారు. స్వామివారి ప్రసాదాన్ని భక్తులు ప్రీతిపాత్రంగా స్వీకరించారు.

## ఘనంగా మంత్రి దాడిశెట్టి రాజా జన్మదిన వేడుకలు

**నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ**



పాయకరావుపేట, మార్చి 22
ప్రభాతవార్త

రాష్ట్ర రహదారులు భవనాల శాఖామంత్రి దాడిశెట్టిరాజా జన్మదిన వేడుకలను మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ గూటూరుశ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లాపరిషత్ అతిధిగృహం ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మంత్రి దాడిశెట్టి రాజాను వైసిపి నాయకులు తాండవాబ్రిడ్జి వద్దనుంచి భారీ బైక్ ర్యాలీతో స్థానిక అతిధిగృహం వద్దకు తీసుకువచ్చారు. అనంతరం పుట్టినరోజును పురస్కరించుకుని వైసిపినాయకులు గూటూరుశ్రీనివాస్, గారా ప్రసాద్, ధనిశెట్టిబాబూరావు, దగ్గుపల్లిసాయిబాబా తదితరులు వీరంతా నిరుపేద మహిళలకు దుప్పట్లను పంపిణీచేశారు. ఈ సంధర్భంగా గూటూరు శ్రీనివాస్ మాట్లాడుతూ పేదప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రభుత్వపరంగా అందించే ఆర్థికసహాయమే కాకుండా తన సొంతనిదులు ఖర్చుచేసి అన్నివిధాలా ఆదుకుంటున్న మంత్రి దాడిశెట్టిరాజాకు ఆభగవంతుడు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపినాయకులు మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావు, వీసం రామకృష్ణ, జగతాశ్రీను, గోసలక్రిష్ణ, పల్యాల లచ్చబాబు, కేశనకుర్తి సత్యనారాయణ, దోమాడ సుందరం, వేమగిరి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ యాదవ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

పాయకరావుపేట, మార్చి 22
ప్రభాతవార్త



ఉగాది కొత్తసంవత్సరం పురస్కరించుకుని పాయకరావుపేట మెయిన్‌రోడ్ పక్కన పట్టణ గౌరవ అధ్యక్షులు గదుల నాగరాజు, నమ్మిరమణ, కోడిబోయిన మాణిక్యం, కురందాసు వీరబాబు వీరంతా టెంటువేసి మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఇక్కడ మంగవరం రోడ్ పేరంటాలమ్మ గుడి అలాగే సీతారాముల ఆలయంనకు ఉగాది పండుగ పురస్కరించుకుని పెద్దఎత్తున భక్తులు విచ్చేశారు. అలాగే పేరంటాలమ్మ తీర్థం కూడా జరగడంతో బాటసారులు, తీర్థంనకు విచ్చేసిన వారందరికీ సేదతీర్చేందుకు పట్టణ యాదవ సంఘం ప్రతిఏటా చేపట్టే మజ్జిగపంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది కూడా చేపట్టారు.

## జనసేన పార్టీలోనికి ఎంఈఓ గాంధీ?

**ఆ పార్టీ సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జిని కలిసిన గాంధీ**





పాయకరావుపేట, మార్చి 22 ప్రభాతవార్త

జనసేన పార్టీలోనికి పాయకరావుపేట ఎంఈఓ గాంధీ వెళ్ళనున్నట్లు తెలిసింది. బుధవారం ఆయన ఉపాధ్యాయ బృందంతో వెళ్ళి గుంటపల్లి గ్రామంలోని జనసేనపార్టీ సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జిని ఇంటివద్ద కలిశారు. ఈ సంధర్భంగా జనసేన పార్టీనుంచి పార్టీ టికెట్ ఇప్పించి తనకు పోటీచేసే అవకాశం ఇవ్వవలసిందిగా గెడ్డంబుజ్జిని ఎంఈఓ గాంధీ కోరినట్లు తెలిసింది. ముందు పార్టీలో చేరిన తరువాత టికెట్ ఇచ్చే విషయం అధిష్టానం నిర్ణయిస్తుందని ముందుగా పార్టీలోనికి వచ్చి పార్టీకి సేవచేయాలని గాంధీకి గెడ్డంబుజ్జి చెప్పినట్లు తెలిసింది. గాంధీ రాజకీయాలలోనికి వస్తున్నట్టు ప్రభాతవార్త ముందుగా ప్రచురించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మాజీమంత్రి తెలుగుదేశం పార్టీ నాయకులు గంటా శ్రీనివాసరావును గాంధీ ఇటీవల కలిసిన విషయం కూడా తెలిసిందే. జనసేన, టిడిపి పొత్తు ఉండే అవకా శాలు ఉన్న నేపథ్యంలో జనసేన, టిడిపి కలిసి పోటీచేస్తే ఇక్కడ విజయం ఖాయం అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. జనసేన, టిడిపిల మద్య పొత్తు ఏర్పడితే ఖచ్చితంగా పాయకరావుపేట సీటు జనసేనకు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని గెడ్డం బుజ్జి వర్గీయులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. ఇటు అన్ని రాజకీయ పార్టీలు నాయకులతో అటు ఉపాధ్యాయులతో అందరితోనూ సఖ్యతగా ఉండే ఎంఈఓ గాంధీ వీరందరి మద్దత్తుతో ఈజీగా గెలవవచ్చుననే ఆశాభావంతో ఉన్నారు. వీరంతా ఎంతవరకూ మద్దతు తెలుపుతారో వేచిచూడాలి. సఖ్యతగా ఉన్నంతమాత్రాన ఓటువేసే విషయంలో ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయనడంలో ఎలాంటి సందేహం లేదు. స్థానికుడైన గాంధీ ఎస్‌రాయవరం మండలం గుమ్ములూరులో జన్మించి ఈ ప్రాంతంలోనే విద్యాభ్యాసం చేసి ఇక్కడే ఉద్యోగస్తునిగా స్థిరపడ్డారు. స్థానిక నినాదంతో బలమైన అభ్యర్థిగా నిలద్రొక్కుకోవాలన్న ఆశతో గాంధీ ఉన్నారు. కాగా జిల్లాగ్రంధాలయ సంస్థ మాజీచైర్మన్ తోట నగేష్‌ను కూడా గాంధీ కలిసి తన రాజకీయప్రస్తావన గురించి చెప్పినట్లు తెలిసింది. జనసేన పార్టీలో చేరిన తరువాత గాంధీకి టికెట్ ఇచ్చే విషయం ఒక కొలిక్కి వచ్చే అవకాశాలు ఉన్నాయి. జనసేన టికెట్ రేసులో జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్‌తో పాటుగా అనేకమంది రేసులో ఉన్నారు.

## చింతూరు ఏరియా ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చిన రక్త పరీక్షలు

చింతూరు మార్చి 22 ప్రభాతవార్త

చింతూరు ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల రక్త పరీక్షలు అందుబాటులోకి వచ్చినట్టు ఆసుపత్రి సుపరిండెంట్ డాక్టర్ కోటిరెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ పాడేరు, ప్రాజెక్టు అధికారి సహకారంతో చింతూరు ఏరియా ఆసుపత్రిలో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, ప్లేట్‌లెట్ టెస్ట్, షుగర్, రీనల్ ఫంక్షన్ టెస్ట్, క్రియాటిన్, కామెర్లు, యూత్ర పరీక్షలు అన్ని రకాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ పుల్లయ్య పేర్కొన్నారు.

## పేటలో ఘనంగా పేరంటాలమ్మ తీర్థం

పాయకరావుపేట, మార్చి 22
ప్రభాతవార్త



పాయకరావుపేటలో బుధవారం ఉగాది కొత్త సంవత్సరాది పురస్కరించుకుని జరిగిన పేరంటాలమ్మ అమ్మవారి చిలకలతీర్థంలో పెద్దఎత్తున జనం విచ్చేశారు. పాయకరావుపేట, తుని పరిసర ప్రాంతాల గ్రామాలకు చెందిన అనేకమంది విచ్చేసి తీర్థంలో ఆనవాయితీగా చిలకలు, చేటలు కొనుగోలు చేసారు. ఇక్కడ పేరంటాలమ్మ అమ్మవారికి ప్రతిఏటా పండ్లు ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది. దీంతో మహిళలు అరటిపండ్లు నైవేద్యంగా అమ్మవారికి సమర్పించుకున్నారు. అనంతరం సీతారామాలయంలో సీతారాములను దర్శించుకున్నారు. చిన్నారులు ఆటవస్తువులను బొమ్మలపై మక్కువ చూపారు.



కొత్తసంవత్సరంలో తమ జాతకచక్రం ఎలా ఉన్నాయన్న విషయంపై పండితులచే పంచాంగ శ్రవణం ద్వారా ఆశక్తిగా తెలుసుకున్నారు. జనం భారీఎత్తున రావడంతో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. అల్లర్లు జరగకుండా పర్యవేక్షించారు.

# ఎంపీ విజయసాయిరెడ్డికి ఘన స్వాగతం పలికిన గాజువాక వైసీపీ శ్రేణులు

**విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త**

ఉగాది పర్వదిన సందర్భంగా పార్లమెంట్ రాజ్యసభ సభ్యులు విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్న విజయసాయిరెడ్డి విచ్చేసిన సందర్భంగా గాజువాక నాయకులందరూ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఉగాది శుభాకాంక్షలు తెలపడం జరిగింది. గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, గాజువాక ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ తల్లి గంగులూరి రోజారాణి, ఉమా అందరూ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో ఉగాది సంబరాలు

**విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త**

విశాఖ పశ్చిమ నియోజకవర్గం మర్రిపాలెం వుడా లేఅవుట్ కార్యాలయం నందు రంగురంగుల రంగవల్లులతో మహిళా కోలాటంతో ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పశ్చిమ నియోజకవర్గం సమన్వకర్త, ఎంఎస్ఎంఈ డిసి ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఉగాది శోభాకృత్ నామసంవత్సరం ఉగాది సంబరాలు బుధవారం ఉదయం జరిగాయి. ఉగాది సందర్భంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో గల 14వ వార్డుల నందు విశిష్ట సామాజిక కార్యకర్తలను ఘనంగా సన్మానించి వారికి సత్కారాలు అందజేశారు. 40వ వార్డు ఎస్ తాతబాబు, 52వ వార్డు శంకర్‌దాస్, 56వ వార్డు బి వెంకటరావు, 57వ వార్డు పి వి రమణ, 59వ వార్డు పెంటరావు, 60వ వార్డు వీడీ ఈశ్వరరావు, 61వ వార్డు ఈ భాగ్యలక్ష్మి, 61 ఎస్ శ్రీనివాసరావు, 62వ వార్డు ప్రభాకర్, 63వ వార్డు కాళ్ళ కృష్ణమ నాయుడు, 89వ వార్డు పైడిరాజు, 90వ వార్డు ఇంటూరి భూషణ్, 91 వార్డు శర్మ 92వ వార్డు వంజరపు రామకృష్ణ తదితరులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ఈ శోభాకృత నామ సంవత్సరం ప్రజలందరికి సుఖసంతోషాలను ఆయూరారోగ్యాలను చేకూర్చాలని వచ్చే ఉగాది ఇంతకంటే ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిధులుగా నియోజకవర్గం అబ్జర్వర్స్ ఎస్ ఏ రెహామాన్, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, కోఆప్షన్ మెంబర్ బెహరాభాస్కరావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు పివి సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, అనుబంధ సంఘాలు, సభ్యులు, రాష్ట్ర కార్పొరేషన్ సభ్యులు సచివాలయం సిబ్బంది, సీనియర్ నాయకులు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ గౌరవ్ ట్రైన్స్‌తో అభివృద్ధి దిశగా పర్యాటక రంగం

5వ పేజీ తరువాయి

విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల వేదికగా బుధవారం పలు అంశాలు వెల్లడించారు ఈ సందర్భంగా భారతదేశ ఆర్థిక చరిత్రపై ఆర్థశాస్త్రవేత్తలు దృష్టిపెట్టారు. మౌర్య చక్రవర్తులైన చంద్రగుప్తుడు అశోకడి కాలంలో ప్రపంచ స్థూల వస్తు సేవల ఉత్పత్తిలో (జీడీపీ) ఇండియా వాటా 32శాతం అని ఆర్థిక చరిత్రకారలు అంచనావేశారు. అప్పుడు ప్రపంచ జనాభాలో మూడో వంతు జనం భారతదేశం లో నివసించే వారట ఇక ప్రస్తుత భారత దేశంలో నివసించేవారట ఇక ప్రస్తుత భారత ఆర్థిక పరిస్దితి పరిశీలిస్తే అనేక సానుకూల అంశాలు కనిపిస్తున్నాయి. గత పదేళ్లలో భారతదేశ వినియోగదారుల మార్కెట సైజు దాదాపు రెట్టింపు అయి 2.1 లక్షల కోట్ల అమెరికాన్ డాలర్లకు చేరుకుంది. అంటే 2021 నుంచి ఒక దశాబ్ధకాలంలో వినియోగదారుల మార్కెట్ రెట్టింపు అయింది. ప్రపంచంలో పదే అతిపెద్ద వినియోగదారుల మార్కెట్ స్థాయి నుంచి నేడు ఇండియా నాలుగో అతిపెద్ద వినియోగదారుల విపణి అయింది. వచ్చే పాతికేళ్లలో దేశ జనాబా మరో 24కోట్లు పెరుగుతుందని అంచనా దీని కారణంగా 2047నాటికి భారత వినియోగదారుల మార్కెట ప్రస్తుతమున్న సైజుకు 9రెట్లు పెరిగే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయని అంచనావేస్తున్నారు. అప్పుడు భారత వినియోగదారుల మార్కెట్ సైజు 18.5లక్షల కోట్ల డాలర్లకు పెరుగుతుంది మార్కెట్ విషయంలో ప్రపంచంలో అమెరికా , చైనా తర్వాత ఇండియా మూడో స్దానం ఆక్రమిస్తుంది. దేశ జనసంఖ్య పెరుగుతున్న కారణంగా వసు్తసేవలకు డిమాండు కూడా పెరుగుతూనే ఉంటుందని విజయసాయిరెడ్డి అన్నారు.

### మార్కెట్ సైజుతో పాటు ఉపాధికి కూడా పెరగనున్న డిమాండ్

భారత జనసంఖ్య పెరుగుదలతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం కూడా డిమాండ్ పెరుగుతుందని విజయసాయిరెడ్డి అన్నారు. 2047 నాటికి దేశంలో పనిచేసే వయస్సులు) 110 కోట్ల మంది ఉంటారు. ఆర్థికాభివృద్ధి నిలకడగా సాగుతున్నా పనిచేసే వయసు జనులందరికీ ఉద్యోగాలు కల్పించడం కష్టమైన పనే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వచ్చే పాతికేళ్ళలో దేశంలో 23కోట్ల ఉద్యోగాలు సృష్టించాల్సి ఉంటుందని కొందరు ఆర్థశాస్త్రవేత్తల అంచనా, మరి కొత ఉద్యోగాలు భారీ సంఖ్యలో వచ్చేది. సేవల రంగంలోనే లేక తయారీ రంగంలోనా అంటే దీనిపై ఏకాభ్రిప్రాయం లేదు. ఇండియాప్రధానంగా సేవల రంగంపై ఆధారిపడిన ఆర్థిక వ్యవస్థగా ఆవతరించిందని ప్రఖ్యాత బ్రిటిష్, ఆర్థిశా స్త్ర వేత్త బ్రిటిష్ హౌసాఫ్ లార్డ్స్ సభ్యుడు లార్డ్ మేఘనాధ్ దేశాయి పేరొ క్నారు. ఆయన ఆదివారం బిహార్ రాజధాని పట్నాలో తాను రాసిన హౌ ఇకనామిక్స్ అబాన్డన్డ్ ద పూర్ (ఆర్థశాస్త్రం పేదలను ఎలా విస్మరించింది) అనే గ్రంథంపై జరిగిన చర్చలో పాల్గొంటూ డిజిటైజేషన్, ఇతర అంశాల కారణంగా ఇండియా సమర్థ సేవలరంగంతో నడిచే ఆర్థిక వ్యవస్థలా రూపుదిద్దుకుంటోంది. కాని ఇక్కడ తయరీ రంగంలో పెట్టుబడులు భారీగా వచ్చే అవకాశాలు అంతగా లేవు సేవలు రంగంలోనే ఉపాధి అవకాశాలు ఉన్నాయి. అని వివరించారు. ఆధునిక టెక్నాలజీ ఉపయోగంలోకి వస్తున్న ఇండియా సహా ప్రపంచవ్యాప్తంగా సేవల రంగాలే అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షి స్తున్నాయని ఆయన గుర్తుచేశారు. భారతదేశ జనాభాలో 26కోట్ల మంది సంపన్నులు అత్యంత సంపన్న అగ్రరాజ్యం అమెరికా జీవనశైలిని అనుసరించే ఆర్థిక సామర్థ్యం సంపాదించారట ఈ లెక్కన భారత స్వాతంత్ర్యశత వార్షికోత్సవాలు జరిగే 2047 నాటికి ఇండియాకు అనేకానేక అవకాశాలతో పాటు ఎదురయ్యే సవాళ్లను తట్టుకుని ముందుకు సాగడానికి అవసరమైన సామర్థ్యం సమకూర్చుకోవాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు.

# ఘనంగా శోభకృత్ ఉగాది సంబరాలు

5వ పేజీ తరువాయి

ముస్తాబు చేసి ఆస్థాన మండపంలో ముందుగా ఉగాది పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఆలయ ప్రాంగణంలో ఉత్తర భాగంలో రాట ఉడుపు ప్రారంభిస్తారు. అనంతరం మహాద్వారం ఆరుబయట కల్యాణవేదిక వద్ద రాట వేస్తారు. ఉగాది పండుగకు అప్పన్న దేవాలయంలో మరో అరుదైన అద్భుతమై దర్శనం చేసుకోనే భాగ్యం భక్తులకు కలిగుతుంది. సూర్యకిరణాలు సింహాచలేశుని మూలవిరాట్ సన్నిధిని చేరే సన్నివేశం దీనికే సింహాచలేశుని సూర్యకిరణ స్పర్శదర్శనం అంటారు. ఉగాది సందర్భంగా దేవాలయం అంతా పూలతో అలంకరించారు.

# శోభాయమానం శోభకృత్ నామ సంవత్సరం

**జగదాంబ, మార్చి 22, ప్రభాతవార్త**




పాపాహోం, భారత్ వికాస్‌పరిషత్ విశాఖ పట్నం శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పాపాహోం ప్రాంగణంలో శోభకృత్ నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడకలను పాపాహోం అధ్యక్షులు డి.సూర్య ప్రకావరావు, కార్యదర్శి వి.హేమ చంద్రలు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం బ్రహ్మశ్రీ డాక్టర్ పి.కృష్ణకిరణ్‌శర్మ పంచాంగశ్రవణం చేస్తూ శోబకృత్ నామ సంవతసరం శోభాయమానంగా ఉంటుందని అన్నారు. శోబకృత్ నామసంవత్సరం శుభఫలితాలకు చిహ్నంగా నిలుస్తుందన్నారు. దైవానుగ్రహంతోనే రాశులు అనుకూలిస్తాయని, ప్రతి ఒక్కరూ భగవన్నామస్మరణ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార క్రమంలో భారత్‌వికాస్ ఫరిషత్ ప్రినిధులు పి.వెంకటేశ్వరరావు, ఆర్సీ జైన్, ఎం.వి.సత్యనారాయణ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, పి.భాస్కరరావు,జిఎస్‌వి మాణిక్యాలరావు, పాపాహోం విద్యార్థినీ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన పాడేరు మషీద్ భవనం

## నేటినుంచి రంజాన్ మాస ఉపవాసాలు

**పాడేరు, మార్చి 22,ప్రభాతవార్త**



పాడేరు మెయిన్ రోడ్డు లో నూతనంగా నిర్మించిన మషీదును బుధవారం ముస్లీం సోదరులు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మషీదులు ప్రత్యేక ప్రార్ధనలను ముస్లీంసోదరులు నిర్వహించారు. అలాగే ఈనెల 23వ తేదీ గురువారం నుంచి ప్రారంభం కానున్న రంజాన్ మాసఉప వాసాలలు సందర్భంగా ముస్లీంలు నెల రోజుల పాటు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించనున్నారు. రంజాన్ మాసం ప్రారంభంతో నూతనంగా నిర్మించిన మషీదును ప్రత్యేక విద్యుత్ దీపాల అలంకరణ చేయడంతో ఆకర్షణీమంగా ఉంది.ముస్లీం సోదరులు నెలరోజుల పాటు రంజాన్ ఉపావాసాలు, ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టడానికి సిద్ధం అయ్యారు.మషీదు ప్రారంభోత్సవంలో మహామ్మద్ ఆలీ,ఎస్‌కె అబ్దుల్లా, ఎస్‌కె ఇక్బాల్,ఎస్‌కె సులేమాన్,ఎస్‌కె మహామ్మద్,ఎస్‌కె మస్తాన్,ఎస్‌కె సమీమ్,ఎస్‌కె కాశీంవల్లీ,ఎస్‌కె ఖాదర్,ఎస్‌కె అన్సరీ,ఎస్‌కె రఫీఖాన్ ముస్లీం సోదరులు పాల్గొన్నారు.



# అనకాపల్లి టౌన్ సిఐ దాడి మోహన్‌రావుకు ఘన సన్మానం



**అనకాపల్లి, మార్చి 22, ప్రభాతవార్త**

ఉగాది పర్వదినం సందర్భంగా మన కామాక్షి అమ్మవారు ఆలయ దర్శించుకున్న అనకాపల్లిటౌన్ సిఐ దాడిమోహన్‌రావు, ఆలయ అధ్యక్షులు కోటిపల్లి జేజిబాబు, కా ్యషియర్ పొన్నాడ పెదబాబు, సిఐకు ప్రత్యేక పూజలు చేయించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోమోజు గోవింద్‌రాజు, వానపల్లి కోటేశ్వరరావు, ఎస్.నాగు, శంకర్, కోటిపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సంస్కృతి మహోన్నతమైనది



**అనకాపల్లి, మార్చి 22, ప్రభాతవార్త**

తెలుగు వారి సంస్కృతి, సాంప్రదాయాలు చాలా ఉన్నతమైనవని జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి పేర్కొన్నారు. శోభకృత్ ఉగాది పండుగ సందర్భంగా బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రుత్వికులకు సన్మాన కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముగ్గురు ప్రముఖ దేవాలయ అర్చకులను ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది రోజు నుంచి తెలుగు సంవతసరం మొదలవుతుందని, ఇది తెలుగువారి మొదటి పండుగనీ ఉగాది రోజు చేసే ఉగాది పచ్చడి ప్రత్యేకమైందన్నారు. షడ్రుచుల సమ్మేళనం తీపి, పులుపు, ఉప్పు, కారం,చేదు, వగరు అనే అరు రుచులు కలిసిన ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకమన్నారు. మనకు ఎందురయ్యే మంచి,చెడులను, కష్టసుఖాలను సమానంగా తీసుకోవాలని సందేశాన్ని ఉగాదిపచ్చడి మనకు తెలియజేస్తుందన్నారు. ఎలమంచిలికి చెందిన సుదర్శనం నారాయణాచ్యులు, కసింకోటకు చెందిన వెలపలపల్లి శంకరం, అనకాపల్లికి చెందిన పేరూరు నారాయణరావు రుత్వికులను సాలువాతో సన్మానించారు. రూ.10,116ల చొప్పు ్న చెక్కు, సన్మానపత్రం అందజేశారు. అనంతరం అందరికీ ఉగాది పచ్చడి అందచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లారెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, జిల్లా దేవాదాయ శాఖ అధికారి బి.మహాలక్ష్మినగేష్, పర్యవేక్షకులు రాజారావు, దేవాదాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద సంస్థలో శ్రీవాత్సవ్ పుట్టినరోజు వేడుకలు

**జగదాంబ, మార్చి 22, ప్రభాతవార్త**



శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవ సంస్థలో వైఎస్సార్‌సిపి నాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గోమాతకు పూజలు నిర్వహించారు. మఅనంతరం సంస్థ ట్యూషన్ విద్యార్థుల చేత కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులకు, బహుమతులు,పేదవారికి దుప్పట్లు పంపిణి చేసారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ జహీర్ అహ్మద్, మాజీ వుడా చైర్మన్ రవి, కనకమహాలక్ష్మిదేవస్థానం చైర్మన్ కొల్లిసింహాచలం, సనపల రవీంద్రభరత్, సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు,గౌరవ సభ్యులు గజపతిస్వామి, పోతురాజు, సభ్యులు సోంబాబు, ముత్యాలరావు, కోటేశ్వరరావు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా ఉగాది సంబరాలు


## భక్తులతో నిండిన దేవాలయాలు

**పరవాడ, మార్చి 22, ప్రభాతవార్త**



ఉగాది సంబరాలు పరవాడ మండలం అంతటా ఘనంగా నిర్వహించారు. తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలతో ప్రారంభమైన ఉగాది దేవాలయాల్లో భక్తులు పూజలు చేసి ఉగాది పచ్చడి పంపిణీ స్వీకరించారు. పలు గ్రామాల్లో ఉగాది సందర్భంగా రామాలయాల్లో ప్రత్యేకంగా పంచాంగశ్రవణం నిర్వహించారు. తాణాంలో జరిగిన వేడుకల్లో సర్పంచ్ కన్నూరు దేవి వెంకటరమణ పాల్గొనగా భరిణికంలో సర్పంచ్ పూజ శేఖర్ ఆద్వర్యంలో ఉగాది సంభరాలు నిర్వహించారు.ఈ ఏడాది వర్షాభావ పరిస్దుతులు, ఏఏ పంటలకు అనుకూలంగా వాతావరణం ఉంటుంది అనే విషయాలతో పాటు నామనక్షిత్రం ఆధారంగా ఏఏ రాశి వారులకు ఎలా ఉంటుంది అనే విషయాలను పంచాంగాలు ఆధారంగా పురోహితులు ప్రజలకు వివరించి చెప్పారు.ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయాల సుజాత ముత్యాలు ఉగాది పచ్చడి తయారుచేయించి గ్రామంలో పలువురుకు పంపిణి చేసారు.అనంతరం ఉగాది వేడుకల్లో పాల్గొన్నారు.

# పైడమ్మబందలో వ్యవసాయం కోసం బోర్‌వెల్ నిర్మాణం



**పరవాడ, మార్చి 22, ప్రభాతవార్త**

రైతులు పంటలు పండించెందుకు అవసర మైన నీటి కోసం భోర్ వెల్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన లుపిన్ ఫార్మా పరిశ్రమ యాజమాన్యంకు గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలపుతు న్నానని సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు అన్నారు. బుధవారం ఉగాది సందర్భంగా గ్రామంలో గల పైడిమ్మ బంద వద్ద ఉన్న రైతులు వర్షాలు ఆధారంగా పంటలు పండిస్తుండగా వారికి నిత్యం పంటలు సాగుచేయడానికి అవసరమైన వ్యవశాయ బోర్ వెల్ నిర్మాణంకు ధాతలు సహకరించాలని ఏప్పటి నుండో కోరుకుంటున్నారు. అయితే వారికి బాసటగా సర్పంచ్ అప్పలనాయుడు నిలబడి ఫార్మా లుపిన్ పరిశ్రమ మాజమాన్యం దృష్టికి రైతుల సమస్యలు తీసుకువెళ్లగా వారు తమ సియస్ఆర్ నిధుల నుండి1.95 లక్షల రూపాయాలు మంజూరు చేసారు.వీటితో వ్యవశాయ బోర్‌వెల్ ఏర్పాటుకు అవసరమైన అనుమతి పత్రాలను లుపిన్ ఫార్మా ప్రతినిధులు సర్పంచ్ అప్పలనాయుడుకు అందజేసారు. అనంతరం నూతన బోర్ నిర్మాణంకు పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పలనాయుడుతో పాటు లుపిన్ ప్రతినిధి వెంకటనారాయణ,వార్డు మెంబర్ సిరపురపు రాజేష్,బంద చెరువు అయకట్టుదారుల సంఘం అధ్యక్షులు గండి నమో,రైతులు కూంద్రపు చినబాబు,ఎస్ఎస్ నాయుడు, సిరపురపు సన్యాసినాయుడు, సిరపురపు అప్పలనాయుడు,పైల మురళి,సిరపురపు నర్సింగరావు, సన్యాసినాయుడు,కశిరెడ్డి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలో వీధి దీపాలు ప్రారంభం



**పరవాడ, మార్చి 22, ప్రభాతవార్త**

జగనన్న కాలనీల్లో మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా వీధి దీపాలను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ సిరపురపు అప్పల నాయుడు, వైసిపిసిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావులు అన్నారు. బుధవారం రాత్రి స్ధానిక జగనన్న కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్ఇడి వీధి దీపాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండారు రామారావు, వార్డుమెంబరు పైల హారీష్,వైసిపి నాయకులు పైలపైడం నాయుడు, లైన్‌మేన్ బండారు శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళలకు 25 కుట్టుమిషన్లు పంపిణీ



**జగదాంబ, మార్చి 22, ప్రభాతవార్త**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు సెంటినరీ బాప్టిస్ట్ దేవాలయంలో సిఎల్‌సి మినిస్ట్రీస్ అధినేత మహంతి సహకారంతో విధవరాడ్రు పేదమహిళలకు 25 కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స కార్పొరేషన్‌చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. అతిధులుగా ప్రత్తిపాడు మండల గౌరవ అధ్యక్షులు జి.కాంతి సుధాకర్, జెడ్పిటిసి సభ్యురాలు బెహరా రాజ్యలక్ష్మి,గ్రామ సర్పఛ మోర విజయలక్ష్మి వెంకటరత్నం, సిజెఎసి కాకినాడ సెంట్రల్‌జోన్ అధ్యక్షులు రెవరెండ్ పులిసాల్మన్‌రాజు, పాల్గొన్నారు. సభకు అధ్యక్షతవహించిన బిషప్ సుధీర్‌కుమార్ మహంతి మాట్లాడుతూ దేవుడు తనకిచ్చిన తలాంతులను అందరికి పంచడం జరుగుతున్నదని ఇది దేవుడు తన పట్ల చూపిన కృప అని రాబోయే రోజుల్లో ఇంకా ఎక్కువమందికి సహాయం చేసే విధంగా దువుడుతనను ఆశీర్ధఇంచాలనికోరారు. ముఖఅతిధి జాన్‌వెస్లీ మాట్లాడుతూ సిఎల్‌సి మినిస్ట్రీస్ అధినేత బిషప్ సుధీర్‌కుమార్ మహంతి చేస్తున్న సేవలనుకొనియాడారు. నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించుమన్న దేవుని మాటలను నిజం చేస్తున్నారన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని దర్శకంగా తీసుకుని కులాలకు అతీతంగా, మతాలకతీతంగా ప్రాంతాలకు అతీతంగా సుధీర్‌కుమార్ సమాజానికి చేస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు సంఘం అధ్యక్షులు కె.సంజీవరావు, గౌరవ అధ్యక్షులు దేవిడ్‌సన్, కోశాధికారి మోహన్, సహకార్య దర్శిశశిధర్, స్త్రీల సమాజ అధ క్షులు భాగ్యరత్నం, కార్యదర్శి అనిత, సంఘ విశ్వాసులు, వివిధ సంఘాల విచ్చేసిన దైవజనులు, విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటినుంచి శ్రీబొర్రమాంబ అమ్మవారి మహోత్సవాలు



**అనకాపల్లి, మార్చి 22, ప్రభాతవార్త**

శ్రీశ్రీశ్రీ బొర్రబమాంబ అమ్మవారి మహోత్సవాలు ఈనెల 23వ తేదీ గురువారం నుంచి మేనెల 2వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్టు బొర్రమాంబ అమ్మవారి ఆలయ కమిటీ, గ్రామ పురజనులు,శ్రీబొర్రమాంబ అమ్మవారి ఆలయ కమిటీ అగనంపూడి చైర్మన్ చిత్తాగణేష్ తెలిపారు. 23న శ్రీదుర్గాలమ్మ అమ్మవారి మహోత్సవం, 28న శ్రీపరదేశమ్మ అమ్మవారి మహోత్సవం, 30వ తేదీన పుట్టబంగారు మహోత్సవం, ఏప్రిల్ 1వ తేదీన అనుపు మహోత్సవం, 3వ తేదీన తొలేళ్ళ మహోత్సవం, కోటి దీపోత్సవం, 11వ తేదీన బొర్రమాంబ అమ్మవారి మారువారమహోత్సవం 2.5.2023న నెల పండగలను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మహోత్సవంలో ప్రతే ్యక ఆకర్షణలుగా విశాఖ జిల్లాలోనే ప్రతిష్టాత్మకమైన కోల్‌కత్తా లైటింగ్ ప్రదర్శన, ఉత్తరాంధ్రలో పేరుగాంచిన బాణాసంచా విన్యాసాలు ఉంటాయని చైర్మన్ చిత్తాగణేష్ తెలిపారు.

# కళాసేవకులకు పురస్కారాలు




**జగదాంబ, మార్చి 22, ప్రభాతవార్త**

కళారంగంలో అంకిత భావంతో సేవలందిస్తు తగిన గుర్తింపు ఉంటుందని సెంచూరియన్ విశ్వవిద్యాలయ ఉపకుల పతి ఆచార్య జిఎస్ఎన్ రాజు అన్నారు. సాయిప్రియ రాగప్రభ సంగీత సంస్థ పదో వార్షికోత్సవాల సందర్భంగా బుధవారం సాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో పాడనా తెలుగుపాట శీర్షికన న్విహించిన సినీ సంగీత విభావరి అందరిని అలరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సెంచూరియన్ యూనివర్శిటి విసి ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంస్కృతిక రంగంలో ఎనలేని సేవలు అందిస్తున్న కళాకారులను సత్కరించడం అభినందనీయమన్నారు. ఇందులో కళారంగ నిర్వాహకులు ఎంవి.రాజశేఖర్, చెన్నాతిరమలరావు,సిహెచ్‌వి సత్యనారాయణ,, ఎస్.జగదాంబ, యు.ఉమాప్రియలకు అతిధులు ఘనంగా సత్కరించారు. సంస్థ ప్రధానకార్యదర్శి పి.సూర్యప్రభ వ్యాఖ్యానంతో కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్‌కెఎంఎల్ మాజీ చైర్మన్ వంకాయల తాతాజీ, కళాసంస్థల ప్రతినిధుల కొణతాల రాజు, మహమ్మద్‌ఖాన్, సీనియర్ న్యాయవాది ఎస్ఎస్ఎన్ రాజు, గిరిజాశంకర్, సుసర్లశేషుమణి తదితరులు పాల్గొన్నారు.

## జంపెనలో పంచాంగ శ్రవణం



మాడుగుల, మార్చి 22 ప్రభాతవార్త

మాడుగుల మండలం జంపిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శోభకృత ఉగాది తెలుగు సంవత్సరాది పురస్కరించుకొని బుధవారం సాయంత్రం పంచాంగ శ్రవణం నిర్వహించారు. కింతలి గాదిరాయి వాసవి క్లబ్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ ఏడాది రాశి ఫలాలు మంచి చెడులు దేశ రాష్ట్ర కాలమాన పరిస్థితులు గురించి తెలుసుకున్నారు. మాడుగులకు చెందిన జరుగుబిల్లి సుబ్బా రావు పంతులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఉగాది సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పుట్ట మోహన్‌రావు, వాసవి క్లబ్ చైర్మన్ మేడిశెట్టి అర్జునరావు, రీజనల్ చైర్మన్ అనపగడ్డ హరిబాబు, జోన్ చైర్మన్ కన్నయ్య శెట్టి, క్లబ్బు ప్రతినిధులు రావాల సతీష్, పుట్ట కొండలరావు పొట్టిగాడ గున్నయ్య శెట్టి, పి.జగన్నాథ రావు, పి.ప్రకాష్, పి.కొండలరావు, అనపగడ్డ అప్పారావు, పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పచ్చడి పంపిణీ



మాడుగుల, మార్చి 22 ప్రభాతవార్త

శోభకృత నామ ఉగాది తెలుగు సంవత్సరాది పురస్కరించు కొని బుధవారం మాడుగులలో వాసవిక్లబ్, వనితక్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. అంత ర్జాతీయ వాసవి క్లబ్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎస్.శ్రీనివాసరావు ఈ కార్యక్రమం ప్రారంభించగా, రీజనల్ కార్యదర్శి పి.మురళి తదితరులు పాల్గొన్నారు. శ్రీను మాట్లాడుతూ ఈ ఉగాది ప్రతి ఒక్కరులోనూ ఆనందం వెల్లివిరి యాలని, అందరూ సంతోషంగా సుఖంగా ఉండాలని కోరారు. నూతన ఉత్సాహంతో క్లబ్ కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడిని గ్రామంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్, వనిత క్లబ్ ప్రతినిధులు పుట్టా మాధవి, పి.స్వాతి, పి.సర్వారావు, ఎస్.అశ్విని పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం



మాడుగుల మార్చి 22 ప్రభాతవార్త

ఉగాది పర్వదినం పురస్కరించుకొని బుధవారం సాయంత్రం మాడుగుల వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివాలయం అర్చకులు జి.ప్రమోద్ కాలమాన పరిస్థితులను వివరిస్తూ శోభాకృత నామ సంవత్సరం ఇలాంటి ఫలితాలు ఇస్తుంది, ఏ రాశి వారికి ఎలా ఉంటుంది... రాజ్యాధికారి పాలన, వర్షాలు, ధరలు, మౌఢ్యమి దేశ రాష్ట్ర కాలమాన పరిస్థి తులు వంటి పలు వివరాలను తెలియజేశారు. అనంతరం అర్చకుని సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వాసవి క్లబ్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎస్.శ్రీనివాసరావు దంపతులు, రీజనల్ కార్యదర్శి పుట్ట మురళి దంపతులు, వాసవి క్లబ్ అధ్యక్షుడు పి.సర్వారావు దంపతులు, వనిదకుల అధ్యక్షురాలు పి.మాధవి, కార్యదర్శి పి.స్వాతి, మాజీ అధ్యక్షురాలు జే.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాంధేవపురం గ్రామ దళితులపై జరిగిన దాడులపై రాష్ట్ర హోమ్ మినిస్టర్‌కు ఫిర్యాదు



పద్మనాభం, మార్చి 22 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం బాంధేవపురం గ్రామంలో దళితులపై జరిగిన దాడులపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనితను అఖిల భారత మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తలి గౌరినాయుడు బుధవారం హోం మంత్రి స్వగృహంలో ఆయన స్వయంగా కలిసి జరిగిన దాడులపై తెలియపరిచారు. ఈ సందర్భంగా ఏఐ హెచ్ఆర్‌పి జిల్లా ప్రతినిధి గౌరినాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దళితులు అలాగే గిరిజనుల జీవన స్థితిగతులు గురించి, సమాజంలో దళితులు పట్ల జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘన గురించి, అగ్రవర్ణ కులాలకు చెందిన కొంతమంది వ్యక్తులు దళితులు అలాగే గిరిజనులపై చేస్తున్న దాడుల గురించి ప్రస్తావించామని విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం బాంధేవపురం గ్రామానికి చెందిన దళిత మహిళలపై ఇటీవల క్షత్రియ కులానికి చెందిన సాగి కృష్ణమూర్తి రాజు, అప్పలరాజులు పాల్పడిన అసాంఘిక, అమానుష దాడి, అత్యాచారయత్నం గురించి, దీనిపై పోలీసులు స్పందించిన తీరు తదితర అంశాలపై ఆయన ఆమెతో క్షుణ్ణంగా చర్చిస్తూ ఆయన హోంశాఖ మంత్రి వనితకు వినత పత్రాన్ని సమర్పించారు.

## జనసేనలోకి యువనాయకుడు

### నక్కా శ్రీధర్‌ను పార్టీలోకి ఆహ్వానించిన జనసేనాని



పీఎం పాలెం, మార్చి 22 ప్రభాతవార్త

జగదభి రామ కన్‌స్ట్రక్షన్స్ అధినేత, మధురవాడ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నక్కాశ్రీధర్ జనసేన పార్టీలో చేరారు. బుధవారం హైదరాబాద్‌లో గల జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ కండువా వేసి నక్కా శ్రీధర్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. కాపు (తెలగ) సామాజిక వర్గానికి చెందిన నక్కాశీధర్ భీమిలి నియోజకవర్గం మధురవాడ ప్రాంతానికి సుపరిచితులు. యువతను రాజకీయాల్లో ప్రభావితం చేస్తున్న పవన్ కళ్యాణ్ ఆశయాలకు, ముఖ్యంగా రాజకీయం అంటేనే పదవీ వ్యామోహం అని, అటువంటి పదవులు తృణప్రాయంగా దూరం పెట్టి కల్మషం లేని ఆయన నాయకత్వ లక్షణాలకు ఆకర్షితుడయ్యానని ఈ సందర్భంగా నక్కా శ్రీధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పంచకర్ల సందీప్, జనసేన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మరణించిన విద్యార్థి కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

### హెల్త్ వాలంటీలను నియమించాలి : గిరిజన సంఘం



ముంచంగిపుట్టు, మార్చి 22 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం కేంద్రంలో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలురు-2 లో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థి కొర్ర కిరణ్ అనారోగ్యంతో కడుపు నొప్పి రావడంతో ముంచంగిపుట్టు ఏరియా ఆసుపత్రికి తీసుకుని వెళ్లగా అదే రోజు రాత్రి పాడేరు జిల్లా ఆసుపత్రిలో తీసుకుని వెళ్లడం జరిగింది. కొద్ది సమయం తర్వాత రాత్రి 1గం.ల సమయంలో విద్యార్థి కొర్ర కిరణ్ మరణించాడు. ఈ సందర్భంగా గిరిజన సంఘం బృందం బాబుసల పంచాయితీ భల్లుగుడా గ్రామంలో మరణించిన విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కే నరసయ్య, ఎంఎం శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం సంబంధిత సిబ్బంది సకాలంలో వైద్యం అందించకపోవడంతో మృతి చెందాడని, ప్రధానంగా హెల్త్ వలంట్రీలు విద్య సంస్థల లో నియమించక పోవడం మరణాలు విపరీతంగా పెరుగుతున్నాయని ఇప్పటికైనా విద్యార్థి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి కుటుంబానికి ఒక ఉపాధి చూపించాలని బాధ్యులైన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు వెంటనే హెల్త్ వాలంటీర్లను నియమించి విద్యార్థి మరణాలను అరికట్టాలని కోరారు లేనియెడల భవిష్యత్తులో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ముంచంగిపుట్టు వైస్ ఎంపీపీ పి.సత్యనారాయణ, గిరిజన సంఘం నాయకులు కాసిరాం దొర, బుజ్జిబాబు, సిపిఎం మండల కార్యదర్శి పి.భీమరాజు ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కే.దొంబరు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది వేడుకలు



మాడుగుల,మార్చి 22 ప్రభాతవార్త

ఉగాది పర్వదినం సందర్భంగా బుధవారం మాడుగుల వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి కూడా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్లబ్ ప్రతినిధులు రాత్రి పంచాంగ శ్రవణంతోపాటు వివిధ రకాల ఆటలు పాటలు నృత్య ప్రదర్శనలతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఇటీవల వివాహం జరిగిన ఇద్దరు నూతన దంపతులను ఘనంగా సత్కరించి అభినందం చారు. మహిళలకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. వాసవి క్లబ్ వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను ముఖ్య అతిథిగా విచ్చేసిన అంతర్జాతీయ వాసవి క్లబ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్.శ్రీనివాసరావు కొనియాడుతూ క్లబ్ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ సెక్రెటరీ పి.మురళి, వాసవి క్లబ్ వనిత క్లబ్ ప్రతినిధులు పి.సర్వారావు, ఎస్.రామ్మూర్తి, ఎం.శ్రీనివాసు, కే.నరీన్, పుట్ట మాధవి, పి.స్వాతి, జై.లక్ష్మి, పి.పద్మ, ఎస్.పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కొప్పిశెట్టిని పరామర్శించిన టీడీపీ నాయకులు



నక్కపల్లి, మార్చి 22 ప్రభాతవార్త

టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్‌ను మండలంలోని టీడీపీ నాయకులు బుధవారం సాయంత్రం పరామర్శించారు. వెంకటేష్ ఎడమ కాలుకు గాయం కావడంతో నక్కపల్లిలోని ఇంటి వద్ద ఆసుపత్రి నుంచి డిస్‌చార్జి అయ్యి రావడంతో ఈ విషయం తెలుసుకున్న పార్టీ శ్రేణులు పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శిం చిన వారిలో టీడీపీ రైతు విభాగపు రాష్ట్ర నాయకులు, మాజీ జెడ్పీటీసీ కొప్పిశెట్టి కొండబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షులు అయినంపూడి అప్పలరాజు, కొప్పిశెట్టి జగదీష్, దేవవరపు లోవరాజు, వాణిజ్య విభాగపు నియోజకవర్గపు నాయకులు కక్కిరాల సురేష్, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, రాము, కర్రి వెంకట సత్యనారాయణ, మీగడ సత్యనారాయణమూర్తి, నున్నా కాశీ విశ్వనాథ్, పూసర్ల రమణ, కోసూరి తాతబాబు, ట్రైలర్ అప్పన్న, మాజీ సర్పంచ్ మీసాల బాబులు కొత్తా శ్రీను, మేస్త్రి రమణ ఉన్నారు.

## సిందిపుట్-బురదగుంట రహదారి పనులకు శంకుస్థాపన

### పాల్గొన్న మండల వైసీపీ నేతలు



ముంచంగిపుట్టు, మార్చి 22 ప్రభాతవార్త

మండల పరిధిలోగల జర్జుల పంచాయితీ సిందిపుట్, కడింగ్ బీరు మీదుగా బురద గుంట రహదారి పనులను పంచాయితీ సర్పంచ్ పోర్తిమ, ఎంపీటీసీ విజయలక్ష్మి, మండల వైసీపీ అధ్యక్షులు పాంగి మల్లి ఖార్జునరావు, బుధవారం పూజా కార్యక్రమం చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించిన అరకు ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ, జిల్లా చైర్‌పర్సన్ అరబీరు, సుభద్రల దృష్టికి ఆయా గ్రామ ప్రజలు తీవ్రమైన రహదారి కష్టాలు పడుతున్నామని విన్నవించుకోవడంతో స్పందించిన అరకు ఎమ్మెల్యే పాల్గుణ నాలుగున్నర కిలోమీటర్ల రహదారి పనులను నిధులు మంజూరు చేశారని వారు పేర్కొన్నారు. నిధులు మంజూరు కావడంతో రోడ్డు పనులను బుధవారం ప్రారంభిస్తున్నమని దీంతో ఆ మూడు గ్రామాలకు రహదారి కష్టాలు తీరు తుందని వారు పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రహదారి కష్టాలను ఎమ్మెల్యే చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని దీంతో రహదారి కష్టాలు తీర్చినందుకు మూడు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న మన్నారు. ఈ కార్యక్రమంలో జర్రెల సర్పంచ్ భాగ్యవతి, గృహసార ధుల కన్వీనర్ ఎం.రాంప్రసాద్, కొండలరావు, జగన్, రాంప్రసాద్ ఆయా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొర్ర కిరణ్ కుమార్ మృతికి కారణం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమే

### గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వరుస మరణాలకు స్పందించని ఐటీడీఏ అధికారులు ప్రభుత్వం -మృతి చెందిన కిరణ్ కుమార్ కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి -కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలని గిరిజన సంఘం నాయకులు డిమాండ్



ముంచంగిపుట్టు, మార్చి 22 ప్రభాతవార్త

గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వరస మరణాలకు ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమేనని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నరసయ్య అన్నారు. వివరాల్లోకి వెళితే...అల్లూరి జిల్లా ముంచంగి పుట్టు మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాయ్స్-2లో ఐదవ తరగతి చదువుతున్న కొర్ర కిరణ్‌కుమార్‌కు ఈ నెల 20న సోమవారం నుండి కడుపు నొప్పితో బాధ పడుతుండడంతో పాఠశాల సిబ్బంది ఈనెల 21న మంగళవారం ఉదయం హుటాహుటిన స్థానిక సిహెచ్‌సి తరలించి చికిత్స అందించారు. అప్పటికి విద్యార్థి పరిస్థితి బాగో లేకపోవడంతో అంబులెన్స్‌లో జిల్లా ఆసుపత్రి పాడేరుకు తరలించి చికిత్స అందిస్తుండగా బుధవారం తెల్లవారుజాము ఒంటిన్నర గంటలకు విద్యార్థి మృతి చెందడంతో విద్యార్థి మృతదేహాన్ని స్వగ్రామమైన ముంచంగిపుట్టు మండలం బాబుసాల పంచాయితీ బల్లుగూడ గ్రామానికి తరలించడం జరిగిందని పాఠశాల సిబ్బంది తెలిపారు. ఇది ఇలా ఉండగా విద్యార్థి తండ్రి కొర్ర సత్యారావుకు చనిపోయిన విద్యార్థి మొదటి కొడుకు తర్వాత ఇద్దరు కుమారులు ఉన్నారు. తల్లి అనారోగ్యంతో గత సంవత్సరం మృతి చెందగా ముగ్గురు కుమారులకు వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ కుమారుడికి చదివించుకుంటున్నానని గత సంవత్సరం తల్లి, నేడు పెద్ద కుమారుడు కిరణ్ మృతి చెందడంతో జీర్ణించుకోలేకపోతున్నానని తండ్రి కన్నీరు మున్నీరు అవుతున్నాడు. అయితే కిరణ్ కుమార్ మృతికి అనేక అనుమానాలు ఉన్నాయని, ముంచంగిపుట్టి సిహెచ్‌సీ నుండి పాడేరు ఆసుపత్రికి తీసుకొని వెళ్ళిన తర్వాత నాకు విషయం తెలిసిందని అప్పుడు ఊట ఊటీ నా ద్విచక్ర వాహనంలో రాత్రి 11గం.కు చేరుకున్నానని, అప్పటికే విద్యార్థి నన్ను కూడా గుర్తుపట్టలేక స్పృహ కోల్పోయి ఉన్నాడని విద్యార్థి తండ్రి సత్యారావు వాపోతున్నాడు. విద్యార్థి మృతి చెందిన విషయం తెలుసుకున్న గిరిజన సంఘం సిపిఎం నాయకులు భల్లుగూడ గ్రామానికి చేరుకుని కుటుంబాన్ని పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి మృతి చెందడానికి ఐటీడీఏ అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమని, మృతి చెందిన విద్యార్థికి పది లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించి.. కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశాలలో వరుస విద్యార్థులు మరణాలు జరుగుతుండడంతో ఐటీడీఏ ముందు ప్రతి ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వర్కర్లను నియమించాలని ధర్నాలు చేసినప్పటికీ ఐటీడీఏ అధికారులు ఇప్పటికీ నియమించకపోవడంతో తరచూ ఇటువంటి సంఘటనలు ఎదురవుతుందని అన్నారు. ఈ కార్యక్రమం గిరిజన సంఘం సిపిఎం నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ మళ్లీ కేసీఆర్‌దే

### ఏపీలో ముందస్తు ఎన్నికలుండవు -గురు భవానీ రాంబాబు జోస్యం



నక్కపల్లి, మార్చి 22 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామానికి చెందిన గురుభవానీ దవరసింగి రాంబాబు గత కొన్నేళ్ల నుంచి చెబుతున్న అనేక జ్యోతిష్య ఫలితాలు అక్షర సత్యమవుతున్నాయి. 2018 తెలంగాణ ఎన్నికల్లో టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అనూహ్య విజయం సాధిస్తారని చెప్పినట్టే జరిగింది. 2019 ఏపీ ఎన్నికల ఫలితాలు ముందు కూడా వైసీపీ అధికారంలోకి వస్తుందని రాంబాబు చెప్పిన జోస్యం ఫలించింది. రాజకీయాంశాలే గాకుండా అనేక సామాజిక, ఆర్థిక, అంశాలు, ప్రకృతి పరిస్థితులు గురించి భవిష్యత్‌లో జరిగే పరిణామాలను రాంబాబు ముందుగానే చెబుతున్నారు. తాజాగా ఉగాది పర్వదినం సందర్భంగా రాంబాబు గురువారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఫలితాల గురించి ముందుగానే చెప్పారు. ఈ సారి తెలంగాణలో బీజేపీ అనూహ్యంగా పుంజుకుని, అధికార పార్టీకి అనేక సెగ్మెంట్లలో నువ్వా, నేనా? అన్నట్టు గట్టి పోటీ ఇస్తుందని చెప్పారు. అయితే చివరకు తెలంగాణలో ముచ్చటగా మూడోసారి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పాగా వేస్తుందని రాంబాబు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటిలాగా క్షీణ ఫలితాలను రుచి చూస్తుందని, బీజేపీ నాయకుడు బండి సంజయ్య జాతకం కూడా బాగుందన్నారు. ఏపీకి సంబంధించి 2023లో ఎన్నికలు జరగవని, అక్టోబరు నుంచి ఏపీలో రాజకీయ పార్టీ నేతల కప్పగెంతులు మొదలవుతాయని రాంబాబు చెప్పారు. ఈ సంవత్సరం ఉల్లి, నూనె ధరలు ఆకాశాన్ని తాకుతాయని, తిరుమలలో భక్తుల రద్దీని కంట్రోల్ చేయలేక చేతులెత్తేస్తారని చెప్పారు. ఈ సంవత్సరం అక్టోబర్ నుంచి అనేక ఉపద్రవాలు, ప్రకృతి వైపరీత్యాలు జరిగే సూచనలు ఉన్నాయన్నారు. తుఫాను వర్షాలకు అనేక పట్టణాలు జలమయమై వీధుల్లో పడవలు తిరుగుతాయని రాంబాబు చెప్పారు. ఏపీలో రాష్ట్ర ప్రభుత్వం మరో కొత్త సంక్షేమ పథకాన్ని ప్రజల కోసం ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయని రాంబాబు చెప్పారు.

## జర్నలిస్టులకు తీరనిలోటు... పలువురు పాత్రికేయులు సంతాపం

నక్కపల్లి, మార్చి 22 ప్రభాతవార్త

ప్రెసఎ అకాడమీ మాజీ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి మృతి పట్ల పాయకరావుపేట ప్రెస్‌క్లబ్, ఉమ్మడి జిల్లా కమిటీలు వేరువేరుగా ప్రగాఢ సంతాపాన్ని బుధవారం తెలిపారు. జర్నలిస్టుల హక్కుల సాధన విషయంలో ప్రెస్ అకాడమీ ద్వారా విశేషమైన సేవలందించిన శ్రీనాథ్‌రెడ్డి లాంటి వ్యక్తి మృతి జర్నలిస్టులకు తీరనిలోటని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సిహెచ్‌బి స్వామి, పెంటకోట జోగినాయుడు, జిల్లా ఎక్రిడేషన్ కమిటీ సభ్యులు కోరాడ చంద్రరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాంబాబు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిషోర్, పాయకరావుపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి అచంట రామకృష్ణ, డి.శ్రీనివాస్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు గెట్టం వెంకటరమణ, గౌరవ అధ్యక్షులు బి.సత్యనారాయణ, వెలగా లోవరాజు, కుందూరురాణా, శానాపతి లోవరాజులు సంతాపం వ్యక్తం చేశారు.

## పేదరికం ప్రతిభకు అడ్డుకాదని నిరూపించిన విద్యార్థిని జింకల గీత

**జగ్గయ్యపేట, మార్చి 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని జెఆర్‌సి-విశ్వభారతి డిగ్రీ కళాశాల విద్యార్థిని జింకల గీత అత్యుత్తమ ప్రతిభ కనపర్చి పేదరికం ప్రతిభకు అడ్డుకాదని నిరూపించించి. దేశవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఐఐటి-జెఏఎం 2023 ఫలితాల్లో విశ్వభారతిలో డిగ్రీ



పూర్తిచేసిన గీత ఆల్ ఇండియా ర్యాంక్ (ఏఐఆర్) 794 సాధించింది. జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన జింకల నరసింహారావు, విజయలక్ష్మి దంపతుల కుమార్తె అయిన గీత ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గౌహతి (ఐఐటి-గౌహతి)లో మాస్టర్ ఆఫ్ సైన్స్ పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌లో చేరేందుకు దేశవ్యాప్తంగా నిర్వహించి పోటీపరీక్షలో కెమిస్ట్రీ విభాగంలో ఇంత వరకు ఈప్రాంతవాసులెవ్వరూ సాధించని ర్యాంక్‌ను సొంతం చేసుకుంది. ఐఐటి జెఏఎం ద్వారా పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేసిన వారికి వార్షిక వేతనం అత్యధికంగా రూ.2 కోట్లకుపైనే ఉంటుందని యాజమాన్య ప్రతినిధులు తెలిపారు. ఈసందర్భంగా జెఆర్‌సి కళాశాల చైర్మన్ రంగాపురం నరసింహారావు, కార్యదర్శి, కరస్పాండెంట్ పెనుగొండ వెంకటరాజీవ్, ప్రిన్సిపాల్ కెఎన్ రమేష్, వైస్‌ప్రిన్సిపాల్ జె తిరుపతిరావు, జూటూరి వెంకటేశ్వర్లు (అబ్బులు), నారాయణరావు తదితర సభ్యులు, అధ్యాపకులు గీతను అభినందించారు.



మండలంలోని జానకయ్యపేటలో ఉగాది సంబరాల్లో భాగంగా విశేషంగా ఆకట్టుకున్న కోలాటాలు, తప్పెడుగుళ్లు కార్యక్రమం (నక్కపల్లి- ప్రభాతవార్త)

# రంజాన్ నమాజులకు సన్నాహాలు

## అల్లాహ్ వరాల జల్లుకు ఇదో అవకాశం

## నేటి నుంచి రంజాన్ నెల ప్రారంభం

**(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి)** నేటి నుంచి రంజాన్ మాసం ప్రారంభం కానుంది. నెలవంకను చూసిన వెంటనే తరావీహ్ నమాజ్‌ను ప్రారంభిస్తారు. ఈ నేపధ్యంలో శుక్రవారం నుంచి రంజాన్ మాసం ఉపవాసాలు ప్రారంభం కానున్నాయి. వేసవి కాలంలో వచ్చిన ఈ రంజాన్ ఉపవాసదీక్షల్ని అకుంఠిత దీక్షతో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనిగురువులు చైతన్యవంతుల్ని చేస్తున్నారు.



ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఆచరించే పండుగల్లో మొదటిది రంజాన్.రంజ్ అంటే దహించటమని అరబ్బిలో అర్థం. జాన్ అంటే ప్రాణమంటారు. అంటే మానవునిలోని చెడును దహింపజేయటమని అర్థం. మానవుడు నిత్యం పాపాల్ని చేస్తూ జీవితాన్ని గడుపుతుంటాడు. అయితే తాను చేసే తప్పుల్ని మన్నించి ఇక మీదట తాను దైవ మార్గాన నడుచుకుంటానని అల్లాహ్ వద్ద దీనవందనంతో,అశ్రునయనాలతో మోకరిల్లి క్షమాబిక్ష అడిగే పవిత్ర మానం రంజాన్ అంటారు. ఈ నెలలో తాను ఆచరించే ఆధ్యాత్మిక చింతనకు ఒక్కొక్క మంచిపనికి 70రెట్లు ప్రతిఫలం లభిసు ్తంది. అన్ని మాసాల కన్నా రంజాన్‌కు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. మానవుడు ఆచరించాల్సిన ఐదుసూత్రాల్లో నాలుగు ఆచరించే అవకాశం లభించిందని చెప్పవచు ్చ. ఈమాన్ (కలిమా,)నమాజ్,రోజా,జకాత్‌ల ఆచరణకు రంజాన్ మాసంలో ఎంతో ప్రాధాన్యత ఉంది. అయితే హజ్ అనేది ఐదో సూత్రం ఇది ధనవంతులు నిర్వహించే అవకాశం ఉంది. కాబట్టి దీనిని బక్రీద్ మాసంలో అవకాశం కల్పించబడింది.దీనివల్ల మానవుడు సంపూర్ణ మానవతా వాదిగా, మానవరూపంలోని దైవదూత గుణసంపన్నుడుగా పరివర్తన చెందాలన్నది లక్ష్యం.అందుకే అల్లాహ్ సృష్టిలో ఏ జీవరాశికి ఇవ్వనటువంటి బుద్ధి కుశలత,విచక్షణ మానవునికి ప్రసాదించాడు.

**దివ్య ఖుర్‌ఆన్ అందిన దివ్యమాసం!**

ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే ‘దివ్యఖుర్‌ఆన్’ మానవాళికి అందించిన దివ్యమాసం రంజాన్.ఈ రోజు ప్రాధాన్యతకు సంబంధించి దివ్యఖుర్ ఆన్‌లో సూరాయే ఖదర్‌లో పేర్కొన్నారు. ముస్లింలు పవిత్రంగా భావించే మరో మూడు గ్రంథాలు, ఇంజిల్, తవారత్, జబుర్‌లలో కొన్ని అంశాలను సవరణలు చేసారు. కానీ దివ్యఖుర్‌ఆన్ సరాసరి అల్లాహ్ నుంచి అందిన నజరానాగా చెప్పబడుతుంది. కాబట్టి ఈ గ్రంధానికి ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. దివ్యఖుర్ ఆన్‌లో పేర్కొన్న ‘ఇన్నాఅన్సల్‌నా’ అనే సూరాను ‘సూరా ఖదర్’- అంటారు. దివ్యఖుర్ ఆన్‌లో మొత్తం 114 సూరాలు(మంత్రాలు),6666 ఆయాత్‌లు ఉన్నాయి. ఈ సూరాలో ఇలా పేర్కొనబడి ఉంది. ఓ మానవులారా. విధి విధానాలకు సంబంధించి ఓ పవిత్ర గ్రంథం దివ్యఖుర్‌ఆన్‌ను మీకు అందించాను. దివ్య మాసం రంజాన్ అని గుర్తించండి చిట్టచివరి ప్రవక్త మహ్మద్‌సొల్లెలలాఅలైహోసొల్లాం సూచించిన విధానాలు, సూచనలు తూ.చ.తప్పక అనుసరించాల్సిన మాసంగా రంజాన్‌గా భావిస్తారు.పవిత్రదివ్యఖురాన్ దివి నుంచి భువికి వచ్చిన పవిత్ర మాసం కాబట్టి ఈ మాసం మిగిలిన 11 మాసాల కన్నా మిన్న అని చెబుతారు. ప్రతి మసీదులో ఇస్లాం మత వ్యాప్తికి కృషి చేసిన ప్రవక్తల గురించి చిట్టచివరి ప్రవక్త సేవల్ని సోదాహరణంగా వివరిస్తారు. అలాగే రంజాన్ మాసంలో ఆచరించాల్సిన ఉపవాసదీక్షలను(రోజా)గురించి దీక్షలు పాటించే వారు ఆచరించాల్సిన నియమనింబధనలను గురించి వివరిస్తూ అలాగే ధనవంతులు ఆచరించాల్సిన నియమాలను తెలిపారు. మీరు తెలిసి తెలియక చేసిన పాపాలకు నిష్కృతికి ఆధ్యాత్మిక చింతన చేయటం వల్ల అందిస్తాను. రాత్రి నుంచి సూర్యోదయం వరకు ఈ విధంగా నా దూతలు నా గురించి తపించే నా భక్తుల మనోరధాల్ని తీర్చుటకు వస్తారని ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకొని స్వర్గప్రాప్తి కోసం కృషి చేయమని పేర్కొన్నారు. ఇలాంటి రాత్రి మరొకటి లేదని స్పష్టం చేసారు.

**తరావీహ్ ప్రాధాన్యతః**

రంజాన్ మాసానికి ముందు షాబాన్ మాసం వస్తుంది.ఈ మాసం దైవ ప్రవక్తమహమ్మద్ సొల్లాలాసొల్లం సూచించే మార్గదర్శకాలకు అవకాశం అయితే రంజాన్ మాసం వస్తుందనే ముందు పిలుపుగా చెప్పవచ్చు. రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం ఆచరించే నమాజుల్లో రాత్రి వేళల్లో నిర్వహించే తరావీహ్ నమాజ్ ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. ప్రతి ఒక్కరు రాత్రి వేళల్లో దివ్యఖుర్ ఆన్‌లోని 30 కాండాల్లో ఒక్కొక్క కాండాన్ని పఠిస్తారు.ఈ నమాజ్‌లను ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధంగా ఆచరిస్తారు. ఉత్తర భారత దేశంలో ముస్లింలు ఒక నెలలో పది సార్లు దివ్యఖుర్ ఆన్‌ను పఠించి తరావీహ్ నమాజు ఆచరిస్తారు. కానీ తిరుపతిజిల్లాలోని మసీదుల్లో రోజుకొక కాండం చొప్పున పఠిస్తారు. 27 రోజుల్లో 30 కాండాల్ని పూర్తి చేస్తారు. 27వ రాత్రి ‘షబ్బెఖదర్”అంటారు.

**ఉపవాసదీక్షల ప్రాధాన్యతః**

దివ్యఖురాఆన్‌లోని సూరా 2-183లో ఇలా పేర్కొనబడింది.విశ్వాసం కల్గిన మానవులారా! పూర్వ ప్రవక్తల అనుయాయులకు ఏ విధంగా ఉపవాస దీక్షలు విధిగా విధించబడ్డాయో అలాగే ప్రస్తుతం ఉపవాసాలు విధిగా పాటించాలని నిర్ణయించినట్లు దీని వల్ల భయభక్తులు కల్గుతాయి. ఇంతటి చారిత్రక ప్రాధాన్యత సామాజిక భావం కల్గినటువంటి ఉపవాసాల ముఖ్యోద్దేశ్యాల్ని, లక్ష్యాల్ని అల్లాహ్ స్పష్టంగా విశదీకరించారు.నైతిక మానవీయ విలువల్ని బాధ్యతా భావాన్ని పెంపొందించుటకే వీటిని ఫరజ్‌గా ఆదేశించారు.ఉపవాస దీక్షల్ని పాటించే వారు కొన్ని నియమనిబంధల్ని ఆచరించాల్సి ఉంటుంది. దినమంతా ఉపవాస దీక్ష ఆచరించే వారు అబద్ధమాడరాదు.ఇతరులి ్న దూషించరాదు. ఇతరుల గురించి చెడుగా మాట్లాడరాదు. పరదూషణ చేయరాదు.దేవుని ధ్యానంలో సత్యసంధతతో నడుచుకోవాలి. మానవుడు కామ,క్రోధ,మద, మాశ్చార్యాల్ని అణచుకొని దీక్షను పాటించటం వల్ల ఆరోగ్యపరంగా కూడా ఎంతో మేలు చేకూరుతుందని దివ్యగ్రంథాల్లో పేర్కొన్నారు.


**ఆచరించాల్సిన విధి విధానాలకు ప్రాధాన్యతః**

చిట్టచివరి ప్రవక్త మహ్మద్‌సొల్లెలలాఅలైహోసొల్లాం సూచించిన విధానాలు, సూచనలు తూ.చతప్పక అనుసరించాల్సిన మాసంగా రంజాన్‌గా భావిస్తారు.పవిత్రదివ్యఖురాన్ దివి నుంచిభువికి వచ్చిన పవిత్ర మాసం కాబట్టి ఈ మాసం మిగిలిన 11 మాసాల కన్నా మిన్న అని చెబుతారు. ప్రతి మసీదులో ఇస్లాం మత వ్యాప్తికి కృషి చేసిన ప్రవక్తల గురించి చిట్టచివరి ప్రవక్త సేవల్ని సోదాహరణంగా వివరిస్తారు. అలాగే రంజాన్ మాసంలో ఆచరించాల్సిన ఉపవాసదీక్షలను(రోజా)గురించి దీక్షలు పాటించే వారు ఆచరించాల్సిన నియమనింబధనలను గురించి వివరిస్తూ అలాగే ధనవంతులు ఆచరించాల్సిన నియమాలను తెలిపారు.

# నడిరోడ్డుపై పట్టపగలే అల్లుడ్ని హాతమార్చిన మామ

### - కూతురు ప్రేమించి పెళ్లి చేసుకుందనే కారణం.. తమిళనాడు కృష్ణగిరిలో ఘటన !!

**కుప్పం, మార్చి 22 ప్రభాతవార్త** నెలక్రితం తన కుమార్తె ఓ యువకుడ్ని ప్రేమించి పెళ్లి చేసుకోవడాన్ని ఆ యువతి తండ్రి జీర్ణించుకోలేకపోయాడు.. తన పరువుకు భంగం కలిగిందని భావించిన ఆ తండ్రి నడిరోడ్డుపై పట్టపగలే ద్విచక్రవాహనంలో వెళ్తున్న తన అల్లుడ్ని వెంటాడి మరీ మరికొందరితో కలసి కత్తులతో నడిరోడ్డుపై హతమార్చిన ఉదంతమిది. ఈసంఘటన కుప్పంకు సుమారు యాభై కిలోమీటర్ల దూరంలో ఉన్న తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి జిల్లాలో చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి తమిళనాడు పోలీసుల కథనం మేరకు వివరాలిలా.. కృష్ణగిరి జిల్లా కిట్టంపల్లికి చెందిన జగన్ (26) టైల్స్ ఫిట్టర్‌గా పనిచేస్తున్నాడు. ఇతను తన సమీప బంధువైన అవతనపట్టికి చెందిన శంకర్ కుమార్తె శరణ్య (21)ను ప్రేమించాడు. అయితే వీరి



ప్రేమను శంకర్ అంగీకరించలేదు. అయితే వారి బంధువులు, గ్రామస్తుల ప్రమేయంతో గత నెలలో జగన్, శరణ్యలు వివాహం చేసుకున్నారు. ఇది శంకర్ జీర్ణించుకోలేకపోయాడు. మంగళవారం జగన్ తన ద్విచక్రవాహనంలో కృష్ణగిరి - బెంగళూరు జాతీయ రహదారి సమీపంలోని కృష్ణగిరి డ్యామ్ వద్ద వెళ్తుండగా జగన్ మామ శంకర్, మరో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు జగన్‌ను వెంటాడి కత్తులతో దాడి చేసి హతమార్చారు. ఈ సంఘటనను జాతీయ రహదారిలో వెళ్తున్న పలువురు తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించారు. విషయం తెలుసుకున్న కృష్ణగిరి జిల్లా ఎస్పీ సరోజ్ కుమార్ ఠాకూర్ సంఘటనా స్థలిని పరిశీలించారు. ఎస్పీ ఆదేశాలతో కావేరి పట్నం పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహంను కృష్ణగిరి ప్రభుత్వాస్పత్రికి పంచనామా నిమిత్తం తరలించారు. కాగా సొంత అల్లుడిని హతమార్చిన శంకర్ కృష్ణగిరి జిల్లా అదనపు మహిళా కోర్టులో లొంగిపోయాడని మిగతా ఇద్దరు నిందితుల వివరాల కోసం అతన్ని పోలీసులు విచారిస్తున్నారు. ఇద్దరు నిందితుల కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ సంఘటన తమిళనాడులో సంచలనం కలిగించింది.

# ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

## – రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ

## – రాజగోపాలస్వామి ఆలయంలో ఘనంగా ఉగాది వేడుకలు



**విజయనగరం, మార్చి 22 (ప్రభాత వార్త) :** శోభకృత్ నామ సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహనరెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలంతా సుఖంగా ఉన్నారని, ఈ ఏడాది మరింత సంతోషంగా ఉంటారన్నారు. పట్టణంలోని శ్రీ మన్నార్ రాజగోపాలస్వామి ఆలయంలో జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించిన ఉగాది వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి మాట్లాడుతూ ఈ ఏడాది జిల్లా ప్రజలంతా సంతోషంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని కోరారు. ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించిన యంత్రాంగానికి, పాల్గొన్న కవులకు, కళాకారులకు ఆమె అభినందనలు తెలిపారు.

**జిల్లా సుభిక్షం :** శోభకృత్ నామ సంవత్సరంలో జిల్లా సుభిక్షంగా ఉంటుందని పంచాంగ కర్త యువి వరప్రసాదరావు తెలిపారు. ఉగాది సందర్భంగా ఆయన పంచాంగ శ్రవణం గావించారు. ఈ ఏడాది జిల్లా అన్నివిధాలా అభివృద్ధి పథాన పయనిస్తుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు మంచి సమన్వయంతో పనిచేస్తారని చెప్పారు. వర్షాలు సకాలంలో పడతాయని, పంటలు బాగా పండుతాయని, రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. వివిధ రంగాల్లో విజయనగరం జిల్లా ప్రశంసలను అందుకుంటుందని తెలిపారు. శోభకృత్‌నామ సంవత్సరంలో రాష్ట్రంలో ప్రజారంజక పరిపాలన సాగుతుందని ఆయన వివరించారు. గ్రహస్థితులు, గోచార ఫలాల వల్ల ప్రజల్లో సానుకూల దృక్పథం నెలకొంటుందని, దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉంటాయని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులు సంతోషంగా ఉంటారని, ధరలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అనంతరం ద్వాదశ రాశుల ఫలితాలను వివరించారు. మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల విద్యార్థుల ప్రార్థనాగీతం, గీతాలాపనతో ప్రారంభమైన ఈ ఉగాది వేడుకల్లోశ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం, రామనారాయణం వేదపాఠశాల పండితులు సంయుక్తంగా వేదపఠనం గావించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాల, కళాశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువ కవుల పద్య పఠనం, కవితాగానం జరిగాయి. ఆనంతరం వేద పండింతులను అతిధుల చేతులమీదుగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ మండపాక నాగలక్ష్మి ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు ఇసరపు రేవతీదేవి, కోలగట్ల శ్రావణి, డిసిఎంఎస్ ఛైర్‌పర్సన్ అవనాపు భావన, డిఆర్‌ఓ ఎం.గణపతిరావు, జిల్లా పర్యాటకాధికారి పిఎన్‌వి లక్ష్మీనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, దేవాదాయశాఖాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మూడు పూరిళ్లు దగ్ధం




**మెరకముడిదాం, మార్చి 22 ప్రభాతవార్త :** మండలంలో గరుగుబిల్లిలో బుధవారం ఉదయం గ్రామానికి చెందిన సహదేవుసిమ్మ, కొంటిపల్లి అప్పలకొండ, పూసపాటి దేవికి చెందిన మూడు పూరిళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. రాజాం నుంచి వచ్చిన అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేసిన ఫలితం లేకపోయింది. సహదేవుసిమ్మకు చెందిన 40 వేలు రూపాయులు నగుద, వెండి పట్టీఉ, గ్యాస్‌బండ, బట్టలు, సామాగ్రి అప్పలకొండకు చెందిన చెవిదిద్దులు, వెండిపట్టీలు టివి, గ్యాస్‌బండ, సామాగ్రి దేవికి చెందిన తులమున్నర బంగారం, యాభై వేలు నగదు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. రెవెన్యూ సిబ్బంది నష్టాన్ని అంచనా వేసి ఉన్నతాదికారులకు నివేదిస్తామని తెలిపారు.

**గ్రామ పెద్దలు వితరణ :**

అగ్ని ప్రమాదంలో కట్టు బట్టలతో మిగిలిన బాధితులకు ఎంపిటిసి చిరంజీవినాయుడు మూడు వేల రూపాయల నగదు, యాభై కేజీల బియ్యం గ్రామ సర్పంచ్ ఆవాల అప్పలనాయుడు, మూడు వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయండి



**మక్కువ, మార్చి 22 ప్రభాతవార్త :** గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో మంజూరు చేసిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో దేవకుమార్ పంచాయతీరాజ్ జేఈ రజిత్‌కుమార్‌కు కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదేశించారు. బిల్లులు ఏ ఒక్కరికి పెండింగ్ లేకుండా చెల్లిస్తామని అన్నారు మొత్తం 65 పనులకు గాను కోటిఅరవై లక్షల రూపాయలు మంజూరైందని సరాయివలస, చప్పుబుచ్చంపేట, చెముడు, ఏ వెంకంపేట, కవిరిపల్లి, కాశీపట్నం, వెంకటభైరపురం మరియు కోన సచివాలయాల్లో పనులు మంజూరయ్యాయని విలేకరులతో తెలియజేశారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో పంచాంగ శ్రవణం



**గరుగుబిల్లి, మార్చి 22 ప్రభాతవార్త :** మండలంలో తోటపల్లి గ్రామంలో స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం ఉదయం 9 గంటలకు శోభకృత్ నామ సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణం నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్యాత్మిక ఉపన్యాసకులు, ప్రథమ శ్రేణి తెలుగు పండితులు పెదపెంకి వాస్తవ్యులు బ్రహ్మశ్రీ పొందూరు సుధాకుమార్ శర్మ పంచాంగ శ్రవణం గావించారు. వర్షాలు బాగా పడి పంటలు బాగా పండి రైతులు సరక్షితంగా ఉంటారని, ప్రజలందరూ ధన సంపదలతో, ఆయురారోగ్యాలతో ఉంటారని తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దయవల్ల అందరికీ మంచి జరుగుతుందని దేవాలయం కూడా అత్యంత వేగంగా పునరుద్ధరించబడతాదని తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, జట్టు వ్యవస్థాపకులు పారినాయుడు, ఆవాల కన్నయ్య, మార్కొండ ఫకీర్ నాయుడు, తామాడ పకీరు నాయుడు, మార్కొండ కృష్ణమూర్తి నాయుడు, గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనిరి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు దాతలకు పంచాంగాలు, ప్రసాదాలు ఆలయ కార్యనిర్వహణ అధికారి నగేశ్ ఏర్పాటు చేశారు. ఆలయ ఉప ముఖ్య అర్చకులు వి.విఅప్పలాచార్యులు సిబ్బంది భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాటు చేశారు.

# రానున్న రోజులు టీడీపీ పార్టీవే : మాజీ ఎమ్మెల్యే కోళ్ల



**శృంగవరపుకోట, మార్చి 22 ప్రభాతవార్త :** రానున్న రోజులు టీడీపీపార్టీవేనని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. బుధవారం లక్కవరపుకోట మండలం ఖాసాపేట గ్రామంలోని రామాలయంలో ఉగాది పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల టీడీపీపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరాం ప్రసాద్ (దంపతులు)లు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆలయంలో సీతారాముల వారికి క్షీరాభిషేకం, పంచామృతాభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ టీడీపీపార్టీ అధినేత చంద్రబాబు పార్టీ పూర్వ వైభవానికి సరికొత్త ప్రణాళికలు రూపొందించేరని ఇటీవలే జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో టీడీపీ అభ్యర్థులు సాదించిన విజయాలే అందుకు నిదర్శనమన్నారు. అలాగే రానున్న రోజులు టీడీపీపార్టీవేనని 2024లో రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వస్తుందని ఆమె తెలిపారు. ఇక ఉగాది పండుగ పురస్కరించుకుని ఎస్.కోట నియోజకవర్గ ప్రజలకు ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోళ్ల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లాలం చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు,ఖాసాపేట గ్రామ సర్పంచ్ కోళ్ల గోపాలనాయుడు,వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొట్టాన విజయకుమార్,తెలుగు యువత, తెలుగు మహిళలు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### డాక్టర్ ఖలీల్ బాబుకు

# విశాఖ అక్టీవ్ చారిటీ ఉగాది పురస్కారం




**విజయనగరం టౌన్, మార్చి22 (ప్రభాత వార్త) :** మానవీయ విలువలు కలిగి, తన నిరుపమాన సేవలతో ప్రతీ పౌరునిలో మానవత్వం పెంపొందిస్తూ, ఆదర్శ ప్రాయమైన జీవితాన్ని తన ఆచరణలో చూపిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ, మంచి సమాజ స్థాపనకు కృషి చేస్తున్న విజయనగరం బాబా మెట్ట ఖాదర్ బాబా దర్గా దర్బార్ ధర్మకర్త, ఏటికే ఆధ్యాత్మిక, సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, డాక్టర్ ముహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ తాజ్ ఖాదరీ (ఖలీల్ బాబు) ఉగాది పురష్కారం లభించింది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం విశాఖపట్నంలోని అక్టీవ్ 24+7 అనే చారిటబుల్ ట్రస్ట్ వారు ఖలీల్ బాబును ఉత్తమ సమాజ సేవకునిగా గుర్తించి 'ఉగాది పురష్కారం'ను ప్రధానం చేసి, సన్మానించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు ఖలీల్ బాబు అందిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. మానవత్వపు విలువలతో కూడిన ఆరోగ్యకరమైన సమాజ స్థాపనకు ఆయన చేస్తున్న కృషిని అభినందించారు. అక్టీవ్ ట్రస్ట్ సీఈఓ చైతన్య, స్వచ్ఛంద సేవకురాలు డాక్టర్ శ్రుతి తదితరులు ఈ పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఖలీల్ బాబు మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాలన్న దృక్పథంను తన తండ్రి సూఫీ సద్గురువు ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజా ఖాదరీ బాబా (చీమల పాడు బాబా) వారి ఆశీర్వచనం, ఆయన ఆచరణీయ జీవితం వల్ల అలవడిందన్నారు. అనాథ, వృద్ధాశ్రమాలు లేని సమాజాన్ని చూడాలన్నదే తన ఆకాంక్ష అని, దాన్నే జీవిత ఆశయంగా మలచుకుని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు. తల్లి దండ్రులకు చేసే సేవను మించిన సేవ మరొకటి లేదని నేటి తరానికి గుర్తు చేస్తూ వారిలో మానవత్వపు విలువలను పెంపొందించడమే తమ ఏటికే సేవా సంస్థ లక్ష్యమని తెలిపారు. ఉగాది పురష్కారం అందించిన ట్రస్ట్ వారికి ఖలీల్ బాబు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియాది కీలకపాత్ర

## – వాజీ చానల్ మేనేజింగ్ డైరక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు



**విజయనగరం టౌన్, మార్చి22 (ప్రభాత వార్త) :** ప్రజలకు నాణ్యమైన, నమ్మకమైన వార్తలను అందచేయడం మీడియా యొక్క ప్రథమ కర్తవ్యమని వాజీ చానల్ మేనేజింగ్ డైరక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా వాజీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ మీడియా ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్రను పోషిస్తుందని, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తుందన్నారు. గత 27 ఏళ్లుగా నాణ్యమైన వార్తా ప్రసారాలతో పాటు విజ్ఞాన, వినోదదాయక కార్యక్రమాలను వాజీ చానల్ ప్రసారం చేస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి నెలలో శివరాత్రి పర్వదినంనాడు వాజీ నిర్వహించిన హౌసీ పోటీలో విజేతలుగా నిలిచిన వారికి బుధవారం ఉదయం బహుమతి ప్రదానం గావించారు. ఈ కార్యక్రమంలో కెఆర్‌కె రాజు, వాజీ ఆపరేటర్లు తాండవ భువనేశ్వరరాజు, పతివాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి నాటక పోటీల్లో అవార్డుల పంట



**గరివిడి, మార్చి 22 ప్రభాతవార్త :** జాతీయ పద్యనాటక పోటీల్లో గరివిడి ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ కళాకారులు ప్రదర్శించిన ఆదికవి నన్నయ్య నాటకంకి రెండు అవార్డులు లభించాయి. నన్నయ పాత్రదారి హెచ్.సత్యనారాయణకు ఉత్తమ పద్యపఠనం అవార్డు లభించగా, సోమదమ్మ పాత్రధారిణి అనురాధకు ఉత్తమ క్యారెక్టర్ నటి అవార్డు లభించింది. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతికశాఖ, మిర్యాలగూడలో ఈ నెల 10 నుంచి 20 వరకు నిర్వహించిన జాతీయ స్థాయి పద్యనాటక, సాంఘిక నాటికల పోటీల్లో గరివిడి (విజయనగరం) శ్రీశ్యామలాంబ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ ప్రదర్శించిన ఆదికవి నన్నయ్య పద్యనాటకానికి అవార్డులు లభించడం పట్ల ఆర్గనైజర్ సత్యానందం, కళాకారులు వై.సత్యం, జమ్ము మహలక్ష్మినాయుడు, సత్యనారాయణ, అనురాధ, వి.వి.ఎస్.ఎన్.గుప్తా, మోహనరావు, సంగీతదర్శకుడు కందిత్రినాథ్‌లకు పలువురు అభినందించారు. జాతీయస్థాయిలో గరివిడి కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించడం పట్ల కళాభిమానులు ప్రశంసలు అందించారు. పద్యనాటకం బతికించే దిశగా కళాకారులు చేస్తున్న ప్రయత్నాలకు కళాభిమానులు అబినందనలతో ముంచెత్తుతున్నారు. రిటైర్డ్ తహశీల్దార్ సత్యానందం కళపట్ల ఉన్న అభిరుచితో రిటైర్డ్ ఉద్యోగులలో ఒక కళాబృందం ఏర్పడటం ముదావహం.

# హాలం చేతపట్టి పొలం దున్నిన ఎమ్మెల్యే



**బొబ్బిలి, మార్చి 22 ప్రభాతవార్త :** తరాలు మారుతున్న మన సంప్రదాయాలు మారవన్న మన తెలుగుదనం ఉట్టిపడేలా గ్రామ పెద్ద నుంచి నియోజకర్గ శాసన సభ్యునిగా ఎదిగి, అప్పటిలో విఫ్ స్థానం చేజిక్కించుకుని నేటి ప్రభుత్వంలో ప్రోటెన్స్ స్పీకరుగా అత్యున్నత స్థానం అధిరోహించిన నిగర్వి సంప్రదాయాలకు కట్టుబాట్లకు ఏమాత్రం వెనుకాడక మన బొబ్బిలి నియోజకవర్గానికి ప్రథమ పౌరిని హోదాలోఉన్న మన శంబంగి వెంకటచినప్పలనాయుడు వ్యవహారశైలి ప్రజలకు ఆకట్టుకుంటుందనడంలో సందేహంలేదు.శోభకృతనామ ఉగాది పర్వదినాన్ని తన హోదా పక్కన పెట్టి తన సొంతపొలంలో హాలం పట్టి ముహూర్తం సమయానికి ఏరువాక కార్యక్రమం చేసి గామస్తులను, ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈయనతో పాటు తన కుటుంబ సభ్యులు వేణుగోపాలనాయుడు, కుమారుడు శ్రీకాంత్ తన పరిచారికులు వెళ్ళి దున్నిన విధానం చూస్తే వీరికి మన సంప్రదాయాలు పట్ల ఎంత మక్కువ ఉందనడంలో అతిశయోక్తి లేదు.

# డెంకాడ మండలంలో భారీ వర్షం



**డెంకాడ, మార్చి22 (ప్రభాత వార్త) :** డెంకాడ మండలంలో బుధ వారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. మోద వలస జొన్నాడ, చింతలవలస గ్రామాల్లో ఎడతెరిపి లేని వర్షం కురిసింది. సుమారు గంటపైన కురిసిన వర్షంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. వర్షానికి ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కొన్ని వాహనాలను రోడ్డు పక్కన నిలిపివేశారు. పంట పొలాలు నీట మునిగాయి. లోతట్టు ప్రాంతాల్లో భారీగా నీరు చేరింది.

# కురుపాంలో పంచాంగ శ్రవణం



**కురుపాం, మార్చి 22 ప్రభాతవార్త :** కురుపాంలో శుభకృత సంవత్సర పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఉగాది సందర్భంగా ఈ సంవత్సర ఫలాలను వివరించారు. కురుపాం గిరిజన కార్పొరేషన్ కార్యాలయం వెనుక గంప దేస్థానం అర్చకులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, రావడ జెక్షన్ వద్ద గుడ్ల నీలకంఠం ఇంటి వద్ద కురుపాం పురోహితులు తాతబాబు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. ఈ ఏడాది జరిగే కార్యక్రమాలు వివరించారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
గురువారం, 23 మార్చి 2023

# రామతీర్థంలో వసంత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**నెల్లిమర్ల, మార్చి 22 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలో వసంత నవరాత్రి ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉగాది పర్వదినం నుంచి ఈ ఉత్సవాలు నవమి వరకు జరుగుతాయి. ఈ నెల 30వ తేదీ శ్రీరామనవమి నాడు సీతారాముల కళ్యాణోత్సవంతో ఈ ఉత్సవాలు ముగియనున్నాయి. ఇందులో భాగంగా తొలిరోజు బుధవారం వేకువజామున సుప్రభాత సేవ, బాల భోగం నిర్వహించారు. అనంతరం విశ్వక్షేణ పూజ, పుణ్యాహవచనం, రుత్విగ్వరుణం తదితర కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. 40 మంది రుత్వికు్కలు పారాయణచేశారు. రామాయణంలోని సుందరకాండ, నాలాయర దివ్య ప్రబంధ సేవా కాలములు, నిర్వహించారు. యాగశాలలో సుందరకాండ, ఆదిత్య హృదయం గాయత్రీ రామాయణం, సుదర్శన అష్టకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉగాదిని పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని సీతారాములను, అలాగే పక్కనే ఉన్న శివాలయంలోని ఉమాసదాశివ స్వామి ఆలయాన్ని సందర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవస్థానంలో స్థానాచార్యులు గొడవర్తి నరసింహాచార్యులు, అర్చకులు ఖండవిల్లి కిరణ్, పాణంగిపల్లి ప్రసాద్,సుదర్శనం పవన్‌కుమార్, రామ్‌గోపాల్ తదితరులు పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే శివాలయంలో అర్చకులు రేజేటి మల్లిఖార్జున శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమాలను దేవస్థానం ఇఒ డివివి ప్రసాదరావు పర్యవేక్షించారు.

# ఏజెన్సీలో భారీ వర్షం..

## – తుడిచిపెట్టిన జీడి మామిడి పంటలు



**గుమ్మలక్ష్మీపురం, మార్చి 22 ప్రభాతవార్త :** ఏజెన్సీలోని గత ఐదు రోజులుగా అకాల వర్షాలు కొనసాగుతున్నాయి. బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది.గత రెండు రోజుల క్రితం ఈదురు గాలులు వడగళ్ల వాన కురవడంతో జీడి మామిడి పంటలు తుడిచిపెట్టి పోగా బుధవారం కురిసిన వర్షానికి జీడి మామిడి పంటలు పూర్తిగా నీటిపాలయ్యాయి. గత రెండేళ్లుగా ప్రకృతి వైపరీత్యాల నడుమ కానరాణి పంటలు ఈ ఏడాది తొలి దశలో పూత పింజ ఆశాజనకంగా ఉండటంతో గిరిజన రైతన్నలు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఇంతలో అకాల వర్షాలు ఈదురు గాలులు వేయడంతో ఈ పంటలు పూర్తిగా నేలమట్టం కావడంతో గిరిజన రైతన్నలు కన్నీరు పెడుతున్నారు.

# అన్నార్తుల ఆకలి తీర్చేందుకే ఫుడ్ బ్యాంకులు ఏర్పాటు



**విజయనగరం కార్పొరేషన్, మార్చి 22 ప్రభాతవార్త :** అన్నార్తుల ఆకలి బాధలను తీర్చేందుకే ఫుడ్ బ్యాంకులను ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి వెల్లడించారు. బుధవారం స్థానిక న్యూపూర్ణ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన ఫుడ్ బ్యాంకును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా పంచముఖ ఆంజనేయస్వామికి పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పేదలకు ఆయనే స్వయంగా ఆహార పదార్థాలను వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పేద ప్రజల ఆకలి బాధలను తీర్చేందుకు ఫుడ్ బ్యాంకులు ఎంతగానో ఉపకరిస్తున్నాయని అన్నారు. ఇప్పటికే నగరంలో నాలుగు చోట్ల ఫుడ్ బ్యాంక్‌లను ఏర్పాటు చేసి తద్వారా పేదలకు ఆహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. నూతనంగా న్యూపూర్ణ జంక్షన్ వద్ద ఫుడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం తద్వారా పేదలకు ఆహారాన్ని అందివ్వడం ఆనందంగా ఉందన్నారు. గతంలో అన్నా క్యాంటీన్ల పేరిట నిధులు దుర్వినియోగం అయినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో పూర్తి ఉచితంగా స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రతిరోజు ఒక్కొక్క ఫుడ్ బ్యాంకు నుండి 150 మందికి ఆహారాన్ని అందించే ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ఇసరపు రేవతి దేవి, వైసీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ ప్రతినిధి కామరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో సేవా కార్యక్రమాలు విస్తృతం కావాలి

## – అవనాపు విక్రమ్



**విజయనగరం, మార్చి 22 ప్రభాతవార్త :** సమాజంలో సేవా కార్యక్రమాలు నానాటికి విస్తృతం కావాలని శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇన్‌ఛార్జి అవనాపు విక్రమ్ అన్నారు. ఉగాది సందర్భంగా అమ్మా సేవా సమితి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉగాది వేడుకల్లో విక్రమ్ ముఖ్య అతిధిగా పాల్గొని, సేవానిరతులకు ఉగాది పురస్కారాలు అందజేశారు. ఆకలితో ఉన్న వారిని అక్కున చేర్చుకుని ఆకలి బాధను తీర్చే తల్లిలాగే అమ్మా సేవాసమితి వారు నిత్య అన్నదాన యజ్ఞాన్ని చేస్తున్నారని అభినందించారు. సేవా కార్యక్రమాలు చేపట్టే వారికి తన సహాయ, సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ తెలియజేశారు. కార్యక్ర మంలో మరో అతిధిగా లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జి పాల్గొన్నారు. అనంతరం అమ్మా సేవాసమితి సభ్యులు అతిధులను ఉచితరీతిన సత్కరించారు.

# వెండి మకర తోరణాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ స్పీకర్



**విజయనగరం, మార్చి 22 ప్రభాతవార్త :** స్థానిక రింగ్ రోడ్డులో వేంచేసి ఉన్న షిరిడి సాయిబాబా ఆలయం ఓవైపు ఆధ్యాత్మికంగానూ, మరోవైపు సేవాపరంగానూ విరాజిల్లుతోందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. బుధవారం భక్తుల సహకారంతో సమకూర్చిన 60 కిలోల వెండి మకర తోరణాన్ని ఆవిష్కరించారు. షిరిడి సాయిబాబా మూల విరాట్‌కు మరింత ఆకర్షణ చేకూరే విధంగా మకర తోరణాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ షిరిడి సాయిబాబా ఆలయం సేవా సంఘం ఆధ్యాత్మికంగానే కాకుండా సేవారంగంలోనూ వినూత్న ప్రక్రియలు చేపడుతున్నారన్నారు. పేదలను ఆదుకునే విధంగా అన్నదాన కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. ఫిజియోథెరపీ సెంటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. భక్తుల సహకారంతో వెండి మకర తోరణాన్ని ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘం ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# మూడనాళ్ల ముచ్చటేనా!

## – బీటలు వారిని బి.టి.రహదారి




**వీరఘట్టం, మార్చి 22 ప్రభాతవార్త :** కొత్తగా నిర్మించిన బి.టి. రహదారులు మూడునాళ్ల ముచ్చటగానే మిగిలిపోనున్నాయా... రహదారులు ఎంతో చూడముచ్చటగా నిర్మించాలనీ, నాణ్యత లోపం ఎక్కడా కనిపించ కూడదనీ ఇటు ప్రభుత్వం... అటు అధికారులు పదే పదే చెబుతున్నప్పటికీ గుత్తేదారులు వాటిని పెడ చెవిన పెట్టేసినట్లున్నారు. ఫలితంగా కొద్ది నెలల క్రితం నిర్మించిన బి.టి.రహదారి బీటలు వారి వెక్కిరిస్తున్నట్లు దర్శనమిస్తుంది. మండలంలోని చిటపుడివలస జంక్షన్, నడుకూరు రగామాలు మధ్య రహదారి బీటలు వారి ఇలా దర్శనమిస్తుంది. ఐదు సంవత్సరాల గ్యారెంటీతో నిర్మిస్తున్న ఈ బిటి రహదారిని చూసి ఔరా... ఇదేం రహదారి నిర్మాణం అంటూ ప్రయాణీకులు ముక్కున వేలేసుకుంటున్నారు. రహదారి నిర్మాణం జరిగేటప్పుడు అధికారులు పర్యవేక్షణ కూడా లోపించడం వలనే ఇలా జరుగుతుందని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి బీటలు వారిన రహదారిని తిరిగి నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

## ధ్యానం మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుంది



**శృంగవరపుకోట, మార్చి 22 ప్రభాతవార్త :** ధ్యానం మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని ధ్యాన మందిరం శ్రీలక్ష్మీ మాతాజీ తెలిపారు. బుధవారం ఎస్.కోటలోని శ్రీశ్రీ మహవతారం బాబాజీ ధ్యాన మందిరంలో శ్రీరాం బాబాజీ,శ్రీలక్ష్మీ మాతాజీల ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ధ్యాన మందిరం శ్రీలక్ష్మీ మాతాజీ మాట్లాడుతూ ధ్యానం వలన ఆరోగ్య, శారీరక, ఆర్థిక సమస్యలు నుంచి బయట పడతామని ధ్యానం మానసిక స్థైర్యాన్ని నూతనోత్సాహన్ని నింపుతుందని ఆమె తెలిపారు. ప్రతి రోజు ఉదయం 5గంటలకు స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో,సాయంత్రం 6గంటలకు శ్రీనివాస కాలనీలోని కుసుమహరనాథ్ ఆలయంలో ధ్యాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మందిరం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని గ్రామాల్లో ఉల్లాసంగా ఉగాది పండుగ



**నెల్లిమర్ల, మార్చి 22 ప్రభాతవార్త :** మండల కేంద్రం నెల్లిమర్లతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఉగాది పండుగను ప్రజలు ఆనందంగా జరుపుకున్నారు. అన్ని వర్గాల ప్రజలు కొత్త బట్టలు ధరించి సంబరాలుచేసుకున్నారు. ప్రతి గ్రామంలోనూ పంచాంగ శ్రవణం నిర్వహించి తిధులు, నక్షత్రాలు, రాశులు కదలికలను బట్టి జాతక స్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకున్నారు. పంచాంగ శ్రవణంలో వర్గాలకు, పార్టీలకు అతీతంగా గ్రామ పెద్దలు, వృద్ధులు అందరూ ఒకే చోట చేరి కార్యక్రమంలో పాల్గొన్నారు, జరజాపుపేటలో జరిగిన కార్యక్రమంలో నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావుతో పాటు వైసిపి నాయకులు నల్లి శ్రీను, తుమ్మ నారాయణమూర్తి, మద్దిల వాసు, పోలుబోతు నారాయణమూర్తి,పాండ్రంకి సత్యనారాయణ, ఎం.ఎం.నాయుడు, నల్లి శేఖర్, టిడిపి నాయకులు అవనాపు సత్యనారాయణ, కాళ్ల రాజశేఖర్, మద్దిల శ్రీను,పోలుబోతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుడు సత్యనారాయణకు ఘనసత్కారం



**గరివిడి, మార్చి 22 ప్రభాతవార్త :** జాతీయ పద్యనాటక పోటీల్లో ఆదికవి నన్నయ పాత్ర పోషించి ఉత్తమ పద్యపఠన విభాగంలో ఉత్తమ పద్యపఠన నడుడు అవార్డు పొందిన గరివిడికి చెందిన హోసపు సత్యనారాయణకు విశ్రాంతి ఉద్యోగులు ఘన సత్కారం చేశారు. శోభకృత నామ ఉగాదిని పురస్కరించుకుని గరివిడి మండల విశ్రాంతి ఉద్యోగుల భవనంలో విశ్రాంతి ఉద్యోగ సంఘ ప్రతినిధులు యజ్జిపురపు సత్యం, దొంకాడ రామచంద్రరావు, రమణమాస్టారు, వి.వి.ఎస్.ఎస్.ఎన్. గుప్తా, జమ్ము మహల్మినాయుడు, తదితరులు సత్యనారాయణకు దుశ్శాలువ కప్పి సత్కరించారు. ఆయన సేవల్ని కీర్తించారు. కళామతల్లి ముద్దుబిడ్డగా అత్యున్నత కళాకారునిగా ఖ్యాతి గడించిన సత్యనారాయణ జాతీయ నాటక పోటీల్లో అవార్డు పొందడం అభినందనీయమని వక్తలన్నారు. ఈ సందర్భంగా పంచాంగ శ్రవణం విన్నారు. బాస్కరరావు సిద్దాంతి శోభకృత ఉగాది పంచాంగాన్ని రిటైర్డ్ ఉద్యోగులకు వినిపించి, ఉగాది పచ్చడిని ఆరగించి ఆనందాన్ని పంచుకున్నారు. ఒకరిని ఒకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

## ఘనంగా ఉగాది వేడుకలు



**శృంగవరపుకోట, మార్చి 22 ప్రభాతవార్త :** ఉగాది పండుగ వేడుకలును ఎస్.కోటలోని దేవిబొమ్మ జంక్షన్ వద్ద శ్రీశ్రీశ్రీ లక్ష్మీగణపతి సహిత వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, రమా సత్యనారాయణస్వామి వారి ఆలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, వైస్ఎంపీపీ సుధారాజు(దంపతులు)లు ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా స్థానిక వెంకటేశ్వర సినిమాహాల్ యజమాని పాలకుర్తి హరనాథ్,గిరిజా నాగమణి (దంపతులు), లక్ష్మీగణపతి స్వామివారికి మొక్కులు నిమిత్తం సమర్పించిన 4కేజీల వెండి ఆభరణాలును ఎమ్మెల్సీ రఘురాజు దంపతులు చేతులు మీదుగా ఆలయ అర్చకులుకు అందజేశారు. అనంతరం ఉగాది పురస్కరించుకుని రాశిఫలాలను ఆలయ అర్చకులు చదివి వినిపించారు. అదేవిధంగా మండలంలోని కృష్ణాపురంలో శ్రీ భద్రావతి భావన ఋషి ఈశ్వరుల దేవాలయంలో జరిగిన శ్రీ భద్రావతిదేవిశ్రీ భావనా ఋషి కల్యాణ మహోత్సవంలో అలాగే అన్నసమరాధన కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు,సుధారాజులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటలక్ష్మి,ఎంపీపీ సోమేశ్వరరావు, సర్పంచ్ సంతోషికుమారి,వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, స్టోన్ క్రషర్ యజమాని ఎ.వెంకటరావు,ఎంపీటీసీలు వి.సింహాచలం, బి.ఆదిలక్ష్మి, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## శునకాలతో ఇక్కట్లు.. పట్టించుకోని మున్సియంత్రాంగం



**రాజాం, మార్చి 22, ప్రభాతవార్త :** రాజాం మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ చూసినా శునకాలు స్వైర విహారం చేస్తున్నాయి. పట్టణవాసులు ఎక్కడికి వెళ్లినా కర్రల చేతి పట్టుకుని తిరుగుతున్నారనడంలో అతిశయోక్తి లేదు. ఎక్కడ ఏ మూల నుంచి శునకం వచ్చి కరుస్తాదేమోనన్న భయంతో ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని తిరుగుతున్నారు. ఎక్కువగా చిన్న పిల్లలు, వృద్ధులపై శునకాలు ప్రతాపం చూపుతున్నాయి. గాయాలతో ఆసుపత్రులకు పరుగులు పెడుతున్నారు. ఆస్పత్రిలో రేబిస్ వ్యాధికి మందులు దొరకని పరిస్థితి. మున్సిపాలిటీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోక పోవడంతో ఈ విధంగా శునకాలకు బలవుతున్నామని చెబుతున్నారు. తక్షణమే మున్సిపాలిటీ సిబ్బంది స్పందించి కుక్కల నివారణకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా పట్టణ వాసులు కోరుతున్నారు.

# ఈ నగరానికి ఏమైంది?!



## ట్రాఫిక్ పోలీసులు ఉన్నట్టా? లేనట్టా?

## ట్రాఫిక్ డిఎస్పీ ఏరి! ఎక్కడ?



**విజయనగరం, మార్చి 22 ప్రభాతవార్త :** నగరంలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నట్టా లేనట్టా? ట్రాఫిక్ డిఎస్పీ ఏమైనట్టు? ఈ నగరానికి ఏమైందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సాధారణ సమయంలోనే ట్రాఫిక్ పరిస్థితి అంతంతమాత్రం. పండుగలొస్తే వరే ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రధాన రహదారులన్నీ వాహనాలతో నిండిపోతాయి. ప్రధాన షాపుల ముందు వాహనదారులు బారులు తీరతారు. ఎవరు ఎటువైపు నుంచి ఎటువైపు వెళుతున్నారో, ఎలా వెళుతున్నారో ఎవరికీ తెలియదు. మరోవైపు వాహనాలు ఎక్కడ పార్కింగ్ చేసుకోవాలో అంతుపట్టదు. అంతా దైవదీనం. సందిట్లో సడేమియాలా పోలీసులు ఇదే అవకాశంగా రాంగుపార్కింగ్ పేరున చలనాలను ఫొటోలు తీసి మరీ రాసేస్తుంటారు. పండుగ వస్తే వాహనదారులకి నరకమే. కాని విచిత్రం ఏమిటంటే పెద్దపెద్ద షాపుల విషయంలో మాత్రం వాహనాలు ఎక్కడ ఎలా పార్కింగ్ చేసుకున్నా, వచ్చినా ఎవరూ పట్టించుకోరు.

### అంతా మా ఇష్టం!

నగరంలోని కొన్ని ప్రధాన పెద్దషాపుల వారి తీరు చూస్తే ఆశ్చర్యం, ఆందోళన కలగకమానదు. ఎందుకంటే ఈ షాపుల విషయంలో పోలీసులు మాత్రం ఏమీ అనరు, మాట్లాడరు. ఈ షాపుల ముందు వాహనాలు ఎక్కడైనా పెట్టుకోవచ్చు, ఎలాగైనా అక్కడికి రావచ్చు. ఈ విషయంలో సదరు పెద్దషాపుల నిర్వాహకులు అంతా మా ఇష్టం అన్న చందంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు బహిరంగంగానే వినవస్తున్నాయి. ఒక్కసారి ఆయా షాపుల వద్దకు వెళ్ళి చూస్తే ఇది నిజమేనని అనిపించకపోదు. వాస్తవానికి అన్ని షాపుల వారు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలి. ఇందుకోసం సెల్లారు (షాపు దిగువభాగం) ను కేటాయించాలి. ఆ సెల్లారులోనే ఒకవైపు కార్లు, మరోవైపు ద్విచక్రవాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేయాలి. కానీ ఈ పెద్దషాపుల వావెవరూ కూడా సెల్లార్లను పార్కింగ్ నిమిత్తం కేటాయించలేదు. వాహనాలన్నీ రోడ్డుపైనే పార్కింగ్ చేసుకోవాలి. రహదారిని అక్రమించిమరీ వాహనాల పార్కింగ్‌కు షాపులవారు కేటాయింపులు చేయడం గమనార్హం. అయినప్పటికీ కూడా అటు పోలీసు అధికారులుగాని, ఇటు నగరపాలక సంస్థ అధికారులుగాని పట్టించుకోకపోవడం శోచనీయం. ఆర్టీసీ కూడలి వద్ద, మయూరి కూడలి వద్ద, వెంకటలక్ష్మి కూడలి వద్ద ఇదే పరిస్థితి నెలకొంది. అంబటిసత్రం కూడలి, మూడులాంతర్ల నుంచి గంటస్తంభం మీదుగా కన్యకాపరమేశ్వరి కోవెలవరకు ఇదే పరిస్థితి నెలకొంది. ప్రధానషాపుల వద్ద పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఈ ప్రధాన రహదారుల్లో వ్యాపారులు కాలువను, రోడ్డును పూర్తిగా అక్రమించేశారు. అయినాసరే పట్టించుకునే నాథుడు లేడు. విశేషం ఏమిటంటే ఈ అక్రమదారుల నుంచి నగరపాలక సంస్థ అధికారులు పన్నులు వసూలు చేస్తారు. అంటే వారి వ్యాపారాన్ని అధికారికం చేసేనట్లు కదా! పోలీసులు అయితే ఇవేమీ పట్టించుకోరు. ఎందుకు పట్టించుకోరో వేరే ప్రత్యకంగా చెప్పనక్కర్లేదు. కానీ వాహనం ఎక్కడ పెట్టుకోవాలో తెలియక, ఎక్కడో సర్ధుకుంటే వెంటనే పోలీసులు వచ్చి ఫొటో తీసి చలాన విధిస్తారు.

### ఇదీ సంగతీ!

ప్రధానషాపుల వారు యథేచ్ఛగా రహదారులను పార్కింగ్ స్థలాలుగా ఉపయోగించుకుంటున్నా, ఆ షాపుల వద్దకు వాహనదారులు ఏ వైపు నుంచి ఎలా వచ్చిన పోలీసులు పట్టించుకోరు. ఎవరినీ ఏమీ అనరు. అసలు ప్రధానషాపుల వైపు కన్నెత్తి చూడరు. ప్రధానషాపులపై పల్లెత్తుమాట మాట్లాడరు, ఎవరినీ మాట్లాడనీవ్వరు. ఇదంతా ఎందుకు అంటే దానికో కారణం లేకపోలేదు. అదేమిటంటే నగరం పరిధిలో పోలీసులకు సంబంధించి ముఖ్యంగా ట్రాఫిక్ విషయంలో అన్నీ విధాల ఆర్థికంగా ఆషాపుల వారే సహకరిస్తున్నారు. ఇది బహిరంగ రహస్యం. రోడ్డు డివైడర్లు ఏర్పాటు చేయాలన్న, వాటికి రంగులు వేయాలన్న, ట్రాఫిక్ ఐ లాండ్ ఏర్పాటు చేయాలన్న, ఆ ఐ లాండ్‌లకు సోకులు చేయాలన్న, ఆఖరికి పోలీస్‌స్టేషన్ పేరున ఒక బోర్డు పెట్టాలన్నా, పోలీస్ స్టేషన్‌కు రంగులు వేయాలన్న, బారికేడ్లను ఏర్పాటు చేయాలన్నా, స్టాపర్లు ఏర్పాటు చేయాలన్న ఇలా అడుగడుగున పోలీసులు ఆ ప్రధానషాపులపైనే ఆధారపడ్డారు. అందుకనే స్టాపర్ల పైన, బారికేడ్లపైన, ట్రాఫిక్ ఐ లాండ్‌లపైన, పోలీస్‌స్టేషన్ బోర్డులపైన ఆయా షాపులపేర్లు ఉంటాయి. పోలీసులు ఆర్థికంగా ఆయాషాపులపై ఆధారపడ్డారు అనడానికి ఇదే నిదర్శనం. అంతేకాదు పోలీసుశాఖ పరిధిలో ఏ కార్యక్రమం చేయాలన్న నగరంలోని కొన్ని బడాషాపుల వారే ఆర్థికంగా సహకరించాలి. పోలీసులు చేసే కార్యక్రమాలకు కరపత్రాలు వారే ముద్రించాలి. ఈ కారణంగానే ఆ షాపులకు సంబంధించి ఏమి జరిగినా, ఎంతటి ట్రాఫిక్ సమస్య వచ్చినా ఆ షాపులకు ఏమీ కాకుండా చూసుకుంటారన్న అపప్రదని పోలీసులు మూటగట్టుకున్నారు. ముఖ్యంగా పండుగ రోజుల్లో పోలీసులే దగ్గరుండి ఆయాషాపులకు బేరాలు వచ్చేలా చేస్తారని జనం చర్చించుకుంటున్నారు. మొత్తం ఈ తంతు చూసి జనం నవ్వుకుంటున్నారు. ప్రస్తుతం పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందంటే వన్‌టౌన్, టూటౌన్, రూరల్ పోలీస్‌స్టేషన్లలకి బదులు సంగీత పోలీస్‌స్టేషన్, సిఎంఆర్ పోలీస్‌స్టేషన్, గోవిందజ్యూలరీ పోలీస్‌స్టేషన్ ఇలా షాపులపేర్లతో జనం పిలుచుకుంటున్నారు. బహుశ ముమ్మందు ఆ షాపుల పోలీస్‌స్టేషన్లగానే చలామణీ అయినా ఆశ్చర్యపోనక్కర్లేదని జనం చెబుతున్నారు.

### నగరానికి ఏమైంది!


ఈ పరిస్థితుల్లో అసలు ట్రాఫిక్ పోలీసులు ఉన్నరా? లేదా? ట్రాఫిక్ డిఎస్పీ ఏం చేస్తున్నట్లు? అన్న ప్రశ్నలకి సమాధానం వేరే ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మరోవైపు నగరపాలక సంస్థ అధికారులు కూడా తగుదనమ్మా అంటూ షాపులవారిని ఏమీ అనరు సరికదా వారికేమీ ఇబ్బంది లేకుండా తానే అక్కడకు వెళ్ళి అన్నీ చేసిపెడుతున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. రోడ్డును అక్రమించుకుని వ్యాపారులు చేసుకుంటున్న వారి నుంచి పన్ను రాబడుతున్నారే గాని ప్రజల ఇబ్బందిని మాత్రం గమనించడం లేదని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నగరానికి ఏమైందంటూ జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఉగాది సంబరాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కోళ్ల



**కొత్తవలస, మార్చి 22 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వస్తిశ్రీ చంద్రమాన శ్రీ శోభకృత్ నామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి అనగా బుధవారం ఉగాది పండుగ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, టీడీపీ విశాఖ పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్ ఆధ్వర్యంలో శృంగవరపుకోట నియోజకవర్గం ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ దంపతులు చేతులమీదగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ శృంగవరపుకోట నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ నూతన తెలుగు సంవత్సరం నుండి అంతా మంచి జరగాలని, అష్ట ఐశ్వర్యాలు కలగాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ కొత్తవలస మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు, స్వీట్లు తినిపించుకొని తెలుగు నూతన సంవత్సరం ఉగాది సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా మన పార్టీ బలోపేతమే మన ఎజెండాగా, పార్టీ పురోభివృద్ధికి పనిచేస్తూ, కొత్తవారిని పార్టీలోకి ఆహ్వానిస్తూ, మరల ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుని గెలిపించుకోవాలని, కష్టపడి మనమందరం సమిష్టిగా ఇప్పటిలాగే పని చేస్తూ పోవాలని టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ విశాఖ పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), కొత్తవలస మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ, రాష్ట్ర అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, టిడిపి విశాఖ పార్లమెంట్ కార్యానిర్వాహక కార్యదర్శలు కొరుపోలు అప్పారావు, నక్కారాజు రాము, టీడీపీ విశాఖ పార్లమెంట్ తెలుగు యువత కార్యానిర్వాహక కార్యదర్శి విరోతి శివాజీ, కొత్తవలస మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లాలం అర్జునరావు, గొంప దుర్గ ఉమేష్, పొట్నూరు వెంకట రత్నాజీ, దేముడుబాబు, దన్నిన వెంకటరమణ, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొట్టాన విజయ్ కుమార్, తెలుగుయువత అప్పలరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో ఘనంగా ఉగాది వేడుకలు



**గుమ్మలక్ష్మీపురం, మార్చి 22 ప్రభాతవార్త :** తెలుగువారి నూతన సంవత్సర ఉగాది వేడుకలను ఏజెన్సీలోని అన్ని గ్రామాల్లో ప్రజలు బుధవారం ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకుని తెలుగువారి ఆచార సాంప్రదాయ బద్ధంగా వస్తున్న ఏరువాకలను పురోహితులు చెప్పిన సమయానికి రైతన్నలు పంట పొలాల్లో దుక్కులు దున్ని భూమి పూజలను నిర్వహించారు.ఉగాది సందర్భంగా ప్రతి ఇంట్లో గుమ్మానికి మామిడి తోరణాలు కట్టి ముగ్గులతో అలంకరించారు.అలాగే షడ్రుసులతో కూడిన ఉగాది పచ్చడ్లను తయారుచేసి బంధుమిత్రులకు పంచిపెట్టే ఆనందాన్ని పాలుపంచుకున్నారు . ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఏజెన్సీలోని అన్ని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి అదే విధంగా బుధవారం సాయంత్రం గుమ్మలక్ష్మీపురం మెయిన్ రోడ్ లో గల శ్రీ కైలాసనాథ స్వామి దేవాలయం, భద్రగిరి శ్రీ రామలింగేశ్వర దేవాలయ ప్రాంగణంలోని ఆయా దేవాలయాల పురోహితులు భక్తులకు పంచాంగ శ్రవణాన్ని చదివి వినిపించారు.

**గ్రామ దేవతలకు చల్లదన కార్యక్రమం :**

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన గుమ్మలక్ష్మీపురం,ఎల్విన్ పేట గ్రామాల్లోని గ్రామదేవతలకు భక్తులు చల్లదన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గుమ్మలక్ష్మీపురం గ్రామ దేవత అయిన వేపరమ్మా, ఎల్విన్ పేట గ్రామ దేవతలైన నీలమ్మ, నూకాలమ్మ గ్రామ దేవతలకు భక్తులు ఉదయాన్నే దేవాలయాలకు చేరుకుని పసుపు,వేపాకులతో కూడిన మూాటను ఇళ్ల నుండి కలశాలతో తీసుకువెళ్లి చల్లదన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవార్లకు నూతన వస్త్రాలు, పసుపు కుంకుమ గాజులు పెట్టి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

## శ్రీ దేవి దండుమారమ్మ ఉత్సవాలు ప్రారంభం



**విజయనగరం రూరల్, మార్చి22 (ప్రభాత వార్త) :** పట్టణం కంటోన్మెంటులోగల శ్రీ దేవీ దండుమారమ్మ దేవాలయంలో అమ్మవారి ఉత్సవాలను మార్చి 22 నుండి 28 వరకు నిర్వహిస్తున్నట్లుగా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల ప్రారంభ వేడుకల్లో విజయనగరం జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు డిఎస్పీ ఎల్.శేషాద్రి దంపతులు పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు డిఎస్పీ ఎల్.శేషాద్రి దంపతులకు వేద పండితులు మంత్రోచ్ఛరణలతోను, పూర్ణ కుంభంతోను స్వాగతం పలికారు. అనంతరం డిఎస్పీ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి పసుపు కుంకుమలు, వస్త్రాలు సమర్పించారు. శ్రీ దేవీ దండుమారమ్మ ఉత్సవాలలో భాగంగా మొదటి రోజున ఆలయ ప్రాంగణంలో డిఎస్పీ దంపతులతో వినాయక పూజ, పుణ్యాహావాచనం, అంకురార్పణ, కలశ స్థాపన, సహస్ర కుంకుమార్చన, చండీ పారాయణ, విశేష హోమంలు, నీరాజన మంత్ర పుష్పములును వేద పండితులు నిర్వహించారు. ఈ నెల 24న సామూహిక కుంకుమ పూజలు, అదేవిధంగా ఈ నెల 28న అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని సాయంత్రం 5.30 గంటలకు డప్పులు, చిత్ర, విచిత్ర వేషాలతోను, కోలాటాలు, ప్రత్యేక కాళికా వేషంతోను, సాంస్కృతిక కార్యక్రమాలతోనూ ఊరేగింపు నిర్వహించనున్నట్లుగా కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా ఈ పండగ సందర్భంగా ఈ నెల 22న రాత్రి 'కూచిపూడి నృత్యం' 23న సీతారామ కళ్యాణం బుర్రకథ, 24న 'డాన్స్ బేబీ డాన్స్' 25న 'రేలా రే రేలా' 26న 'బాల నాగమ్మ బుర్రకథ' 27న 'డాన్స్ బేబీ డాన్స్' వంటి సాంస్కృతిక కార్యక్రమాలను, ఏప్రిల్ 1న మధ్యాహ్నం దేవాలయ ప్రాంగణంలో అన్న సమారాధన నిర్వహించనున్నట్లుగా ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు ఆర్.శ్రీనివాసరావు, పి.జగ్గారావు, యు.అప్పన్న, కె.రాంబాబు, ఎల్.మోహనరావు, సత్యన్నారాయణ, ఎం.రమేష్, పి.శ్రీనివాసరావు, కె.నాగరాజు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి



**విజయనగరం, మార్చి 22 ప్రభాతవార్త :** శోభకృత్ నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి ఆకాంక్షను వ్యక్తం చేశారు. బుధవారం ఉగాది సందర్భంగా ఆయన స్వగృహంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయనగరం శాసనసభ నియోజకవర్గం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించారు. పండితులు పులకండి సతీష్ కుమార్ శర్మ పంచాంగ శ్రవణాన్ని వివరించి, రానున్న సంవత్సర కాలంలో జరుగు శుభాలను వివరించారు. వివిధ రాశుల వారి ఆదాయ, వ్యయాలు ఆరోగ్యం, అభివృద్ధి, వాతావరణ అనుకూలతలు, ఇత్యాది అంశాలను వెల్లడించారు. ధరలు స్థిరీకరణగా ఉండి, రానున్న సంవత్సర కాలమంతా సుఖంగా ఉంటుందని చెప్పారు. పంచాంగ శ్రవణం అనంతరం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మీడియాతో మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజలందరూ సుఖ సంతోషాలతో విజయపరంపరగా కొనసాగాలని ఆశిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ సిటిజన్ విభాగం జిల్లా నాయకులు కె.వి.వి.కృష్ణారావు, ప్రముఖ న్యాయవాది జోనల్ ఇన్‌ఛార్జ్ కోలగట్ల తమన్న శెట్టి, నగరపార్టీ అధ్యక్షులు ఆశపు వేణు, సీనియర్ కార్పొరేటర్ ఎస్.వి.వి.రాజేష్, పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ బంగారునాయుడు, మండల పార్టీ అధ్యక్షులు నడిపేన శ్రీనివాసరావు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ కౌశిక్, ఆయా జోనల్ ఇన్‌ఛార్జిలు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అకాల వర్షాల కారణంగా నష్టపోయిన జొన్న రైతులను ఆదుకోవాలి



**విజయనగరంటౌన్, మార్చి 22 (ప్రభాత వార్త) :** చీపురుపల్లి నియోజకవర్గం, గుర్ల మండలం.. కొండగండ్రేడు, ముద్దాడ గ్రామం పరిసర గ్రామాల్లో అకాల వర్షాలు వలన మొక్క జొన్న, అరటి పంటలు పూర్తిగా నష్టపోయిన ప్రాంతాల్లో జనసేన నాయకులు పరిశీలించారు. జనసేన పార్టీ జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు ఆదాడ మోహనరావు, విసినిగిరి శ్రీనివాసరావు, దంతులూరి రామచంద్ర రాజు, సంతోష్, త్యాడ రామకృష్ణారావు(బాలు) బుధవారం ఉదయం రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రైతులు మొక్కజొన్న పంటకోసం అప్పుచేసి ఏకరాకు సుమారు యాభై వేలు ఖర్చుచేసారని, ఒక్క గర్ల మండలంలోనే సుమారు 200 ఎకరాలు మొక్కజొన్న, అరటి పంటలు దెబ్బతిన్నాయని, వీరికి న్యాయం జరిగే వరకూ జనసేన పార్టీ తరపున అండగా నిలుస్తామని, ఎకరాకు 50 వేలు రూపాయలు జనసేన తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతే దేశానికి, రాష్ట్రానికి వెన్నుముక అని చట్టసభల్లో ప్రగద్భాలు పలికే వైసీపి నాయకులకు రైతు బాధలు కనబడట్లేదా అని దుయ్యబట్టారు. ఈ అకాల వర్షాలు పడి రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఏ ఒక్క వ్యవసాయ అధికారులు, ప్రజా ప్రతినిధిలు పరామర్శ చేయకపోవడం భాధాకరమన్నారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించే వరకు జనసేన పార్టీ తరపున అండగా నిలిచి, పోరాడతామని తెలిపారు.

## ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో ఉగాది సంబరాలు

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు ఈ కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్‌రాజు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపిల్లి గోవింద్ కమిటీ మెంబర్ సారిపిల్లి గోవింద్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, జిల్లా యువజన విభాగం అధ్య క్షుడు ఆళ్ళ శివగణేష్, 3 జిల్లాల యువజన విభాగం ఇంచార్జి సునీల్, 48వ వార్డు ఇంచార్జి నీలి రవి ఆదిరెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యన్నపాత్రుడు కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపిన పీలా గోవింద సత్యనారాయణ

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త



శోభాకృత నామ ఉగాది పండుగ సందర్భంగా నర్సీపట్నంలో ఆయన స్వగృహంలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు దంపతులను మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్య నారాయణ బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనకాపల్లి నియోజకవర్గం టీడీపీ నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా వారికి శ్రీ నూకాంబిక అమ్మవారి చిత్రపటాన్ని, బెల్లం దిమ్మనను ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, రాష్ట్ర పార్టీ కార్యదర్శి కోటిని బాలాజీ, మండల పార్టీ అధ్యక్షుడు కాయల మురళి, అర్బన్ జిల్లా కార్యదర్శి పోలారపు త్రినాధ్ 83వ వార్డు ఇంచార్జి బొద్దపు ప్రసాద్, రాష్ట్ర ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్, ఆక్కు నాయుడు, ఆకుల నానాజీ, వేగి కృష్ణా, తిప్పాన అప్పారావు, టిఎన్‌ఎస్‌ఎఫ్ సాంకర్ల సాయి దీపు, కర్రి మహాలక్ష్మినాయుడు, రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు చట్టాలు హక్కులపై అవగాహన ఉండాలి

### -సమాజంలో స్త్రీకి సమాన హక్కు ఉండాలి

### -ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జి సిబిఐ కోర్టు సత్యవెంకటహిమబిందు

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త



శ్రీ గాయిత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమి రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ అశోక్ హీరావత్ సహకారంతో కురుపల్లి గ్రామము పద్మనాభ మండలంలో రూపాకుల విశాలాక్షి స్వాతంత్ర సమర యోధురాలు తామ్ర పత్ర గ్రహీత 97వ జయంతి సందర్భంగా నిర్వహించిన మహిళా హక్కులు చట్టాలు న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్యవెంకటహిమబిందు ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. బాల్య వివాహ చట్టం బాలికకు 18 సంవత్సరాలు వయసు నిండిన తర్వాత వివాహం చెయ్యాలని చట్టం పేర్కొన్నదని అన్నారు. భర్తలు కోర్టు ద్వారా విడాకులు పొందిన తర్వాత వారి పిల్లలకు తనకు భరణం తీసుకోటం చట్టం అవకాశం కల్పించిదని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో నివసించే ప్రజలు బాల్యవివాహాలు ప్రోత్సాహిస్తున్నారని ఇవి చట్ట విరుద్ధమని అన్నారు. అబార్షన్స్ భ్రూణ హత్యలు నిషేధం అని అన్నారు. మహిళ ఆత్మ రక్షణ పై దిశ చట్టము ప్రయోగించాలని బాలికల లైంగిక వేధింపులకు ఫోక్స్ చట్టం ద్వారా గుణపాఠం చెప్పాలని అన్నారు. మహిళ వల్ల కుటుంబం విచ్ఛిన్నము కారాదు చిన్నతనము నుండే స్వరక్షణకు తగు శిక్షణ తీసుకోవాలని అన్నారు. డొమెస్టిక్ వైలెన్స్ యాక్ట్‌ను అత్యవసర పరిస్థితులలోనే వాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఛాతి ఆసుపత్రి ప్రధాన వైద్యసంచాలకులు డా.అనీసులీకుమార్, బీసీలి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు జన్నార్జనరావు, ఏయూ విశ్రాంతి ప్రొ.డి పుల్లారావు, ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీలక్ష్మి జీ మైదాని సమాజ సేవకురాలు ఉషా మహంతి అశోక్ హీరావత్ ఎస్ మహేష్ రాజీవ్ గాంధీ మానవసేవ జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్, గేదెల శ్రీహరి పాలూరి కృష్ణారావు రెడ్డి పల్లి శ్రీనివాస్ మహంతి అప్పలరమణ, జగన్నాధ ప్రకాష్, నీలం శెట్టి చిన్నయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 250 మందికి పైగా మహిళలకు పాల్గొన్నారు. వీరికి ముఖ్యఅతిథి న్యాప్కిన్ దుప్పట్లు పంపిణీ చేశారు.

## ఉగాదితో తెలుగు సాంస్కృతిక సాంప్రదాయాలు ప్రతిబింబిస్తాయి


జగదాంబ, మార్చి 22, ప్రభాతవార్త



ప్రపంచానికి తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను ఉగాది పండుగ ద్వారా తెలియచేసే మొదటి పండుగని రోటరాక్ట్ క్లబ్ వైజాగ్‌కపుల్స్ డైరెక్టర్ ఆర్‌టిఏస్ ఆకాంక్ష పేర్కొన్నారు. రోటరాక్ట్ క్లబ్ వైజాగ్ కపుల్స్ సెక్రటేరియన్స్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం శ్రీశోభకృత నామ సంవత్సర ఉగాది సంబరాలను సన్ క్యాంపస్ ఆవరణలో పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజాదికార్యక్రమాలు నిర్వహించి ఉగాదిపచ్చడి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుంచి మన సంస్కృతి సాంప్రదాయాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాలతో తెలుగు సాంప్రదాయ వస్త్రధారణ చేసి, సాంప్రదాయ గీతాలు నృత్యాలు చేస్తు అలరించారు. కార్యక్ర మంలో ఆర్‌టిఆర్ జిబివివిఎస్ ప్రవీణ్, ఆర్‌టార్ నిత్యజాస్తి, ఆర్‌టిఆర్‌వి శంకర్‌పవన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజానికి పాత్రికేయులు అందించే సేవలు అమోఘం

జగదాంబ, మార్చి 22, ప్రభాతవార్త



సమాజ శ్రేయస్సు కు పాత్రికేయులు చేస్తున్నకృషిని పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్‌రాజ్ కొనియాడారు. ఉత్తరాంధ్ర ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది సందర్భంగా నగరంలో జరిగిన కార క్రమంలో జర్నలిజంలో విశేషమైన సేవలు అందించిన పలువురు పాత్రికేయులకు ఉగాది పురస్కారాలు అందచేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదీప్‌రాజ్ మాట్లాడుతూ నిరంతరం పలు ఒత్తిడిల మధ్య పాత్రికేయులు విధులు నిర్వహిస్తుంటారని చెప్పారు. ప్రభుత్వానికి ప్రజగాఉంటూ ప్రజా సంస్యలపరిష్కారానికి జర్నలిస్టులు చేసే కృషిని అభినందించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడలో పాత్రికేయులు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. వైసిసి నేత కాశీ విశ్వనాథ, బిజెపి నాయకుడు పరశురామ్‌రాజు మాట్లాడుతూ సమాజానికి పాత్రికేయులు చేస్తున్న సేవలను ప్రశంసించారు. సీనియర్ జర్నలిస్ట్ వటివి తెలుగు న్యూస్‌చానల్ రిపోర్టర్ దుర్గాప్రసాద్‌తో పాటు పలువురు పాత్రికేయులను ఉగాది పురస్కారాలతో సత కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా సన్మానగ్రహీత దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పాత్రికేయుల విధి నిర్వహణ కత్తిమీద సాము వంఇదన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వరచైదరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు జార్జి, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారికి స్వర్ణాభరణ అలంకరణ

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త



ఉగాది పర్వదినమును పురస్కరించుకొని బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు స్వర్ణాభరణములు పట్టుచీరలో దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు శ్రీ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం పంచాగం శ్రావణం గణపతి పూజ మండపారాధన నిర్వహించిన పిదప ఎన్‌విఎస్‌ఆర్ కె ప్రసాద్‌చే భక్తులకు ఉగాది పచ్చడి పంచాగం వితరణ చేయటం జరిగింది. దేవదాయ ధర్మదాయ శాఖ విజయవాడా ఆదేశముల మేరకు దేవాలయ వేదపండితులు సిహెచ్‌ఎల్ ఎన్ అవధానులు ఎంవి ఘనాపాఠి అర్చకులు బి శేషభట్టార్, పండితులకు సత్కరం దుశ్శాలువాతో సన్మానించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి కె శిరిష, ధర్మకర్తల మండలి చైర్మన్ కె సింహాచలం ధర్మకర్తల బొదిలపాటి సత్యరూపవాణి, ఏం ధనలత ఏం ఆశోక్‌కుమార్, బి వెంకటరత్నం, బి అనురాధ, ఎస్ సతీష్, ఎన్‌ఎస్‌ఎస్ సుబ్రహ్మణ్యం ప్రత్యేక ఆహ్వానితులు ఏవి రామకృష్ణ ఆలయ సహాయ కార్యనిర్వహణాదికారి వి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీసీతారామ కళ్యాణ మహోత్సవాలు :

శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దత్తత ఆలయమైన అంబికాబాగ్‌లో గల శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం నందు శోభాకృత నామ సంవత్సరములో 30వ తేదీన గురువారం శ్రీ రామనవమి ఉత్సవమునకు నేడు శ్రీకారం చుట్టుట జరిగింది. బుధవారం శ్రీ సీతారామకళ్యాణమునకు పెళ్లిరాట వేసి శ్రీరామచంద్రమూర్తిని పెండ్లి కోడుకున చేయ్యుట జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి కె శిరిష, ధర్మకర్తల మండలి చైర్మన్ కోల్లి సింహాచలం ధర్మకర్త బి ఆనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది సందర్భంగా డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటం ఆవిష్కరణ

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త



బుధవారం ఉగాది పండుగ సందర్భంగా 47వ వార్డు రాంజీ ఎస్టేట్‌లో రాంజీ అభ్యుదయ సేవ సంఘం ఆధ్వర్యంలో బాబా షాహెబ్ డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటం ఆవిష్కరణ కార్యక్రమానికి అతిధులుగా 47వ వార్డు ఆవిష్కరణ కార్యక్రమానికి అతిధులుగా 47వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోర్త రాజారావు అంబేద్కర్ ఎస్టేట్ గ్రామ సంఘం అధ్యక్షులు వేగి శేషగిరి రావు, బీసీ సెల్ అధ్యక్షులు కోరిబిల్లీ రాజేశ్వరరావు, పాల్గొని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం బొడ్డి పెద్ది నాయుడు అధ్యక్షులు కార్యదర్శి బొచ్చ అప్పారావు, జాయింట్ సెక్రటరీ గండి సత్యం, నల్ల గణేష్, వర్కింగ్ సెక్రటరీ దనాల అప్పారావు, ఎఎస్ మణి, కోశాధికారి రాజమండ్రి వెంకటరావు బొచ్చ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా ప్రభుత్వ కాలేజీలో ప్రపంచ వన దినోత్సవం

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త



ప్రపంచ వన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డా.విఎస్ కృష్ణా డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రపంచ వన దినోత్సవం కార్యక్రమం జరుపుబడినది. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డా.ఐ విజయబాబు ప్రారంభిస్తూ ప్రకృతి వృక్షాలతో మమేకమైంది. మానవుడు ఈ ప్రకృతితో అని భావసంబంధం కలిగి, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని విద్యార్థినీ విద్యార్థులకు ప్రవచించారు. ఈ కార్య క్రమంలో హరిత కృష్ణ యూకో క్లబ్ సమన్వయ కర్త డి ఎస్ మాధవరావు, వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. పి శ్రీవాణి, ఎన్‌సిసి ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు, కళాశాల వివిధ విభాగ ఉపనార్థిసకులు విద్యార్థిన విద్యార్థులు, లైబ్రరీ సిబ్బంది గార్డెనింగ్ సిబ్బంది పాల్గొని పండుగ వాతావరణంలో అనేక మొక్కలను కళాశాల ఆవరణలో నాటారు.

## నిజమైన ప్రజా సేవకులు జర్నలిస్టులే

### : డిప్యూటీ మేయర్ జీవీన్ శ్రీధర్

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త



సామాజానికి నిలువెత్తు అద్దం జర్నలిస్టులేనని డిప్యూటీ మేయర్ జీవీన్ శ్రీధర్ అన్నారు మంగళవారం ఎన్‌ఏడి చాప్సి రెస్టారెంట్‌లో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ కంచరపాలెం టూ పెందుర్తి యూనిట్ ఆధ్వర్యంలో శోభాకృత్ ఉగాది సంబరాలు ఘనంగా జరిగాయి. ఉపకార ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు సౌజన్యంతో జర్నలిస్ధులకు దుస్తులు, మిఠాయిలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చేస్తున్న సేవలను అభినందించారు. అసోసియేషన్ అధ్యక్షులు జర్నలిస్టులకు భేషైన సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని అభినందించారు. ఆశోక్ ఆధ్వర్యంలో ఎన్‌ఏడి టూ పెందుర్తి యూనిట్ బృందం విశేషంగా కృషి చేస్తుందని అభినందించారు. సమాజసేవలో అహర్నిశలు కృషి చేస్తుండే జర్నలిస్టులకు ఎప్పుడూ తాను అండగా ఉంటానని అలాగే స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బంగారు ఆశోక్‌కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులందరూ ఐక్యతతో ఉంటేనే ఏదైనా సాదించవచ్చని అన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు బంగారు అశోక్ చేతుల మీదుగా సన్మానం చేశారు. పాలకి రవి నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో అన్వేషణ నాయుడు, చక్రి, సాక్షి రమణ, సతీష్, తోటి పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా తన్మయి క్రియేటివ్స్ ఉగాది సంబరాలు

జగదాంబ, మార్చి 22, ప్రభాతవార్త



శ్రీశోభకృత నామ సంవత్సరమంతా అందరికీ సంతోషం కలగాలని హాజరైన పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో ఉగాది పర్వదినంను పురస్కరించుకుని తన్మయి క్రియేటివ్స్ సాంస్కృతక సంస్థ నిర్వహించిన ఉగాది సంబరాలు తెలుగు ప్రజల సంప్రదాయం, ఆచారాలు ఉట్టిపడేవిధంగా అంగరంగ వైభవంగా జరిగాయి. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అక్షరసారధి బిరుదాంకితులు బిఎస్ చంద్రవేఖర్ (తన్మయి చంద్రశేఖర్) ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన తన్మయి ఉగాది పురస్కారాలు-2023 వేడుకకు ముఖ్యఅతిధిగా హాజరైన అంతర్జాతీయ వైద్యనిపుణులు పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యారావు, ప్రియ అతిదులుగా జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ యాదగిరి శ్రీనివాసరావు, గౌరవ తిధులు సింహాచం దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యులు, వైజాగ్ జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, ఎపిరాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు ఫక్కిదివాకర్, నిర్వాహకులు బిఎస్‌చంద్రవేఖర్ తదితరులు జ్యోతిప్రజ్వలన చేసి వేడకలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధి డాక్టర్ కూటికుప్పల సూర్యారావు మాట్లాడుతూ తన్మయి క్రియేటివ్స్ సాంస్కృతిక సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ వేడుకలు నగరానికికే పరిమితం కాకుండా పల్లెలకు సంస్థ సేవలు విస్తరించాలని సూచించారు. భభిష్యత్‌లో మరిన్ని జనరంజక కార్యక్రమాలతో తన్మయి క్రియేటివ్స్ సాంస్కృతిక సంస్థ అందరి ఆదరణను పొందగలదని నిర్వాహకులు చంద్రశేఖర్‌పై ఆశీస్సులు కురిపించారు. పసందైన సంగీత, నృత్యచ సాహిత్య, నాక భరిత కార్యక్రమాలను 37 ఏళ్ళప్రస్థానం కలిగి ఉన్న తన్మయి క్రియేటవ్స్ సంస్థ సేవలు మరింతగా విస్తరించాలన్నారు. ఈ సందర్భంగా తన్మయి ఉగాది పురస్కారాలు సామాజిక సేవలో లబ్ధిప్రతిస్టులైన ఐదుగురు ప్రముఖుల సేవలు, ప్రతిబను గుర్తించి తన్మయి ఉగాది పురస్కారాలు 2023 పేరిట ప్రదానం చేశారు. దుబాయ్‌దేశంలో తెలుగువారికి ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందిస్తూ, తెలుగువారి ప్రతినిధిగా అన్నీ తానై అండగా నిలుస్తు సేవలందిస్తున్న పి.వాసుకి తన్మయి సేవశ్రీ పురస్కారాన్ని అతిధుల డాక్టర్, పద్మశ్రీ కూటికుప్పల సూర్యారావు, విజెఎఫ్ అద్యక్షుడు గంట్లశ్రీనుబాబు ఇతర అతిధుల చేతుల మీదుగా పురస్కారాలు అందచేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి సిహెచ్‌వి సత్యనారాయణ, సాంస్కృతిక సంస్థల వారధి కొణతాల రాజు, ప్రముఖ న్యాయవాది హరిమెహర్, ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, లాఫింగ్‌క్లబ్ వ్యవస్థాపకుడు ఎం.వి.సుబ్రహ్మణ్యం, ప్రతిభ సంస్థ అధ్యక్షుడు అడవిరాజు తదితరులు పాల్గొన్నారు.

## విజయసాయిరెడ్డికి ఉగాది పచ్చడి అందించిన నగర మేయర్

ఆరిలోవ, మార్చి 22, ప్రభాతవార్త



శ్రీశోభకృత్ నామ సంవత్సరం (ఉగాది) సందర్భంగా రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ విజయ సాయిరెడ్డికి సీతమ్మధార క్యాంపు ఆఫీసులో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి బుధవారం ఉగాది పచ్చడిని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ శోభకృత్ నామ సంవత్సరములో ఆయనకు అంతా మంచే జరగాలని, ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో వైఎస్సాఆర్ పార్టీ కొరకు, నగర ప్రజల కొరకు, నగర అభివృద్ధి కొరకు అనునిత్యం ఎంతో శ్రమిస్తున్నారని పేర్కొన్నారు.

## మహిళల కోసం ప్రత్యేకం

ఆరిలోవ, మార్చి 22, ప్రభాతవార్త



శ్రీశోభకృత్ నామ సంవత్సరం ఉగాది సందర్భంగా బుధవారం ఎంవీపీ డబుల్‌రోడ్, టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ దరి కాశ్వేపేరిట స్టోర్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ప్రముఖ వ్యాపారవేత కంకటాల మల్లిక్ ముఖ్యఅతిధిగా హాజరై రిబ్బన్ కట్ చేసి షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షోరూం నిర్వాహకులు, మారుతున్న ఫ్యాషన్లకు అనుగుణంగా, మహిళల కోసం ప్రత్యేకమైన దుస్తులను, ఇతర ఉపకరణాలను అందుబాటులో ఉంచటం ఈ షోరూం లక్ష్యమన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ రెల్లివీధి ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందజేత

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాధాయ శాఖ కమిషనర్ ఆదేశాలు మేరకు బుధవారం ఉదయం రెల్లివీధిలో గల గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మూడు నాలుగు అయిదుతరగతుల 18మంది విద్యార్థులకు స్కాలర్ షిప్ రూ. 54,000/- అందజేయడం జరిగింది. శ్రీ మంచుకొండ వెంకటరామయ్య సత్రం గోడేవారి వీధి విశాఖనుంచి జివిఎంసి ప్రైమరీ స్కూల్ గొడేవారి వార్డు నందు మూడు నాలుగు అయిదవ తరగతి 50మంది మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్ రూ. 1,20,000 అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పై సంస్థల మేనేజరు అడపా దేముళ్లు సదరు స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె కృష్ణవేణి, టీచర్లు ఎం మారుతీ లక్ష్మీ, చైర్‌పర్సన్ బి అప్పలరావు సిబ్బంది తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## టర్నర్ సత్రం మండపం ఆవరణలో ఉగాది సంబరాలు

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త



శ్రీ శోభాకృత్ నామ తెలుగు సంవత్సర ఉగాది సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం టర్నర్ సత్రం మండపం ఆవరణలో జిల్లా దేవదాయ శాఖ ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించింది. జిల్లాలోని వివిధ దేవాలయాల్లో పనిచేస్తున్న వేదపండితులు అర్చకులకు దేవాదాయ శాఖ తరుపున సహాయ కమిషనర్ కె శిరీష సన్మానించి వస్త్రాలు 10,116లు పారితోషికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయం సిబ్బంది వివిధ దేవాలయాల కార్యనిర్వహణాధికారులు సిబ్బది పాల్గొన్నారు. సన్మాన గ్రహీతలో వన్‌టౌన్లోని శ్రీ భీమేశ్వరం, రాజ రాజేశ్వరస్వామి ఆలయం అర్చకులు కొత్తలంక మురళీకృష్ణ మధురవాడలోని విజయగణపతి ఆలయం అర్చకులు బి.విశ్వేశ్వరరావు కరకచెట్టు పోలమాంబ ఆలయం అర్చకులు శ్రీనివాస్ చక్రవర్తి, ఇసుకకొండ శ్రీ సత్యనారాయణస్వామి ఆలయ అర్చకులు, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ అర్చకులు, గాజువాకలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయ అర్చకులు బి శ్రీనివాస్‌మూర్తి, డ్రైవర్స్ కాలనీలోని సీతాసమేత శ్రీకోదండ రామాస్వామి ఆలయం అర్చకులు సోమేశ్వరరావు, శ్రీ భూసమేత విజయ వెంకటేశ్వరస్వామి ఆలయం అర్చకులు, శ్రీ జగన్నాధస్వామి ఆలయ అర్చకులు, సత్యనగర్‌లోని శ్రీ సోమేశ్వరస్వామి ఆలయ అర్చకులు నక్కవానిపాలెంలోని శ్రీ ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయం అర్చకులు రామారావు, సీతమ్మధారలోని శ్రీ మహాగణపతి ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం అర్చకులు రాజస్వామిలు సన్మానించబడ్డారు.

## భారత్‌సమాజ్ డెవలప్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ నల్లాన రమేష్‌నాయుడు

జగదాంబ, మార్చి 22, ప్రభాతవార్త



భారత సమాజ్ డెవలప్ పార్టీలో రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ నల్లాన రమేస్‌నాయుడును జాతీయ అధ్యక్షుడు చింతాడ సూర్యం ఎంపిక చేసినట్టు ప్రకటించారు. డాక్టర్ నల్లని రమేష్‌నాయుడు కడప కర్నూలు, చిత్తూరు, అనంతపురం, రాయలసీమ జిల్లాలల్లో అనేకమైన సేవకార్యక్రమాలు చేస్తు ప్రజలకు చాలా అందుబాటులో ఉన్నారన్నారు. అటువంటి విద్యావంతులు ఈ పార్టీకి రాష్ట్ర అధ్యక్షులుగా భాధ్యతలను అప్పగించినట్టు చింతాడ సూర్యం తెలిపారు. ఈ దేశాన్ని మార్చే సిద్ధాంతంతో భారత్ సమాజ్ డెవప్‌పార్టీ ముందుకు తీసుకువెళ్తుందని, ఆలాగే ముఖ్యంగా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో పెద్దపీట వేయాలని చెప్పే ఆలోచనతో ఒక ఉన్నతమైన స్థాయిలో ఉన్నటువంటి వ్యక్తి అని, ఎస్సీ, ఎస్టీ, బైనార్టీ, బిసి, ఒబిసి, ఓసి ప్రతి ఒక్కరికి సంబంధించిన పార్టీ అని సూర్యం వివరించారు. కులమతాలకు అతీతంగా ఈ భాధ్యతను అప్పగించామని రాబోయే 2024 సంవత్సరంలో 175 సీట్లకు సుమారు పాతిక సీట్ల వరకు గెలిపించే దమ్ము మాకు ఉందని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## శ్రీనూకాంబిక అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

అనకాపల్లి, మార్చి 22, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఇలవేల్పు ప్రముఖ పుణ్యక్షేత్రం అనకాపల్లి గరపాలెంలో వెలిసిన శ్రీనూకాంబిక అమ్మవారి బుధవారం ఉగాది తెలుగు పండుగ సందర్భంగా అమ్మవారి ప్రత్యేక అలంకరణ చేసారు. అమ్మవారు ప్రత్యేకంగా అలంకరణ చేసి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఉగాది సందర్భంగా ఆలయ మండపంలో రేజేటి చక్రవర్తి పంచాంగం చదివి భక్తులకు వినిపించారు. అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి దాడి వీరభద్రరావు కుటుంబ సమేతంగా చేసుకున్నారు. డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు కుటుంబ సభ్యులు, పార్లమెంట్ సభ్యురాలు వెంకట సత్యవతి విష్ణుమూర్తి దంపతులు, జెడ్పీ వైస్‌చైర్మన్ భీశెట్టి వెంకటసత్యవతి కుటుంబ సమేతంగా, ఫైర్ శాఖ డిఎఫ్ఒ లక్ష్మణ స్వామి, సిఐలు రవికుమార్, శ్రీనివాసరావు, వీరిని డిప్యూటీ కమిషనర్ పండుగ ప్రత్యేక అధికారిని ఎం.సుజాత, ఆలయ సహ కమిషనర్ ఎస్.చంద్రశేఖర్, అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవదాయశాఖ అధికారులు ఏర్పాటు చేశారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, **KILLI PRATYUSHA** W/o Vavilapalli Srinivasa Rao, R/o FNO.502, SIVA SAI ARCADE, Muralinagar, Vizag changing my name from Killi Pratyusha to Killi Pratyoosha W/o Vavilapalli Srinivasa Rao henceforth being called as **KILLI PRATYOOSHA** for all purposes.
**(Ro.No.59576)**

★ I, **CHINTALAPATI SAMHITA RAJU** W/o Pusapati Aditya Varma R/o Plot No. 22, Sainath Colony, Ring Road, Vizianagaram changing my name from Chintalapati Samhita Raju to Pusapati Samhitha Raju W/o Pusapati Aditya Varma henceforth being called as **PUSAPATI SAMHITHA RAJU** for all purposes.
**(Ro.No.59579)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



పాడేరు, మార్చి22, ప్రభాతవార్త

శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది సదర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత, మన్యప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయంలో ఎస్పీ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను ఉగాది పచ్చడిని అందుకొని స్వీకరించారు.

## విద్యార్థుల వరస మరణాలపై స్పందించని ప్రభుత్వం అధికారులు



పాడేరు, మార్చి 22, ప్రభాతావార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బి-2 స్కూల్లో ఐదవ తరగతి చదువుతున్న కొర్ర కిరణ్ 20వ తేదీ సోమవారం నుండి కడుపు నొప్పితో బాధ పడుతూ ఈ నెల 21వ తేదీ మంగళవారం పాడేరు జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అర్థరాత్రి ఒంటి గంట సమయంలో ఆస్పత్రిలో మృతి చెందారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా నాయకులు కూడ రాధాకృష్ణ జల్లి రాజబాబులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో వరుసగా గిరిజన విద్యార్థుల మరణాలు జరుగుతున్న కనీసం అధికారులకు ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని, గిరిజన విద్యార్థులేనని చిన్నచూపుతో గిరిజన విద్యార్థుల ప్రాణాలు గాలికి వదిలేస్తున్నారని, వరుసగా విద్యార్థులు చనిపోతున్న కూడా కనీసం విచారణ జరిపే పరిస్థితిలో అధికారులు ప్రభుత్వం లేదని, విద్యార్థుల మరణాలు అరికట్ట ఎందుకు కనీస చర్యలు చేపట్టే పరిస్థితి ఇప్పుడు వరకు లేదని, విద్యార్థి ప్రజా సంఘాలుగా విద్యార్థుల మరణాలు అరికట్టాలని ఆశ్రమల్లో తక్షణమే హెల్త్ అసిస్టెంట్లు నియమించాలని ఆందోళనలు చేస్తున్నప్ప టికీ కనీసం రాజకీయ నాయకులూ కూడా స్పందించే పరిస్థితి లేదని, ఇది చాలా దుర్మార్గమని ఇంకా ఎంతమంది విద్యార్థులను బలిగొంటారని, ఈ విషయం ప్రజా సంఘాలకు తెలిసిపోతే ఆందోళన చేపడతారని హడావుడిగా కుటుంబ సభ్యులకు మాయ మాటలు చెప్పి మృతదేహం తీసుకువెళ్లిపోయిన పరిస్థితి ఉందని, విద్యార్థుల వరస మరణాలు చెందు తుంటే అధికారులు తప్పించుకోవడం కోసం పాకులాడే శ్రద్ధ విద్యార్థుల ఆరోగ్యంపై చూపించాలని, విద్యార్థులకు పౌష్టికాహారం అందక అదేవిధంగా ఆశ్రమల్లో మెడికల్ చెకప్‌లు నిర్వహించడంలో విఫల మవుతున్నారన్నారు. పాడేరు ఐటీడీఏ రోణంకి గోపాలకృష్ణ మెప్పు కోసం మూడు రోజుల ముచ్చట కోసం ఆశ్రమంలో మెడికల్ చెకప్‌లు చేస్తున్నామని ప్రచార ఆర్భాటాలు చేసిన పరిస్థితి ఉందని, విద్యార్థుల మరణాలు శాశ్వత పరిష్కారానికి అధికారులు శ్రద్ధ చూపు ఉంటే ఇంతమంది విద్యార్థులు గిరిజన ప్రాంతంలో చనిపోయే పరిస్థితి ఉండేది కాదని కేవలం అధికారులు ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే విద్యార్థులు చనిపోతా ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొర్ర కిరణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వృత్తిని కుటుంబానికి ప్రభుత్వ ఉపాధి కల్పించాలని ఆ కుటుంబానికి తక్షణమే ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ఒకరోజు గడిచిన శిశువులకు అందించని వైద్యం : డిఎంహెచోవో చర్యలు తీసుకోవాలి

### టిడిపి డివిజన్ నాయకులు సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి



పాడేరు, మార్చి22, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో పలువురు రోగులను పరామర్శించేందుకు వెళ్లిన టిడిపి నాయకులు పలువురిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్న తరుణంలో మెయిల్ వార్డులో ఉన్న గర్భిణులు ఒక రోజు అవుతున్నప్పటికీ చిన్నపిల్లల డాక్టరు మా వద్దకు రాలేదని వాపోయారని టిడిపి పాడేరు డివిజన్ నాయకులు పాంగి పాండు రంగస్వామి పేర్కొన్నారు. ఆస్పత్రిలో ఉన్న పలువురు రోగులు పలు సమస్యలు తమ దృష్టికి తీసుకు వచ్చారన్నారు. గర్భిణులు ఒకరోజు అవుతున్నప్పటికీ చిన్నపిల్లల డాక్టరు మా వద్దకు రాలేదని తెలియజేయడంతో పాంగి పాండురంగ స్వామి జిల్లా డిఎంహెచ్‌ఓతో వెంటనే ఫోన్ చేసి నిన్న వచ్చిన చిన్న పిల్లలకు వైద్యం అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీనివల్ల శిశు మరణాలు జరుగుతున్నాయని వెంటనే వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరగా వెంటనే సంబంధిత డాక్టర్లను పంపించారని జిల్లా ఆస్పత్రిలో గిరిజనులకు అందుతున్న వైద్యంపై అధికారులు సమీక్ష చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కొండలరావు, మురళి, ప్రసాద్ పాల్గొన్నారు.

ఉగాది పర్వదినంతో అమ్మవారి ఆలయానికి పోటెత్తిన భక్తులు

## అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు



పాడేరు,మార్చి22, ప్రభాతవార్త

శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత, మన్యప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి బుధవారం అమ్మవారి ఆలయానికి భక్తులు బారులు తీరారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులతో ఆలయం ప్రాంగణం కిటకిటలాడింది. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఉగాది పచ్చడిని ఆలయ ప్రధాన అర్చకులు అందజేశారు. ఉగాది పర్వదినం సం దర్భంగా ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.తమర్బ నరసింగరావు, మాజీ మంత్రి మణికుమారి, ఆల యకమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగ కుండా ఆలయకమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## యుజెఫ్ 2023-24 హ్యాండ్ బుక్ అద్భుతం : డిపిఆర్ఓ గోవిందరాజులు



పాడేరు, మార్చి 22, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు డా.ఎం ఆర్ఎన్ వర్మ ఆధ్వర్యంలో రూపొందించిన 2023-24 యూజెఎఫ్ హ్యాండ్ బుక్ అద్భుతంగా మలిచారని జిల్లా పౌర సంబంధాల అధికారి పి.గోవిందరాజులు కొనియాడారు. బుధవారం శ్రీ శోభక్రుత్ నామ సంవత్సర సందర్భంగా పాడేరు ఐటీ డీఏ కార్యాలయం వద్ద జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో యూజెఎఫ్ 2023-24 హ్యాండ్ బుక్‌ను డిపిఆర్ఓ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ మాట్లాడుతూ జనం కోసం మనం అనే కాన్సెప్ట్‌తో యుజెఎఫ్ రూపొందించిన డైరీలో ఉత్తరాం ధ్ర జిల్లాలు వాటి స్వరూపంతో పాటు ఆయా జిల్లాలోని మండలాలు, మండలాలు వారీగా జర్నలిస్టు మిత్రుల ఫోన్ నెంబర్లు ముద్రించడం అందరికీ ఉపయోగకరంగా ఉందన్నారు. అదేవిధంగా రాష్ట్ర క్యాబి నెట్, ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల చైర్మన్‌ల నంబర్లను ముద్రించడం బాగుందని తెలియజేస్తూ ఎంఆర్ఎన్ వర్మకు, వారి బృందానికి అభినందనలు తెలియజేశారు. యుజెఎఫ్ సభ్యులు పి.సూర్యా రావు, సునీల్, మత్స్యరాజు, డివిజనల్ పిఆర్ఓ పి.రాములు, ఏఐఇ పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## విజయలక్ష్మి కొర్లాంకు పిహెచ్‌డి ప్రధానం



మాధవధార, మార్చి 22 ప్రభాతవార్త

అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అనాటమీ విభాగం ఎన్ఆర్ఐఎంఎస్ మెడికల్ కాలేజీలో పనిచేస్తున్న విజయలక్ష్మి హెర్బల్ డ్రగ్స్‌తో కొలస్ట్రాల్ తగ్గించే అంశంపై చేసిన పరిశోధనకు సవిత విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. డాక్టరేట్ పొందిన విజయలక్ష్మిని ఎన్.శివాజీ కుమారులు బద్రీనాథ్, యశ్వంత్, కుటుంబసభ్యులు అభినందించారు.

## నేడు సాంకేతపురం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాధవధార, మార్చి 22 ప్రభాతవార్త

కాకానీనగర్ 11కెవి విద్యుత్ ఫీడర్లో మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్న కారణంగా శుక్రవారం 24న ఉదయం 9గం. నుంచి మధ్యాహ్నం 2గం. వరకు సాకేతపురం, రెల్లివీధి, వినోధ నగర్, విమాన్ నగర్, కాకానీ నగర్, ఐఎన్ఎస్ డేగా, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్ ఏవియేషన్ ఏరియా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపీఈపీడిసిఎల్ జోన్-2, ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు తెలిపారు.

## ముత్యాలమ్మ ఆలయం పునః ప్రారంభం



చింతపల్లి, మార్చి 22 ప్రభాతవార్త

చింతపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మూల విరాట్ శ్రీ ముత్యాలమ్మ ఆలయం పునః ప్రారంభమైం ది. బుధవారం ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి హాజర య్యారు. ఆలయంలో పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తుల కు ప్రసాదాలు పంచిపెట్టారు. ఇంతవరకు అమ్మవారికి రేకులు షెడ్డులో నిర్మించిన ఆలయం ఉండేది. మొట్టమొదటి నుంచి మూల విరాట్ అమ్మ వారికి భక్తులు ఇక్కడ పూజలు నిర్వహించేవారు. ఆలయం ధర్మకర్త వీరేంద్ర ఆధ్వర్యంలో గ్రామంలోని కొంత మంది యువకులు చందాలు వసూలు చేసి ఆ నిధులతో శాశ్వత ఆలయాన్ని నిర్మిం చారు. నూతనంగా ఆలయానికి స్లాబ్ వేసి, ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు ఈనెల 23న ఉదయం వేదపండితులచే చండీ పారాయణం హెూమం, నవగ్రహ శాంతి నిర్వహిస్తామని, మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులందరూ ఈ కార్యక్రమానికి హాజర అయ్యి అమ్మ వారి ఆశీసులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంటు కార్య నిర్వహణ కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, ఈశ్వరమ్మ, భూషణం, వీరేంద్ర, నాయుడు, సోమేష్ పాల్గొన్నారు.

## సద్గురు శివానంద ఆశ్రమంలో ఉగాది వేడుకలు

### రక్షణ పరికరాలు తయారీలో భారత అగ్రగామిగా నిలుస్తుంది : ప్రముఖ శాస్త్రవేత్త వెంకట సత్యశ్యామ్



భీమునిపట్నం, మార్చి 22, ప్రభాతవార్త

రక్షణ పరికరాలు తయారీలో భారతదేశం అగ్రగామిగా నిలుస్తుందని ప్రముఖ జ్యోతిష్య శాస్త్రవేత్త కందాస్ వెంకట సత్యశ్యామ్ చెప్పారు. శోభాకృత నామ సంవత్సరం పురస్కరించుకొని బ్యాంకు కాలనీ సద్గురు శివానందమూర్తి ఆశ్రమంలో పంచాంగ శ్రావణం చేశారు. ప్రముఖుల హాజరైన సభలో వెంకట సత్యశ్యామ్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచాన్ని శాసించే స్థాయికి వెళ్తుందన్నారు. గ్రహాలు పరిస్థితి చర్మ సంబంధమైన వ్యాధులు ఎక్కువగా పరిస్థితి ఉందన్నారు. బుధగ్రహం ప్రభావంతో మహిళ గర్భం సంబంధించిన సమస్యలు ఉత్పనమవుతాయన్నారు. మహిళలు లక్ష్మీ సహస్రనామం, వినాయకస్మరణ, హనుమాన్ చాలీసాతో చాలావరకు సమస్యలకు దూరం కావచ్చునని చెప్పారు. నాయకులు ప్రజలను తప్పుతో పట్టించే చర్యలు చేపడతారని, నాయకులను ప్రజలు వ్యతిరేకిస్తారని చెప్పారు. ప్రొఫెసర్ రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణంలో ఐ.జి.రంగారావు, ప్రముఖ వైద్యులు పివి రావు, సినిమా నటుడు సత్యసాయి శ్రీనివాస్ పాల్గొన్నారు. పంచాంగ శ్రవణం అనంతరం విచ్చేసిన వారు లక్ష్మీదేవి ఆలయాన్ని సందర్శించారు. న్యాయవాది పి.వెంకటేష్, అవంతి పి.ఏ.రామారావు, విశ్రాంత పబ్లిక్ హెల్త్ డి.ఇ.శంకర కుమార్, ఉపాధ్యాయులు, డా.సుబ్రహ్మణ్యం, విశాఖ సమాచారం అధినేత వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రాజ్యాంగపు హక్కులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జి సిబిఐ కోర్ట్



పద్మనాభం, మార్చి 22 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయితీ మధుర కుర్రపల్లి గ్రామంలో స్వాతంత్ర సామర యోధులు రూపాకుల విశాలాక్షి 97వ జయంతి సందర్భంగా శ్రీ గాయత్రీ వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ ప్రకృతి చికిత్స వారి ఆధ్వర్యంలో అధ్యక్షులు రుపాకుల రవికుమార్ అధ్యక్షతన మహిళా హక్కులు చట్టాల న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బి.సత్య వెంకట హిమబిందు స్పెషల్ జడ్జి సిబిఐ కోర్టు వారు విచ్చేసి స్త్రీల మహిళా చట్టాలపై అవగహన తెలియపరిస్తూ స్త్రీలకు హక్కులను, స్త్రీలు అన్నిరంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌరాణిక నటులు ఉప్పాడ అప్పారావు ఉగాది పురస్కారం తరుపున బి.సత్యవెంకట హిమబిందు, చెస్ట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ ఆర్.సునీల్ కుమార్, ఇంటర్నేషనల్ యునైటెడ్ అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఏపి అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు, సామాజిక సేవా కార్యకర్త ఉహా మహంతి, ఆంధ్రా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పుల్లారావు, జాతీయ క్రీడాకారిణి ఎం.శ్రీలక్ష్మి, బాలరామ ట్రస్ట్ పివివి ప్రసాదరావు, పద్మనాభం మండల బీజేపీ నాయకులు పాలూరి కృష్ణారావు, బండారు అనిల్ కుమార్ ఉత్తరాంధ్ర బీజేపీ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాదరావు పట్నాయక్ తదితరులు పాల్గొని ఘనంగా సత్కరించారు.

## శిల్పారామంలో శాస్త్రీయ, జానపద నృత్యాలు



పిఎం పాలెం, మార్చి 22 ప్రభాతవార్త

శిల్పారామం, విశాఖపట్నం నందు శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది-2023 పర్వదినం సందర్భంగా బుధవారం సాయంత్రం 6గం.కు జోష్ డాన్స్ అకాడమీ, విశాఖపట్నం వారిచే ప్రత్యేక శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదర్శించారని శిల్పారామం పరిపాలనాధికారి టి.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.

## మండలంలో మిన్నంటిన ఉగాది సంబరాలు

గొలుగొండ, మార్చి 22 ప్రభాతవార్త

తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలు మండలంలో మిన్నంటాయి. అన్ని అన్ని దేవాలయాల్లో భక్తులు కొత్త సంవత్సరం ఉగాదిని పురస్కరించుకుని ఉగాది పచ్చడితో దేవుడికి నైవేద్యం సమర్పించారు. హాలో భక్తులకు పచ్చడి ఇచ్చారు. ఉదయం నుండే ఆలయాల్లో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. భక్తులు సంవత్సరాది ప్రారంభాన్ని ఆహ్వానిస్తూ ఇళ్ల వద్ద ప్రత్యేక అలంకరణలో కారణాలతో అలంకరించారు. గుడులు వద్ద మహిళలు, పెద్దలు ముగ్గులు వేస్తూ సందడిగా గడిపారు. ఉగాది పచ్చడి ప్రతి ఊర్లో తయారుచేసి ఇంటింటికి అందజేశారు. ఆయా గ్రామాల పెద్దలు మహిళలు వేడుకల్లో పాల్గొన్నారు.

## పిల్లలు ఆరోగ్యంగా ఉండాలి : అయినంపూడి



నక్కపల్లి, మార్చి 22 ప్రభాతవార్త

మండలం వేంపాడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిసిఎంఎస్ మాజీ ఉపాధ్యక్షులు అయింపూడి మణిరాజు మాట్లాడుతూ పిల్లలకు ఈ రాగిజావ ఎంత ఆరోగ్యాన్నిస్తుందని దీనిలో ఐరన్ శాతం ఎక్కువ ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి పిల్లలు ఆరోగ్యంగా ఉండాలి బాగా చదవాలి అనే లక్ష్యంతో గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులతో వేంపాడు ఎంపీటీసీ కుంచే మధు, సర్పంచ్ ఏడిద నూకరత్నం, స్కూల్ చైర్మన్ శ్రీను, ప్రధానోపాధ్యాయులు కోడి శ్రీనివాస్, గ్రామ పెద్దలు తదితరులు రాగిజావ వారిచే తాగించారు.

## వెంకన్న సన్నిధిలో పంచాంగ శ్రవణం

### రికార్డు స్థాయిలో ఎండలు -వర్షాలు ఎక్కువే : డాక్టర్ గాయత్రీదేవి




నక్కపల్లి, మార్చి 22 ప్రభాతవార్త

ఈ వేసవిలో చాలా చోట్ల రికార్డు స్థాయిలో పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, వర్షాలు కూడా ఎక్కువగా కురుస్తాయని ప్రముఖ వేదపండితురాలు డాక్టర్ గాయత్రీవి చెప్పారు. బుధవారం సాయంత్రం ఉపమాక వెంకన్న సన్నిధిలో డాక్టర్ గాయత్రీదేవి పంచాంగ శ్రవణం చేశారు. యువత డ్రగ్స్, తదితర చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా తల్లిదండ్రులు పర్యవేక్షణ జరపాలన్నారు. భారత అంతరిక్ష పరిశోధనలు విజయవంతమవుతాయన్నారు. ఈ సందర్భంగా దేశ రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితుల గురించి, భవిష్యత్లో ఎలా వుంటుందో ఆమె తెలియజేశారు. రాశి ఫలాల గురించి, గ్రహ దోషాలున్న వారు చేయాల్సిన పరిహారాలు గురించి ఆమె తెలియజేశారు. అనంతరం డాక్టర్ గాయత్రీదేవిని ఆలయ అర్చకుల బృందం ఘనంగా సత్కరించింది.

## మంత్రి దాడిశెట్టి రాజా జన్మదినోత్సవ వేడుకల్లో నక్కపల్లి వైకాపా నేతలు





నక్కపల్లి, మార్చి 22 ప్రభాతవార్త

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖామాత్యులు దాడిశెట్టి రాజా పుట్టినరోజు సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలానికి చెందిన వైకాపా నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపి ఉపమాక వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేసి మంత్రి రాజాను సత్కరించారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే వెంగల వెంకట్రావు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, పార్టీ మండల శాఖ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ సిహెచ్ ఆర్ఎస్ఎన్ రాజు (పెంకుల రాజు), కొల్నాటి దుర్గాప్రసాదు, ఎంపీటీసీ గంటా తిరుపతిరావు, తళ్లా భార్గవ్ జిల్లా విద్యార్థి విభాగపు అధ్యక్షులు కొప్పిశెట్టి హరిబాబు, ఎల్లేటి సత్యనారాయణ, డిసిఎంఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అయినంపూడి మణిరాజు, అల్లాడ కొండబాబు, కొల్నాటి నానాజీ, దేవవరపు వెంకట సత్తియ్య, ముద్దా శ్రీను, మనబాల తాతారావు, గొర్ల గోవిందులతో పాటు ఎస్.రాయవరం మండల పార్టీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, అద్దేపల్లి నూకినాయుడులతో పాటు పలువురు పాల్గొన్నారు.

### మంత్రి రాజాకు శుభాకాంక్షలు తెలిపిన మీగడ

రాష్ట్ర రోడ్ల భవనాల శాఖామాత్యులు దాడిశెట్టి రాజా జన్మదినోత్సవం సందర్భంగా నక్కపల్లికి చెందిన మీగడ సత్యనారాయణమూర్తి మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉగాది సందర్భంగా సామూహిక పారాయణం



మాడుగుల మార్చి 22 ప్రభాతవార్త

శోభకృత ఉగాది తెలుగు సంవత్సరాదిని పురస్కరించు కొని బుధవారం మాడుగుల వేణుగోపాల స్వామివారి ఆలయ ప్రాంగణంలో వాసవి క్లబ్, వనిత సంయుక్త ఆధ్వర్యంలో సామూహిక పారాయణం నిర్వహించా రు. 108 సార్లు విష్ణు సహస్రనామ పారాయణం, లక్ష్మీ పారాయణం వంటివి నిర్వహించి స్వామివారి దర్శించుకుని ఉగాది పచ్చడి ప్రసాదాలు నైవేద్యంగా సమర్పించారు. అంతకుముందు కే నరీన్ దంపతులచే గాజుల పూజా కార్యక్రమం కూడా లక్ష్మీదేవి సన్నిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వనిత క్లబ్ ప్రతినిధులు ఎస్.శ్రీనివాసరావు పి.మురళీ కష. పాలకురి సరాంరావు. పుట మాదవి. పి.సాంతి. ఇరు కబుల సబులు పాలొనారు.

## స్వామి వారి ఆలయంలో ఘనంగా ఉగాది ఆస్థానం



నక్కపల్లి, మార్చి 22 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నూతన తెలుగు సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం ఉగాది ఆస్థానం పంచాంగ శ్రవణం కార్యక్రమం ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా బుధవారం తెల్లవారుజామున గరుడాద్రి పర్వతంపై గల మూలవిరాట్‌కు ఆలయ అర్చకులు సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించిన తర్వాత భక్తులందరకు సర్వదర్శనాలు కల్పించారు. కొండ దిగువున గల ఆలయ క్షేత్రపాలకుడు శ్రీ వేణుగోపాల స్వామి వారి సన్నిధిలో ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు అర్చకులు పీసపాటి వెంకట శేషాచార్యులు భాగవతం గోపాల ఆచార్యులు నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెల్లవారు జామున ఐదు గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తుల వద్ద విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక తిరుమంజన (అభిషేకం) కార్యక్రమం నూతన వస్త్ర అలంకరణలు పూర్తి చేసిన తర్వాత స్వామి వారి ఆలయంలోనూ, ఉపాలయాల్లోనూ నిత్య కార్యక్రమాలు నిర్వహించారు. తర్వాత బాలభోగ నివేదన, తీర్థ గోష్టి ప్రసాద్ వినియోగం నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలోకి వచ్చే భక్తులందరికీ స్వామి వారి తీర్థప్రసాదంగా అర్చకులు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. సాయంత్రం స్వామివారి ఆస్థాన మండపంలో వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులను రాజాధిరాజా వాహనంపై అధిష్టింప చేసి విశ్వక్సేన పుణ్యాహవాచన కార్యక్రమాలు, నూతన పంచాంగాలకు సరస్వతి పూజ కార్యక్రమం నిర్వహించారు. తర్వాత ప్రముఖ పండితురాలు కవి గొట్టుముక్కలు గాయత్రీ దేవిచే పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నిత్య ఆరాధనలు నివేదనలు తీర్థ గోష్టి భక్తులందరికీ ప్రసాదం నిర్వహించారు. వసంత నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకుని నక్కపల్లి మండలంలో గల నున్న సుభాష్ ఆధ్వర్యంలో శ్రీ వైష్ణవ సాంప్రదాయ బద్ధులచే స్వామివారి ఉపాలయం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి సన్నిధిలో తొమ్మిది రోజులు పాటు నిర్వహించే సుందరకాండ పారాయణను మొదటి రోజు సంక్షేప రామాయణం పారాయణం, సుందరకాండ మొదటిసర్గతో సామూహిక పారాయణలు నిర్వహించారు. సుందరకాండ పారాయణ నవాహ్నిక దీక్షతో వసంత నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులు పాటు భక్తులందరూ సామూహిక పారాయణలు చేయడం జరుగుతుందని అర్చకులు వరప్రసాద్ ఆచార్యులు చెప్పారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా నలుమూలల నుండే కాకుండా తూర్పు గోదావరి జిల్లా, విజయనగరం జిల్లాల నుండి వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## దాడిశెట్టి పుట్టినరోజు వేడుకల్లో వైకాపా నాయకులు



నక్కపల్లి, మార్చి 22 ప్రభాతవార్త

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖామాత్యులు దాడిశెట్టి రాజా పుట్టిన రోజు సందర్భంగా నక్కపల్లికి చెందిన వైకాపా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కాకినాడ జిల్లా తునిలో మంత్రి ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా మాజీ ఎంపిపి బొల్లం బాబ్జీ, నల్లల రామకృష్ణ, కరణం ఈశ్వరరావు లతోపాటు అల్లు రమణ, పలువురు ఉన్నారు.

## కళకళలాడిన దేవాలయాలు





నక్కపల్లి, మార్చి 22 ప్రభాతవార్త

ఉగాది నామ సంవత్సరం సందర్భంగా మండలంలోని పలు దేవాలయాలు భక్తులతో కళకళలాడాయి. తెల్లవారు జామునుంచే ఆలయాల్లో కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉపమాక వెంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు వేంపాడు వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ఊహించని విధంగా భక్తులు చేరుకుని పూజలు నిర్వహించారు. ఉపమాక వెంకన్న ఆలయంలో భక్తులు బారులు తీరారు. ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. ఇదే కాకుండా పల్లెల్లో అన్ని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వేంపాడు నూకాలమ్మ ఆలయం వద్ద ప్రత్యేక షెడ్డు ఏర్పాటు

### ముందుకొచ్చిన కళ్లేపల్లి కుటుంబం



నక్కపల్లి, మార్చి 22 ప్రభాతవార్త

మండలంలోని చరిత్ర కలిగిన వేంపాడు నూకాలమ్మ ఆలయం వద్ద భక్తుల కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ప్రత్యేకంగా షెడ్డును నిర్మించారు. వేంపాడుకు చెందిన స్వర్గీయ కళ్లేపల్లి కన్నంరాజు (బ్యాంకురాజు)ల పేరు మీద లక్షరూపాయలకు పైబడి భక్తులు నిత్యం పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు మొక్కుబడులు చెల్లించేందుకు వర్షాకాలంలో ఇబ్బందులు ఎదురు కాకుండా ఉపయోగపడేటట్టు ఈ షెడ్డును నిర్మించారు. అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా ఆ కుటుంబ సభ్యులు కళ్లేపల్లి సుబ్బరాజు, అప్పలరాజు, వెంకటపతి రాజు, రవిరాజు, శ్రీనురాజు, సూర్యనారాయణ రాజులతో పాటు కుటుంబ సభ్యులు ప్రారంభించారు. ఈ షెడ్డును ప్రతిష్టాత్మకంగా నిర్మించి సుమారు 300 మందికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దేటట్టు ముందుకొచ్చిన కళ్లేపల్లి కుటుంబాన్ని గ్రామ పెద్దలు బాబ్జీరాజు కళ్లేపల్లి, అయినంపూడి మణిరాజు, అయినంపూడి పేర్రాజు (బాబు) కళ్లేపల్లి నాగుల రాజు, అయినంపూడి అప్పలరాజులతో పాటు అమ్మ వారి కమిటీ అభినందించింది.

## అందరికీ సంక్షేమ ఫలాలు

### స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ -ఘనంగా గాజువాక యూనిట్ శోభాకృత్ నామ ఉగాది సంబరాలు -జర్నలిస్టులకు దుస్తులు, మిఠాయిల పంపిణీ



విశాఖపట్నం, మార్చి 22 ప్రభాతవార్త

జర్నలిస్టులకు సంక్షేమంతో పాటుగా ఆరోగ్య బీమా, పిల్లల చదువులపై రాయితీపై దృష్టి సారించనున్నట్టు స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ అన్నారు. శోభాకృత్ నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని షీలానగర్, ఎస్టిబిఎల్ ప్రాంగణంలో ఎస్సిఆర్‌డబ్ల్యూఏ (గాజువాక యూనిట్) సభ్యులకు దుస్తులు, స్వీట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులందరూ ఐక్యతతో ఉంటేనే ఏదైనా సాధించవచ్చని అన్నారు. జర్నలిస్టులకు అండగా అసోసియేషన్ ఉంటుందన్నారు. సంస్థ ఆవిర్భావం, సభ్యుల సంక్షేమం కోసం సంస్థ తరపున చేస్తున్న కార్యకలాపాలను వివరించారు. నిరంతరం పాత్రికేయుల సంక్షేమం కోసం పరితపించే సంస్థగా వారి యోగ క్షేమాలు, కష్టనష్టాల్లోనూ పాలుపంచుకుంటూ ఎప్పుడూ వెన్నంటే పాత్రికేయలతోనే ఉంటున్న సంస్థగా ఆయన చెప్పారు. ప్రతీ జర్నలిస్ట్ ఆర్థికంగా, ఆరోగ్యంగా ఉండాలనేది అసోసియేషన్ ముఖ్య ఉద్దేశమన్నారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ స్థాపించి సుమారు 7ఏళ్ళు అవుతోందన్నారు. ఈ ఏడేళ్లలో అసోసియేషన్ తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. సభ్యుల సహాయ సహకారాలతో అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేయడానికి అలాగే అసోసియేషన్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. జర్నలిస్టులు తమ తమ కుటుంబ సంక్షేమం పట్ల కూడా శ్రద్ధ వహించాలని అన్నారు. అనంతరం సీనియర్ పాత్రికేయులు టీవీ9 శేష మాట్లాడుతూ జర్నలిస్టులందరూ ఐక్యతగా ఉంటూ అసోసియేషన్‌ను అభివృద్ధి బాటలో నడిపించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. మరో సీనియర్ జర్నలిస్ట్ సాక్షి టీవీ శశి మాట్లాడుతూ జర్నలిస్టులకు అండగా ఉంటూ అన్ని విధాలా సంక్షేమం అందిస్తున్న ఎస్.సి.ఆర్.డబ్ల్యూ.ఏ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. సభ్యులకు ఎటువంటి కష్టం వచ్చినా అసోసియేషన్ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్టుల చేతుల మీదుగా అసోసియేషన్ సభ్యులకు దుస్తులు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్త శిరీషా ఇతర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఎం.కోడూరు కళ్యాణ మండపం నిర్మాణానికి నిధులు మంజూరు



మాడుగుల మార్చి 22 ప్రభాతవార్త

మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.36 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని గ్రామ సర్పంచి గొల్లవిల్లి సంజీవరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సహకారంతో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నిధుల నుంచి కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.36 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎం.కోడూరు గ్రామ పెద్దలతో సమావేశమై కళ్యాణ మండపం ఎక్కడ నిర్మాణం చేపట్టాలో నిర్ణయించి అక్కడ నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకు ఉపముఖ్యమంత్రికి, రాజ్యసభ సభ్యునికి గ్రామ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, గ్రామ పెద్దలు చింత నారాయణమూర్తి, గొల్లవిల్లి రాజేష్, గంజి కృష్ణమూర్తి, పడాల అప్పలనాయుడు, పడాల అప్పలరాజు, పి.వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాట ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి

**వినుకొండ (పల్నాడుజిల్లా), మార్చి22,ప్రభాతవార్త:** ప్రథమ ఆంధ్ర పాలకులు శాలివాహన చక్రవర్తి జయంతి ఉత్సవాలు వినుకొండ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ సమీపంలోని కుమ్మరపాలెం గ్రామంలోని శాలివాహన చక్రవర్తి విగ్రహానికి పల్నాడు జిల్లా శాలివాహన సంఘం అధ్యక్షుడు పారెళ్ళ రమేష్ ఆధ్వర్యంలో శాలివాహన సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా చక్రవర్తి కీర్తిని కొనియాడారు. ఈ సందర్భంగా పారెళ్ళ రమేష్ మాట్లాడుతూ శక పురుషులు, ప్రథమ ఆంధ్ర పాలకులు శాలివాహన చక్రవర్తి జయంతి, ఉగాది పండుగ ఒకే రోజు రావడం ఆనందంగా ఉందన్నారు. శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ, మండలాల్లో, పట్టణాల్లోనూ ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. శాలివాహన సంఘం సభ్యులకు, ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాలివాహన సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గం శాలివాహన సంఘం అధ్యక్షులు గొట్టం గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి మద్దికుంట ఆదినారాయణ, కోశాధికారి పారెళ్ళ లక్ష్మయ్య, శాలివాహన సంఘం నాయకులు చాత రాజుపల్లి నాగేశ్వరరావు, గురజాల వెంకటేశ్వర్లు, నారాయణ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని శాలివాహన నగర్ సమీపంలో శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకల్లో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



తెలుగు సంవత్సరాది క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు ప్రసాద్, సభ్యులు తదితరులు

# శంకరమఠంలో ఘనంగా ఉగాది వేడుకలు

**పొన్నూరు (బాపట్ల జిల్లా), మార్చి 22,ప్రభాతవార్త:** బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో బ్రాహ్మణ బజారులో వేంచేసియున్న శ్రీ శంకర మఠంలో శోభకృతునామ సంవత్సర, ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు పివిఎస్ఎస్వి ప్రసాద్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికీ శుభాలు కలగాలని, ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. గణపవరపు రామశాస్త్రి పంచాగశ్రవణం చేశారు. రాశి ఫలాలను, ఆదాయ వ్యయాలను విపులీకరించారు. ఈ సంవత్సరం ఫలితాలు ఏ విధంగా ఉండబోతున్నాయి. వర్షాల పరిస్థితి ఏంటి.. ఏ పంటలు ఎక్కువగా సాగుచేసే అవకాశం ఉంది, రాజకీయాలకు సంబంధించిన విశేషాలను వివరించారు. అనంతరం బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో రూపొందించిన తెలుగు సంవత్సరాది క్యాలెండర్‌ను అధ్యక్షుడు పివిఎస్ఎస్వి ప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేశిరాజు శ్రీనివాసరావు, డిబిజి తిలక్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట 'ఎఎంజి'కి రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం



ఎఎంజి డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహాంతికి పురస్కారం అందచేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

**చిలకలూరిపేట (పల్నాడుజిల్లా) ,మార్చి22 ,ప్రభాతవార్త:** చిలకలూరిపేట పట్టణానికి చెందిన ప్రముఖ స్వచ్ఛందసేవాసంస్థ ఏయంజి డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతికి రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం లభించింది. బుధవారం నరసరావుపేట పట్టణంలోని పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన ఉగాది వేడుకలలో ఈ పురస్కారాన్ని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేట శాసనసభ్యుడు ఎంఎల్ఎ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, జిల్లా ఎసిప్ర రవిశంకర్‌రెడ్డి, జెసి ఎ శ్యాంప్రసాద్, అదనపు ఎస్పి బిందుమాధవ్‌లు డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతిని సత్కరించి ఉగాది పురస్కారాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఎంజి సంస్థద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు,
సంస్థలో చేరకుముందు బ్యాంకింగ్ రంగంలో ఆయన అందించిన సేవలను దృష్టిలో ఉంచుకొని వ్యక్తిగతంగా డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతికి అందించినట్లు తెలిపారు. పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతికి పలువురు పట్టణ ప్రముఖులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు, ఏయంజి సిబ్బంది అభినందనలు తెలిపారు.

# రాష్ట్ర మహిళా ఫుట్‌బాల్‌కు ఎంపికైన జట్టు



**పుత్తూరు, మార్చి 22 ప్రభాతవార్త :** ఈ నెల 25వ తేదీన గోవా రాష్ట్రంలో జరగనున్న జాతీయ స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్ కోసం రాష్ట్ర స్థాయి మహిళా జట్టును బుధవారం ఎంపిక చేశారు. స్థానిక క్రీడా మైదానంలో గత వారం రోజులుగా ఫుట్‌బాల్ మహిళా క్రీడాకారులకు శిక్షణా శిబిరం జరుగుతున్న విషయం తెలిసిందే. పర్యాటక శాఖ మంత్రి రోజా సహకారంతో శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసిందని, మొత్తం 22 మంది మహిళా క్రీడాకారులతో జట్టును ఎంపిక చేశామని తిరుపతి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, పుత్తూరు మునిసిపల్ వైస్‌ఛైర్మన్ డి.జయప్రకాష్ తెలిపారు. ఎంపికి చేసిన జట్టు ఆంధ్రప్రదేశ్ తరపున జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఫుట్‌బాల్ కోచ్ నవీన్, చిత్తూరు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఉదయ్, జిల్లా ఫుట్‌బాల్ కోచ్ వినోద్‌కుమార్, తిరుపతి జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ ప్రభాకర్, రాజా, ప్రేమ్, ఉమెన్ ఫుట్‌బాల్ కోచ్ అశ్విని పాల్గొన్నారు.

ఎంపికైన మహిళా క్రీడాకారులు వీరే :

కె.వెన్నెల (కడప), డి.స్రవంతి (విశాఖపట్నం), బి.ధనలక్ష్మి (విజయనగరం), ఎస్.కె.షబానా (గుంటూరు), వి.శ్రీదేవి (కడప), కె.దుర్గ (కడప), డి.మౌనిక (కృష్ణా),

సి.గాయత్రి (విజయనగరం), ఎల్.శ్రుతి (కడప), కె.మానస (గుంటూరు), కె.ప్రియాంక (విశాఖపట్నం),

టి.అరుణ (కడప), కె.అనూరాధ (కడప), యు.వరలక్ష్మి (విశాఖపట్నం), ఐ.అశ్విని ప్రియ (తూర్పు గోదావరి), ఎం.జ్యోతిస్వరూప (పశ్చిమ గోదావరి), ఎం.శ్రీలత (నెల్లూరు), వి.శ్రుతి (కృష్ణా), ఎస్.గాయత్రి (నెల్లూరు), ఎల్.మణి (కృష్ణా), టి.త్రివేణి (కర్నూలు), వై.శాంతి (తూర్పు గోదావరి).

## ప్రభుత్వం కీలక నిర్ణయం,గుండె పోటు బాధితులకు గంటలోగా చికిత్సలు

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం గుండెపోటు బాధితులకు గంటలోగా చికిత్సలు అందించాలని కీలక నిర్ణయం తీసుకుంది.ఆ మేరకు ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ చెన్నైకి చెందిన స్టెమీ ఇండియా సంస్థతో ఒప్పంద చేసుకోనుంది.ఈ నెలాఖరు లోగా ఈ ఒప్పందం చేసుకుంటామని వైద్యఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు తెలిపారు. తొలి దశలోకర్నూలు,కాకినాడని ప్రభుత్వాస్పత్రుల్లో క్యాథ్‌ల్యాబ్స్ ఏర్పాటుకు రూ.120 కోట్లు ఖర్చు చేసు_్తన్నట్లు తెలిపారు. గుండె సంబందిత సమస్యలతో బాధపడే వారికి ఈసీజీ పరీక్షలు నిర్వహించి నివేదికలను డిజిటల్ రూపంలో హబ్ సెంటర్లో ఉన్న వైద ్యనిపుణులకు పంపుతారు. అక్కడి నిపుణులు సలహాలు అనుసరించి బాధితులకు థ్రాంబోలిసిస్ చికిత్సను అందిస్తారు.ఈ విధానానికి ఆరోగ్యశ్రీ అనుబంధ ప్రైవేటు ఆస్పత్రుల సాయంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ సెవలు అందుబాటులోకి తీసుకుని వస్తారు.ఈ చికిత్సా విధానాన్ని స్టెమీ అంటే ఎస్‌టీ ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్‌ప్రోక్షన్‌గా వ్యవహరిస్తారు.





# ప్రశాంతి నిలయంలో ఘనంగా ఉగాది వేడుకలు

**పుట్టపర్తిటౌన్, మార్చి 22, ప్రభాతవార్త** ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో శుభకృత్ నామ తెలుగునూతన సంవత్సరాది ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రశాంతి నిలయంలో గల సాయికుల్వంత్ సభామండపాన్ని సర్వాంగ సుందరంగా, తెలుగుదనం ఉట్టిపడేలా ముస్తాబు చేశారు. ఉదయం 08:00 గంటలకు వేద పఠనంతో ఈ వేడుకలు ప్రారంభం కాగా, 08:30 గంటలకు వెంకట సుబ్రమణ్య శాస్త్రి చే పంచాగ శ్రవణం నిర్వహించారు. అనంతరం తెరలపై సత్యసాయి బాబా దివ్యోపన్యాసాన్ని ప్రదర్శించారు. అనంతరం సాయంత్రం ప్రముఖ సినీ నేపథ్య గాయని రమ్య బెహర నిర్వహించిన సంగీత గాన కచేరి భక్తులను అమితంగా అలరించింది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సత్యసాయి బాబా మహాసమాధిని వివిధ రకాల పుష్పాలతో సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. దేశ విదేశీ భక్తులతో ప్రశాంతి నిలయం కిటకిటలాడింది.

# నిరక్షరాస్యురాలైన వితంతువును రూ.30 లక్షలకు మోసగించిన వ్యక్తిపై కేసు నమోదు

**జగ్గయ్యపేట, మార్చి 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో నిరక్షరాస్యురాలైన ఒక వితంతువును రూ.30 లక్షల వరకు మోసగించాడని వై ఆంజనేయులు అనే వ్యక్తిపై పట్టణ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. సిఐ నాగమురళి, ఎస్ఐ బివి రామారావు తెలిపిన వివరాల ప్రకారం వితంతువును మభ్యపెట్టి భర్త మృతి చెందిన అనంతరం రావాల్సిన బెనిఫిట్స్‌తోపాటు ఉద్యోగం కూడా ఇప్పిస్తానని ఏటిఎం కార్డు తీసుకొని, బ్యాంక్ ఖాతా నెంబర్‌ను కూడా తన ఫోన్ నెంబర్‌కు లింక్‌చేసుకుని నెలజీతం రూ.18 వేలకు బదులు రూ.6 వేలు ఇస్తూ, భర్త పెన్షన్ పథకం కింద రూ.10 లక్షలు రాగా ఒక లక్ష మాత్రమే వచ్చినట్లు ఇస్తూ దారుణంగా మోసగించాడని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదుచేసింది.

# పర్యాటకానికి కొత్త ఊపు

≫విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల వేదికగా బుధవారం పలు అంశాలు వెల్లడించారు ఈ సందర్భంగా భారతదేశ ఆర్థిక చరిత్రపై ఆర్థశాస్త్రవేత్తలు దృష్టిపెట్టారు. మౌర్య చక్రవర్తులైన చంద్రగుప్తుడు అశోకడి కాలంలో ప్రపపంచ స్థూల వస్తు సేవల ఉత్పత్తిలో (జిడిపి) ఇండియా వాటా 32శాతం అని ఆర్థిక చరిత్రకారులు అంచనావేశారు. అప్పుడు ప్రపంచ జనాభాలో మూడో వంతు జనం భారతదేశంలో నివసించే వారట. ఇక ప్రస్తుత భారత ఆర్థిక పరిస్థితి పరిశీలిస్తే అనేక సానుకూల అంశాలు కనిపిస్తున్నాయి. గత పదేళ్లలో భారతదేశ వినియోగదారుల మార్కెట్ సైజు దాదాపు రెట్టింపు అయి 2.1 లక్షల కోట్ల అమెరికాన్ డాలర్లకు చేరుకుంది. అంటే 2021 నుంచి ఒక దశాబ్ధకాలంలో వినియోగదారుల మార్కెట్ రెట్టింపు అయింది. ప్రపంచంలో పదే అతిపెద్ద వినియోగదారుల మార్కెట్ స్థాయి నుంచి నేడు ఇండియా నాలుగో అతిపెద్ద వినియోగదారుల విపణి అయింది. వచ్చే పాతికేళ్లలో దేశ జనాబా మరో 24కోట్లు పెరుగుతుందని అంచనా దీని కారణంగా 2047నాటికి భారత వినియోగదారుల మార్కెట ప్రస్తుతమున్న సైజుకు 9రెట్లు పెరిగే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయని అంచనావేస్తున్నారు. అప్పుడు భారత వినియోగదారుల మార్కెట్ సైజు 18.5లక్షల కోట్ల డాలర్లకు పెరుగుతుంది మార్కెట్ విషయంలో ప్రపంచంలో అమెరికా , చైనా తర్వాత ఇండియా మూడో స్థానం ఆక్రమిస్తుంది. దేశ జనసంఖ్య పెరుగుతున్న కారణంగా వసు_్తసేవలకు డిమాండు కూడా పెరుగుతూనే ఉంటుందని విజయసాయిరెడ్డి అన్నారు.

**మార్కెట్ సైజుతో పాటు ఉపాధికి కూడా పెరగనున్న డిమాండ్**

భారత జనసంఖ్య పెరుగుదలతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం కూడా డిమాండ్ పెరుగుతుందని విజయసాయిరెడ్డి అన్నారు. 2047 నాటికి దేశంలో పనిచేసే వయస్సులు) 110 కోట్ల మంది ఉంటారు. ఆర్థికాభివృద్ధి నిలకడగా సాగుతున్నా పనిచేసే వయసు జనులందరికీ ఉద్యోగాలు కల్పించడం కష్టమైన పనే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వచ్చే పాతికేళ్లలో దేశంలో 23కోట్ల ఉద్యోగాలు సృష్టించాల్సి ఉంటుందని కొందరు ఆర్థశాస్త్రవేత్తల అంచనా, మరి కొత్త ఉద్యోగాలు భారీ సంఖ్యలో వచ్చేది సేవల రంగంలోనే లేక తయారీ రంగంలోనా అంటే --దీనిపై ఏకాభిప్రాయం లేదు. ఇండియాప్రధానంగా సేవల రంగంపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థగా ఆవతరించిందని ప్రఖ్యాత బ్రిటిష్, ఆర్థిశాస్త్ర వేత్త బ్రిటిష్ హౌసాఫ్ లార్డ్స్ సభ్యుడు లార్డ్ మేఘనాధ్ దేశాయి పేర్కొన్నారు. ఆయన ఆదివారం బిహార్ రాజధాని పట్నాలో తాను రాసిన హౌ ఇకనామిక్స్ అబాన్డన్డ్ ద పూర్ (ఆర్థశాస్త్రం పేదలను ఎలా విస్మరించింది) అనే గ్రంధంపై జరిగిన చర్చలో పాల్గొంటూ డిజిటైజేషన్, ఇతర అంశాల కారణంగా ఇండియా సమర్ధ సేవలరంగంతో నడిచే ఆర్థిక వ్యవస్థలా రూపుదిద్దుకుంటోంది. కాని ఇక్కడ తయరీ రంగంలో పెట్టుబడులు భారీగా వచ్చే అవకాశాలు అంతగా లేవు సేవలు రంగంలోనే ఉపాధి అవకాశాలు ఉన్నాయి. అని వివరించారు. ఆధునిక టెక్నాలజీ ఉపయోగంలోకి వస్తున్న ఇండియా సహ ప్రపంచవ్యాప్తంగా సేవల రంగాలే అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని ఆయన గుర్తుచేశారు. భారతదేశ జనాభాలో 26కోట్ల మంది సంపన్నులు అత్యంత సంపన్న అగ్రరాజ్యం అమెరికా జీవనశైలిని అనుసరించే ఆర్థిక సామర్థ్యం సంపాదించారట ఈ లెక్కన భారత స్వాతంత్ర్యశత వార్షికోత్సవాలు జరిగే 2047 నాటికి ఇండియాకు అనేకానేక అవకాశాలతో పాటు ఎదురయ్యే సవాళ్లను తట్టుకుని ముందుకు సాగడానికి అవసరమైన సామర్థ్యం సమకూర్చుకోవాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు.



బుధవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ము నుంచి 'పద్మ' అవార్డులు అందుకుంటున్న సి.వి.రాజు, హనుమంతరావు, రామకృష్ణారెడ్డి

# విరిసిన 'పద్మా'లు

≫ బిర్లా,కుమారమంగళం బిర్లా, సింగర్ సుమన్ కళ్యాణ్‌పూర్‌లు పద్మభూషణ్ పురస్కారాలు అందుకున్నారు. పాండ్వాని గాయని ఉషా బర్లే, చునారా కమ్యూనిటీకి చెందిన కళంకారీ కళాకారుడు భానుభాయ్‌చితారా, త్రిపుర గిరిజన నేత నరేంద్రచంద్ర దబ్బార్మా లకు అవార్డులు లభించాయి. నరేంద్రచంద్రకు బదులుగా ఆయన తనయుడు సుబ్రతా దెబ్బర్మా అందుకున్నారు. కాంతా ఎంబ్రా యిడరీ ఆర్టిస్ట్ ప్రీతికాకా గోస్వామి, ప్రముఖ బయాలజిస్టు మోడ డుగు విజయ్‌గుప్తా, ఇత్తడి పాత్రల రూపకర్త ప్రముఖ కళాకారుడు దిల్‌షాద్ హుస్సేన్, పంజాబీ పరిశోధకుడు డాక్టర్‌రతన్‌సింగ్ జగ్గీ, స్టాక్ మార్కెట్‌నిపుణుడు రాకేష్‌ఝున్‌ఝున్‌వాలా అవార్డును ఆయన సతీమణి రేఖా ఝున్‌ఝున్‌వాలా అందుకున్నారు. అలాగే సంగీత కళాకారుడు మంగళ కాంతారాయ్ తదితరులకు పద్మశ్రీ పురస్కారాలు అందాయి. ఇక తెలుగు రాష్ట్రాలపరంగా ఎపినుంచి చింతలపాటి వెంకటపతిరాజు (కళారంగం), కోట సచ్చిదానంద శాస్త్రి (కళారంగం), తెలంగాణకు చెందిన పసుపులేటి హనుమంతరావు(వైద్యం), బి.రామకృష్ణారెడ్డి (సాహిత్యం) కేటగిరీల్లో పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి ముర్ముచేతులమీదుగా అందుకున్నారు. కాగా మొత్తం పద్మ అవార్డుల జాబితాలో ఆరు పద్మవిభూషణ్, 91 పద్మశ్రీ అవార్డులు ఉన్నాయి. మొత్తంగా 106 పద్మా అవార్డులను రాష్ట్రపతి ముర్ముచేతులమీదుగా పంపిణీజరిగింది. 50 మందికిపైగా పద్మవిభూషణ్; పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డులు బుధవారం రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్నారు. 2014నుంచి విభిన్నరంగాల్లో విశేష సేవలందించినప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం పద్మా అవార్డులను అందచేస్తోంది. పద్మవిభూషణ్ అవార్డులను అత్యున్నతస్థాయి సేవలందించినందుకుగాను ప్రధానంచేస్తుంటే పద్మభూషణ్ అవార్డులు వివిధ రంగాల్లో మెరుగైన సేవలందించినవారికి అందిస్తారు. తమకు అనుభవం ఉన్న రంగంలో విశిష్టస్థాయిలో కొనసాగిన వ్యక్తులకు పద్మశ్రీ అవార్డులను కేంద్రం బహూకరిస్తోంది.

కళలు, సామాజికసేవ,ప్రజాపాలన,సైన్స్ ఇంజనీరింగ్, వాణి జ్యం, పరిశ్రమలు, వైద్యం,సాహిత్యం,

విద్య, క్రీడలు, సివిల్‌స ర్వీస్ వంటి రంగాల్లోని ప్రముఖులకు ఈ అవార్డులు అందుతున్నా యి.

అయితే భారత్‌లోని అత్యుతన్నతస్థాయి పౌరపురస్కారం భారత్‌రత్న మాత్రం 2019నుంచి ఎవ్వరికీప్రధానం జరగలేదని తెలుస్తోంది. యుపిఎ ప్రభుత్వంలో

విదేశాంగ మంత్రిగా పనిచేసిన కర్ణాటక మాజీసిఎం ఎస్ఎం కృష్ణ తదనంతరం బిజెపిలో చేరారు. ఆయనకు కేంద్రం పద్మవిభూషణ్ పురస్కారం అందించింది.

# ఎబివిపి విద్యార్థులను తరలిస్తున్న వాహనాన్ని ప్రమాదం నుంచి కాపాడిన ఎస్ఐని అభినందించిన కొత్వాల్



**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** ప్రగతి భవన్ ముట్టడించేందుకు వచ్చిన ఎబివిపి కార్యకర్తలను అరెస్టు చేసి వారిని ఓ వాహనంలో తరలిస్తుండగా, ఆ వాహా నాన్ని నడుపుతున్న హోంగార్డు మూర్చ వ్యాధితో పడిపోవడంతో వాహనం అదుపుతప్పడం తెలిసిందే. ఈ సందర్భంగా ఆహనంలో వున్న పంజాగుట్ట ఎస్ఐ కరుణాకర్ రెడ్డి ఒక్క ఉదుటున వాహనాన్ని తన నియంత్రణలోకి తెచ్చుకుని రెప్పపాటులో దానిని అదుపులోకి తెచ్చి అందులో వున్న విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం రాకుండా చూడడం విదితమే. మం గళవారం ఉదయం జరిగిన ఈ ఘటన ఎస్ఐ కరుణాకర్ రెడ్డి ధైర్య సాహ సాలను ఎత్తి చూపింది. ఎస్ఐ కరుణాకర్ రెడ్డి ధైర్య సాహసాలపై బుధవారం మీడియాలో వార్తలు కూడా వచ్చాయి. ఈ ఘటనపై స్పందించిన సిటీ కొత్వాల్ ఆనంద్ బుధవారం రవీంద్ర భారతిలో ఉగాది వేడుకల సందర్భంగా జరిగిన ఓ కార్యక్రమంలో ఎస్ఐ కరుణాకర్ రెడ్డితో పాటు పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ హరిశ్చంద్రా రెడ్డిలను సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కరుణాకర్ రెడ్డిని కొత్వాల్ ప్రత్యే కంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ మండల అదనపు డిసిపి ఇక్బాల్ సిద్దిఖీ కూడా పాల్గొన్నారు.



బుధవారం రాష్ట్రపతి భవన్‌లో 'పద్మ' అవార్డుల ప్రదానం సందర్భంగా ప్రధాని మోడీకి నమస్కారం చేస్తున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత ఉషా బార్లే

# 'శోభకృత్'లో అందరి జీవితాలు శోభాయమానం కావాలి

## ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న భట్టి, గిరిజనులతోపాటు నాగలి పట్టి దుక్కి దున్నిన సీఎల్పీ నేత

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** భట్టి విక్రమార్క హాథ్ సే హాథ్ జోడో యాత్ర ఆరు జోరుల పాటు వాడి వేడిగా గిరిజన ప్రజల సమస్యలపై స్పందిస్తూ, అధికార పార్టీ బిఆర్ఎస్ వైఫల్యాలను ఎండ గడుతూ నేనున్నాంటూ వారికి అభయహస్తం అందిస్తూ, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. మీ సమస్యలను పరిష్కరిస్తామని, వారిలో మనం ధైర్యాన్ని నింపారు. బుధవారం రోజున హిందువుల తొలి పండుగ శోభకృత్ నామ సంవత్సర ఉగాది ఉన్నందున, పాదయాత్రలో భాగంగానే ఆసిఫాబాద్ జిల్లా కెరిమెరి మండలం బారే మూడి, ఝూరి గ్రామాల్లోని గిరిజన రైతులతో కలిసి, తాను రైతుగా మారి ఉగాది పండుగను ఎంతో ఉత్సాహంగా, సంప్రాదాయబద్ధంగా జరిగే ఏరువాక కార్యక్రమంలో పాల్గొ నడం జరిగింది. ఈ రోజున పశువులకు (కాడెద్దులకు) చేసే పూజలో పాల్గొని, వాటికి గట్కా బూరెలు వంటి ఆహారాన్ని అందించారు. కర్షకులు ఈ పండుగ రోజు వారికి సంవత్సరాంతం సహకరించే కాడెద్దులను అలంకరించి వాటిని ఆరాధిస్తారు. తొలి పూజ చేసి, జీవనా ధారమైన, వృత్తిపరమైన, కట్టెలు కొట్టడం, భూమిని దున్నే ఈ ఆరు కోవడం కార్య క్రమం లో గిరిజ నులతో పాటు ఆరు కొని(ఏరువాక) భూమిని దున్న డం, వారితో కలిసి సాం ప్రదాయ వం టలను సహపంక్తి భోజనం చేసి వారిచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించి పిండి వం టలను ఆస్వాదించడం, వారి సంస్కృతి సాంప్రదాయాలను చూసి మెచ్చుకో వడం జరిగింది. భట్టితో పాటు జిల్లా, మండలంలోని ముఖ్యమైన కాంగ్రెస్ నాయకులు పాలుపంచుకోవడం జరిగింది.



ఉగాది పర్వదినాన ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న భట్టి విక్రమార్క

# రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్ర చరిత్రలో నిలిచిపోతుంది

## టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 22 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్‌జోడోయాత్ర చరిత్ర సృష్టించిందని తెలంగాణ ప్రదేశ్ కాం గ్రెస్ కమిటీ అధ్యక్షుడు, లోకసభ సభ్యుడు ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు.

భారత్ జోడో ఆల్ ఇండియా అండర్-19 ట్వెంటి-ట్వెంటి క్రికెట్ టోర్నీ బుధవారం అంబర్‌పేట వాటర్‌వర్క్స్ గ్రౌండ్‌లో లాంచనంగా ప్రారంభించారు. రాహుల్ గాంధీ భారత్‌జోడో,నఫరత్‌తోడో అనే నినాదం ప్రజల్లో సుస్థిర స్థానం సంపాదించారన్నారు.

# వెంకటేష్ ల్యాండ్ మార్క్ 75వ చిత్రం



విక్టరీ వెంకటేష్ ల్యాండ్ మార్క్ 75వ చిత్రం సైంధవ్.. టాలెంటెడ్ దర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వంలో నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. కొద్ది రోజుల క్రితం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది... ఉగాదిని పురస్కరించుకుని మేకర్స్ అప్‌డేట్ ఇచ్చారు. రెగ్యులర్ షూటింగ్ ను గురువారం నుంచి ప్రారంభించనున్నట్టు తెలిపారు. సినిమా టైటిల్ పోస్టర్, గ్లింప్స్ కు మంచి స్పందన వచ్చింది.. సైంధవ్ భారీ బడ్జెట్‌తో భారీస్థాయిలో రూపొందుతోంది.. వెంకటేష్ కెరీర్‌లో ఇది అత్యంత కాస్ట్లీ సినిమా.. బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ ఈచిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. దక్షిణాది అన్ని భాషలతోపాటు హిందీలో ఈచిత్రం విడుదలకానుంది.

# తుదిదశలో కళ్యాణ్‌రామ్ 'డెవిల్'



డిఫరెంట్ కాన్సెప్ట్ మూవీస్, క్యారెక్టర్లను ఎంచుకుంటూ హీరోగా ఇమేజ్‌ను క్రియేట్ చేసుకున్న నందమూరి కళ్యాణ్‌రామ్ తాజా చిత్రం డెవిల్.. దేవాన్ష్ నామా సమర్పణలో అభిషేక్ పిక్చర్స్ బ్యార్‌పై నవీన్ మేడారం దర్శకత్వంలో అభిషేక్ నామా ఈ పీరియాడిక్ డ్రామాను నిర్మిస్తున్నారు.. ఉగాది సంద్భంగా అభిమానులకు, ప్రేక్షకులకు శుభాకాంక్షలు తెలుపుతూ యూనిట్ పోస్టర్‌ను విడుదల చేసింది.. పోస్టర్‌ను గమనిస్తే అందులో కళ్యాణ్ రామ్ డిఫరెంట్ గెటప్‌లో ఉన్నారు.. ఒక చేతిలో పదునైన ఆయుధం పట్టుకుని ఉన్నారు.. మరోచేతిలో గన్‌తో షూట్ చేస్తున్నారు.. ఆయన యాక్షన్ మోడ్‌లోని ఇన్‌టెన్స్ లుక్‌ను చూస్తుంటే డెవిల్ మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించబో తోందని తెలుస్తోంది. చిత్ర నిర్మాత అభిషేక్ నామా మాట్లాడుతూ, ఇప్పటి వరకు టచ్ చేయని కథతో కొత్తపాయింట్‌తో మా బ్యానర్‌లో పీరియాడిక్ మూవీగా ఈచిత్రాన్ని రూపొందిస్తున్నట్టు తెలిపారు.. కళ్యాణ్‌రామ్‌గారు ఈచిత్రంతో మరోసారి సర్‌ప్రైజ్ ఇస్తారన్నారు.. సినిమా షూటింగ్ పనులు తుదిదశకు చేరుకున్నాయని, త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తామన్నారు..

# 'అల్లరి' నరేష్ కొత్త చిత్రం ప్రారంభం

అల్లరి నరేష్ తన జనరేషన్ హీరోలతో కామెడీకింగ్..అయితే ఇటీవల కాలంలో భిన్నమైన పంథాను అనుసరించి తాను కామెడీతోపాటు ఇంటెన్స్ పాత్రలు కూడ చేయగలనని నిరూపించుకున్నారు.. ఉగాది పండుగ సందర్భంగా అభిమానులకు శుభవార్త అందించారు. ఆయన చేయబోతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు కొత్తదర్శకుడు మల్లి అంకం దర్శకత్వం వహిస్తుండగా, చిలకా ప్రొడక్షన్స్ ప్రొడక్షన్ నెం2గా రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. జాతిరత్నాలు ఫేమ్ ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. నరేష్, పారియాల కలయికలో వస్తున్న మొదటి సినిమా ఇది..



ఇందులో యూనిక్ పాయింట్‌తోపాటు కంప్లీట్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది.. ఉగాది రోజుల ఈ ప్రాజెక్టు లాంచింగ్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యంగ్ డైరెక్టర్, నటుడు తరుణ్ భాస్కర్ కెమెరా స్విచ్చాన్ చేశారు. ప్రముఖ నిర్మాత సురేష్‌బాబు క్లాప్ ఇచ్చారు. తొలి సన్నివేశానికి నాగ్‌అశ్విన్ గౌరవ దర్శకత్వం వహించారు. కార్యక్రమంలో జెమినీ కిరణ్, శరత్ మరార్ స్క్రిప్టును అందించారు. అల్లరి నరేష్ మాట్లాడుతూ, ఇది కూడ మంచి కామెడీ ఎంటర్‌టైనర్ అని తెలిపారు. ప్రేక్షకులు నా నుంచి కోరుకునే ఫన్ ఫ్యామిలీ ఎమోషన్ డ్రామా అన్నారు. అన్నిఅంశాలుంటాయన్నారు. ఏప్రిల్ 10 నుంచి షెడ్యూల్ స్టార్ట్ అవుతుందన్నారు. ఫారియా, దర్శకుడు మల్లి, అబ్బూరి రవి మాట్లాడారు.

# 'మెగాపవర్' చిత్రం విశేషాలు



మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ ఆశీస్సులతో సత్య ఆర్ట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా మెగాపవర్ చిత్రం ఉగాది సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్‌లో ప్రారంభించారు. శ్రీకల్యాణ్, శశి జంటగా నటిస్తున్నారు. ఈచిత్రానికి గేదెల రవిచంద్ర దర్శకత్వం వహిస్తున్నారు. అడబాల నాగబాబు, సాయి నిర్మల, ఇల్లా అభిషేక్, సత్యమూర్తి గేదెల నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు..తొలి సన్నివేశానికి నటుడు రఘుబాబు క్లాప్ ఇచ్చారు. కిరణ్ అబ్బవరం కెమెరా స్విచ్చాన్ చేశాను.. పృధ్వీరాజ్ గౌరవ దర్శకత్వం వహించారు.

# శ్రీవిష్ణు 'సామజవరగమన'



శ్రీవిష్ణు హీరోగా వివాహ భోజనంబు ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం సామజ వరగమన.. అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. ఈచిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు..శ్రీవిష్ణుకు జోడీగా రెబా మోనికా జాన్ నటిస్తోంది.. ఉగాది పురస్కరించుకుని ఓ ప్రకటన చేశారు. మే 18న వేసవి కానుకగా ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నామని మేకర్స్ తెలిపారు.. శ్రీవిష్ణు కుటుంబంలో అందరూ ఆడవాళ్లతో కలిసి కన్పించారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గ రాబోతోంది. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు.



# ఆగస్టు 11న రాబోతున్న 'భోళాశంకర్'

మెగాస్టార్ చిరంజీవి, స్టైలిష్ మేకర్ మెహర్ రమష్ క్రేజీ ప్రాజెక్టు భోళాశంకర్. ఈ మెగా యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. ఉగాది పండుగ సందర్భంగా మేకర్స్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ ఏడాది ఆగస్టు 11న ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు తెలిపారు. ఈమేరకు పోస్టర్‌ను విడుదల చేశారు.. మెగా స్టార్ చిరంజీవి గ్రీన్ కుర్తా, షేడ్స్‌తో హ్యాండ్సమ్‌గా ఉన్నారు.. రాయల్ చైర్‌లో కూర్చున్న కీర్తిసురేష్, తమన్నా ట్రెడిషనల్ వేర్‌లో పండగ కళ ఉట్టిపడేలా అందంగా కన్పించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోష నల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. యాక్టర్ సుశాంత్ ప్రత్యేకపాత్ర లో కన్పించనున్నారు. క్రియేటివ్ కమర్షియల్స్‌తో కలిసి అనిల్ సుంకర ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. కిశోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు..

# 'అన్నీ మంచి శకునములే'

సంతోష్ శోభన్, మాళవిక నాయర్, రాజేంద్రప్రసాద్, గౌతమి, రావు రమేష్, నరేష్ వికె తదితరులు నటిస్తున్న చిత్రం అన్నీ మంచి శకునములే.. బివి నందినిరెడ్డి, స్వప్న సిఇమా, క్రేజీకాంబినేషన్‌లో రాబోతోంది.. సంతోష్ శోభన్, నందినిరెడ్డి గత చిత్రం ఓ బేబీ బ్లాక్ బస్టర్ అందుకున్న సంగతి తెలిసిందే.. కాగా ఈచిత్రం టీజర్‌కు మంచి నస్పందన వచ్చింది.. మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నారు. బుధవారం టైటిల్ ట్రాక్ లాంచింగ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. ఈ పాటను కార్తీక్ ఆలపించారు.. నిర్మాత అశ్వనీదత్‌తోపాటు డైరెక్టర్ నందిని



రెడ్డి, సంతోష్ శోభన్, మాళవిక నాయర్, రాజేంద్రప్రసాద్, నరేష్ గౌతమి, వాసుకి, తదితరులు సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్నారు. అశ్వనీదత్ మాట్లాడుతూ, ఈచిత్రం టైటిల్ సరిగ్గా నాకే వర్తిసునందన్నారు. స్వప్న సినిమా బ్యానర్‌పై మొదటి సినిమాగా స్టూడెంట్ నెం1 చేశానని అన్నారు. కొంత గ్యాప్ తర్వాత స్వప్న, ప్రియాంక అమెరికా వెళ్లివచ్చారని ఆ తర్వాత ఈ బ్యానర్ బాధ్యతలను ఇచ్చానన్నారు.. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, రెండు కుటుంబాల మధ్య అద్భుతమైన కథ అన్నారు. నరేష్ నాకు తమ్ముడు లాంటి వాడని అన్నారు. తనతో కలిసి నటించటం మంచి అనుభూతి అన్నారు. ఈచిత్రాన్ని ఈ సమ్మర్‌లో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌లో ఒకటిగా మే 18న విడుదల చేస్తున్నామని మేకర్స్ తెలిపారు.

# రాయ్‌లక్ష్మి 'జనతాబార్'



రాయ్‌లక్ష్మి ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం జనతాబార్.. రమణ మొగిలి దర్శకుడు.. ఆశ్వర్థనారాయణ సమర్పణలో రోచి శ్రీ మూవీస్ సంస్థ పతాకంపై రమణ మొగిలి, తిరుపతి రెడ్డి బీరం ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుం టోంది.. ఈచిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను, మోషన్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు పరశురామ్ ఉగాది రోజున విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. కమర్షియల్ విలువలతో పాటు ఓ బర్నింగ్ ఇష్యూను డీల్ చేఉస్తూ రూపొందిన ఈచిత్రం విజయవంతం కావాలన్నారు. రాయ్‌లక్ష్మి కెరీర్‌లో ఇదొక డిఫరెంట్ మూవీ అన్నారు. ఆమె పాత్ర చిత్రానికి హైలెట్‌గా ఉంటుందన్నారు.. స్పోర్ట్స్‌ను కెరీర్‌పరంగా ఎంచుకున్న మహిళలపై ఆ స్పోర్ట్స్ ఉన్నతాధికారులు తమ అధికారాన్ని అడ్డుపెట్టుకుని చేస్తున్న సెక్సువల్ హరాస్‌మెంట్‌కు చరమగీతం పాడటానికి పోరాడిన ఓ మహిళ కథ అన్నారు.. పూర్తి కమర్షియల్ అంశాలతోపాటు సమాజానికి చక్కటి సందేశాన్ని జోడించి రూపొందించటం జరిగిందన్నారు. తప్పకుండా ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. బాలీవుడ్ నటుడు శక్తికపూర్ ఈచిత్రం ద్వారా తెలుగు సినీ పరిశ్రమలోకి అడుగు పెడుతున్నారని అన్నారు.

# 'పరారీ' సాంగ్




శ్రీ శంకర్ ఆర్ట్స్ బ్యానర్‌లో గాలి ప్రత్యూష సమర్పణలో యోగి శ్వర్, అతిధి జంటగా , సాయి శివాజీ దర్శకత్వంలో జివివి గిరి నిర్మించిన చిత్రం పరారీ.. ఈచిత్రం లోని ఏమో ఏమో పాటను ప్రముఖ నటి విజయ శాంతి విడుదల చేశారు.. యోగేశ్వర్ తొలి చిత్రమైనా డాన్స్ బాగా చేశాడని అన్నారు. మార్చి 30న గ్రాండ్‌గా రిలీజ్ అవుతుం దన్నారు.. కార్యక్రమం లో సంగీత దర్శకుడు మహిత్ నారా యణ్, హీరో యోగిశ్వర్, నిర్మాత జివివి గిరి తదితరులు మాట్లాడారు.

# పుత్తడి బొమ్మ.. కోవెల కొమ్మ...



అనుష్కశెట్టి, నవీన్ పోలిశెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం మిస్ శెట్టి, మిస్టర్ పోలి శెట్టి.. మహేష్ కుమార్ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని యువీ క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందిస్తున్నారు.. ఉగాది పండుగ సందర్భంగా ఈచిత్రం నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. రధన్ సంగీతం అందించారు.. అనంత్‌శ్రీరామ్ రాశారు. మానసి ఆలపించారు. పుత్తడి బొమ్మ కోవెల కొమ్మ.. అంటూ హీరోయిన్ క్యారెక్టర్‌ను తెలియజేసేలా ఉంది. ఈ వేసవి బరిలో తెలుగుతోపాటు తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో ఈచిత్రం విడుదల కానుంది.. త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.

# 'రావణాసుర' నుంచి 'డిక్కా డిష్యూం'



రవితేజ తాజా చిత్రం రావణాసుర.. థ్రిల్లింగ్ ఎక్సయిటింగ్ టీజర్‌తో క్యూరి యాసిటీని పెంచింది. టీజర్ రవితేజను డిఫరెంట్ షేడ్స్‌లో ప్రమోట్ చేసింది.. సుధీర్ వర్మ దర్శకత్వం వహించిన ఈచిత్రం యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందు తోంది. హర్షవర్ధన్ రామేశ్వర్, బీమ్స్ సినిరోలియో సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం లోని పాటలు ఇప్పటికే చార్ట్‌బస్టర్‌గా నిలిచాయి.. ఉగాది పండుగ సందర్భంగా ఈచిత్రం నుంచి మాస్ పార్టీ సాంగ్.. డిక్కా డిష్యూం.. పాటను విడుదల చేశారు. విన్నవెంటనే హై ఎనర్జీ ఇచ్చేలా మాస్ డ్యాన్సింగ్ పార్టీ నెంబర్‌గా రూపొందించారు.. రవితేజ మాస్ మూమెంట్స్ అదరి పోయేలా ఉన్నాయి. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్ బ్యానంపై అభిషేక్ నామా, రవితేజ నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 7న సమ్మర్ స్పెషల్‌గా ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# నితిన్, రష్మిక మందన్న జంటగా కొత్త చిత్రం

విఎన్‌ఆర్‌టి, వెంకీ కుడుముల, నితిన్, రష్మిక మందన్న ఈ ముగ్గురి కాంబినేషన్‌లో వచ్చిన భీష్మ భారీ విజయం అందుకున్న సంగతి తెలిసిందే. ఉగాది సంరద్భంగా ఇదే కాంబినేషన్‌లో కొత్త చిత్రం ఒక ఫన్నీవీడియో ద్వారా అనౌన్స్‌చేశారు.. వీడియోలో నితిన్, రష్మిక మందన్న, సంగీత దర్శకుడు జివి ప్రకాష్ దర్శకుడి కోసం ఎదురుచూస్తున్నారు. వెంకీ కుడుముల వచ్చి లేట్ అయ్యిం



దా? అని అడుగుతారు.. ముగ్గురు కలిసి బాగా అని చెప్పారు. స్క్రిప్టు కూడ బాగా వచ్చిందని వెంకీ చెప్పారు. భీష్మలాగా ఈచిత్రం కూడ వినోదాత్మకంగా ఉంటుందా అని అనగానే, ఇది వేరేగా ఉంటుందని చెప్పటం ఆసక్తికరంగా ఉంది.. మైత్రీ మూవీ మేకర్స్ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మించనుంది.. మైత్రీ మూవీస్ ఈ ప్రాజెక్టులో చేరటంతో సినిమా స్కిల్ పెరిగిదంది.. అంతేకాదు క్రేజీ పాపులారిటీ సంపాదించుకుంది.. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రానికి నిర్మాతలు.. మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని పేర్కొన్నారు.

# 'రుద్రుడు' పాట విడుదల

నటుడు, కొరియోగ్రాఫర్, దర్శకుడు రాఘవ లారెన్స్ హీరోగా కతిరేశన్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం రుద్రుడు.. పాన్‌ఇండియా విడుదలకు రెడీ అయ్యింది.. ప్రస్తుతం



మేకర్స్ ప్రమోషన్స్ జోరును పెంచారు.. ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ ఈచిత్రం నుంచి భగ భగ రగలరా.. పాటను విడుదల చేశారు. జీవి ప్రకాష్ కుమార్ ఈ పాటను రుద్రుడు టైటిల్ పాత్రకు జస్టిఫికేషన్‌గా చాలా పవర్‌ఫుల్ గా కంపోజ్ చేశారు.. రామజోగయ్యశాస్త్రి సాహిత్యం అందించారు. లారెన్స్‌కు జోడీగా ప్రియా భవానీ శంకర్ హీరో యిన్‌గా నటిస్తోంది. శరత్‌కుమార్ కీలక పాత్రలో కన్పించనున్నారు.. ఫైవ్ స్టార్ క్రియేషన్స్ ఎల్‌ఎల్‌పి ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. కతి రేశన్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు.. స్టార్ నిర్మాత ఠాగూర్ మధు పిక్సెల్ స్టూడియోస్ తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన థియేట్రికల్ రైట్స్‌ను దక్కించుకుంది.. ఏప్రిల్ 14న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

## ఉపాధిహామీ పనుల్లో మాయాజాలం


ప్రభాతవార్త-ఆమదాలవలస



మండలంలో జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనుల వద్ద అక్రమాలు మామూలు వ్యవహారంగా మారాయని ఎంతో కాలంగా కూలీల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. పలుసందర్భాల్లో సోషల్ ఆడిట్ సమయంలోనూ ఈ అవినీతి వ్యవహారాలు వెలుగులోకి వచ్చినప్పటికీ కనీస స్థాయి చర్యలు లేకపోవడంతో మరింత బరి తెగించి అక్రమాలు అనేకులు తెంపుకుని జరుగుతున్నాయన్న అపవాదు ఉంది. బినామీ మస్టర్ల వేయడం వల్ల మండలంలో కొన్ని పంచాయతీల పరిధిలో నగదు వేతనం తగ్గి కూలీలు నష్టపోతున్నారన్న ఆవేదన వారు వ్యక్తం చేస్తున్నారు. జగ ప్లాంటేషన్ పనుల్లో భాగంగా వీరు నాటిన మొక్కలు క్షేత్రస్థాయిలో ఎక్కడా కనిపించని పరిస్థితి నెలకొంది. రహదారులకు ఇరువైపులా మొక్కలను నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించారు. ఉపాధిహామీ పథకం యొక్క ప్రధానమైన ఆశయాన్ని సిబ్బంది గాలికి వదిలేయడం వలన ఎక్కడ ఈ మొక్కలు కనిపించడం లేదు. జగ జగనన్న హౌసింగ్ లే అవుట్లలో వేసిన మొక్కలు నేటి వీరలో నేటి చందంగా తయారయ్యాయి. అన్ని మండలాల్లోనూ పోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను స్పెషల్ డ్రైవ్ గా వేసేట్టి నాటినప్పటికీ ఈ మండలంలో ఆ విధమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో.. ఎన్నెన్నో. ఇక అసలు విషయంలోకి వస్తే మండల పరిధి కొత్తవలస గ్రామంలో ఏటి గట్టుపై పొదల తొలగింపులకు గతంలో పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా ఇప్పుడు జంగిల్ క్లియరెన్స్ కు నిబంధనలు అంగీకరించవని కనుక ఆ పనులను చేయలేమంటూ అధికారులు చేతులెత్తేశారు. అయితే శివారం ఇదే ఏటి గట్టుపై జంగిల్ క్లియరెన్స్ పనులకు ఉపాధి హామీ పథకం కూలీలతో సిబ్బంది చేస్తున్నారు. మండలంలో ఉన్న పంట కాలువల్లోనూ పనులు చేస్తున్నట్లు చూపించి మస్టర్లను నమోదు చేయడం ద్వారా ఆ కూలీలను తెచ్చి అనధికారికంగా ఏటి గట్టుపై జంగిల్ క్లియరెన్స్ పనులు చేపడుతున్నట్లు తెలుస్తోంది. గతంలో అంగీకరించని నిబంధనలు ప్రస్తుతం ఏటి గట్టుపై పొదల తొలగింపునకు ప్రస్తుతం ఎలా అంగీకరించాయి దానిపై మిలియన్ డాలర్ల అనుమానాలను గ్రామ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ సహా ఇతర ఉపాధిహామీ పథకం సిబ్బందిని ప్రశ్నించగా సమాధానం చెప్పకుండా నీళ్లు నములుతూ కొనసాగిస్తూ. ఒక పని చేస్తున్నట్లు రికార్డులో నమోదు చేసి మరో పనిని చేపట్టడం నిబంధనలకు అతిక్రమించడమే.ఇందుకు గాను సిబ్బంది నుంచి కూలీలకు చెల్లించిన మొత్తాన్ని రికవరీ చేయాల్సి ఉంటుంది. అయితే ఇలా తారుమారు చేసి పనులు చేయడం మండలంలో కొత్త కాదని పలువురు మండలానికి చెందిన ప్రజలు వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం ఎన్ని అక్రమాలకు పాల్పడుతున్నా సిబ్బందిపై చర్యలు లేకపోవడం ఉపాధి హామీ పథకం ఉన్నతస్థాయి ఉపాధి అధికారులు సంపూర్ణ సహాయ సహకారాలు ఉండడం ప్రధాన కారణమని వీరు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ స్పందించి మండలంలో జరుగుతున్న ఉపాధి అక్రమాలపై పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహించినట్లయితే కళ్లు బైర్లు కమ్మే వాస్తవాలు బయటపడతాయని ప్రజలు అంటున్నారు. ఈ విషయమై ఏపీఓ అప్పలనర్సమ్మను ప్రభాతవార్త వివరణ కోరగా ఒక్క రోజు పని చేశారని, గ్రామస్తుల నుంచి ఫిర్యాదు అందడంతో పనులు నిలుపుదల చేశామని తెలిపారు. కూలీలకు వేతనాలు ఇవ్వాలి కదా అంటే ఆ రోజు కూలి నిలుపుదల చేస్తామని వివరించారు.

## అంబుగాం శివాలయంలో ఉగాది ప్రత్యేక పూజలు

మందస, మార్చి 22 ప్రభాతవార్త



మండలంలోని అంబుగాం గ్రామంలో గల శివాలయంలో శోభకృత నామ సంవత్సర తెలుగు కొత్త సంవత్సరం ప్రారంభం కాగా భక్తులు శివునికి బ్రహ్మరథం పట్టారు. ప్రధాన అర్చకులు బూరగాపు కేశవరావు ఆధ్వర్యంలో శివాలయాన్ని సందర్శించిన భక్తులకి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులందరూ శివుని యొక్క లింగానికి పాలు పోసి అందరూ ఆరోగ్యంగా, సంపదతో వర్ధిల్లాలని ప్రధాన అర్చకులు పూజలు చేశారు. భక్తుల కోసం అంబుగాం గ్రామ పెద్దలు మరియు యువకులు అన్ని ఏర్పాట్లు చేశారు. చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు శివున్ని దర్శించుకుని వారి యొక్క మొక్కులను తీరు చ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు కేశవరావుతో పాటు గ్రామపెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేత్ర వ్యాధులపై రోగులు అప్రమత్తంగా ఉండాలి

ఆమదాలవలస, మార్చి 22 ప్రభాతవార్త



ప్రస్తుత కాలంలో నేత్ర వ్యాధులపై రోగులు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ కె.ఎల్.నాయుడు అన్నారు. బుధవారం ఆమదాలవలసలో డాక్టర్ దవళ కీర్తి అనిష్‌బాబు పర్యవేక్షణలో సాయితేజ పోలీ ఐ క్లీనిక్ ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కోవిడ్ పరిస్థితులు అనంతరం నేత్ర వ్యాధులు అధికంగా ప్రజల్లో పెరుగుతున్నాయని, వీటిపై ప్రజల్లో అవగాహన లేక ఇబ్బందులు పడుతున్న సందర్భాలు అధికంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమర్నాథ్, డాక్టర్ శేషుబాబు, డాక్టర్ గురుమూర్తి, డాక్టర్ లిఖిత్, రాష్ట్ర సాంస్కృతిక మండలి బోర్డు సభ్యులు జెజె మోహనరావు, రోటరీ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షులు జె.కె.వెంకటేశ్వరరావు, పట్టణ కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు మల్లిఖార్జునరావు, డాక్టర్ దవళ లోకనాథం, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు బెవర కృష్ణవేణి, మల్లేశ్వరరావు, జోగారావు, బి.సూర్యనారాయణ, బి.సింహాచలంలతో పాటు పట్టణానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

## పాత మేఘవరంలో చలివేంద్రం ఏర్పాటు

సంతబొమ్మాళి, మార్చి 22 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం పాతమేఘవరం గ్రామం బస్టాండ్ దగ్గర యూత్ ఆఫ్ పాతమేఘవరం సేవా సంఘం ఆధ్వర్యంలో గాడి గణేష్ సహకారంతో ఉగాది సందర్భంగా బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సూరాడ రాజు మాట్లాడుతూ వేసవి వస్తున్న తరుణంలో చలివేంద్రం ప్రయాణీకులకు, బాటసారులకు, ప్రజలకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు. తొలి రోజు అందరికీ చల్లని మజ్జిగ అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మోరు నందుపల్లి రామారావు, బైపల్లి లక్ష్మణ్, వాసు, గుంటు రమేష్ పాల్గొన్నారు.

## రియల్‌మీ సీ55 ఆవిష్కరణ

ఎల్.ఎన్.పేట, మార్చి 22 ప్రభాతవార్త

భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన టెక్నాలజీ బ్రాండ్ రియల్‌మీ 64 ఎంపీ కెమెరా, 33 డబ్ల్యు చార్జింగ్‌తో ఎంట్రీ లెవల్ చాంపియన్‌కి కొత్త బెంచ్ మార్క్ రియల్‌మి సి55ను ఆవిష్కరించింది. అత్యాధునిక ఫీచర్లు, సొగసైన డిజైన్, శక్తివంతమైన పనితీరుతో రియల్‌మి సీ55, స్టైల్, కార్యాచరణను సజావుగా మిళితం చేసే స్మార్ట్ ఫోన్‌ను కోరుకునే వినియోగదారులను ఆకర్షించేలా రూపొందించబడింది. ఈ సందర్భంగా రియల్‌మి ఇండియా సీఈఓ, రియల్‌మి వీపీ, రియల్‌మి ఇంటర్నేషనల్ బిజినెస్ గ్రూప్ ప్రెసిడెంట్ మాధవ్‌షేత్ మాట్లాడుతూ వినియోగదారులకు వారి జీవనశైలికి సరిపోయే సరికొత్త సాంకేతికతను అందించడానికి రియల్‌మి కట్టుబడి ఉందన్నారు. సరికొత్త వ్యూహాత్మక అప్‌గ్రేడ్‌తో కొత్త శ్రేణి సీ సిరీస్ స్మార్ట్ ఫోన్‌లు లీప్ ఫార్వర్డ్ టెక్నాలజీతో ముందుకు నడిపిస్తాయన్నారు. కెమెరా, స్టోరేజ్, చార్జింగ్, డిజైన్ అనే నాలుగు కీలక రంగాలలో సాంకేతికతను అందరికీ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఆకట్టుకునే పనితీరు, అత్యుత్తమ ఫీచర్‌లతో తమ స్మార్ట్ ఫోన్‌ల నుంచి ఎక్కువ కోరుకునే వారికి రియల్‌మీ సీ 55 సరైన ఎంపిక అవుతుందన్నారు.

## ఊరూరా ఉగాది సంబరాలు

సంతబొమ్మాళి, మార్చి 22 ప్రభాతవార్త



తెలుగు వారి సంవత్సరాది ఉగాది పండగ సందర్భంగా మండలంలో ఊరూరా సంబరాలు ఘనంగా జరిగాయి. పల్లెల్లో వేకువజామున తొలి ఏరువూత చేసి రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించారు. అలాగే షడ్రుచులతో తయారు చేసిన ఉగాది పచ్చడి ఇంటిల్లిపాది ఆరగించి ఆనందం పంచుకున్నారు. పిండి వంటలు కుటుంబ సభ్యులు అంతా కలిసి సంబరాలు చేసుకున్నారు. ఈ పర్వదినం సందర్భంగా ఈ ఏడాది ఎలా ఉంటుంది అనేది గ్రామ పురోహితులు పంచాంగం శ్రవణం చేసి రైతులకు వివరించారు. నౌపడలో ఉగాది పంచాంగ శ్రవణం విశిష్టతను భక్తులకు గ్రామస్తులకు విధాత నాగేశ్వరశర్మ శ్రీ లక్ష్మీ గణపతి పీఠాధిపతి శ్రీలక్ష్మీ గణపతి దేవాలయంలో తెలిపారు. అలాగే శెలగపేట, మర్రిపాడు, నౌపడ గ్రామాల్లో దేవాలయం వద్ద పురోహితులు గురుశారద పీఠాధిపతి బ్రహ్మశ్రీ బూరాడ విశ్వేశ్వ గురునాథశర్మ పంచాంగ శ్రవణం నిర్వహించారు. సంతబొమ్మాళి జోగారావు శర్మ పంచాంగ శ్రవణం నిర్వహించారు. రైతులకు ఈ ఏడాది పంటలు, వర్షాలు ఎలా ఉంటుంది తెలియజేశారు.

## శస్త్రచికిత్స చేసి గేదెకు ప్రాణం పోసిన వైద్యుడు

సంతబొమ్మాళి, మార్చి 22 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం, వెంకటాపురం గ్రామంలో కర్రి రమణయ్యకి చెందిన ఓ గేదె గత 8 రోజుల నుంచి ఆరోగ్యం బాగోలేక ఆహారం కూడా తీసుకోవడం లేదు. దీంతో రమణయ్య గేదె వైద్యం కోసం కోటబొమ్మాళి మండలం కురుడు పశువైద్యాధికారి లఖినేని కిరణ్‌కుమార్‌ని సంప్రదించారు. దీనిపై స్పందించిన డాక్టర్ కిరణ్‌కుమార్ వెంటనే వచ్చి గేదెకు పరీక్షలు చేసి గేదె కడుపులో దూడ చనిపోయింది వెంటనే ఆపరేషన్ చేయకపోతే గేదె చనిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. బుధవారం డాక్టర్ కిరణ్‌కుమార్ సుమారు 3 గంటల పాటు గేదెకు శస్త్రచికిత్స చేసి దూడను బయటకి తీసారు. ఉగాదిపండగ రోజున గ్రామానికి వచ్చి ఆపరేషన్ చేసి ప్రాణాపాయం లేకుండా తమ గేదెను కాపాడినందుకు పశువైద్యాధికారి కిరణ్‌కుమార్‌కి రైతు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే డాక్టర్ గతంలో సంతబొమ్మాళి మండలంలో చేసిన సర్వీసును మర్చిపోలేమని పలువురు రైతులు అభినందించారు.

## ఆ నలుగురు సంస్థ సమావేశం

మందస, మార్చి 22 ప్రభాతవార్త



మండలంలో హరిపురంలో వేలాది మందికి రక్తదానాలు చేసి జిల్లా కలెక్టర్లు, ప్రముఖ రాజకీయ నాయకులు, జెడి లక్ష్మీనారాయణ వంటి ప్రముఖులతో ఎనో్న అవార్డులు అందుకున్న ఆ నలుగురు స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు పిచ్చుక పాపారావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. పాపారావు మాట్లాడుతూ ఎంతో మంది పేషెంట్లకు అనుకూల సమయంలో రక్తదానం చేసిన సభ్యులకి పాపారావు అభినందించారు. మీ సేవలు మరువలేనివని సభ్యులను ఉద్దేశించి సమావేశంలో మాట్లాడారు. సంస్థ 6వ వార్షికోత్సవం ఏ విధంగా జరగాలి, విధి విధానాలు ఏ విధంగా ఉండాలని సభ్యులకు తెలియజేశారు. రక్తదానం పట్ల అవగాహన సదస్సులను ప్రతి గ్రామంలో పెట్టాలని సంస్థ కార్యవర్గంనకు మరియు సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాపారావుతో పాటు మనోజ్‌కుమార్, నరహరి మరియు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి శుభరాట



కంచిలి, మార్చి 22 ప్రభాతవార్త

స్థానిక రైల్వేస్టేషన్‌వద్ద శ్రీరామనవమి శుభరాట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. సామంతరామచంద్రపురం గ్రామానికి చెందిన గనప పాపారావు, రాజీ దంపతులతో శుభరాట ప్రతిష్ట కార్యక్రమం పూజారులతో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ శ్రీరామనవమి ఉత్సవ కార్యక్రమాలు 9రోజుల పాటు జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి ఇప్పిలి లోకాక్షి కృష్ణారావు, ఇప్పిలి కృష్ణారావు, బుడ్డెపు కామేష్‌రెడ్డి, జగదీష్ పట్నాయక్, కొత్తకోట చంద్రశేఖరం, సాహుకారి తిరుపతిరావు, సాహుకారి సోమేశ్వరరావుతో పాటు గ్రామప్రజలు, రైల్వేసిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరామనవమి గోడపత్రిక ఆవిష్కరణ

కంచిలి, మార్చి 22 ప్రభాతవార్త



శ్రీరామనవమి వేడుకలు గోడపత్రికను స్థానికులు ఆవిష్కరించారు. బుధవారం స్థానిక రైల్వేస్టేషన్ కూడలి వద్ద శ్రీరామనవమి శుభరాట కార్యక్రమం అనంతరం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి ఇప్పిలి లోకాక్షి కృష్ణారావు, ఇప్పిలి కృష్ణారావు, బుడ్డెపు కామేష్‌రెడ్డి, జగదీష్ పట్నాయక్, కొత్తకోట చంద్రశేఖరం, సాహుకారి తిరుపతిరావు, సాహుకారి సోమేశ్వరరావుతో పాటు గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది పండగ

కంచిలి, మార్చి 22 ప్రభాతవార్త

కంచిలి మడల ప్రజలు ఉగాది పండగను ఘనంగా జరుపుకున్నారు. బుధవారం శోభకృత్ నామసంవత్సరం సందర్భంగా కంచిలి మండల ప్రజలు అధికస ఒఖ్యలో నూతన వస్త్రాలు ధరించి దేవాలయాలు దర్శించుకున్నారు.

## టీడీపీ నూతన కార్యాలయం ప్రారంభం

పాతపట్నం, మార్చి 22 ప్రభాతవార్త



ఉగాది పర్వదినం సందర్భంగా పాతపట్నం నియోజకవర్గం మెళియాపుట్టి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయం ప్రారంభించిన మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి. కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంజీఆర్ కార్యాలయాల్లో ఉగాది వేడుకలు

పాతపట్నం, మార్చి 22 ప్రభాతవార్త



పాతపట్నం మండల కేంద్రం ఎంజీఆర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు తమ శ్రేణులతో జరిపారు. అలాగే మెళియాపుట్టి, కొత్తూరు, ఎల్.ఎన్.పేట మండల కేంద్రాల్లో ఎంజీఆర్ శ్రేణులు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంజీఆర్ మాట్లాడుతూ ప్రజలందరికీ శోభకృత నామ ఉగాది శుభాకాంక్షలు తెలిపి అందరూ ఆనందంగా శోభించాలనేదే తన ఉద్దేశ్యమని, అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని కోరుకుంటున్నానని ఆయన అన్నారు. తీపి, పులుపు, చేదు, వగరు, ఉప్పుకారం వంటివి మన జీవితంలో కష్టాలు, సుఖాలు, ఆనందాలు, బాధలకు ప్రతీక అని అన్నింటినీ సమపాళ్లలో స్వీకరించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంజీఆర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనీలమణి దుర్గమ్మ తల్లిని దర్శించుకున్న సిరిపురం

పాతపట్నం, మార్చి 22 ప్రభాతవార్త



శోభకృత్‌నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఉత్కళాంధ్ర ఆరాధ్య దైవం శ్రీనీలమణి దుర్గమ్మతల్లిని విద్యావేత్త, పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం నీలమణి దుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉగాది సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఆయనతో పాటు సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు, లింగాల వెంకటకృష్ణారావు, పైల భాస్కరరావు, తదితర సిరిపురం మిత్ర బృంద సభ్యులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలు అధినేతకు వివరించిన ఎంజీఆర్

పాతపట్నం, మార్చి 22 ప్రభాతవార్త



ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన ముగ్గురు అభ్యర్థుల అభినందన సభలో పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు. ఎటువంటి వారసత్వ రాజకీయ నేపథ్యం లేని సేవా భావం కలిగిన వ్యక్తులను నిలబెట్టి అఖండ విజయం సాధించినందుకు దోహదపడిన మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు, ఎమ్మెల్సీలుగా గెలుపొందిన సభ్యులను మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి నియోజకవర్గ సమస్యలు మరియు పార్టీ స్థితిగతులను అధినేతకు వివరించిన ఎంజీఆర్. అనంతరం గన్నవరం విమానాశ్రయంలో మరోసారి కలవడం జరిగింది.

## కొత్తమ్మతల్లిని దర్శించుకున్న డ్వామా పీడీ



కోటబొమ్మాళి, మార్చి 22 ప్రభాతవార్త

జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు జివి చిట్టిరాజు కోటబొమ్మాళిలో వేంచేసియున్న కొత్తమ్మ తల్లిని బుధవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు రాజేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు ఆయన చిన్నబమ్మిడి కొండ దగ్గర ట్రెంచ్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రోజుకు ఆరు గంటలు పని చేస్తే 257 రూపాయలు గరిష్టంగా వేతనం వస్తుందని ఉపాధి కూలీలకు ఆయన సూచించారు. పని ప్రదేశంలో పనులకు సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈయన వెంట ఎపిఓ హరిప్రసాద్, ఇతర సిబ్బంది పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఫలితాలతో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో వణుకు

ఇచ్ఛాపురం, మార్చి 22 ప్రభాతవార్త



ఇటీవల విడుదలైన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో వణుకు పుట్టిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ, రాష్ట్ర బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి అన్నారు. మూడు పట్టభద్ర ఎమ్మెల్సీలు తెలుగుదేశం పార్టీ గెలుచుకోవడంతో యువత, మేధావులు తన వెంటే ఉన్నారని నిరూపితమైందని అన్నారు. సమస్యలపై నిలదీస్తున్న తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలపై అసెంబ్లీలో దాడి చేయడం సమంజసం కాదని అన్నారు. కార్యక్రమంలో బోర ప్రసాద్‌రెడ్డి, లోపింటి తారకేష్, రంగాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## ఘనంగా ఉగాది ఉత్సవాలు



మెళియాపుట్టి, మార్చి 22 ప్రభాతవార్త

మండలం పెద్ద పద్మాపురం ఉన్నత పాఠశాల ఆవరణలో పాతపట్నంకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మండల నిరంజన్ అధ్యక్షతన శ్రీశోభకృత్ నామ సంవత్సర ఉగాది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథులుగా సర్పంచ్ మాలతి జయలక్ష్మి, ఎంపీటీసీ ఉర్లాన హంసమ్మ పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ ఉగాది పచ్చడి తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులు కలిసిన ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకం. సంవత్సరం పొడవునా ఎదురయ్యే మంచి చెడులను, కష్టసుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుందని అన్నారు. సన్మాన గ్రహీతలు మాలతి హరికృష్ణ, లింగాల సంజీవరావు మాట్లాడుతూ పాదపూజ చేయడం వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, తల్లిదండ్రుల పట్ల, గురువుల పట్ల, అతిథుల పట్ల గౌరవ భావం పెంపొందుతుందని అన్నారు. ట్రస్టు ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేయాలని కోరుతూ ట్రస్ట్ సభ్యులను అభినందించారు. పంచాంగ శ్రవణం రిటైర్ గ్రేడ్ వన్ హిందీ పండితులు లింగాల సంజీవ్ నిర్వహించారు. మాలతి హరికృష్ణకు పదవీ విరమణ ఆచార్యులు, ఆంధ్ర యూనివర్శిటీ విశాఖపట్నం వారిని లింగాల సంజీవరావు పదవీ విరమణ గ్రేడ్ వన్ హిందీ పండితులును, ఉత్తమ రైతులైన కోట లోకేశ్వరి, ఆట్ల కమలమ్మ, కోట ధర్మారావు, శ్రీకృష్ణ బెహరా, ట్రస్ట్ తరపున సన్మానం చేయడమైనది. 10వ తరగతి విద్యార్థులచే వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, అతిథులకు పాదపూజ చేయించారు. అలాగే పబ్లిక్ పరీక్ష రాస్తున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

కోటబొమ్మాళి, మార్చి 22 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు రానున్న ఎన్నికల కోసం సైనికుల్లా పని చేయాలని టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు. బుధవారం తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో పలువురు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలుసుకుని ఉగాది శుభాకాంక్షలు, ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండలం కురుడు పంచాయతీ టీడీపీ అధ్యక్షుడు నాళ్ల ఆదినారాయణ (చిన్ని) ఆధ్వర్యంలో అచ్చెన్నాయుడుకు పూలదండలు వేసి శాలువతో సత్కరించారు. ఈయనతో పాటు బోర నాగభూషణరావు, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, మేడిబోయిన కన్నబాబు, వాన భాస్కరరావు, వాన శశిభూషణరావు తదితరులు ఉన్నారు. అలాగే నందిగాం మండలం నందిగాం మేజర్‌పంచాయతీ ఎస్సీ సెల్ విభాగం సైరాడ, కనితివూరు గ్రామాలకు చెందిన కార్యకర్తలు, నాయకులు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టెక్కలి మేజర్‌పంచాయతీతోపాటు పోలవరం, లింగాలవలస, చాకిపల్లి గ్రామాలకు చెందిన కార్యకర్తలు దుశ్శాలువతో సత్కరించి పూలదండలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. సంతబొమ్మాళి మండలం గోవిందపురం, కోటబొమ్మాళి మేజర్‌పంచాయతీ పెద్దబమ్మిడి, కొత్తపల్లి గ్రామాలకు చెందిన మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, కోరాడ గోవిందరావు, నౌగాపు నాగరాజు, కోరాడ సుబ్రమణ్యం తదితరులుకలిసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు ఆయన సాంప్రదాయబద్ధంగా కుటుంబ సభ్యులతో ఉగాది పర్వదినం పురస్కరించుకుని గోమాతకు పూజలు నిర్వహించారు.

## జ్ఞానభారతిలో ఉగాది సంబరాలు

ఇచ్ఛాపురం, మార్చి 22 ప్రభాతవార్త



స్థానిక జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో శోభాకృత్ నామ ఉగాది సంబరాలునిర్వహించారు. సెక్రటరీ జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో పండి ఢిల్లేశ్వరరావు, మేడూరిసత్యన్నారాయణమూర్తి, మద్దిల కేశవరావు కవుల కవిత గోష్టి, తెన్నేటి తేజేశ్వరశర్మపంచాంగ పఠనం నిర్వహించారు. ప్రముఖ సీనియర్ న్యాయవాది ఎన్.విశ్వనాథ్ తల్లినాగలక్ష్మి జ్ఞాపకార్థం తెలుగు వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ట్రస్టీ రమణమూర్తి, ప్రేమ్‌ఖాన్, ప్రమోద్, తదితరులు పాల్గొ న్నారు.సన్యాసిపుట్టుగలో ఉగాది వేడుకలు నిర్వహించారు. పురుషోత్తం శ్యామసుందర సిద్ధాంతి పంచాంగ శ్రవణం నిర్వహించారు.సత్యసాయి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో తెన్నేటి తేజేశ్వరశర్మ పంచాంగ శ్రవణంనిర్వహించారు. స్కూల్ ఛైర్మన్ కృష్ణమూర్తి, తేజ శర్మను అభినందించారు.


## రైతు సమస్యలపై పోరాటం

ఇచ్ఛాపురం, మార్చి 22 ప్రభాతవార్త



రైతు సమస్యలపై పోరాటం చేస్తామని రైతులు తీర్మానం చేశారు. ఈ మేరకు జామి ఎల్లమ్మ ఆలయం వద్ద రైతుకులం సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో 31 మంది సభ్యులతోకార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తిప్పన కూర్మారెడ్డి, కార్యదర్శిగా దక్కత విశ్వనాథరెడ్డి, ఉపాధ్యక్షులుగా పరపటి దానయ్యరెడ్డి,సలహాదారుగా బడే దొరబాబురెడ్డి, సంయుక్తకార్యదర్శిగా చాట్ల ఫకీరురెడ్డి, కోశాధికారులుగా చాట్ల లోహిదాసురెడ్డి, చిడిపోతు పితాంబర్‌రెడ్డిలను నియమించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షులు జన్నెల సూర్యవరప్రసాద్, ఆశి చిరంజీవులురెడ్డి, కొండ శంకర్‌రెడ్డి, ఎ.జానకిరావు, బోనెల ఆనంద్ తదితరులుపాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రామారావుకు పలువురు అభినందన



ఇచ్ఛాపురం, మార్చి 22 ప్రభాతవార్త

ఇటీవల నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ నర్తు రామారావుకు పలువురు అభినందించారు. ఉగాది పురస్కరించుకుని పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ లీడర్ పరపటి కోటి ఒడ్డి, కౌన్సిలర్ చిడిపోతు జగన్నాయకులు, కిరణ్‌బెహరా, పరపటి దానయ్య, నర్తునరేంద్రయాదవ్, తదితరులు సన్మానించారు. ఎంపీపీ బోర పుష్ప, కారంగిమోహనరావు, రంగాల కృష్ణారెడ్డి, కారంగి కృష్ణారెడ్డి, దక్కత నూకయ్యరెడ్డి, ఆశిమందాకిని, కారంగి త్రినాధరెడ్డి, తదితరులు రామారావును సన్మానించారు.

## బీసీలంతా జగన్ వైపే

ఇచ్ఛాపురం, మార్చి 22 ప్రభాతవార్త



రాష్ట్రంలోని బీసీలంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వెంటే ఉన్నారని మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య అన్నారు. తాడేపల్లిలో బిసి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. సామాజికవర్గాల వారీగా ఇంటింటికి వెళ్లి జగనన్నసందేహం కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు రాష్ట్రపౌరసరఫరాల శాఖామంత్రి కారుమూరు నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ వంశీకృష్ణయాదవ్, యాదవ కార్పోరేషన్ చైర్మన్ హరీష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

23-03Pg10exHMNWJQEL:Layout 1 3/23/23 12:49 AM Page 1



ఆట



# అరుదైన రికార్డుకు చేరువగా కోహ్లీ,రోహిత్

**చెన్నై:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య సిరీస్‌ను డిసైడ్‌చేసే మ్యాచ్‌లో కోహ్లీ రోహిత్‌శర్మలను ప్రపంచ రికార్డులు ఊరిస్తున్నాయి. ఇద్దరూ కలిసి మరో రెండుపరుగులుచేస్తే వన్డేల్లో అత్యంత వేగంగా 5000 పరుగులుచేసిన జంటగా నిలుస్తారు. వన్డేల్లో 85 ఇన్నింగ్స్ ఆడిన రోహిత్‌కోహ్లీ జంట 4998 పరుగులుచేసింది. ఇక మూడో వన్డేలో మరో రెండుపరుగులు జోడిస్తే అత్యంత వేగంగా ఐదువేలపరుగులుచేసిన జంటగా రికార్డు సృష్టిస్తారు. ఇప్పటివరకూ ఈ రికార్డు వెస్టిండీస్ జటం గ్రీనిడ్జ్ డెస్మంట్ హేన్స్‌పేరిట ఉంది. వీరు మొత్తం 97 ఇన్నింగ్స్‌లో ఈమైలురాయి చేరుకున్నారు.

ఆ తర్వాత ఆస్ట్రేలియా జంట మాథ్యూ హెడెన్‌గిల్‌క్రిస్ట్ 104 ఇన్నింగ్స్‌లోసాధించాడు. ఇక ఈ జాబితాలో నాలుగువేలకంటే ఎక్కువపరుగులు చేసినవారు 60 కంటే ఎక్కువ సగటు ఉన్న ఏకైక జంట రోహిత్ కోహ్లీయే కావడం విశేషం. ఇక వన్డేక్రికెట్‌లో ఎక్కువపరుగులు భాగస్వామ్యాన్ని నిర్మించిన ఈజంట జాబితాలో రోహిత్‌కోహ్లీలు 8వ స్థానంలో ఉన్నారు. ఈ జాబితాలో సచిన్ గంగూలీలు 8227 పరుగులతో ఫస్ట్‌ప్లేస్‌లో ఉన్నారు. కాగా చెన్నై చేపాక్‌స్టేడియంలో జరుగుతున్న మూడో వన్డేలో భారత్ సిరీస్ కైవసం కోసం కృషిచేస్తుంటే అదే అక్కసుతో ఆస్ట్రేలియా కూడా విజృంభిస్తోంది. 269 పరుగులకే ఆలౌట్ అయిన ఆస్ట్రేలియా జట్టు అనంతరం భారత్ 50 ఓవర్ల మ్యాచ్‌లో పరుగులను మరింతగాపెంచుకునేదిశగా పట్టుదలతో ఆడుతోంది.



# ప్రపంచ బాక్సింగ్‌లో నీతూ ఘంగాన్ దూకుడు!

**న్యూఢిల్లీ:** మహిళల బాక్సింగ్ ప్రపంచ ఛాంపియంషిప్స్‌లో భారత్‌కు తొలిపతకం ఖాయం అయింది కామన్వెల్త్‌గేమ్స్ చాంపియన్ బాక్సర్ నీతూ ఘంగాన్ 48 కిలోల విభాగంలో పతకం ఖరారుచేసింది. బుధవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్ బౌట్‌లో జపాన్‌కు చెందిన మడోకా వాడాను మట్టికరిపించిన నీతూ సెమిఫైనల్‌కు అర్హతసాధించి భారత్‌కు కనీసం కాంస్యపతకం ఖరారుచేసింది.

తొలిరౌండ్‌నుంచే దూకుడుగా ఆడి ప్రత్యర్థిపై పంచ్‌ల వర్షం కురిపించడంతో రెండో రౌండ్‌లోనే రిఫరీ బౌట్‌ను నిలిపివేసి రిఫరీ స్టాప్స్ కాంటెస్ట్‌ద్వారా నీతూను విజేతగా ప్రకటించాడు. ఈ పోటీల్లో నీతూ ఆర్‌ఎస్‌సి ద్వారానే మూడు బౌట్‌లలో విజయంసాధించింది.

మరోవైపు ఈరోజు బౌట్‌లలో మరో ఏడుగురు భారత బాక్సలర్లు తమ అదృష్టంపరీక్షించుకుంటున్నారు. 50 కిలోల విభాగంలో నిఖత్ జరీన్, 52 కేజీల్లో సాక్షి చౌదరి, 57 కిల్లో మనీషా మౌన్, 60 కిల్లో జైస్మిన్ లంబోరియా 75 కిల్లో లవ్లీనా బోర్గోహైన్, 81 కిల్లో సావిటీ బూరాలు క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరారు.

# పోలీస్ గెటప్‌లో శిఖర్‌ధావన్



**ముంబయి:** టీమిండియా బ్యాటర్ శిఖర్‌ధావన్‌కు ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఫామ్ కోల్పోయిన విమర్శలు ఎదురయినపుడల్లా తనదైన శైలిలో చెలరేగి మీసం మెలేసే ఈ క్రికెటర్‌కు ఎంతోమంది ఫాన్స్ ఉన్నారు. ఐపిఎల్ టోర్నీలో సత్తాచాటేందుకు నెట్‌లో చెమటోడుతున్న ఈ క్రికెటర్ ఉన్నట్టుండి నెట్‌లో వైరల్ అయ్యాడు. పోలీస్ గెటప్‌లో క్రికెట్‌కెరీర్‌వదిలేసి నటనవైపు వెళ్లాడా అన్నట్లు ఈ ఫోటోలు దర్శనమిచ్చాయి. హిందీ సీరియల్ కుండలి భాగ్యలో పోలీస్ అధికారి పాత్రలో శిఖర్‌ధావన్‌కనిపిస్తున్నట్లు నెట్‌లో వైరల్ అయింది. ఈసీరియల్ నటులతో కలిసి ఉన్న ఫోటోలు కూడా సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. శిఖర్‌పోలీస్ గెటప్ వేసింది సీరియల్‌కోసం కాదని తర్వాత తెలిసింది. కుండలిభాగ్య సీరియల్‌కోసం తాము షూటింగ్‌లో ఉన్న స్టూడియోలో మరో షూట్ కోసం శిఖర్‌వచ్చాడని సీరియల్‌నటుడు అభిషేక్ తెలిపారు. మేం మా షోకోసం షూటింగ్‌చేస్తున్నామని, అదే స్టూడియోలో క్రికెటర్‌శిఖర్‌ధావన్ మరో షూట్‌లో ఉన్నారని, అయిన తర్వాత మేం సెట్‌లోకలిసామని, శిఖర్ 19 ఏళ్లప్పటినుంచే నాకు తెలుసునని నాకు సీనియర్ అని క్రికెట్ ఆడుతున్నప్పటినుంచి తెలుసని ఆరోజు అంజుమ్‌కూడా శిఖర్‌ను కలవాలని కోరితే నేనే పరిచయం చేసానని, దీనితో వారు ఫోటోలు తీసుకున్నట్లు తెలిపాడు. అంతేకానీ శిఖర్ మా షోలో భాగం కాలేదన్నాడు. అయితే ఈరూమర్స్ కారణంగా ఏక్తాకపూర్ కుండలిభాగ్య సీరియల్‌కు మరింత పాపులారిటీ వచ్చేసింది.



# ఇంపాక్ట్‌ప్లేయర్‌తో ఫ్రాంచైజీలకు ఎంతోమేలు!

## ఐపిఎల్‌లో బిసిసిఐ అమలుకు తెస్తున్న కొత్తరూల్స్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 ప్రారంభానికి ముందే కొత్త నిబంధనలు తెస్తున్న బిసిసిఐ ఇపుడు కొత్తగా వచ్చిన ఇంపాక్ట్‌ప్లేయర్ నిబంధనను కొంత సడలించింది. టాస్ వేసిన తర్వాతనే ఇంపాక్ట్ ప్లేయర్ వివరాలను ప్రకటించే వెసులుబాటు ఇచ్చింది. టాస్‌తో గెలుపు ఓటముల ఆధారంగా ఫ్రాంచైజీలు అత్యుత్తమజట్టును ఎంపికచేసుకోవచ్చు. ఇంపాక్ట్‌ప్లేయర్‌ను ఎంచుకునే పరంగా ఈకొత్తరూల్ ఎంతో ఉపకరిస్తుందని ఫ్రాంచైజీలు భావిస్తున్నాయి. తొలుత బ్యాటింగ్ చేయాల్సి వస్తే ఓజట్టును అదే తొలుత బౌలింగ్‌చేయాల్సివస్తే మరో జట్టును ఎంచుకునే అవకాశం ఫ్రాంచైజీలకు దక్కుతుంది. గత సీజన్‌వరకూ కెప్టెన్లు టాస్‌కుముందే తుదిజట్లు, ఇంపాక్ట్‌ప్లేయర్‌లను వెల్లడించేవారు. ఇలా చేయడంవల్ల ఫ్రాంచైజీలకు తుదిజట్టు ఎంపిక పరంగా కొంత అసంతృప్తి ఉండేది. కొత్త నిబంధనను దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో అమలుచేసారని, ఫ్రాంచైజీలు టాస్‌తర్వాత తుదిజట్టును ముందు టీమ్‌షీట్‌పై 13 మంది ప్లేయర్ల వివరాలను ఉంచాలి. ఈ జాబితానుంచే 11 మంది ప్లేయర్లు, ఇంపాక్ట్ ప్లేయర్‌ను ఎంచుకోవాలి. అలాగే ఖచ్చితమైన సమయ వ్యవధిలో బౌలర్‌ఓవర్‌పూర్తిచేయకపోతే ఓవర్‌రేట్ పెనాల్టీ ఉంటుంది. ఓవర్‌రేట్‌పెనాల్టీపడితే 30 గజాల సర్కిల్ వెలుపల నలుగురు ఫీల్డర్లు మాత్రమే ఉండాలి. అలాగే ఫీల్డర్ లేదా వికెట్‌కీపర్ అక్రమ కదలికలకు పాల్పడితే బంతిని డెడ్‌బాల్‌గా ప్రకటించి ప్రత్యర్థిజట్టుకు ఐదు పెనాల్టీపరుగులిస్తారు. ఈనెల 31నుంచి ప్రారంభం అవుతున్న ఐపిఎల్ 2023సీజన్‌లో ఈరూల్స్ అన్నీ అమలుకు వస్తాయని బిసిసిఐ అధికారి వెల్లడించారు. డిఫెండింగ్ ఛాంపియన్స్ గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్‌మధ్య జరిగే మ్యాచ్‌తో ఐపిఎల్ 16వ ఎడిషన్‌ప్రారంభం అవుతుంది. మార్చి 31నుంచి మే 28వరకూ జరిగే ఈక్రికెట్‌లీగ్‌లో మొత్తం 70 మ్యాచ్‌లు జరుగుతాయి.

# లుంగీ డ్యాన్స్‌తో కోహ్లీ స్టెప్ అదుర్స్



**చెన్నై:** భారత మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ తన డ్యాన్స్‌తో మరోసారి అభిమానుల్ని అలరించాడు. గ్రౌండ్‌లోనే ట్రిపుల్‌ఆర్ సినిమా నాటు నాటుపాటకి డ్యాన్స్‌చేసిన కోహ్లీ బుధవారం చెన్నై చేపాక్‌స్టేడియంలో లుంగిడ్యాన్స్ పాటకి స్టెప్‌లు వేస్తూ కనిపించాడు. భారత్ ఆసీస్ జట్లమధ్య ఇక్కడ మూడో వన్డే జరుగుతున్న సంగతి తెలిసిందే. మ్యాచ్‌లో ఫీల్డింగ్‌కి వెళ్లేముందు బౌండరీలైన్‌వద్ద ఉన్న కోహ్లీ డ్యాన్స్‌చేస్తున్న విడియో వైరల్ అయింది. మ్యాచ్‌లో టాస్‌గెలిచిన ఆసీస్ టీమ్ బ్యాటింగ్ ఎంచుకుంది. దాంతో ఆస్ట్రేలియా ఓపెనర్లు మైదానంలోకి వచ్చేముందు భారతఆటగాళ్లు బౌండరీలైన్‌వద్ద మిగిలిన ప్లేయర్‌లకోసం వెయిట్‌చేస్తూ కనిపించారు. అదే సమయంలో స్టేడియంలో చెన్నై ఎక్స్‌ప్రెస్‌మూవీలోని లుంగీ డాన్స్ పాటను ప్లేచేసారు. దాంతో ఉత్సాహంతో కోహ్లీ హుషారుగా డ్యాన్స్‌వేస్తూ కనిపించాడు. కోహ్లీ డ్యాన్స్‌చేస్తున్నా భారత ప్లేయర్లు ఎవరూ పట్టించుకోలేదు. దాంతో కోహ్లీ ఒక్కటే స్టెప్పులు వేస్తూ కనిపించాడు. కెప్టెన్సీనుంచి తొలిగిన తర్వాత కోహ్లీ రిలాక్స్‌డ్‌గా కనిపిస్తున్నాడు. మైదానంలో యంగ్‌క్రికెటర్లని సరదాగాటీజ్‌చేయడంతోపాటు ఏమాత్రంమ్యూజిక్ వినపడినా కాలుకదుపుతున్నాడు.

# ఐపిఎల్‌కు శక్తివంతమైన జట్టుగా ఆర్సీబీ



**బెంగళూరు:** ఐపిఎల్ గత సీజన్‌లో మంచి ప్రదర్శన ఇచ్చిన ఆర్సీబీ తృటిలోనే టైటిల్ నష్టపోయింది. 14 మ్యాచ్‌ల్లో 8గెలిచి ప్లేఆఫ్స్‌కు క్వాలిఫై అయిన ఆర్సీబీ క్వాలిఫయర్‌రెండులో రాజస్థాన్‌రాయల్స్‌చేతిలో ఓడి మూడోస్థానంతో సరిపెట్టుకుంది. టైటిల్ రాకపోయినా ఫాఫ్‌డుప్లెసిస్ అద్వితీయ బ్యాటింగ్‌వల్లనే మూడో ర్యాంకుకు చేరింది. ఇపుడు మినీ వలేలంలో మొత్తంకోర్‌టీమ్‌ను ఆర్సీబీ రిటైన్‌చేసుకుంది. ఇంగ్లండ్ బ్యాటర్ విల్‌జాక్స్‌ను 3.2 కోట్లకు తీసుకుంది. న్యూజిలాండ్ బ్యాటర్ మైఖేల్ బ్రేస్‌వెల్, టోప్లీ, హిమాన్షుశర్మ, రజన్‌కుమార్, అవినాశ్‌సింగ్, సోనుయాదవ్ వంటి అనామక ఆటగాళ్లను కూడా తీసుకుంది. గతంలోకంటే చాలా బలంగా కనిపిస్తున్న ఆర్సీబీ ఈసారి అభిమానులను అలరిస్తుందోలేదో కూడా చూడాలి. బ్యాటింగ్, బౌలింగ్‌లో ఇపుడు పటిష్టంగా ఉంది. అయితే జట్టులో స్టార్లు ఉన్నా నిలకడగా రాణించాలి. దినేష్‌కార్తిక్ గత సీజన్‌లోవలే మెరుపులు మెరిపించాలి. కాలిగాయంతో దూరం అయిన గ్లెన్ మ్యాక్స్‌వెల్ రాణింపుపైనా అనుమానాలున్నాయి. ప్రొఫెషనల్ ఓపెనర్ లేకపోవడం ఒక లోటే. యుజ్వేంద్రచాహల్‌లాంటి భారత స్పిన్నర్లు జట్టులో లేకపోవడం బలహీనతగా మారనుంది. ఫిట్‌నెస్ సమస్యలున్న జోష్ హాజిల్‌వుడ్ రాణిస్తాడా అని నెటిజన్లు ప్రశ్నలు వేస్తున్నారు. ఆర్సీబీ తుదిజట్టులో ఫాఫ్ డుప్లెసిస్, విరాట్‌కోహ్లీ, రజత్‌పటీదార్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మహీపాల్ లోమ్రోర్, దినేశ్‌కార్తీక్, వనిందు హసరంగా/మైఖేల్ బ్రేస్‌వెల్, షెహ్‌బాజ్ అహ్మద్, హర్షల్‌పటేల్, జోష్ హ్యాజిల్‌వుడ్, మహ్మద్‌సిరాజ్, జోష్ హేజిల్‌వుడ్, సిద్ధార్థ్‌కౌల్, ఆకాశ్‌దీప్, రీస్ టోప్లీ, హిమాన్షుశర్మ, మైఖేల్‌బ్రేస్‌వెల్, మనోజ్ రజన్‌కుమార్, అవినాశ్‌సింగ్, సోనుయాదవ్‌లుంటారు.

వాణిజ్యం

# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, మార్చి 22:** బంగారం ధరలు ఆకాశానికెగబాకుతున్నాయి. అమెరికన్ బ్యాంకుల సంక్షోభం పసిడిధరలపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. ఒక్కరోజులో అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 2వేల డాలర్లు పెరిగింది. ఒకే ఒక్క రోజులో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర దేశంలో ఏకంగా రూ.1400 పెరిగింది. బుధవారం ఢిల్లీలో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.61,100కు చేరింది. అమెరికా బ్యాంక్‌ల సంక్షోభంతో ప్రపంచ మార్కెట్‌లో పసిడి రేటు పరుగులు పెడుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారంధర 2005 డాలర్లు పలుకుతుండగా, వెండి ధర 22.55 డాలర్లు ఉంది. మార్చి 8 నాటికి అంతర్జాతీయంగా ఔన్స్ బంగారం ధర 1818 డాలర్ల కనిష్టానికి చేరింది. దీంతో ఇండియాలో 10 గ్రాముల పసిడి ధర రూ.56-57 వేల మధ్య ఊగిసలాడింది. తిరిగిఅంతర్జాతీయంగా బ్యాంకింగ్ రంగంలో చోటు చేసుకుంటున్న తీవ్రమైన మార్పులతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. అనూహ్యంగా పది రోజుల వ్యవధిలోనే పసిడి ధర రూ.56 వేల నుంచి రూ.61వేలకు పెరిగింది. స్విస్ బ్యాంకు క్రెడిట్ స్వ్యూయిస్ సంక్షోభంతో ధరలకు రెక్కలొచ్చాయని అంతర్జాతీయ నిపుణుల అంచనా వేస్తున్నాయి. క్రెడిట్ స్వ్యూయిస్ బ్యాంకును మరో స్విస్ బ్యాంకు యుబిఎస్ కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించడంతో అంతర్జాతీయంగా స్టాక్ మార్కెట్లు వణికిపోతున్నాయి. దీని ప్రభావంతో స్టాక్ మార్కెట్ల నుంచి పెట్టుబడులు బంగారం వైపు మళ్లుతున్నాయి. దీంతో ఒక్కరోజుల అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం ధర రెండువేల డాలర్లు పెరిగింది. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత బంగారం ధరలు ఈ స్థాయిలో పెరగడం ఇదే తొలి సారి. ఇదే సందర్భంలో క్రిప్టో కరెన్సీ కూడా పుంజుకుంది. బ్యాంకులపై విశ్వాసం సన్నగిల్లడంతో ఇన్వెస్టర్లు బిట్ కాయిన్ వంటి క్రిప్టో కరెన్సీ వైపు మళ్లుతున్నారు. మొత్తంగా అమెరికన్ బ్యాంకు సంక్షోభం ఇటు బంగారాన్నీ, అటు క్రిప్టోకరెన్సీ మార్కెట్‌ను తళుక్కుమనిపిస్తోంది.



# వచ్చే యేడాది ఫార్మా రంగం పై పైకి!

**ముంబై, మార్చి 22:** దేశీయ ఔషధ పరిశ్రమ వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6-8 శాతం ఆదాయ వృద్ధి నమోదు చేస్తుందని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా వెల్లడించింది. విఘాతం కలిగించే అనేక సంఘటనలు ఉన్నప్పటికీ 2011-12 నుంచి 2021-22 మధ్య ఫార్మా రంగం 10.9 శాతం వార్షిక వృద్ధి నమోదు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధి 3-4 శాతానికి పరిమితంకానుంది. వృద్ధులు, జీవనశైలి వ్యాధుల నిరంతర పెరుగుదల, జాతీయ జాబితాలోని అత్యవసర ఔషధాలకు (ఎన్‌ఎల్‌ఇఎం) టోకు ధరల ఆధారంగా ధరల పెంపు, కొత్త ఉత్పత్తుల విడుదల, ఎన్‌ఎల్‌ఇఎంయేతర ఔషధాలకు వార్షిక ధరల



పెంపు వంటి నిర్మాణాత్మక అంశాలు పరిశ్రమ ఆదాయవృద్ధికి తోడ్పడతాయి. 2017-18 నుంచి ప్రతి ఆర్థిక సంవత్సరంలో పరిమాణ వృద్ధి 2-3 శాతం మధ్య ఉన్నప్పటికీ, ధరల పెరుగుదల, కొత్త ఉత్పత్తుల రాకతో ఔషధ రంగం జోరుకు మద్దతు లభించింది అని ఇక్రా తెలిపింది. కొత్త ఉత్పత్తులు, సిబ్బంది పెంపు యాంటీ ఇన్‌ఫెక్టివ్‌ల అధిక విక్రయాలు, ముడిసరుకు వ్యయాల ద్రవ్యోల్బణాన్ని తగ్గించేందుకు తీసుకున్నధరల పెరుగుదలలో 2021-22లో మొత్తం ఫార్మా పరిశ్రమలో వృద్ధి 14.6శాతానికి చేరుకుంది. 2022-23 ఏప్రిల్-డిసెంబరు కాలానికి పరిమాణం 1.2శాతం తగ్గింది. కొత్త ఉత్పత్తుల పరిచవయం, క్షేత్రస్థాయిలో ఉద్యోగుల పెంపు దిశగా తీసుకుంటున్న చర్యలు ఫార్మా వృద్ధికి తోడ్పడతాయని కంపెనీలు భావిస్తున్నాయి. దేశీయ ఔషధ విపణిలో ఎన్‌ఎల్‌ఇఎం వాటా 17-18 శాతంగా ఉంది. కొన్ని కంపెనీలకు వీటి ద్వారా 30 శాతం వరకు ఆదాయం సమకూరుతోంది. పరిశ్రమలో అభివృద్ధి చెందుతున్న ధోరణులపరంగా ఈ-ఫార్మసీలు ఇటీవలి కాలంలో గణనీయమైన ఆకర్షణను పొందాయి. ప్రస్తుతం ఫార్మా రంగంలో వీటి వాటా 10-15 శాతం ఉంది అని కూడా ఇక్రా వివరించింది.

# మార్చి 31న పనివేళలు ముగిసే వరకు బ్యాంకులన్నీ ఓపెన్!

**ముంబై, మార్చి 22:** మార్చి 31న పని వేళలు ముగిసే వరకు అన్ని బ్యాంకులు తమ శాఖలను తెరచి ఉంచాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు అన్ని బ్యాంకులను ఆదేశించింది. మార్చి 31, 2023 నాటి సాధారణ పని గంటల వరకు ప్రభుత్వ లావాదేవీలకు తప్పని సరిగా అదే ఆర్థిక సంవత్సరంలోనే లెక్కించాలని సూచించింది. నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్, రియల్ టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ సిస్టమ్ ద్వారా లావాదేవీలు ఇప్పటి వరకు మార్చి 31, 2023న 24గంటల వరకు (అర్థరాత్రి 12) వరకు కొన సాగుతాయని లేఖలో పేర్కొంది. ఇ-రసీదు లగేజీ ఫైళ్లను అప్‌లోడ్ చేయడంతో సహా ఆర్‌బిఐకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లావాదేవీలను నివేదించడం గురించి మార్చి 31, 2023 రిపోర్టింగ్ విండో 2023 మధ్యాహ్నం 12 గంటల వరకు తెరిచి ఉంచుతారు. ఆర్‌బిఐ తాజాగా ఆర్‌బిఎల్ బ్యాంకుకు రూ.2.27 కోట్ల జరిమానా విధించింది. లోన్ రికవరీ ఏజెంట్లపై కొన్ని ఆదేశాలను పాటించనందుకు ఆర్‌బిఎల్ బ్యాంకు లిమిటెడ్‌కి 2.27 కోట్ల రూపాయల జరిమానా విధించినట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు ప్రకటించింది.



2018-19 నుంచి 2021-22 ఆర్థికసంవత్సరాల్లో రికవరీ ఏజెంట్లపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన తర్వాత ఆర్‌బిఐ నియంత్రణ సమ్మతిలో లోపాలను గుర్తించిందని ఫైన్ విధించింది. లోన్ రికవరీ ఏజెంట్లు బెదిరింపులకు లేదా వేధింపులకు గురికాకుండా చూసుకోవడంతో ఆర్‌బిఎల్ విఫలమైందని ఆర్‌భిఐ పేర్కొంది. ఏజెంట్లను నియమించే ముందు వారి పోలీసు ధృవీకరణను నిర్ధారించలేదని వివరించింది. ఇంటర్నల్ అంబుడ్స్‌మన్ స్కీమ్, 2018, ఫెయిల్ ప్రాక్టీసెస్ కోడ్ ఫర్ లెండర్స్, క్రెడిట్‌పై జారీచేసిన ఆదేశాలలోని కొన్ని నిబంధనలను పాటించనందుకు పెనాల్టీ విధించినట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు ఒక ప్రకటనలో వెల్లడించింది.

# యాక్సెంచర్ చేతికి ఫ్యూచురా

**న్యూఢిల్లీ, మార్చి 22:** ఐటి, కన్సల్టింగ్ సర్వీసుల దిగ్గజం యాక్సెంచర్ బెంగళూరు కంపెనీ ఫ్యూచురాను కొనుగోలు చేయనుంది. ఇండస్ట్రియల్ కృత్రిమ మేథ సేవలందించే ఫ్యూచురా 110 మంది నిపుణులతో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. తయారీ, ఇతర ఆస్తుల ఆధారిత కంపెనీలకు ప్రత్యేక ఇండస్ట్రియల్ డేటాసైన్స్ సర్వీసులు సమకూరుస్తున్న ఫ్యూచురాను సొంతం చేసుకోనున్నట్లు యాక్సెంచర్ తాజాగా పేర్కొంది. అయితే డీల్ విలువను వెల్లడించలేదు.

ఈ కొనుగోలుతో తమ ఇండస్ట్రియల్ ఎఐ సర్వీసులు మరింత పటిష్టంకానున్నట్లు యాక్సెంచర్ తెలియచేసింది. వీటి ద్వారా ప్లాంట్లు, రిఫైనరీలు, సప్లై చైన్ల పనితీరును మెరుగుపరచనున్నట్లు వివరించింది. అంతేకాకుండా క్లయింట్ల నెట్‌జీరో లక్ష్యాలను వేగంగా సాధించేందుకు దోహదపడనున్నట్లు పేర్కొంది.



# రెండోరోజూ మార్కెట్లకు లాభాలే

## కలిసొచ్చిన అంతర్జాతీయ ట్రేడింగ్ ధోరణులు

**ముంబై, మార్చి 22:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం లాభాల్లో ముగిసాయి. వరుసగా రెండో రోజూ మార్కెట్లు లాభాలను కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల ట్రేడింగ్ దేశీయ మార్కెట్లకు ఉపకరించింది. రోజంతా లాభాల్లోనే కొనసాగాయి. వడ్డీరేట్లపై అమెరికా ఫెడ్ రిజర్వు కీలక ప్రకటన చేయనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ప్రస్తుతం ఐరోపా మార్కెట్లు మిశ్రమంగా ఉన్నాయి. యుఎస్ ఫ్యూచర్స్ నష్టాల్లోకి మళ్లాయి. ఉదయం సెన్సెక్స్ 58,074.68 వద్ద లాభాలతోప్రారంభం అయింది. ఇంట్రాడేలో 58,418.78 నుంచి 58,063.50 వద్ద ఊగిసలాడింది. చివరకు 139.91 పాయింట్ల లాభంతో 58,214.59 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 17,177.45 పాయింట్ల వద్ద ప్రారంభం అయి ఇంట్రాడేలో 17,207.25, 17,107.85 మధ్య ట్రేడింగ్ జరిగింది. చివరకు 44.40 పాయింట్లు లాభపడి 17,151.90వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో బజాజ్ ఫిన్‌సెర్వ్, బజాజ్‌ఫైనాన్స్, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్ టిసిఎస్, ఐసిఐసిఐబ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, పవర్‌గ్రిడ్, హెచ్‌యుఎల్ షేర్లు లాభపడ్డ జాబితాలో ఉన్నాయి. ఎన్‌టిపిసి యాక్సిస్ బ్యాంకు, నెస్లే ఇండియా, హెచ్‌సిఎల్‌టెక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, కోటక్ మహీంద్రాబ్యాంకు, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, టైటాన్, ఏసియన్ పెయింట్స్, ఎస్‌బిఐలు నష్టపోయాయి. అదానీ గ్రూప్ నమోదిత సంస్థల్లో అదానీ పోర్టులు, అదానీ ఎంటర్ ప్రైజెస్ మినహా అన్ని షేర్లు లాభపడ్డాయి. అదానీ టోటల్ గ్యాస్, అదానీ గ్రీన్ ఎనర్జీ అప్పర్‌సర్క్యూట్‌ని తాకాయి.

# కృత్రిమ మేథలో 45వేల ఉద్యోగాలు

**ముంబై, మార్చి 22:** కృత్రిమ మేథ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఎఐ) యుగం ప్రారంభమైంది. చాట్‌జిపిటి, ఎఐ ఆధారిత సెర్చ్ ఇంజిన్లు ప్రస్తుతం టెక్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గామారిపోయాయి. ఇక ఎఐతో ప్రస్తుతమున్న ఎన్నో ఉద్యోగాలు కనుమరుగవుతాయన్న భయాలు నెలకొన్నాయి. అందులో వాస్తవం లేకపోలేదు. అయితే ఎఐతో పాత ఉద్యోగాలు కనుమరుగైనా వాటి స్థానంలో కొత్త ఉద్యోగావకాశాలు పుట్టుకొస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ఈ రంగంలో భారత్‌లో సుమారు 45వేల ఉద్యోగావకాశాలు అందుబాటులో ఉన్నాయని టీమ్ లీజ్ డిజిటల్ అనే సంస్థ జరిపిన తాజా అధ్యయనంలో తేలింది. ఈ నివేదిక ప్రకారం, ఎఐ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు విద్యార్థులు, ఉద్యోగులు డాటాసైన్స్, మెషిన్ లెర్నింగ్ వైపు మళ్లాల్సి ఉంటుంది. స్కేలబుల్ మెషిన్ లెర్నింగ్ అప్లికేషన్ల రూపకల్పన, స్క్రిప్టింగన లాంగ్వేజస్‌పై పట్టు సాధించిన వారికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని ఈ నివేదిక తేల్చింది. ప్రస్తుతం పరిస్థితుల్లో డాటా ఇంజినీర్లుగా చేరే ఫ్రెషర్లకు ప్రారంభ వేతనమే యేటా రూ.14 లక్షలుగా ఉంటుందని సమాచారం. ఇక మెషిన్ లెర్నింగ్ ఇంజినీర్లు కూడా రూ.10 లక్షల వార్షిక వేతనం పొందవచ్చు. డెవ్‌ఆప్స్ డెవలపర్లు, డాటా ఆర్కి టెక్టులు, డాటా బేస్ అడ్మిన్స్ తదితర ఉద్యోగాల వార్షిక వేతనం రూ.12 లక్షలు ఉంటుందని ఈ నివేదికలో తేలింది. ఈ రంగాల్లో కనీసం 8యేళ్ల అనుభవం ఉన్నవారు యేటా రూ.25 లక్షల నుంచి రూ.45లక్షల వరకూ వేతనం పొందవచ్చుని కూడా నివేదిక స్పష్టం చేసింది. ఎఐ, ఎఐ ఆధారిత అప్లికేషన్లపై విద్యార్థులకు కనీసం ప్రాథమిక అవగాహన అయినా ఉండాలని, అప్పుడే వారు జాబ్ మార్కెట్లో పోటీని తట్టుకుని నిలబడతారని ఈ నివేదిక పేర్కొంది.

# భారత్‌లో శాంసంగ్ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, మార్చి 22:** ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థ శాంసంగ్ త్వరలో భారత్‌లో భారీ పెట్టుబడి పెడుతుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కొరియన్ ఎలక్ట్రానిక్స్ సంస్థ అయిన శాంసంగ్ నోయిడాలోని అతిపెద్ద మొబైల్ ఫోన్ ప్లాంట్‌లో ఇప్పటికే ఉత్పత్తిని ప్రారంభించింది. దీన్ని మరింత పోటీగా మార్చడానికి స్మార్ట్ తయారీ సామర్థ్యాలను ఏర్పాటు చేయడానికి పెట్టుబడి పెట్టనుందని కంపెనీ మొబైల్ బిజినెస్ గ్లోబల్ హెడ్ ఇటీవల తెలిపారు.



శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ప్రెసిడెంట్, మొబైల్ ఎక్స్‌పీరియన్స్ బిజినెస్ హెడ్ టీఎం రోహ్ మాట్లాడుతూ శాంసంగ్ కంపెనీ దేశంలో పరిశోధన, అభివృద్ధి సౌకర్యాల్లో పెట్టుబడులు పెట్టడం కొనసాగిస్తుందని చెప్పారు. నోయిడా సౌకర్యాలను మెరుగుపర్చడమే కాకుండా స్మార్ట్ ఫ్యాక్టరీని తీసుకురావడానికి పెట్టుబడిని కొనసాగిస్తామని పేర్కొన్నారు. స్మార్ట్ ఫ్యాక్టరీ కోసం మా పెట్టుబడి ఉత్పత్తిలో పోటీతత్వాన్ని తెస్తుందని నమ్ముతున్నట్లు వివరించారు. శాంసంగ్ నోయిడాలో ప్రపంచవ్యాప్తంగా రెండవ అతిపెద్ద తయారీ కేంద్రాన్ని కలిగి ఉంది. ఈ సంవత్సరం కంపెనీ తన ప్రీమియం గెలాక్సీ ఎస్ 23 సిరీస్‌ను ఇక్కడే తయారు చేయడం ప్రారంభించింది. ఇక్కడ శాంసంగ్ అతిపెద్ద పరిశోధన, అభివృద్ధి కేంద్రం ఉంది. కొత్త ఆవిష్కరణల కోసం ఇక్కడ పెట్టుబడి పెడుతున్నట్లు కంపెనీ ప్రతినిధులు పేర్కొంటున్నారు. శాంసంగ్ భారతదేశం అంతటా ఆర్‌అండ్‌డి కేంద్రాల్లో దాదాపు 10వేల మంది ఉద్యోగులున్నారు. వీరిలో దాదాపు 3,500 మంది వ్యక్తులతో అతిపెద్ద బేస్‌గా బెంగళూరు కేంద్రం ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.